ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం

మీ నమ్మకమే మా తరగని సంపద
KAPIL GROUP
కపిల్ చిట్స్
Visit Us: www.kapilchits.com
కపిల్ చిట్స్ మీ కలలకు సాకారం

: fb.com/vaartha Digital
Published from Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
27-12-2025 శనివారం సంపుటి: 31 సంచిక: 326 పేజీలు: 16 వెల: 6.50



## రవికుమార్ కుటుంబ సభ్యుల ఆస్తులపై హైకోర్టుకు ఏసిబి నివేదిక

### పరకామణి చోరీ కేసులో కీలక పరిణామం

**విజయవాడ,డిసెంబరు 26,ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) పరకామణిలో జరిగిన చోరీ కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసుకు సంబంధించిన నిందితుడు రవికుమార్‌తో పాటు ఆయన కుటుంబసభ్యుల ఆస్తులపై ఏసీబీ (అవినీతి నిరోధకశాఖ) ఒక మధ్యంతర నివేదికను విడుదలచేసింది. ఈ నివేదికను ఏసీబీ డీజీ ఇవాళ శుక్రవారం ఆంధ్రప్రదేశ్ హైకోర్టుకు సమర్పించారు. ఈ నివేదికను స్వీకరించిన హైకోర్టు, దానిని సవివరంగా పరిశీలించిన అనంతరం తగిన ఉత్తర్వులుజారీచేస్తామని స్పష్టం చేసింది. అలాగే ఈ వ్యవహారంలో ఎఫ్ఐఆర్ నమోదు చేయాల్సిన అవసరంఉందా లేదా అనే అంశాన్ని పరిశీలించాలని సీఐడీకి న్యాయస్థానం ఆదేశాలు జారీచేసింది. పరకామణిలో జరిగిన చోరీవ్యవహారంపై హైకోర్టులో శుక్రవారం విచారణ కొనసాగింది. ఈ సందర్భంగా న్యాయమూర్తి కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ కేసుకు సంబంధించిన దర్యాప్తు చాలా వరకు పూర్తి అయ్యిందని, అయితే కొన్ని అంశాలపై ఇంకా విచారణ మిగిలి ఉందని పేర్కొన్నారు. అలాగే సుప్రీం కోర్టు ఇచ్చిన గత తీర్పుల ప్రకారం, ఈ కేసులో పరిస్థితుల ఆధారంగా మరో ఎఫ్ఐఆర్ నమోదు చేయాల్సిన అవకాశం ఉందని హైకోర్టు అభిప్రాయపడింది. ఈ అంశాన్ని కూడా సీఐడీ పరిశీలించాలని సూచించింది. ఈ కేసుకు సంబంధించిన తదుపరి విచారణను 2026 జనవరి 5వ తేదీకి ఏపీ హైకోర్టు వాయిదా వేసింది. అప్పటికి ఏసీబీ నివేదికపై పూర్తి స్థాయిలో నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని న్యాయవర్గాలు భావిస్తున్నాయి.

## అమరావతిలో వివిధ సంస్థలకు 49.50 ఎకరాలు

**విజయవాడ, డిసెంబరు 26,ప్రభాతవార్తప్రతినిధి:** రాజధాని అమరావతి నగరంలో వేర్వేరు సంస్థలకు కొత్తగా 49.50 ఎకరాలు కేటాయించారు. దీనికి సంబంధించి పట్టణాభివృద్ధిశాఖ ముఖ్య కార్యదర్శి సురేష్‌కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. బాసిల్ ఉడ్ స్కూలుకు నాలుగు ఎకరాలు, శాంటామారియా (సెయింట్ మేరీస్)కు 7.97 ఎకరాలు ఎకరం రూ.50 లక్షలు చొప్పున ఫ్రీహోల్డ్ పద్ధతిలో కేటాయించారు. సిఐఐ గ్లోబల్ లీడర్ షిప్ సెంటర్కు 15 ఎకరాలు, కాగ్‌కు 5 ఎకరాలు, ఎన్టీపిసికి 1.50 ఎకరాలు, జ్యుడీషియల్ అకాడమీకి 4.83 ఎకరాలు, కాస్మోస్కు 5 ఎకరాలు, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు, పిఎన్బీ, ఐడిబిఐ 40 సెంట్లు చొప్పున భూమి కేటాయించారు. ఎన్ఎసికి 5 ఎకరాలు 60 ఏళ్ల లీజుకు ఎకరం 4.1 కోట్ల చొప్పున ప్రీమియం నిర్ణయించారు. గతంలో వేర్వేరు సంస్థలకు కేటాయించిన 42.30 ఎకరాలకు సంబంధించి సర్వే నెంబర్లలో స్వల్ప మార్పులు చేశారు. బ్యాంకులు, వేర్వేరు ప్రభుత్వరంగ సంస్థల ఉద్యోగుల ఇళ్ల స్థలాలకు 12.66 ఎకరాలు ఎకరం రూ.4.1 కోట్ల చొప్పున ప్రీమియం నిర్ణయించి ఇచ్చారు. 2014-19 మధ్యలో భూములు కేటాయించిన సంస్థలకు >>2

# 'సూపర్ పవర్' ఖాయం

### వేల యేళ్ల క్రితమే ప్రపంచానికి నాగరికతను పరిచయం చేసిన దేశం మనది
### ఆర్ఎస్ఎస్ చీఫ్ చేస్తున్న కృషి శ్లాఘనీయం
### తిరుపతిలో భారతీయ విజ్ఞాన్ సమ్మేళన్ ప్రారంభ సదస్సులో సిఎం చంద్రబాబు



శుక్రవారం తిరుపతిలో భారతీయ విజ్ఞాన్ సమ్మేళన్‌ను జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభిస్తున్న సిఎం చంద్రబాబు. చిత్రంలో ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్,కేంద్రమంత్రి జితేంద్ర సింగ్ తదితరులు

**తిరుపతి, డిసెంబరు 26 ప్రభాతవార్త:** భారతదేశం త్వరలోనే సూపర్ పవర్ కావడం ఖాయమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. తిరుపతిలో భారతీయ విజ్ఞాన్ సమ్మేళన్ ప్రారంభ సదస్సుకు సిఎం చంద్రబాబు శుక్రవారం హాజరయ్యారు. సభాప్రాంగణంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను ఆరెస్సెస్ చీఫ్ మోహన్ భగవత్ తో కలిసి సందర్శించారు. స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన వివిధ యుద్ధ పరికరాల నమూనాలను సీఎం చంద్రబాబు ఆసక్తిగా తిలకించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి సిఎం సభను ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ 'సంస్కృతి, సంప్రదాయాలను నిలబెడుతూ దేశాభివృద్ధి కోసం ఆరెస్సెస్ చీఫ్ మోహన్ భగవత్ కృషి చేస్తున్నారు. మన దేశం, భారతీయత గురించి చర్చించుకోవడానికి భారతీయ విజ్ఞాన్ సమ్మేళన్ మంచి వేదిక. ప్రాచీన కాలంలోనే భారతదేశం >>2



## పాఠశాలలకు జనవరి 10 నుంచి సంక్రాంతి సెలవులు

**విజయవాడ,డిసెంబరు 26,ప్రభాతవార్తప్రతినిధి:** సంక్రాంతి పండుగ సందర్భంగా ఏపి ప్రభుత్వం విద్యార్థులకు తీపి కబురు చెప్పింది. ఈ మేరకు రాష్ట్రం లోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు సెలవులను ఖరారు చేస్తూ విద్యాశాఖ ఉత్తర్వులు జారీ >>2

# టోకెన్లు ఉంటేనే 'వైకుంఠం'

### తొలి మూడురోజులు కఠినంగా అమలు
### జనవరి 2నుండి అందరికి 'సర్వదర్శనం'
### సిఫారసులు స్వీకరించరన్న టిటిడి



**తిరుమల,డిసెంబరు 26ప్రభాతవార్తప్రతినిధి:** వైఖానస ఆగమోక్తంగా నిత్యకైంకర్యాలు జరిపించుకునే తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో పవిత్రమైన వైకుంఠద్వార దర్శనానికి డిసెంబర్ 30, 31,జనవరి 1మూడురోజులు టోకెన్లు ఉన్న భక్తులనే ఆలయం లోపలకు అనుమతించేలా టిటిడి చర్యలు తీసుకుంది. ఆ రోజులతో బాటు జనవరి 8వరకు ఎలాంటి సిఫార్సులేఖలు కూడా స్వీకరించరు. వైకుంఠ ఏకాదశి పర్వదినం డిసెంబర్ 30న ద్వాదశి 31నటోకెన్ కలిగిన భక్తులతోబాటు రాజ్యాంగహోదాలోని ప్రముఖులు స్వయంగా వస్తేనే దర్శనాలు కల్పిస్తారు. జనవరి 2నుండి 8 వరకు సామాన్యభక్తులకు సర్వదర్శనంలో వారం రోజులు(జనవరి 8వరకు) వైకుంఠద్వార దర్శనాలు కల్పిస్తారు. గోవిందమాల >>2

### రక్తం చిందిన రోడ్లు

## ఆళ్లగడ్డవద్ద ప్రమాదంలో నలుగురు మృతి

### నల్లపాడు వద్ద మరో ఘటనలో ముగ్గురు దుర్మరణం

**నంద్యాల/గుంటూరు, డిసెంబరు 26 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో శుక్రవారం రెండు వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఏడుగురు మృతి చెందగా, మరో ఐదుగురు గాయపడ్డారు. వీరిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. మృతులు, క్షతగాత్రులంతా తెలంగాణ వాసులు. వివరాల్లోకి వెళితే నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ మండలం బత్తలూరు సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. క్వాలిస్ వాహనం ప్రమాదవశాత్తు డివైడర్‌ను ఢీకొట్టి, అవతలి వైపు వెళ్తున్న ప్రైవేటు ట్రావెల్ బస్సును ఢీకొంది. ఈ ఘటనలో క్వాలిస్ వాహనం నుజ్జునుజ్జు అయ్యింది. క్వాలిస్‌లో ఉన్న నలుగురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా, మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. విషయం తెలిసిన వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్వాలిస్‌లో ఇరుక్కున్న మృతదేహాలను తొలగించి ఆళ్లగడ్డ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. గాయపడిన వారికి వైద్య చికిత్స అందిస్తున్నారు. మృతులు, క్షతగాత్రులు హైదరాబాద్ వాసులుగా >>2




నమ్మకం
ధృవీకరించబడిన కారు చరిత్ర**
3 ఉచిత సేవలు** పొందండి @ 5000++ మారుతి సుజుకీ సర్వీస్ స్టేషన్స్

నాణ్యత
376 నాణ్యతాపరమైన తనిఖీ పాయింట్స్
1 సంవత్సరం వరకు వారంటీ**

App Store Google play
True Value యాప్‌ను ఇక్కడ డౌన్‌లోడ్ చేసుకోండి
విచారణ కోసం కాల్ చేయండి 1800 102 1800 | సందర్శించండి www.marutisuzukitruevalue.com
TRUE VALUE CERTIFIED

**Visakhapatnam: Varun Motor - Siripuram**: 9966739777, **Pendurthi:** 7799224440 **Gajuwaka:** 7799122258, **Muralinagar:** 9052267733 | **Jayabheri Automotives Maddilapalem** : 8008333557, **Gopalapatnam** :7780636899 | **Srikakulam: Varun Motor** : 8886521999 | **Vizianagaram: Jayabheri Automotives** : 8886662205 | **Rajahmundry: SB Motor(Auto nagar)** : 9885173738 | **Varun Motors(Hukumpeta)** : 8886616717 | **Kakinada: SB Motor** : 8886661920.

*నిబంధనలు మరియు షరతులు వర్తిస్తాయి. వివరణాత్మక నిబంధనల కోసం దయచేసి సమీపంలోని డీలర్‌షిప్‌ను సందర్శించండి. **ధృవీకరించబడిన కారు చరిత్ర & వారంటీ True Value ధృవీకరించబడిన కార్లపై వర్తిస్తుంది. ఉచిత సర్వీస్ లేబర్ ఛార్జీలపై మాత్రమే వర్తిస్తుంది. ఉపయోగించిన చిత్రాలు దృష్టాంత ప్రయోజనాల కోసం మాత్రమే.




రాష్ట్రీయ బాలపురస్కారం అవార్డులు అందజేస్తున్న ద్రౌపది ముర్ము,పక్కన అవార్డు గ్రహీత ఏపీకి చెందిన పారా అథ్లెట్ శివాని

## పారా అథ్లెట్ శివానికి రాష్ట్రీయ బాలపురస్కారం

**విజయవాడ,డిసెంబరు 26,ప్రభాతవార్తప్రతినిధి:** దేశ రాజధాని ఢిల్లీలో వీర్ బాల్ దివస్ ఘనంగా నిర్వహించారు. వివిధ రంగాల్లో అత్యుత్తమ విజయాలను సాధించిన పిల్లలకు ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాల్ పురస్కారాలను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అందజేశారు. తెలుగు రాష్ట్రాల నుంచి ఇద్దరు ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్ అందుకున్నారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా ఏపీకి చెందిన పారా అథ్లెట్ శివాని రాష్ట్రీయ బాల పురస్కార్ అందుకున్నారు. శివాని స్వస్థలం ఆంధ్రప్రదేశ్ కర్నూలు జిల్లా మద్దికెర గ్రామం. గత నాలుగేళ్లగా జావెలిన్ త్రో, షాట్‌పుట్‌లో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అత్యుత్తమ్ ప్రతిభ కనబరుస్తున్నందుకు శివానిని ఈ పురస్కారానికి ఎంపిక చేశారు. కర్నూలు జిల్లా మద్దికెరకు చెందిన శివానికి పుట్టుకతోనే ఆమె కుడిచేయి మోచేతి వరకే ఉంటుంది. అయినప్పటికీ ఆమె తల్లిదండ్రులు ఆమె భవిష్యత్తుకోసం ఎంతో కష్టపడ్డారు. చిన్నప్పటి నుంచి చదువుతోపాటు క్రీడల్లో కూడా ఎంతో ఉత్సాహం కనబరిచేది. నవోదయ స్కూల్ ప్రిన్సిపాల్ ప్రోత్సాహంతో హైదరాబాద్‌లోని ఆదిత్యమెహతా ఫౌండేషన్‌లో శివాని పారా అథ్లెటిక్స్‌లో శిక్షణ తీసుకుంటోంది. 2023లో విశాఖలో జరిగిన దివ్యాంగుల పోటీల్లో జావెలిన్ త్రో, షాట్‌పుట్‌లో శివాని బంగారు పతకాలు సాధించింది. ఆపై జాతీయ స్థాయి క్రీడలకు ఎంపికై అత్యుత్తమ ప్రతిభ కనబరిచింది. జాతీయస్థాయిలోనే కాకుండా అంతర్జాతీయ స్థాయిలోనూ శివాని పతకాలను సాధించింది. దుబాయిలో జరిగిన పారా యూత్ ఏషియన్ గేమ్స్, ఢిల్లీలో జరిగిన గ్రాండ్ ప్రిక్స్ పోటీల్లో కూడా పాల్గొని తన సత్తా చాటింది శివాని. అలాగే తెలంగాణకు చెందిన పడకంటి విశ్వనాథ్ కార్తికేయకు రాష్ట్రపతి ముర్ము రాష్ట్రీయ బాల పురస్కార్ అందించారు. విశ్వనాథ్ కార్తికేయ తెలంగాణ మేడ్చల్ మల్కాజిగిరి వాసి.

## అక్రమ ఆలయ నిర్మాణంపై హైకోర్టు సీరియస్

### పలువురు అధికారుల సస్పెన్షన్, ఆర్డీవో, డీఎల్పీఓలకు షోకాజ్ నోటీసు జారీ చేసిన కలెక్టర్

**భీమవరం(విజయవాడ) డిసెంబరు 26,ప్రభాతవార్తప్రతినిధి:**పెంటపాడు మండలం ప్రతిపాడు గ్రామంలో ప్రభుత్వ/జిల్లా పరిషత్ రహదారి భూమిపై అనధికారంగా విగ్రహ ప్రతిష్ఠ, శిలాయం నిర్మాణం జరగడంపై పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టర్, జిల్లా మెజిస్ట్రేట్ చదలవాడ నాగరాణి తీవ్రంగా స్పందించారు. హైకోర్టు ఆదేశాలను అమలు చేయడంలో విఫలమైన పలువురు అధికారులను సస్పెండ్ చేస్తూ ఆమె ఆదేశాలు జారీ చేశారు. ఈ వ్యవహారంలో కలెక్టర్, పశ్చిమ గోదావరి ఎస్పీకి రాసిన లేఖలో తక్షణమే స్థానిక సీఐ, ఎస్ ఐ లపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పర్యవేక్షణలో లోపాలపై తాడేపల్లిగూడెం ఆర్డీవోకు, అలాగే డీఎల్పీఓకు షోకాజ్ నోటీసులు జారీ చేసి, కోర్టు ఆదేశాలను అమలు చేయడంలో ఎందుకు విఫలమయ్యారో వివరణ కోరినట్లు కలెక్టర్ తెలిపారు. తాడేపల్లిగూడెం ఆర్డీవో సమర్పించిన నివేదికను పరిశీలించిన కలెక్టర్, పనులు నిలిపివేయాలని ఆదేశాలు ఇచ్చినప్పటికీ, క్షేత్రస్థాయిలో అధికారులు తగిన చర్యలు తీసుకోలేదు. ఈ భూమి జిల్లా పరిషత్‌కు చెందినందున, విగ్రహ ప్రతిష్ఠకు లేదా ఆలయ నిర్మాణానికి ఎలాంటి అనుమతులు ఇవ్వలేదని ఆర్డీవో నివేదికలో పేర్కొన్నారు. హైకోర్టు స్పష్టమైన ఆదేశాలు, జిల్లా పరిపాలన పునరావృత సూచనలు ఉన్నప్పటికీ, ఆర్.ఎస్. నం.7 13బి (0.13 సెంట్లు) ప్రభుత్వ భూమిపై అక్రమ నిర్మాణం కొనసాగింది. దీనిపై హైకోర్టులో దావాలు నమోదయ్యాయి. ఈ నేపథ్యంలో ప్రతిపాడు గ్రామ పంచాయతీ కార్యదర్శి జె. నాగేశ్వరరావు, డిప్యూటీ ఎంపీడీవో వై.వి.ఆర్. వరప్రసాద్, గ్రామ రెవెన్యూ అధికారి వసంసెట్టి ఉమాదేవి, పెంటపాడు తహసీల్దార్ టి. రాజా రాజేశ్వరి విధుల్లో నిర్ల ్య వహించారని పేర్కొంటూ కలెక్టర్ సస్పెన్షన్ ఉత్తర్వులు జారీ చేశారు.పోలీసు, పంచాయతీరాజ్, రెవెన్యూ శాఖల క్షేత్రస్థాయి యంత్రాంగం సమన్వయం లేకపోవడం వల్లే హైకోర్టు ఆదేశాల ఉల్లంఘన జరిగిందని కలెక్టర్ వ్యాఖ్యానించారు. అవసరమైన బందోబస్తు, రక్షణ కల్పించడంలో విఫలమవడం జిల్లా పరిపాలనను దావాలకు గురిచేసిందని తెలిపారు. ఈ నిర్ల ్య ప్రభుత్వ ఉద్యోగులకు తగినది కాదని, విధుల పట్ల బాధ్యతారాహిత్యంగా పరిగణించబడుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజా భూముల రక్షణ, న్యాయస్థాన ఆదేశాల అమలు విషయంలో ఇకపై ఎలాంటి సడలింపులు ఉండవని హెచ్చరిస్తూ, సస్పెండ్ అయిన అధికారులపై శాఖాపరమైన విచారణలు ప్రారంభించాలని స్పష్టం చేసారు.

## 50యేళ్లు దాటిన మత్స్యకారులకు పెన్షన్

### మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి

**విజయవాడ,డిసెంబరు 26.ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మత్స్యకారులకు శుభవార్త తెలిపింది. మత్స్యకారుల సంక్షేమం కోసం అనేక నిర్ణయాలు తీసుకుంటున్న ఏపీ ప్రభుత్వం తాజాగా మత్స్యకారుల జీవనోపాధిని మెరుగుపరచడానికి మరో మరో కీలక నిర్ణయాన్ని తీసుకుంది. ఇక ఈ విషయాన్ని రాష్ట్ర మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి ప్రకటించారు.ఈ మేరకు ఆయన కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది.మత్స్యకారులకు 50 సంవత్సరాలు వయసు నిండిన తర్వాత పెన్షన్ సౌకర్యం కల్పిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకం కింద కేంద్రం సహకారంతో మత్స్యకారులకు రాయితీ పైన వివిధ రకాల పరికరాలను అందిస్తున్నామని, అందులో భాగంగానే ఇంజన్లు, తెప్పలు, వలలు, పడవలు వంటివి ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. అర్హులైన మత్స్యకారులు గ్రామ వార్డు సచివాలయాల్లో దరఖాస్తు చేసుకోవచ్చని వెల్లడించారు. మత్స్యకారులకు రాయితీ పైన వివిధ రకాల పరికరాలు ఈ పథకంలో భాగంగా ఓబిసి వర్గాలకు 40 రాయితీ లభిస్తుందని, ఎస్సీ ఎస్టీ వర్గాలకు 60 శాతం రాయితీని ప్రభుత్వం అంది స్తుంది. రాయితీ క్రింద వేటకు సంబంధించిన సబ్సిడీ పరికరాలు పొందాలి అంటే మత్స్యకారులకు సొంత బోటుతో పాటు సంబంధిత లైసెన్సు తప్పనిసరి. రాయితీ పోను మిగిలిన మొత్తాన్ని మత్స్యకారులు డిమాండ్ డ్రాఫ్ట్ రూపంలో చెల్లించాల్సి ఉంటుంది.ప్రభుత్వ మత్స్యకారుల సంక్షేమం కోసం అనేక పథకాలను తీసుకువస్తుందని చెప్పిన ఆయన మత్స్యకారులకు 40 శాతం సబ్సిడీతో ఆటోలు ఇవ్వడానికి చర్యలు తీసుకుంటున్నట్టు వెల్లడించారు. ఉదాహరణకు రెండు లక్షల రూపాయల విలువైన ఆటో కొనుగోలు పైన 80 వేల వరకు సబ్సిడీ లభిస్తుందని తెలిపారు. గతంలో మత్స్యకారుల కుటుంబాలకు 4500 రూపాయల ఆర్థిక సహాయం అందిస్తే, ప్రస్తుతం వేటకు వెళ్లే మత్స్యకారులకు 20 వేల రూపాయలకు అది పెంచామని పేర్కొన్నారు.



శుక్రవారం న్యూఢిల్లీలో జరిగిన బాలల సమ్మేళనంలో పాల్గొన్న ప్రధాని మోడీ

## కలలతో ఎదగండి

### 'రేపటి పౌరుల'తో ప్రధాని మోడీ

దేశ అభివృద్ధి బాణాలు మీరే..

### జెన్‌జడ్, జెన్ అల్ఫా తరాలకు ప్రధాని పిలుపు

**న్యూఢిల్లీ, డిసెంబరు 26**: జెన్ జెడ్, జెన్ అల్ఫా తరాలు తమ కలలతో ఎదగాలని, సూత్రాలపై దృష్టి పెట్టాలని, భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశ హోదా వైపు నడిపించాలని ప్రధానమంత్రి నరేంద్రమోడీ పిలుపునిచ్చారు. యువతకు వివిధ రంగాల్లో అపార మైన అవకాశాలు ఉన్నాయని అన్నారు. వీర్ బల్ దివాస్ సందర్భంగా శుక్రవారం ఢిల్లీలోని భారత్ మండపంలో నిర్వహించిన బాలల సమ్మేళనంలో యువ భారతీయులనుద్దేశించి ప్రధాని నరేంద్రమోడీ మాట్లాడుతూ, సాహిబ్జాదాస్–జోరావర్ సఇంగ్, ఫతేసింగ్‌ల అసమాన ధైర్యసాహసాలు, జాతీయ ఆదర్శాల నుండి ప్రేరణ పొందాలని యువతకు పిలుపునిచ్చారు. వయస్సుతో సంబంధం లేకుండా పెద్ద సవాళ్లను ఎదుర్కోవాలని మోడీ యువతకు సలహా ఇచ్చారు. సంస్కృతంలో ఒక శ్లోకాన్ని ఉటంకిస్తూ, "ఒక చిన్న పిల్లవాడు జ్ఞానం గురించి మాట్లాడితే, మనం దానిని స్వీకరించాలి" అని సూచించారు. "మీరు చిన్న వయసులోనే పెద్ద పనులు చేయగలరు. మీరు దాన్ని సాధించారు. కానీ ఈ విజయాలను భిన్నంగా చూడాలి. మీ కలలను ఆకాశానికి ఎత్తండి. దేశం దృఢ సంకల్పంతో మీతో ఉంది" అని ప్రధాని పేర్కొన్నారు. "గతంలో, యువత కలలు కనడానికి భయపడేవారు, ఎందుకంటే పాత వ్యవస్థ నిరాశా వాతావరణాన్ని కలిగించింది. కానీ ఇప్పుడు, దేశం ప్రతిభ కోసం వెతుకుతోంది. 140 కోట్ల మంది పౌరుల శక్తితో బలోపేతం చేయబడిన వేదికలను అందిస్తుంది" అని ప్రధాని అన్నారు. ఈ సందర్భంగా ఇంటర్నెట్, స్టార్టప్ మిషన్లు, కేంద్రీకృత వృద్ధికి వేదికల వంటి వనరులను ప్రస్తావించారు. నైపుణ్యాభివృద్ధి, ఇంటర్న్ షిప్‌లు, క్రీడా ప్రోత్సాహం, ఫిన్‌టెక్, తయారీ, యువ భారత్ వేదికల వంటి విధానాలకు యువత కేంద్రంగా ఉండటంతో, వ్యక్తిగత విజయం ఇతరులకు స్ఫూర్తినివ్వాలని అన్నారు. స్వల్పకాలిక ప్రజాదరణ (పాపులారిటీ) వల్ల యువత పరధ్యానానికి గురికావద్దని ప్రధాని మోడీ సలహా ఇచ్చారు. దేశ నిర్మాణానికి సహకరించిన మహానుభావుల నుంచి, గొప్పవ్యక్తులనుండి ఆదర్శాలను, మంచి విషయాలను నేర్చుకోవాలని సూచించారు.

# టోకెన్లు ఉంటేనే 'వైకుంఠం'

>> భక్తులు కూడా దర్శన టిక్కెట్లు, టోకెన్లు ఉంటేనే ఆలయంలోనికి అను మతిస్తారు. ఈనెల 30వతేదీ నుండి జనవరి 8వరకు పదిరోజులు స్వయంగా వచ్చే విఐపిలకు మినహాయించి మరెవ్వరికీ విఐపి దర్శనాలు ఉం డవు. శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో వైకుంఠ ద్వార దర్శనాలకు సమయం సమీపిస్తోంది. ఇందుకు సంబంధించి టిటిడి అధికారులు పూర్తి ఏర్పాట్లు చేశారు. ధనుర్మాసంలో వైకుంఠ ఏకా దశి 30వతేదీ, ద్వాదశిని 31వతేదీ నిర్ణయిం చారు. కలియుగవైకుంఠవాసుడు కొలువైన ఆల యంలో 30వతేదీ తెల్లవారుజామున 1.30గం టలకు వైకుంఠద్వారం తెరచుకోనుంది. భక్తులకు సంతృప్తికర దర్శనం చేయించేలా టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడు, టిటిడి ఇఒ అనిల్‌కుమార్‌సిం ఘాల్, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్య చౌదరి స్వయంగా పర్యవేక్షిస్తూ అన్ని ఏర్పాట్లు పూర్తిచేశారు. పదిరోజులపాటు దాదాపు 9లక్షల మంది భక్తులు ఆరోజుల్లో వైకుంఠద్వార దర్శనం చేసుకునేలా చూడనున్నారు. తొలిమూడురోజులు దర్శన టోకెన్లు లేని భక్తులను ఆలయం లోపలకు అనుమతించరు. రాజ్యాంగ పరిధిలోని ప్రోటోకాల్ విఐపిలు స్వయంగా వస్తేనే పరిమితంగా బ్రేక్ దర్శనాలు జారీ చేస్తారు. భారీ క్యూలైన్లు నివారించి గరిష్ట సం ఖ్యలో భక్తులకు వైకుంఠ ద్వార దర్శనాలు చేయించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. భక్తులకు కేటాయించిన టైమ్‌స్లాట్ టోకెన్లలో నిర్దేశిత సమయానికే క్యూలైన్లలోనికి చేరుకోవాలని సూచిస్తున్నారు.3వేలమంది యువ శ్రీవారిసేవకులను, అవసరమైన పోలీసులను నియమించు కునివారి సేవలను క్యూలైన్ల నిర్వహణకు వినియోగించుకోనున్నారు. ఇప్పటికే ఆన్‌లైన్‌లో వైకుంఠద్వార దర్శనాలకు సంబంధించి 300రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శనం 1.20 లక్షలు టిక్కెట్లు, శ్రీవాణి విఐపి బ్రేక్ దర్శనాలను రోజుకు వెయ్యి టిక్కెట్లు వారంరోజులకు ఎని మిదివేల టిక్కెట్లు ఆన్‌లైన్‌లో భక్తులు అందు కున్నారు. అందరికీ మహాలఘులో వైకుంఠ ద్వార దర్శనం కల్పిస్తారు. 30వతేదీ ఉదయం స్వర్ణరథం, 31నఉదయం చక్రస్నాన మహోత్సవం జరుగుతాయి.

# 'సూపర్ పవర్' ఖాయం

>> విజ్ఞానాన్ని సము పార్జించిన దేశంగా పరిఢవిల్లింది. ఎన్నో వేల ఏళ్ల క్రితమే అర్బన్ ప్లానింగ్ అంటే ఏమిటో హరప్పా నాగరికత ద్వారా చాటి చెప్పాం. 2900 ఏళ్ల క్రితమే యోగాభ్యాసం చేశాం ఇప్పుడు 150 దేశాలు యోగాను పాటిస్తున్నాయి. యోగా పాటిస్తే మానసిక ప్రశాంతత లభిస్తుంది. ప్రధాని మోడీ నేతృత్వంలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని రికార్డు స్థాయిలో నిర్వహించాం. 2600 ఏళ్ల క్రితమే భారత దేశం ఆయుర్వేదం ద్వారా వైద్య సేవలు అందించింది. పూర్వ కాలంలోనే ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన తక్షశిల విశ్వ విద్యాలయం నిర్మించుకున్న దేశం మన భారత దేశం. 1600 ఏళ్ల క్రితమే నలంద యూనివర్సిటీ ద్వారా ఆధునిక విద్యను అందించిన ఘనత మనది... జీరోను భారతీయులే కనుగొన్నారు. మెదడుకు పదును పెట్టే చదరంగ క్రీడను కనిపెట్టిన ఘనత కూడా మన భారతీయులదే. వివిధ కీలక రంగాల్లో నైపుణ్యం సాధించిన నిపుణులు మన భారత దేశం సొంతం. అస్ట్రానమీలో ఆర్యభట్ట, గణితంలో భాస్కరాచార్య, వైద్యంలో చరక, ధన్వంతరి, ఆర్థిక శాస్త్రంలో కౌటిల్యుడు వంటి గొప్ప వారున్నారు. వీళ్లందరూ మనకు స్ఫూర్తిని కలిగించేలా చరిత్ర సృష్టించారు' అని ముఖ్య మంత్రి గుర్తు చేశారు.

**2 వేల ఏళ్ల క్రితమే అగ్రదేశంగా భారత్..** 'మన భారతీయ విజ్ఞానాన్ని ప్రపంచానికి చాటి చెప్పేందుకు మరింత విస్తృత పరిచేందుకు భారతీయ విజ్ఞాన్ సమ్మేళన్ అద్భుతంగా కృషి చేస్తోంది. దక్షి ణ భారత దేశంలో ఏడవ భారతీయ విజ్ఞాన్ సమ్మేళనాన్ని తిరుపతిలో నిర్వహించడం ఆనందంగా ఉంది. పవిత్ర ప్రాం తమైన తిరుపతిలో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు వేంకటేశ్వర స్వామి ఆశీస్సులు ఉంటాయి. అమెరికా, ఇటలీ, ఫ్రాన్స్, ఇంగ్లండ్, స్పెయిన్, జర్మనీ, రష్యా, జపాన్ వంటి దేశాల్లో 2 వేల ఏళ్ల క్రితం భారత దేశానికంటే ఎంతో వెనుకబడి ఉన్నాయి. 2 వేల ఏళ్ల క్రితం ప్రపంచంలోనే భారత దేశం 40 శాతం జీడీపీని కలిగి ఉండేది. నాలెడ్జ్ ఎకానమీలో భారత్ ఎప్పుడూ సూపర్ పవర్ గానే ఉండేది కానీ విదేశీ పాలన, స్వాతం త్రం వచ్చాక మనం చేసుకున్న కొన్ని పాలసీల వల్ల దేశం ఇబ్బంది పడింది. 1991లో ఆర్థిక సంస్కరణలు వచ్చాయి. ఐటీ రెవల్యూషన్ అంది పుచుకున్నాం. వివిధ దేశాల్లోని ప్రముఖ సం స్థలకు భారతీయులే ప్రాతినిధ్యం వహిస్తున్నారు. 2047 నాటికి భారత దేశం ప్రపంచంలో నెంబర్1 స్థానంలో నిలుస్తుంది. ప్రతి జంట ముగ్గురు పిల్లలు కనాలని మోహన్ భగవత్ చెబుతున్నారు... నేనూ అదే చెబుతున్నా. ఇప్పుడు మన జనాభానే ఆస్తిగా మారారు. కొన్ని దేశాలు వయోభారం సమస్యతో ఇబ్బంది పడుతున్నాయి. మనకు ఆ ఇబ్బంది లేదు. తిరుగులేని యువశక్తితో కూడిన దేశం మనది. ఈ సంపదే మన దేశాన్ని అగ్ర భాగంలో నిలుపుతుంది. భారతదేశం నెంబర్1 స్థానంలోకి వెళ్లనున్న సందర్భంలోనే పేదధనిక మధ్య అంతరాలు తగ్గే వ్యవస్థను రూపొందించుకోవాల్సిన అవసరం ఉంది. గంగాకావేరీ నదుల అనుసంధానం అనేది జరగాలి... అప్పుడు నీటి భద్రత కలుగుతుంది. సైన్స్, టెక్నాలజీ రంగాల్లో భారత దేశం ఛాంపియన్. దేశాభివృద్ధికి వాజ్ పేయి పునాదులు వేశారు... ఇప్పుడు ప్రధాని నరేంద్ర అద్భుతంగా అభివృద్ధి చేస్తున్నారు. వినూత్న ఆలోచనలు చేయాలి... కొత్త ఆవిష్కరణలు చేపట్టాలి. భారత దేశం భవిష్యత్తులో సూపర్ పవర్ గా మారబోతోంది. ఇదే సమయంలో దేశాన్ని ప్రపంచ దేశాల ముందు ప్రత్యేకంగా నిలబట్టేంది మన విలువలు, సంప్రదాయాలే. ఆ దిశగా మోహన్ భగవత్ కృషి చేస్తున్నారు. విలువలు, నైతికత వంటి అంశాలనుపెంపొందించేందుకు మోహన్ భగవత్ గ్రౌండ్ ప్రిపేర్ చేస్తున్నారు.భారతదేశంలో అందరికీ భద్రత కల్పిం చేలా మన కుటుంబవ్యవస్థ ఉంటుంది. మన పురాణాల గురించి పిల్లలకు సోదాహరణంగా వివరించాలి. మన పురాణ పురుషుల గొప్పదనాన్ని యువతకు తెలియచెప్పాలి." అని ముఖ్యమంత్రి చెప్పారు. ఎపిలో టెక్నాలజీ సహా వివిధ రంగాల్లో అభివృద్ధి ప్రణాళికలు చేపడుతున్నాం. క్వాంటం, ఏఐ వంటివాటితో పాటు గ్రీన్ ఎనర్జీ రంగంలో ఎపిని అభివృద్ధి చేస్తున్నాం. త్వరలోనే ఎపి నుంచి క్వాంటం కంప్యూటర్ ఆపరేట్ చేయబోతున్నాం అని సిఎం చంద్రబాబు వెల్లడించారు. ఈ సందర్భంగా ఇండియాస్‌నాలెడ్జ్ సిస్టమ్స్ అనే పుస్తకాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి జితేంద్రసింగ్, రెవిన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్ర సాద్, ప్రొఫెసర్ భారత్, డాక్టర్ సతీష్ రెడ్డి,సంస్కృత విద్యాపీఠం కులపతి జిఎస్ఆర్కే శాస్త్రి పాల్గొన్నారు.

## 49.50 ఎకరాలు

>>సంబంధించి 16.19 ఎకరాల్లో స్వల్ప మార్పులు చేశారు. ఇందులో డివివి స్కూలుకు ఎకరం రూ.50లక్షల చొప్పున ఇచ్చారు. ఎఫ్సి ఐకి ఎకరం రూ.4 కోట్లు చొప్పున ఫ్రీహోల్డ్ పద్ధ తిలో కేటాయించారు. కాంథారి హోటల్సు ఎక రం రూ.1.50కోట్లు, కినారా గ్రూపునకు ఎకరం రూ.1.50 కోట్లు చొప్పున ఫ్రీహోల్డ్ పద్ధతిలో ఇచ్చారు.

## 10 నుంచి సంక్రాంతి సెలవులు

>> చేసింది. జనవరి 10వ తేదీ నుంచి 18 వరకు అంటే ఏకంగా 9రోజుల పాటు అన్ని సెలవులు ఇస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు. పండుగ తర్వాత జనవరి 19నుంచి పాఠశాలలు తిరిగి ప్రారం భమవుతాయని విద్యార్థులు,వారి తల్లి దండ్రులకు సూచించారు. ఇక కళాశా శాలల సెలవులపై అధికారిక ప్రకటన వెలువరించాల్సి ఉంది. అటు తెంగాణ లోనూ స్కూళ్ళకు ఇవే తేదీల్లో సెలవులు ప్రకటించే అవ కాశం ఉంది. సంక్రాంతి పండుగ ఈ సెలవులు రావడం వల్ల విద్యార్థులు తమ సొంత ఊర్లకు వెళ్ళడానికి, కుటుంబంతో గడపడానికి మంచి అవకాశం లభిస్తుంది.

## రక్తం చిందిన రోడ్డు

>> క్యాటరింగ్ సిబ్బందిగా గుర్తించారు. యాత్రకు వెళ్తే వారి కోసం వంట చేసేందుకు వెళ్లిన క్యాటరింగ్ చేస్తుంటారు. మృతులు గుండెరావు, శ్రవణ్, నరసింహ, బన్సీగా గుర్తిం చారు. అలాగే గాయపడిన వారు శివసాయి,



సిద్ధార్థలు. హైదరాబాద్ నిజాం కాలేజీలో విద్యనభ్యసిస్తున్నారు. గత 15 రోజులుగా యాత్ర చేస్తున్న బస్సుకు వంట చేసేందుకు గుండెరావు టీం వెళ్లి, తిరిగి వస్తుండగా ఈ ఘటన చోటుచేసుకుందని పోలీసులు తెలిపారు. గుంటూరు జిల్లా నల్లపాడు పోలీస్‌స్టేషన్ పరిధిలోని అంకిరెడ్డిపాలెం వద్ద జాతీయ రహదారిపై ఆగి ఉన్న కారును ప్రైవేటు ట్రావెల్స్ బస్సు ఢీకొంది. ఈ ఘటనలో ముగ్గురు ప్రాణాలు కోల్పోగా, మరో ముగ్గురికి గాయాలయ్యాయి. మృతులను తెలంగాణలోని సూర్యాపేటకు చెందిన సుశీల(64), వెంకయ్య(70), మహేష్(28)గా గుర్తించారు. తిరుపతి నుంచి తిరిగి వస్తుండగా ఈఘటన చోటుచేసుకుంది. మృతదేహాలను నల్లపాడు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసు కుని దర్యాప్తు చేస్తున్నారు.

# క్రికెటర్ వైభవ్ సూర్యవంశీకి బాలపురస్కారం

**న్యూఢిల్లీ, డిసెంబరు 26:** ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల పురస్కారాన్ని యువ క్రికెటర్ వైభవ్ సూర్యవంశీ అందుకున్నారు. రాష్ట్రపతి ముర్ము చేతుల మీదుగా 14 ఏళ్ల ఆ క్రికెటర్ అవార్డును స్వీకరించారు. ఢిల్లీలో శుక్రవారంజరిగిన పురస్కారాల ప్రధాన కార్యక్రమంలో ధైర్యసాహసాలు, కళలు, సంస్కృతి, పర్యావరణం, ఇన్నోవేషన్, సైన్స్ అండ్ టెక్నాలజీ, క్రీడల్లో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన వారికి బాల పురస్కారాన్ని ప్రతి ఏడాది అందజేస్తారు. రాష్ట్రపతి భవన్‌లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. అవార్డు స్వీకరించే క్రమంలో క్రికెటర్ వైభవ్ ఇవాళ మ్యాచ్‌కు దూరం అయ్యాడు. వాస్తవానికి బీహార్, మణిపూర్ మధ్య ఇవాళ విజయ్ హజారే ట్రోఫీ మ్యాచ్ జరుగుతున్నది. కానీ ఆ మ్యాచ్‌లో వైభవ్ ఆడడం లేదు. 5 నుంచి 18 ఏళ్ల ఉన్నవారికి బాల్ పురస్కారాలు అందజేస్తారు. వైభవ్‌తో పాటు మొత్తం 19 మంది పిల్లలకు వివిధ రంగాల్లో అవార్డులను అందజేయనున్నారు. మీరు సాధించిన ఘనత యావత్ దేశానికి ప్రేరణగా నిలుస్తుందని, ఇవాళ గుర్తింపు పొందిన ప్రతి చిన్నారి చాలా ముఖ్యమైన , విలువైన వ్యక్తులు అని, అలాంటి నైపుణ్యం ఉన్న పిల్లల వల్లే ప్రపంచవ్యాప్తంగా దేశానికి గుర్తింపు వస్తున్నదని రాష్ట్రపతి ముర్ము అన్నారు.

# అంతర్జాతీయ సైబర్ నేరగాళ్ల అరెస్ట్

### కీలక నిందితుడు వియత్నాం దేశీయుడు

### పెద్ద ఎత్తున 14సిమ్ బాక్సులు, 1500 సిమ్ కార్డులు, పలు కంప్యూటర్లు, ఇతర సాంకేతిక పరికరాలు స్వాధీనం: సిఐడి డిజి ఆసిఫ్ ఖాన్



శుక్రవారం మీడియా సమావేశంలో మాట్లాడుతున్న సిఐడి డిజి ఆసిఫ్‌ఖాన్

**విజయవాడ,డిసెంబరు 26,ప్రభాతవార్తప్రతినిధి:** సైబర్ నేరాలకు పాల్పడే ముఠా గుట్టురట్టు చేసిం ది ఏపీసీఐడీ.ఈ ముఠాలో కీలకమైన వియ త్నాం దేశీయుడితో పాటు మరికొందర్ని అరెస్టు చేసింది. పెద్ద ఎత్తున 14 సిమ్ బాక్సులు, 1500 సిమ్ కార్డులు, పలు కంప్యూటర్లు, ఇతర సాంకేతిక పరికరాలు స్వాధీనం చేసుకున్నట్లు సీఐడీ డీజీ ఆసిఫ్ ఖాన్ తెలిపారు. ఈ తరహా మోసం ద్వారా సైబర్ నేరాలకు పాల్పడి భారీ మొత్తాల్లో సొత్తు కొల్లగొట్టడమే కాకుండా, కాల్స్ రూటింగ్ ద్వారా టెలికం కంపెనీలకు పెద్ద ఎత్తున నష్టం కలిగిం చినట్లు సీఐడీ దర్యాప్తులో తేల్చింది. కాంబోడియా కేంద్రంగా సైబర్ నేరాలకు పాల్పడే ముఠా దీని వెనక ఉన్నట్లు గుర్తించింది. నిందితుల నుంచి వేల సంఖ్యలో సిమ్ కార్డులతో పాటు, పలు కంప్యూ టర్‌లు, ఇతర సాంకేతిక పరికరాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితులను,వారి నుం చి స్వాధీనం చేసుకున్న పరికరాలు శుక్రవారం డిఐజీ(సిఐడిబ్లాక్) కార్యాలయంలో మీడియా ఎదుట ప్రదర్శించారు. దీనిపై సీఐడీ డీజీ ఆసిఫ్ ఖాన్ మీడియాతో మాట్లాడుతూ సైబర్ నేరాలకు పాల్ప డుతున్న ఇంటర్నేషనల్ మోసగాడిని అరెస్టు చేశా మన్నారు. ఈ మోసాలకు పాల్పడేందుకు అనేక రకాల అధునాతన సాంకేతిక పరికరకాలు వాడు తున్నారని తెలిపారు. వారి నుంచి అనేక పరిక రాలను స్వాధీనం చేసుకున్నామన్నారు. ఇంటర్నే షనల్ కాల్స్‌ను లోకల్ కాల్‌గా మార్చి చూపు తున్నారని దీంతో చాలా మంది కాల్స్ మాట్లాడటం ద్వారా మోసపోతున్నారని చెప్పారు. దేశ వ్యాప్తంగా రూ. పది వేల కోట్ల వరకు మోసం చేశా రని ఒక్క ఏపీలో ఇరవై కోట్లు వరకు మోసం చేశారన్నారు. ఈ విధంగా అనేక దేశాల వారిని మోసం చేశారని ఒకేసారి 64 సిమ్‌లతో వీరు కాల్స్ చేస్తున్నారని సీఐడీ డీజీ చెప్పారు. వేలకోట్ల రూపాయలు మోసాల ద్వారా దోచుకున్నారని తెలిపారు. సిమ్ బాక్స్ ద్వారా, మాడ్యూల్స్ ద్వారా వీరు ఆపరేషన్ చేస్తున్నారన్నారు. ఎక్కడ నుంచి కాల్ చేసేది తెలియకుండా మోసాలకు పాలిటెలిగ్రామ్ యాప్ ద్వారా వీరు మోసపూరిత లింక్‌లు పంపిస్తున్నారని అన్నారు. ఫేక్ కేవైసీ చేసి ఈ ముఠా సిమ్ కార్డులు సంపాదిస్తున్నారని చెప్పారు. ఏ సిమ్ ఎప్పుడు ఎలా ఆపరేట్ చేయాలో టెలిగ్రామ్ యాప్ ద్వారా వారికి సంకేతాలు పంపుతారని.. ఇదంతా పెద్ద ఆర్గనైజ్ క్రైంగా జరుగుతుందని వివరించారు. ఇందులో చాలా మందికి భాగస్వామ్యం ఉందన్నారు. కొంతమంది తెలిసి, మరికొందరు తెలియక ఈ ముఠాతో భాగస్వామ్యం అవుతున్నారని.. ప్రజలు కూడా వీటిపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. అజ్ఞాత వ్యక్తులు నుంచి వచ్చే కాల్స్ పట్ల అలెర్టుగా ఉండాలన్నారు. ఒక్క చోటే కూర్చుని అనేక దేశాల ప్రజలను మోసం చేస్తున్నారు. టెలిగ్రామ్ యాప్ ద్వారా వీరు మోసపూరిత లింక్‌లు పంపిస్తున్నారు. ఈ ముఠా ఫేక్ కేవైసీ చేసి సిమ్ కార్డులు సంపాదిస్తున్నారని, ఏ సిమ్ ఎప్పుడు ఎలా ఆపరేట్ చేయాలో టెలిగ్రామ్ యాప్ ద్వారా వారికి సంకేతాలు పంపుతారు. ప్రజలు కూడా వీటిపై అవగాహన పెంచుకోవాలి.అజ్ఞాత వ్యక్తులు నుంచి వచ్చే కాల్స్ పట్ల అలెర్టుగా ఉండాలి అన్నారు.వాయిస్ ఓవర్ ఇంటర్నెట్ ప్రోటోకాల్ (వీవోఐపీ)ను ఉపయోగించుకుని ఇంటర్నేషనల్ కాల్స్‌ను సిమ్ బాక్స్ అనే పరికరంలోకి పంపిస్తారు. ఒక్కో సిమ్ బాక్స్‌లో భారతదేశానికి సంబంధించిన వందల సిమ్‌లు ఉంటాయి. ఇవన్నీ ఈ ముఠాలు నకిలీ చిరునామాలు, గుర్తింపు కార్డుల వివరాలతో సేకరించినవే. ఈ సిమ్ బాక్సుల ద్వారా అంతర్జాతీయ కాల్స్ అన్నీ లోకల్ సిమ్ నుంచి బయటకు వెళ్తాయి. కాంబోడియా, చైనా సహా పలు దేశాల్లో పాగా వేసిన అంతర్జాతీయ సైబర్ నేర ముఠాలు అక్కడి నుంచి మన దేశంలోని అనేక మందికి ఫోన్ కాల్స్ చేసి సైబర్ మోసాలకు పాల్పడుతున్నాయి. డిజిటల్ అరెస్టుల పేరిట బెదిరింపులు సహా ఇతరత్రా నేరాలు చేస్తున్నాయి. సిమ్‌బాక్సుల వల్ల సైబర్ నేరగాళ్లు విదేశాల నుంచే కాల్స్ చేసినప్పటికీ మన దేశంలోని బాధితులకు అవి స్థానిక ఫోన్ నంబర్లలానే కనిపిస్తాయి. దీనివల్ల అసలైన నేరగాళ్లు దర్యాప్తు సంస్థలకు చిక్కకుండా మోసగిస్తున్నారు.



## బిసి స్కాలర్ షిప్‌లకు రూ.90 కోట్లు మంజూరు

### మంత్రి సవిత

**విజయవాడ,డిసెంబరు 26,ప్రభాతవార్తప్రతి నిధి:** వివిధ ప్రభుత్వ, ప్రైవేటు, ఎయిడెడ్ విద్యా సంస్థల్లో చదువుతున్న బీసీ విద్యార్థులకు కూటమి ప్రభుత్వం తీపి కబురు అందించింది. 2025–26 విద్యా సంవత్సరంలో భాగంగా పీఎం యశ్వసి పథకం కింద రెండో విడతగా కళాశాల, పాఠశాల ఓబీసీ, ఈబీసీ, డీఎన్టీ విద్యార్థులకు స్కాలర్ షిప్పుల నిమిత్తం రూ.90.50 కోట్లను ప్రభుత్వం మంజూరు చేసిందని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు . ఈ మేరకు శుక్రవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. 2025–26 విద్యా సంవత్సరానికి గానూ రెండో విడతగా రూ.69.40కోట్లను పోస్ట్‌మెట్రిక్ స్కాలర్‌షిప్‌ల కోసం కూటమి ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. ఈ నిధులు కళాశాలలు, విశ్వవిద్యాలయాల్లో చదువుతున్న బీసీ, ఈబీసీ, డీఎన్‌టీ విద్యార్థులకు ఉపకరిస్తాయన్నారు. ప్రీ మెట్రిక్ స్కాలర్‌షిప్‌లకు గానూ రెండో విడతగా రూ. 21.10 కోట్లను విడుదల చేసిందన్నారు. పాఠశాల స్థాయిలో చదువుతున్న అర్హులైన బీసీ, ఈబీసీ, డీఎన్‌టీ విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు అందించనున్నామన్నారు. రెండు ఉత్తర్వుల ద్వారా రూ.90.50 కోట్లను వెనుకబడిన తరగతుల విద్యార్థుల విద్యాభివృద్ధికి ప్రభుత్వం కేటాయించిందన్నారు. బీసీ బిడ్డల విద్యకు సీఎం చంద్రబాబునాయుడు అధిక ప్రాధాన్యమిస్తున్నారన్నారు. ఇందులో భాగంగా పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్‌లు, ప్రీ మెట్రిక్ స్కాలర్‌షిప్ లు మంజూరు చేశారన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా తల్లికి వందనం పథకం నిధులు అన్ని వర్గాలతో పాటు బీసీ విద్యార్థుల తల్లుల ఖాతాల్లో జమ చేశామన్నారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యామిత్ర కిట్లు పంపిణీ చేశామన్నారు. మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా సన్నబియ్యంతో భోజనం అందిస్తున్నామన్నారు. ఇంటర్ విద్యార్థులకు కూడా మధ్యాహ్నభోజన పథకాన్ని అమలు చేస్తున్నామన్నారు. బీసీ విద్యార్థులకు ఉన్నత విద్యావకాశాలు కల్పించాలన్నదే సీఎం చంద్రబాబు నాయుడు లక్ష ్యమని మంత్రి సవిత ఆ ప్రకట నలో తెలిపారు.

## వారం - వర్జ్యం

27-12-2025, శనివారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
పుష్యమాసం, దక్షిణాయణం
హేమంత ఋతువు, శుక్లపక్షం
సప్తమి మ.1.10
పూర్వాభాద్ర ఉ.9.09, మూల కార్తె
వర్జ్యం : సా.4.58–6.43
దు.ఉ.6.35–8.08
రాహుకాలం - ఉ.9.00–10.30

## వార్తాఫలం

**మేషం:**ఉద్యోగస్తులు తమ తోటివారితో అప్రమత్తతో మెలగాలి. ఆర్థిక పరిస్థితి మెరుగు పడుతుంది. వృత్తి, వ్యాపారాలు విస్తరిస్తారు.

**వృషభం:** పెదవి దాటడం వలన ఇబ్బందులను కొని తెచ్చుకోవడం అవుతుంది. దూర ప్రాంతాల నుండి ఆహ్వానాలు అందుకుంటాయి.

**మిథునం:** డాక్యుమెంట్లు, భూమి స్థిరాస్తుల సంబంధితమైన రావలసిన సౌకర్యాలు, ధనప్రాప్తి ఇబ్బందులకు గురిచేస్తారు. వాహన సౌఖ్యం.

**కర్కాటకం:**సంకుచిత మనస్తత్వము గల వ్యక్తులకు దూరంగా ఉండండి. మౌనం శ్రీరామరక్ష అవుతుంది.ఆభరణాలు కొనుగోలు చేస్తారు.

**సింహం:**ఓర్పు, నేర్పులు మేలు చేస్తాయి. యుక్తితో సమస్యల వలయాల నుండి బయట పడతారు.సోదరుల కలయిక.

**కన్య :** సన్నిహితుల సహాయంతో నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. ఇంటా బయట అనుకూలం. వస్త్రలాభం.

**తుల :** జీవిత భాగస్వామితో స్వల్ప విభేదాలు ఏర్పడతాయి. దీర్ఘ కాలిక ఋణాలు తీరుతాయి. నూతన ఒప్పందాలు కుదురుతాయి.

**వృశ్చికం:** కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన ఉంటుంది. ఇతరుల విషయంలో జోక్యం వద్దు. వాహన సౌలభ్యం కలదు.

**ధనుస్సు:** సమయస్ఫూర్తితో మెలగడం చెప్పదగినది. బంధువుల నుండి మాట సహాయం అందుకుంటారు.

**మకరం :** వివాదాలకు, కోపతాపాలకు దూరంగా ఉండండి. ఆహార నియమాలు పాటించండి. ప్రకృతి వైద్యం మేలుచేస్తుంది.

**కుంభం:** చిన్ననాటి మిత్రుల నుండి శుభ వార్తలు అందుకుంటారు. భూ వివాదాలు పరిష్కార దశకు చేరుకుంటాయి.

**మీనం:** ఉద్యోగాలలో ఎదురైన ఆటంకాలను అధిగమిస్తారు. కోర్టుకేసుల నుండి బయట పడతారు. ఆరోగ్యం పట్ల మెలుకువ అవసరం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

27-12Pg3exHMNWJQEKCRP.qxd:27-12Pg3exHMNWJQEKCRP.qxd 1/1/02 8:01 AM Page 1



## ఆదోని మెడికల్ కాలేజీ టెండర్‌పై ప్రభుత్వ వివరణ

**కిమ్స్ ఆసుపత్రి ఎలాంటి బిడ్ వేయలేదని మంత్రి సత్యకుమార్ యాదవ్ స్పష్టీకరణ**

**విజయవాడ,డిసెంబరు 26,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో పబ్లిక్‌ప్రైవేట్ పార్టనర్‌షిప్ పద్ధతిలో నిర్మించ తలపెట్టిన ఆదోని మెడికల్ కాలేజీ టెండర్ వ్యవహారంలో నెలకొన్న అనుమానాలను ప్రభుత్వం తొలిగించింది. ఈ అంశంపై మంత్రి సత్యకుమార్ యాదవ్ స్పష్టతను ఇచ్చారు. ఆదోని కాలేజీకి కిమ్స్ ఆసుపత్రి బిడ్ వేసిందని తొలుత ప్రకటించిన ప్రభుత్వం, ఆ తర్వాత కిమ్స్ యాజమాన్యం దానిని ఖండించడంతో ఇరకాటంలో పడింది. ఈ వివాదంపై తాజాగా మంత్రి సత్యకుమార్ స్పష్టతనిచ్చారు. కిమ్స్ ఆసుపత్రిలో పనిచేస్తున్న డాక్టర్ ప్రేమ్ చంద్ షా తన వ్యక్తిగత హోదాలో టెండర్ దాఖలు చేశారని, అయితే ఆయన కిమ్స్‌లో పనిచేస్తుండటంతో సంస్థే బిడ్ వేసిందని పొరపాటు పడ్డామని మంత్రి వివరించారు. "ఇది కేవలం ఒక చిన్న కమ్యూనికేషన్ గ్యాప్ మాత్రమే. కిమ్స్ సంస్థ ఎలాంటి బిడ్ వేయలేదు" అని ఆయన స్పష్టం చేశారు. అంతకుముందు, ప్రభుత్వం నాలుగు మెడికల్ కాలేజీలకు టెండర్లు పిలవగా, ఒక్క ఆదోని కాలేజీకి మాత్రమే కిమ్స్ నుంచి బిడ్ వచ్చిందని ప్రచారం జరిగింది.

## బాక్సింగ్ క్రీడలతో శారీరక దృఢత్వంతోపాటు మానసిక ఆత్మస్థైర్యం పెంపు

**కాగజ్‌నగర్ రూరల్, డిసెంబరు 26, ప్రభాతవార్త:** బాక్సింగ్ క్రీడలతో శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఆత్మస్థైర్యం పెంపొందిస్తాయని కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ చిత్తరంజన్ అన్నారు. శుక్రవారం బాక్సింగ్ డే సందర్భంగా కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ పట్టణంలోని నేషనల్ ఫిట్‌నెస్ జిమ్, శివ బాక్సింగ్ క్లబ్‌లను సందర్శించారు. యువతకు ఉచిత బాక్సింగ్ శిక్షణ అందిస్తూ రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలకు సిద్ధం చేస్తున్న కానిస్టేబుల్ నివాస్‌ను ఈ సందర్భంగా ఎస్పీ అభినందించారు. ముందుగా అడిషనల్ ఎస్పీ హనుమాన్ చిత్రపటానికి పూలమాల వేసి, కొబ్బరికాయ కొట్టి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం క్లబ్‌లో శిక్షణ పొందుతున్న బాక్సర్లను పరిచయం చేసుకుని, బాక్సింగ్ పోటీలను ప్రారంభించారు.



తిరుపతిలో నూతన పోలీస్ జిల్లా కార్యాలయం ప్రారంభిస్తున్న సిఎం చంద్రబాబు

# రౌడీయిజం చేస్తే రాష్ట్ర బహిష్కరణ

**సాంకేతిక పరిజ్ఞానంతో నేరనియంత్రణ అవసరం**
**తిరుపతిలో కొత్త డిపిఒ ప్రారంభోత్సవంలో సిఎం చంద్రబాబు**

**తిరుపతి,డిసెంబర్ 26ప్రభాతవార్తప్రతినిధి:** రకరకాల మనస్తత్వాలతో నేరాలు చేసే నేరస్తులకంటే పోలీసులు తెలివిగా వ్యవహరించాలని ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు అన్నారు. వారెన్ని డ్రామాలు ఆడినా సాంకేతిక పరిజ్ఞానంతో పట్టుకోవాలని ఆదేశించారు. ఈ విషయంలో విజిబుల్ పోలీసింగ్ ఇన్విజిబుల్ పోలీస్ అనే విధానాన్ని అనుసరించాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. సాంకేతికతను వాడుకుని నేరనియంత్రణ చేయాలన్నారు. డ్రోన్ల ద్వారా పెట్రోలింగ్ నిర్వహించి విజువల్ ఆధారాలను సేకరించాలని సూచించారు. అత్యాధునిక సౌకర్యాలతో నిర్మించిన తిరుపతిజిల్లా పోలీసు కార్యాలయం (డిపిఒ)నూతన భవనాలను రాష్ట్రహోంమంత్రి వంగలపూడి అనిత, డిజిపి హరీశ్‌కుమార్‌గుప్తా, అనంతపురం డిఐజి షిమోషిబాజ్‌పేయి, తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడుతో కలసి సిఎం చంద్రబాబు నూతన జిల్లా పోలీసు కార్యాలయాన్ని శుక్రవారం మధ్యాహ్నం ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ రౌడీయిజం చేస్తే రాష్ట్ర బహిష్కరణే శరణ్యమన్నారు. రాజకీయ ముసుగులో నేరాలు చేస్తే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. ప్రపంచంలోనే అతిపెద్ద ధార్మికక్షేత్రానికి తిరుపతికి, తిరుమలకు వచ్చే భక్తులకు భరోసాగా పోలీసులు నిలవడం అభినందనీయమన్నారు. ప్రపంచం నలుమూలల నుండి వచ్చే భక్తులకు భద్రతాభావం కల్పించాల్సిన బాధ్యత పోలీసులదేనని సిఎం స్పష్టం చేశారు. కలియుగవైకుంఠం శ్రీవేంకటేశ్వరస్వామి నెలకొన్న ఈ ప్రాంతం పవిత్రతను కాపాడేలా పోలీసులు చర్యలు చేపట్టాలని సిఎం ఆదేశించారు. వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని పోలీసు వ్యవస్థ అత్యంత అప్రమత్తంగా వుండాలని నిర్దేశం చేశారు. భక్తులకు ఎక్కడా చిన్న అసౌకర్యం కలగకుండా, ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా జాగ్రత్త వహించాలని ఆదేశాలిచ్చారు.

- రౌడీయిజంపై ఉక్కుపాదం:సిఎం

రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణ విషయంలో రాజీ పడేప్రసక్తే లేదని ముఖ్యమంత్రి చంద్రబాబు తిరుపతిలో హెచ్చరించారు. కొందరు రాజకీయ ముసుగులో ఉండి రౌడీయిజం చేస్తామంటే కుదరదని, సెటిల్‌మెంట్లు బెదిరింపులకు పాల్పడితే కఠినంగా వ్యవహరిస్తామని అన్నారు. రౌడీయిజం చేసే వారిని రాష్ట్రబహిష్కరణ చేస్తామని హెచ్చరిక చేశారు. అక్రమాలకు పాల్పడితే సొంత పార్టీ వారైనా సరే జైలుకు పంపిన చరిత్ర తమదని సిఎం వ్యాఖ్యానించారు. గత ప్రభుత్వ హయాంలో శాంతిభద్రతలు పూర్తిగా భ్రష్టుపట్టాయని, తిరుమల పవిత్రతను దెబ్బతీశారని విమర్శించారు. రోడ్లు బ్లాక్‌చేయడంచ రప్పారప్పా లాడించడం ఏమిటో ఎవరికీ అర్థంకావడం లేదన్నారు. బంగారుపాళ్యంలో మామిడికాయలు తొక్కించారని, గుంటూరులో ఓ వ్యక్తిని కాన్వాయ్‌క్రింద తొక్కించి పొదల్లో పారేసి పోయారని అన్నారు. ఈ తరహా ఘటనల్లో సిసికెమెరాలు, డ్రోన్ల ద్వారా ఆధారాలు పెట్టుకోవాలన్నారు.

## విఆర్ఎస్ నిర్ణయం వెనక్కి తీసుకుంటే తీవ్ర చర్యలుంటాయని బెదిరించారు

**మాజీ ఐపిఎస్ ప్రవీణ్ ప్రకాష్ వెల్లడి**

**విజయవాడ,డిసెంబరు 26,ప్రభాతవార్త ప్రతినిధి :** స్వచ్ఛంధ పదవీ విరమణ(వీఆర్ఎస్) ధరఖాస్తు వెనక్కి తీసుకుంటే తీవ్ర పరిణామాలుంటాయని అప్పట్లో తనను కొందరు బెదిరించారని మాజీ ఐఏఎస్ అధికారి ప్రవీణ్ ప్రకాష్ తెలిపారు. ఒక యూ ట్యూబ్ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈ విషయం చెప్పారు. 'సర్వీసు నుంచి వెళ్ళిపోయావు అదే నీకు శిక్ష. మళ్ళీ సర్వీసులోకి వస్తానని డ్రామాలు చేస్తే...తీసుకుంటాం. కానీ ఆ తర్వాత తీవ్రమైన చర్యలుంటాయి' అని కొందరు తనకు బెదిరింపు సందేశాలు పంపినట్లు ప్రవీణ్ ప్రకాష్ పేర్కొన్నారు. అయితే వారి పేర్లను ఆయన వెల్లడించలేదు. బెదిరింపులు వచ్చిన తర్వాత కూడా తాను అప్పటి సిఎస్ నీరబ్‌క ఉమార్ ప్రసాద్‌ను కలిసి తన మనసులో మాట చెప్పానని, ఆయన కూడా వద్దని సలహా ఇచ్చారని తెలిపారు. నువ్వు ధరఖాస్తు చేసినా ప్రభుత్వం తిరస్కరిస్తుందని నీరబ్‌కుమార్ తనతో చెప్పినట్లు ప్రవీణ్ ప్రకాష్ పేర్కొన్నారు. '2024లో కూటమి అధికారం లోకి వచ్చాక నాకు పోస్టింగ్ ఇవ్వలేదు. 21 రోజుల్లోనే వీఆర్ఎస్‌కి ధరఖాస్తు చేశాను. నా నిర్ణయం మా ఇంట్లో ఎవరికీ ఇష్టం లేదు. నా తల్లిదండ్రులు తీవ్ర ఒత్తిడికి లోనయ్యారు. అది చూడలేక వీఆర్ఎస్ నిర్ణయాన్ని పున :పరిశీలించాలని ప్రభుత్వాన్ని కోరాలనుకున్నాను' అని తెలిపారు.

## ప్రజా క్షేమమే ముందు...రాజకీయాలు తర్వాత

**- ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్**



**విజయవాడ, డిసెంబర్ 26:** మాత్రమే కాదు...అసలైన రాజనీతిజ్ఞుడు. ప్రతి పక్ష నాయకుడూ ఆయన నుంచి స్ఫూర్తి పొందాలని ఏపీ డీ సీం పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు.. ఆయన మార్గనిర్దేశకత్వం లోనే ప్రజాక్షేమం ముందూ...రాజకీయాలు ఆ తర్వాతే అని గట్టిగా నమ్ముతున్నా...ఇదే మన ధర్మం' అని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వాజ్‌పేయి జన్మదినం సందర్భంగా ఎక్స్ వేదికగా చేసిన ట్విటో లో వ్యాఖానించారు. 'అధికారం ఆట కొనసాగుతూ ఉంటుందని, పార్టీలు వస్తాయని, పోతాయని, ప్రభుత్వాలు ఏర్పడతాయి, కూలతాయని...కానీ దేశం ఉండాలని, ఆ దేశం లో ప్రజాస్వామ్యం అమరంగా ఉండి తీరాలని వాజ్‌పేయి 1996లో పార్లమెంట్ ప్రసంగంలో చెప్పిన మాటలు ఎప్పుడూ గుర్తుంటాయి. అవి ప్రజాస్వామ్య విలువల పట్ల మన భాధ్యతను ఎప్పుడూ గుర్తు చేస్తుంటాయి. ఆయన పోఖ్రాన్ అణుపరీక్షలతో భారత్ వ్యూహాత్మక బలాన్ని నొక్కి చెప్పారు. స్వర్ణ చతుర్భుజి, జాతీయ రహదారులతో దేశవ్యాప్తంగా అనుసంధానం పెంచారు. ఆయన ఆదర్శాలు ఇప్పటికే మార్గనిర్దేశం చేస్తున్నాయి'అని పవన్ కళ్యాణ్ కొనియాడారు.

## పిపికి కేంద్ర సాయం - ఆరోగ్యమంత్రి సత్యకుమార్‌యాదవ్

### కేంద్ర మంత్రి జెపి నడ్డాకు లేఖ

**విజయవాడ,డిసెంబరు 26,ప్రభాతవార్తప్రతినిధి:** వైద్య కళాశాలలు, ఆరోగ్య సేవల రంగంలో ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్య (పీపీపీ) విధానానికి సహకారం అందిస్తామని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది, ఈ విధానాన్ని కేంద్రం ఇప్పటికే అనుసరిస్తుంది. వైద్యరంగంలో పీపీపీ విధానం ప్రాధాన్యాన్ని, కేంద్రం అమలు చేస్తున్న పథకాల్ని వివరిస్తూ రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్‌కు కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ మంత్రి జేపీ నడ్డా ఒక లేఖ రాశారు. పీపీపీ విధానంలో చేపట్టే ప్రాజెక్టుల్లో కేంద్రం మూలధన వ్యయంలో 30 నుంచి 40 శాతం వరకు , నిర్వహణ వ్యయంలో 25 శాతం వరకు నిధులుగా అందిస్తుందని వెల్లడించారు. ఇప్పటికే ఉన్న వైద్య కళాశాలల ఆధునికీకరణ, కొత్త వాటి నిర్మాణం, సహా ఆరోగ్యరంగ మౌలిక వసతుల అభివృద్ధికి వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ (వీజీఎఫ్) కింద ఈ సంవత్సరం అక్టోబరు నుంచి ఇప్పటివరకు రూ. 2వేల కోట్ల విలువైన ప్రాజెక్టులను కేంద్రం సూత్రప్రాయంగా ఆమోదించినట్లు ఆయన పేర్కొన్నారు.

ఈ రంగంలో పీపీపీ విధానాన్ని కేంద్రం ప్రోత్సహిస్తోందని, రాష్ట్ర ప్రభుత్వాలూ దీన్ని అందిపుచ్చుకోవాలని ఆయన సూచించారు. అందులోని ముఖ్యాంశాలను వైద్య, ఆరోగ్యశాఖ మీడియాకు విడుదల చెసింది. దేశంలో ఇప్పటివరకు రూ. 2వేల కోట్లతో ప్రాజెక్టులు వీజీఎఫ్ కింద ఆమోదించినట్లు ఆయన వివరించారు. వైద్య కళాశాలల నిర్మాణం, ఆసుపత్రుల అభివృద్ధి, రోగనిర్ధారణ సేవలు, సంచార వైద్యం, దయాలసిస్‌లను పీపీపీ విధానంలో ప్రారంభించామన్నారు. 20 రాష్ట్రాల్లో 919 దయాలసిస్ సెంటర్లు పీపీపీ పద్ధతిలో నడుస్తున్నాయన్నారు. పెరుగుతున్న డిమాండ్‌కు అనుగుణంగా వైద్య కళాశాలల నిర్మాణం, ఆసుపత్రుల ఆధునికీకరణ, ఇతర మౌలిక సదుపాయాల కల్పనతో పాటు నాణ్యమైన క్లినికల్, నాన్‌క్లినికల్ సేవలు అందించినట్లు నడ్డా తెలిపారు.

## ఆ మూడురోజులు భక్తుల రద్దీనియంత్రణ సాధ్యమేనా?

**- టోకెన్లు లేకున్నా కొండకు రమ్మని పిలుపు! - సౌకర్యాలపై కనిపించని వ్యూహాత్మక అడుగులు**

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** సాధారణరోజుల్లోనే తిరుమలకు లక్షమందివరకు భక్తులు చేరుకొంటున్న తరుణంలో పవిత్రమైన వైకుంఠద్వార దర్శనాలకు మరింతమంది భక్తులు రెట్టింపుసంఖ్యలోతరలివచ్చే అవకాశం స్పష్టమవుతోంది. భారీగా భక్తులు డిసెంబర్ 30,31,జనవరి 1తేదీల్లో ఆ మూడురోజులు ప్రత్యేక పర్వదినాల్లో తిరుమలపైకి చేరుకుంటే అందరికీ దర్శనం చేయించకపోయినా కనీసం కొండంతా నిరీక్షించే భక్తజనానికి వసతి, అన్నప్రసాదాలు, తాగునీరు సౌకర్యాలు కల్పించడం మాత్రం మాటల్లోచెప్పలేనిదికాదనేది అంచనావేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆ మూడురోజులు తిరుపతి అలిపిరిలోనే టోకెన్లు లేని భక్తులను కొంతవరకు నియంత్రించడం తప్పనిసరి పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఇప్పటికే ఈ యేడాధి ఆఖరులో ఆపదమొక్కులవాడు అనాధరక్షకుడు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనం కోసం భారీగా తరలిరావడంతో ఏడుకొండలు జనసంద్రంగా మారింది. వచ్చిన వారంతా ఎక్కడబడితే అక్కడ నిరీక్షిస్తుండటం, ఆలయం ముందు ప్రత్యేక షెడ్లలో తలదాచుకోవడం, ఆలయం వెలుపల క్యూలైన్లలో పడిగాపులు కాస్తుండటం కనిపిస్తోంది. ఇప్పటికే చాలావరకు వీరికి సేవలందించలేక శ్రీవారి సేవకులు, సిబ్బంది కొంత ఇబ్బందులు పడుతున్నారు. అలాంటిది మరో మూడురోజుల్లో మొదలుకానున్న పవిత్రమైన వైకుంఠ ఏకాదశి(30వతేదీ), ద్వాదశి(31న), త్రయోదశి(జనవరి 1నూతన ఆంగ్ల సంవత్సరం)రోజుల్లో ఆన్‌లైన్‌లో ఇడిప్‌లో జారీచేసిన 1.89లక్షల టోకెన్లు అందుకున్న భక్తులకు మాత్రమే ఆలయంలోనికి అనుమతిఉంటుందని టిటిడి అధికారులు ప్రకటించారు. మరీ టోకెన్లు లేకున్నా తిరుమలకు ఊహించలేనంత మంది భక్తులు తమిళనాడు, కర్నాటక తెలుగురాష్ట్రాల నుండి తరలివస్తే వారికి ఎక్కడ సదుపాయాలు కల్పించగలరనేది కూడా టిటిడి పాలకమండలి, టిటిడి అధికారులు సమాలోచనలు చేస్తున్నా సాధ్యపడదనేది టిటిడి ఉద్యోగుల వాదనలు. మరీ తొలిమూడురోజులు ఎటువంటి టోకెన్ లేని భక్తులను తిరుమలకు రమ్మని పిలవడం శుభపరిణామమే అయినా వారికి దర్శనాలు కల్పించలేమనేది స్పష్టంగా తెలియజేయాల్సిన అవసరం కూడా ఉంది. ఇందుకు తిరుపతి అలిపిరి ప్రవేశద్వారం, కాలినడక మార్గాలు, సప్తగిరి తనిఖీకేంద్రం ప్రాంతాల్లో టిటిడి ఉద్యోగులు, పోలీసులు, విజిలెన్స్ సిబ్బంది జాగరూకతతో వ్యవహరించి భక్తులకు అవగాహన కల్పించడం ఇప్పుడు ముందున్న ప్రధాన సమస్య. మరీ అలా సామాన్యభక్తులు సంయమనంతో వ్యవహరిస్తారా అనేది కూడా టిటిడి అదికారుల్లో ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. ప్రతి ఏటా వైకుంఠ ఏకాదశి, ద్వాదశి రోజుల్లో తిరుమలకు భారీగా చేరుకుంటే భక్తులు తమను దర్శనాలకు అనుమతించడంలేదని నిరసనలు తెలియజేసిన సందర్భాలు ప్రతి ఏడాది చవిచూస్తున్నవే. అలాంటిది అందరినీ తిరుమలకు రమ్మని పిలిస్తే మరీ టోకెన్ లేని భక్తులకు దర్శనాల మాటమాత్రం దేవుడెరుగని వదిలేస్తారా?లేక వ్యూహాత్మకంగా, ప్రణాళికాబద్ధంగా కదులుతారా అనేది మరో మూడురోజుల్లో తేలిపోనుంది. అయితే టిటిడి అధికారులు, పోలీసు అధికారులు కూడా ఈ ఏడాది జనవరిలో తిరుపతిలో వైకుంఠద్వార దర్శన టోకెన్లు జారీ సమయంలో చోటుచేసుకున్న అవాంఛనీయ ఘటనలతో పూర్తిగా ఆన్‌లైన్‌లోనే దర్శనం.

## భీమవరం నూతన డీఎస్పీగా రఘువీర్ విష్ణు బాధ్యతల స్వీకరణ

**- డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజుతో మర్యాదపూర్వక భేటీ**

**విజయవాడ,డిసెంబరు 26,ప్రభాతవార్తప్రతినిధి:** పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం సబ్‌డివిజన్ నూతన డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (డీఎస్పీ)గా రఘువీర్ విష్ణు శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. అనంతరం ఆయన ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ స్పీకర్, ఉండి ఎమ్మెల్యే రఘురామకృష్ణరాజును భీమవరంలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఉండి నియోజకవర్గంలో శాంతిభద్రతల పరిరక్షణపై రఘురామ దిశా నిర్దేశం చేశారు. శాంతిభద్రతల విషయంలో ఎలాంటి ఒత్తిళ్లకు లొంగకుండా, రాజీ పడకుండా పనిచేయాలని ఆయన స్పష్టం చేశారు. శుక్రవారం ఉదయం బాధ్యతలు స్వీకరించిన వెంటనే డీఎస్పీ రఘువీర్ విష్ణు, డిప్యూటీ స్పీకర్‌తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా నియోజకవర్గ భద్రతపై వీరి మధ్య చర్చ జరిగింది. నేరాల నియంత్రణ, పర్యవేక్షణ కోసం ఉండి నియోజకవర్గం మొత్తం సీసీ కెమెరాల నిఘా నీడలోకి తీసుకురావాలని నిర్ణయించినట్లు రఘురామ తెలిపారు. "నియోజకవర్గం మొత్తం సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తాం. శాంతిభద్రతల విషయంలో రాజీ పడొద్దు" అని డీఎస్పీకి స్పష్టం చేశారు. దీంతో పాటు భీమవరం పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణపైనా చర్చించారు. నూతన డీఎస్పీగా బాధ్యతలు చేపట్టిన రఘువీర్ విష్ణు గతంలో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ)లో పనిచేశారు. అంతేకాకుండా ఐక్యరాజ్యసమితి శాంతి పరిరక్షక దళంలో భాగంగా కొసావోలో కూడా సేవలు అందించిన అనుభవం ఆయనకుంది. నిన్నటి వరకు పనిచేసిన డీఎస్పీ జయసూర్యను డీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ప్రభుత్వం బదిలీ చేసింది .

## బాలకళాకారుల నృత్యప్రదర్శనలు అద్భుతం

**తిరుపతి,డిసెంబర్ 26ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీకృష్ణనటరాజాలయం తిరుపతి నృత్యదర్శకుడు కొండారవి నేతృత్వంలో మహతి కళాక్షేత్రంలో బాకళాకారుల నృత్యప్రదర్శనాలు అద్భుతంగా సాగుతున్నాయి. శుక్రవారం సాయంత్రం మహతి కళాక్షేత్రంలో శాస్త్రీయ జానపద నృత్యాలు ఎంతో ఆహ్లాదంగా జరిగాయి. నృత్యోత్సవాల్లో పాల్గోన్న చిన్నారులందరికీ బాలపురస్కారాలు, జ్ఞాపికలు, ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈనాటి బాలకళాకారులే రేపటి ప్రతిభగల కళాకారులుగా ఎదుగుతారని, మన సంస్కృతి సంప్రదాయాలు ఈ నృత్యోత్సవాల ద్వారా ప్రేక్షకులకు తెలియజేస్తున్నారని తిరుపతి జిల్లా రవాణాశాఖ అధికారి కొర్రపాటి మురళీమోహన్ తెలిపారు. రాయలసీమ రంగస్థలి కళాసంస్థ ఛైర్మన్ గుండాల గోపీనాధరెడ్డి , కెఎన్ రాజ తదితరులు పాల్గొన్నారు.

## బివి ఛానల్, 13 షేర్ ఛానల్ ఆధునీకరణ పనులకు రంగం సిద్ధం

**విజయనగరం , డిసెంబర్ 26 (ప్రభాతవార్త ప్రతినిధి )** గజపతినగరం నియోజకవర్గంలో సుదీర్ఘకాలంగా సాగునీటి తరలింపునకు ఇబ్బందిగా మారిన బివి ఛానల్, 13 షేర్ చానల్ ఆధునీకరణ పనులకు రంగం సిద్ధమైంది. సుదీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న కెనాల్ ఆధునీకరణ పనులను ఈ ప్రాంత ప్రజల కోరిక మేరకు పరిష్కరించేందుకు మంత్రి కొండపల్లి శ్రీనివాస్ నీటిపారుదల శాఖ అధికారులతో కలిసి గజపతినగరం మండలం గంగచోళ్లపెంట గ్రామపంచాయతీ పరిధిలోని పట్రువాడ గ్రామం వద్ద సాగునీటిని తరలించే ఇరిగేషన్ ఛానల్ ను శుక్రవారం మంత్రి అధికారులతో కలిసి పరిశీలించారు. ఇరిగేషన్ కెనాల్ అలైన్మెంట్ ను మార్చి, కేనాల్ ను ఆధునికరించి బివి ఛానల్ ద్వారా సాగయ్యే 11 వందల ఎకరాలకు, 13 షేర్ ఛానల్ ద్వారా 14 వందల ఎకరాలకు ఆయకట్టును స్థిరీకరించే ప్రయత్నాలను మంత్రి ప్రారంభించారు. ఈ రెండు చానళ్లను ఆధునీకరించడం ద్వారా ఈ ప్రాంతంలో సాగునీటి ఇబ్బందులను రూపుమాపి రెండవ, మూడవ పంటలకు సాగునీరు అందించే అవకాశం కలుగుతుందని, ఈ పనులకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి అనుమతి సాధించి త్వరగా పరిష్కరిస్తామని తెలిపారు.

# తిరుమల సమాచారం

## మానసిక సంతృప్తే నిజమైన సంతోషం

**- ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్‌భగవత్**



**తిరుమల, డిసెంబర్ 26ప్రభాత వార ప్రతినిధి:** మనిషికి నిజమైన సంతోషం మానసిక సంతృప్తిలోనే ఉందని ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్‌సింగ్ భగవత్ అన్నారు. మనిషికి సుఖ దు:ఖాలు తాత్కాలికమేనని మనసుకు తృప్తిలేకపోతే ఆనందం ఉండదని అభిప్రాయపడ్డారు. శుక్రవారం ఉద యం తిరుమలలో ఆలయం వద్దకు చేరుకున్న మోహన్‌భగవత్‌కు టిటిడి ఇఒ అనిల్‌కుమార్‌సింఘాల్, అదనపు ఇఒ వెంకయ్యచౌదరి ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం స్వాగతం పలికారు. తొలుత ధ్వజస్తంభానికి నమస్కరించి శ్రీవారిని దర్శించుకున్నారు. మొక్కులు చెల్లించుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఇఒ సింఘాల్ ,అర్చకులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. తిరుపతిలో జరిగే కార్యక్రమానికి విచ్చేసిన ఆర్ఎస్ఎస్ చీఫ్ శుక్రవారం ఉదయం శ్రీవారిని దర్శించుకుని వెళ్ళారు.

## అందరిపై శ్రీవారి ఆశీస్సులుండాలి: ప్రముఖులు



**తిరుమల,డిసెంబర్ 26ప్రభాతవార్తప్రతినిధి:** రాబోయే నూతన ఆంగ్ల సంవత్సరంలో కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులు ప్రజలందరిపై కలగాలని ,అందరూ సుఖసంతోషాలతో ఉండాలని ప్రముఖులు కోరుకున్నారు. శుక్రవారం తమిళనాడు గవర్నర్ టి.రవి,ఏపి డిజిపి హరీశ్‌కుమార్‌గుప్త, మాజీక్రికెటర్ వెంకటేశ్‌ప్రసాద్, బిసిసిఐ ఉపాధ్యక్షుడు రాజీవ్‌శుక్ల వేర్వేరుగా ఉదయం విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో వెంకన్నను దర్శించుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## జనసంద్రంగా తిరుమల - సర్వదర్శనానికి 26 గంటలు



**తిరుమల,డిసెంబర్ 26ప్రభాతవార్తప్రతినిధి:** వారాంతం సెలవులు ,ధనుర్మాసంలో శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానికి భక్తులతో తిరుమల జనసంద్రంగా మారింది. శుక్రవారం ఉదయానికి భక్తులు పోటెత్తుతున్నారు. భారీగా భక్తులు దేశంనలుమూలల నుండి తరలిరావడంతో తిరుమలలోని వైకుంఠమ్ 1,2 క్యూకాంప్లెక్స్‌లు, నారాయణగిరి షెడ్లు నిండిపోయాయి. ఆలయం వెలుపల క్యూలైన్లు మూడుకిలోమీటర్లు శిలాతోరణం వరకు చేరాయి. శ్రీవారి సాధారణ సర్వదర్శనానికి 26గంటలు సమయం పడుతోంది. టైమ్‌స్లాట్ టోకెన్లు భక్తులకు 10గంటలు సమయం పడుతుండగా ప్రత్యేక ప్రవేశ దర్శనాల భక్తులకు ఏడు గంటలు సమయం కేటాయిస్తున్నారు. పెరిగిన విపరీత రద్దీతో తిరుమలలో శ్రీవారి సేవకులతో భక్తులకు నిరంతరాయంగా అన్నప్రసాదాలు, పాలు, టీ పంపిణీ చేస్తున్నారు. సాయంత్రం వరకు 43వేలమంది భక్తులకు మహాలఘు దర్శనం చేయించారు.

## భారీగా పెరిగిన చికెన్, కోడిగుడ్ల ధరలు

**- డిమాండ్‌కు తగ్గ ఉత్పత్తి లేకపోవడంతో పెరిగిన ధరలు**

**విజయవాడ,డిసెంబరు 26,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో కోడిగుడ్ల ధరలు భారీగా పెరిగాయి. అదే రీతిలో కోడి మాంసం ధరలు రోజు రోజుకు ప్రియంగా మారుతున్నాయి. మార్కెట్‌లో డిమాండ్ ఒక్కసారిగా పెరగడం, ఫీడ్ ధరలు అధికమవడం, రవాణా ఖర్చులు పెరగడం వంటి కారణాలతో కోడి మాంసం ధరలు ఆకాశాన్ని తాకుతున్నాయి. ఈ ధరల పెరుగుదల సామాన్య ,మధ్యతరగతి ప్రజలపై ఆర్థికంగా తీవ్ర ప్రభావం చూపుతోంది. గతంతో పోలిస్తే కిలో కోడి మాంసం ధరలు గణనీయంగా పెరగగా, కోడిగుడ్ల ధరలు కూడా మరింత భారంగా మారాయి. ధరల పెరుగుదల కారణంగా మధ్యతరగతి కుటుంబాలు చికెన్ కొనేందుకు భయపడుతున్నారు. రాబోయే రోజుల్లో ధరలు మరింత పెరిగే అవకాశముందని వ్యాపారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వరుసగా పండుగలు రావడంతో చికెన్, గుడ్డుకు ఒక్కసారిగా భారీ డిమాండ్ పెరగడంతో పాటు డిమాండ్‌కు తగినంత ఉత్పత్తి లేకపోవడం వల్ల గత నెల రోజులుగా ధరలు విపరీతంగా పెరిగాయని వ్యాపార వర్గాలు చెబుతున్నాయి. వచ్చే నెలలో సంక్రాంతి పండుగ ఉండటంతో మరో నెల రోజుల పాటు ఈ ధరల పెరుగుదల కొనసాగవచ్చని వ్యాపార నిపుణులు అంచనా వేస్తున్నారు.

## పవన్ కల్యాణ్ వ్యక్తిగత హక్కులకు ఢిల్లీ హైకోర్టు రక్షణ

**- ఆయన పేరు, ఫొటో, వాయిస్‌ను వాణిజ్యపరంగా వాడొద్దని ఆదేశం**
**- ఫ్లిప్‌కార్ట్, అమెజాన్ వంటి సంస్థలకు కీలక సూచనలు**
**- ఏఐ, డీప్‌ఫేక్‌ల ద్వారా కంటెంట్ సృష్టిపైనా ఆంక్షలు**

**విజయవాడ,డిసెంబరు 26,ప్రభాత వార్తప్రతినిధి:** టాలీవుడ్ పవర్ స్టార్, ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు ఢిల్లీ హైకోర్టులో భారీ ఊరట లభించింది. ఆయన పేరు, చిత్రం, గొంతు, వ్యక్తిగత గుర్తింపులను ఎలాంటి అనుమతి లేకుండా వాణిజ్య ప్రయోజనాల కోసం దుర్వినియోగం చేయకుండా పలు ఆన్‌లైన్ సంస్థలు, ఏఐ ప్లాట్‌ఫారమ్‌లు, వెబ్‌సైట్లపై మధ్యంతర ఉత్తర్వులు (యాడ్‌ఇంటరిమ్ ఇంజంక్షన్) జారీ చేసింది. తన వ్యక్తిగత, ప్రచార హక్కులకు (పర్సనాలిటీ అండ్ పబ్లిసిటీ రైట్స్) భంగం కలుగుతోందని ఆరోపిస్తూ పవన్ కల్యాణ్ దాఖలు చేసిన పిటిషన్‌పై జస్టిస్ మన్మీత్ ప్రీతమ్ సింగ్ అరోరాతో కూడిన ఏకసభ్య ధర్మాసనం ఈ ఎక్స్‌పార్టీ ఆదేశాలు ఇచ్చింది. మూడు దశాబ్దాలుగా సినీ, రాజకీయ రంగాల్లో ఉన్న పవన్ కల్యాణ్‌కు గణనీయమైన వాణిజ్య బ్రాండ్ విలువ ఉందని, ఆయన వ్యక్తిగత హక్కులను కాపాడాల్సిన అవసరం ఉందని కోర్టు అభిప్రాయపడింది. పలు సంస్థలు పవన్ కల్యాణ్ అనుమతి లేకుండా ఆయన ఫొటోలతో టీ షర్టులు, కప్పులు, పోస్టర్లు వంటివి అమ్ముతున్నాయని, ఏఐ టూల్స్ ద్వారా ఆయన గొంతు, ఫొటోలను వాడుతున్నారని, సోషల్ మీడియాలో ఫేక్ పేజీలు నిర్వహిస్తున్నారని పవన్ తరఫు న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. దీనివల్ల పవన్‌కు పూడ్చలేని నష్టం వాటిల్లుతుందని ధర్మాసనం పేర్కొంది.

ఈ నేపథ్యంలో ఫ్లిప్‌కార్ట్, అమెజాన్, మీషో వంటి ఈకామర్స్ వేదికల నుంచి అలాంటి ఉత్పత్తులను తక్షణమే తొలగించాలని ఆదేశించింది. వాటిని అమ్ముతున్న విక్రయ దారుల కేవైసీ వివరాలను పిటిషనర్‌కు అందించాలని సూచించింది. పవన్ పేరును దుర్వినియోగం చేస్తున్న వెబ్‌సైట్ లింకులను వారం రోజుల్లోగా తొలగించాలని స్పష్టం చేసింది. అయితే, ఫ్యాన్ పేజీలకు మాత్రం కొన్ని షరతులతో మినహాయింపు ఇచ్చింది. అవి ఖిఫ్యాన్ పేజీఖి అని స్పష్టమైన డిస్‌క్లెయిమర్ ఇవ్వాలని, లేనిపక్షంలో వాటిని కూడా నిలిపివేయాలని ఆదేశించింది. తదుపరి విచారణను ఫిబ్రవరి 9వ తేదీకి వాయిదా వేసింది.

## విజయవాడ- హైదరాబాద్ జాతీయ రహదారిపై భారీ రద్దీ

**విజయవాడ,డిసెంబరు 26,ప్రభాత వార్తప్రతినిధి:** క్రిస్మస్ సెలవులు ముగియడంతో హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారి భారీ ట్రాఫిక్ రద్దీతో నిండిపోయింది. క్రిస్మస్ అనంతరం ఆఫీసులు, కాలేజీలు, పాఠశాలలు తిరిగి ప్రారంభం కావడంతో ఒకేసారి లక్షలాది మంది హైదరాబాద్ వైపు ప్రయాణం చేయడంతో రహదారిపై వాహనాల ఒత్తిడి విపరీతంగా పెరిగింది. ప్రత్యేకంగా పంతంగి, చౌటుప్పల్, కోర్లపాడు టోల్ గేట్ల వద్ద కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. నేషనల్ హైవే 65పై ఔటర్ రింగ్ రోడ్ నుంచి అబ్దుల్లాపూర్‌మెట్, హయత్‌నగర్, చౌటుప్పల్ వరకు ట్రాఫిక్‌తో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విజయవాడ సమీపంలో ఫ్లైవోరు దిగువన.

గొల్లపూడి ఎ1 సెంటర్, ఇబ్రహింపట్టణం రింగ్‌సెంటర్, కీసర టోల్‌ప్లాజా, గట్టుభీమవరం టోల్‌ప్లాజా దగ్గర వాహనాలు నిలిచాయి. కొన్ని ప్రాంతాల్లో గంటల తరబడి వాహనాలు కదలని పరిస్థితి నెలకొంది.

వార్త


గౌరవం అన్నది పదవులు హోదాలు పొందడంలో లేదు. పదవులు గౌరవాదులకు మనం అర్హులం అనే భావనలోనే గౌరవం ఉంటుంది.

-అరిస్టాటిల్

# స్వచ్ఛమైన గాలికి పన్నుల అవరోధమా!


రాజధాని అయినా, ఓ కుగ్రామమైనా, ఊరంతా పొగమంచు లేదా కాలుష్యం ఒకే తెరగా కమ్మేస్తోంటే ఎన్నాళ్లు ఊరుకుంటాం? దానికి పరిష్కారమేమిటో అంతుచిక్కకపోతే ఏంచేయాలి? ఇవన్నీ న్యాయస్థానాలను, పాలకుల్ని వేధిస్తున్న ప్రశ్నలు. ఢిల్లీలో కాలుష్య స్థాయి ఆందోళనకరంగా ఉందని అందరూ చెప్తున్న మాటే! శాస్త్రజ్ఞులు, కాలుష్య మండలి అధికారులు సైతం ఒకే మాట. ఢిల్లీలో కాలుష్యం పెచ్చుపెరిగిపోతే ఊరు మొత్తం ఇంట్లో కూర్చోవాల్సిందే. ఢిల్లీ కాలుష్యస్థాయిని గుర్తించడంలో ఎవరి అంచనా వారిది. ఒకేసారి 20 సిగరెట్లు కాలిస్తే మానవ దేహం ఎంత ఇన్‌ఫెక్షన్‌కు గురౌతుందో అంతేస్థాయిలో ఉందని ఒక అంచనా గతంనుంచే వస్తోంది. ఢిల్లీలో రెండు రోజులుంటే తనకు ఇన్‌ఫెక్షన్ సోకడం ఖాయమని కేంద్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ అంటున్నారు. ఎవరెంత బాగా బాధపడితే వారంతగా తన బాధను వ్యక్తం చేయగలుగుతారన్నది నిజం. అందుకే ఆయన ఫీలింగ్‌ను ఆయన చెప్పారు. ఒక పుస్తకావిష్కరణ సభలో ఆయన పలు విషయాలపై తన సొంత అభిప్రాయాలను నిర్ద్వంద్వంగా ప్రకటించారు. తన రవాణా శాఖవల్లే 40శాతం కాలుష్యం ఏర్పడ్తోందని అన్నారు. యేటా 22 లక్షల కోట్ల ఖర్చుతో శిలాజ ఇంధనాలు దిగుమతి చేసుకుంటున్న దేశం మనదని అయినా ఎక్కడో లోపం ఉందేమోనన్న సందేహం వ్యక్తం చేశారు. ఇదేరకమైన జాతీయ వాదమా! అని ప్రశ్నించారు. అంత భారీస్థాయిలో డబ్బు ఖర్చుపెట్టి దేశాన్ని కలుషితం చేస్తున్నాము. ప్రత్యామ్నాయ ఇంధనాలు, జీవ ఇంధనాలలో మనం స్వయం సమృద్ధిని సాధించలేమా? అన్నది ఆయనకు మిలియన్ డాలర్ల ప్రశ్నగా ఉదయించింది. శ్వాస పీల్చుకోలేక ఎగశ్వాసను దింపుకోలేక శ్వాసనాళాలు గడబిడ చేస్తున్నాయని తెలిసినా ఢిల్లీ ప్రజలపై 'ఎయిర్‌ప్యూరిఫైయర్లపై 18శాతం పన్ను వేసిన జిఎస్‌టి కౌన్సిల్ ఔదార్యాన్ని ఢిల్లీ హైకోర్టు ప్రస్తావించి అక్షింతలు వేసింది. ఢిల్లీలో గాలి నాణ్యత అత్యంత ప్రమాదకరస్థాయికి పడిపోయి జనం స్వచ్ఛమైన గాలికోసం ఎదురుచూస్తున్నఢిల్లీ ప్రజలకు ఈ విధమైన పన్ను శరాఘాతంలా మారింది. అంటే మూలిగే నక్కపై తాటిపండు పడిన చందాన ఇబ్బంది జరిగింది. ఎయిర్ ప్యూరిఫైయర్‌లు జీవరక్షక సాధనాలే తప్ప విలాస వస్తువులుగా ఎంతమాత్రం భావించలేం. అలాంటి పరిస్థితుల్లో వాటిపై 18 శాతం జిఎస్‌టి ఆక్షేపణీయం. ఈ మాటలన్నది ఎవరో కాదు సాక్షాత్తూ న్యాయమూర్తులే. ఒకపక్క జిఎస్‌టి భారతీయుడికి ప్రాణవాయువు అని కేంద్ర ప్రభుత్వం ఊదరకొడుతూ విస్తృత స్థాయిలో ప్రచారం చేసుకుంటూ మరోపక్క వినియోగదారుల జేబుకు చిల్లుపెట్టే స్థాయికి ఆవిభాగం చేరిందంటే నమ్మలేం. కానీ అది నిజం. వైద్యపరికరాలు ప్రాణాన్ని నిలబెడతాయి కనుక వాటి మీద ఐదు శాతం జిఎస్‌టి పన్నునే వసూలు చేస్తున్నారు. వైద్య పరికరాల జాబితాలో ఉండాల్సిన వస్తువుకు బయట ఎసిల మాదిరి విలాస వినియోగ వస్తువుగా ఎందుకు గుర్తించడం లేదని ధర్మాసనం నిలదీసింది. బుధవారం తమ ముందుకొచ్చిన వాదనలో ఢిల్లీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ దేవేంద్ర కుమార్ ఉపాధ్యాయ, జస్టిస్ తుషార్ రావుతో కూడిన ధర్మాసనం జిఎస్‌టి కౌన్సిల్ ఆలోచనను దుయ్యబట్టింది. ఈ సందర్భంగా చేసిన వ్యాఖ్యలు ఆలోచింపచేసేవిగా ఉన్నాయి.ప్రజలకు స్వచ్ఛమైన గాలినందించాల్సిన అధికారులు విఫలమయ్యారు. ప్రతి మానవుడు రోజుకి 21వేల సార్లు శ్వాసిస్తాడు. విషతుల్యమైన ఢిల్లీ కాలుష్యాన్ని పీల్చడంవలన ఊపిరితిత్తులు ఏమేరకు పాడవుతాయో అంచనా వేసుకోవచ్చు. అత్యవసర పరిస్థితిని గుర్తించైనా ఎయిర్ ప్యూరిఫైయర్‌లకు 'పన్ను' మినహాయింపు నివ్వచ్చునని ధర్మాసనం శాసించింది. ఇప్పటికిప్పుడు జిఎస్‌టి కౌన్సిల్‌సమావేశం జరపడం సాధ్యంకాదని హైకోర్టు ధర్మాసనానికిప్రభుత్వ ప్రతినిధులు కోర్టుకు నివేదించారు. భౌతికంగా సమావేశమై నిర్ణయాలు తీసుకోలేని సందర్భాలలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశమై నిర్ణయం తీసుకోవచ్చునని హుకుం జారీచేసింది. ఢిల్లీ కాలుష్య స్థాయిల తీవ్రత రీత్యా ఎయిర్ ప్యూరిఫైయర్‌లను 'మెడికల్ డివైస్'గా నిర్ణయించి జిఎస్‌టి 18 శాతం నుంచి ఐదు శాతానికి తగ్గించాలని లేదా పన్ను మినహాయించాలని కోరుతూ సుప్రీంకోర్టు న్యాయవాది కపిల్ మదన్ దాఖలు చేసిన పిటిషన్‌పై ధర్మాసనం కూలంకషంగా విచారించింది. ఈ పిటిషన్ ఆద్యంతమూ ఢిల్లీ కాలుష్యం, దాని వలన సమస్యలు, పర్యావసనాలు తదితర అంశాలపై వాదనలు జరిగాయి. ఎప్పటిలాగే ప్రభుత్వం తరపున కొంత సమయం కావాలని కోరినప్పుడు ధర్మాసనంలోని న్యాయమూర్తి ఒకరు సమయం అంటే ఎంతకాలం వేలాది మంది మరణించినప్పుడా? అని నిర్ద్వంద్వంగా ప్రశ్నించారు. ప్రతి పౌరునికి పరిశుభ్రమైన గాలి కావాలి. దానిని ఇవ్వలేని పరిస్థితి ఉంది. అలాంటప్పుడు ప్రజలకు ఎయిర్ ప్యూరిఫైయర్‌లు అందుబాటులో ఉంచడం అత్యంత ఆవశ్యకమని ధర్మాసనం అభిప్రాయపడింది. ఢిల్లీ కాలుష్యంపై ఆందోళన చెందని వారుండరు. పలుసందర్భాల్లో సుప్రీంకోర్టు కూడా అన్నిటికీ అతీతమై దీర్ఘకాలిక పరిష్కారం కావాలని సూచించింది. శుక్రవారం ఉదయం హానికరమైన పొగమంచు ఢిల్లీలోని దాదాపు అన్ని ప్రాంతాలను కమ్మేసింది. దృశ్యనాణ్యత బాగాపడిపోయింది. ఢిల్లీలో ఎన్‌సిఆర్ పరిధిలో గాలి నాణ్యత సూచీని అంచనా వేయగా గురువారం ఏక్యూఐ 220గా నమోదైనట్లు కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి వెల్లడించింది. వీటన్నిటిని అధిగమించాలంటే సమస్య వచ్చినప్పుడు ఆందోళన చెందడం కన్నా పటిష్ట ప్రణాళికలు, నిర్ణయాలతో సమస్య నుంచి గట్టెక్కడం అవసరం.

అదృష్టం కోసం కాచుకు కూర్చునే వ్యక్తి రాత్రిభోజనం తనకు ఎక్కడ దొరుకుతుందనేది ఖచ్చితంగా చెప్పలేడు.



ఫ్రాంక్లిన్

ధైర్యం, పట్టుదల, ఆత్మ విశ్వాసం ఈ మూడింటితోనే చాలా మంది సామాన్యులు నాయకులైనారు.



మహాత్మా గాంధీ

# ప్రజావాక్కు



## విద్యుత్ వాహనాలే సరైన పరిష్కారం

**పర్యావరణ**పరిరక్షణ,ఇంధనభద్రత అనేసవాళ్లకు విద్యుత్ వాహనాలే సరైన పరిష్కారం. పెరుగుతున్న చమురు ధరలు,కాలుష్య కోరలనుండి దేశాన్నిరక్షించేందుకు కేంద్ర ప్రభుత్వం పీఎం ఈడ్రైవ్ వంటి పథకాల ద్వారా భారీ ప్రోత్సాహకాలు అందిస్తోంది.దాదాపురూ.10,900 కోట్ల వ్యయంతో అమలవుతున్న ఈ పథకం ద్వారా ద్విచక్ర, త్రిచక్ర వాహనాల కొనుగోలుపై గణనీయమైన రాయితీలు లభిస్తున్నాయి.గణాంకాలప్రకారం,2025 నాటికి దేశంలో ఈవీల సంఖ్య 65 లక్షలకు చేరడం, ఏడాదిలోనే 34 శాతం వృద్ధి నమోదు కావడం శుభపరిణామం. కర్ణాటక 'ఈవీ రాజధాని'గా ఎదుగుతుండగా, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్ వంటి రాష్ట్రాలు వేగంగా విస్తరిస్తున్నాయి. ప్రస్తుతం ఉన్న 30 వేల ఛార్జింగ్ కేంద్రాలను భవిష్యత్తు అవసరాల కోసం 15 లక్షలకు పెంచాల్సి ఉంది.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## విరమించిన కార్యాచరణ

**ఎట్టకేలకు** కేంద్ర ప్రభుత్వం తాను ఖనిజాలకోసం దాదాపు 800 కిలోమీటర్ల మేర విస్తరించి ఉన్న ఆరావళి పర్వత శ్రేణుల మధ్య భూగర్భ ఖనిజాలను వెలికి తీయడానికి ప్రాథమికంగా సమ్మతించినా, అపోజిషన్ నాయకులు ఇతర మేధావులు ప్రకృతి సిద్ధంగా ఏర్పడిన ఆరావళి శిఖర శ్రేణుల విధ్వంసం వలన కలిగే ప్రకృతి విలయాలను విశదీకరించడం వలన కాబోలు కేంద్ర ప్రభుత్వం తన కార్యాచరణను విరమించుకుని మంచిపని చేసింది.

- ఎన్. రామలక్ష్మి,సికింద్రాబాద్

## గురువుల పిల్లలకు సీట్లు ఇవ్వాలి

**తెలంగాణ** రాష్ట్రంలోని ఎస్సీ ఎస్టీబీసీ మైనారిటీ గురుకులాలలోని గురువుల యొక్క పిల్లలకు 2026-2027 విద్యా సంవత్సరం నుండి గురుకుల గురువుల పిల్లలకు కూడాగురుకులాలలో ఉచితసీట్లు కేటాయించాలి. బాలుర గురుకులాలలో ఒక సీటు. బాలికల గురుకులాలలో ఒక సీటు గతంలో ఉన్న ప్రత్యేక జీవోను వచ్చే విద్యా సంవత్సరం నుండి తప్పనిసరిగా అమలు చేయాలి. రాష్ట్రంలో ఉన్న 2 సైనిక్ స్కూల్‌లలో కూడా ఈ విధానం అమలు చేయాలి. గురుకులాలలోని గురువుల పిల్లలకు తప్పనిసరిగా ఉచిత సీట్లు ఇచ్చి దేశంలోనే ఆదర్శంగా నిలవాలి.

- రాపాక రవీందర్, జనగాం

## పంచాయతీలకు నూతన సంవత్సర కానుక

**నూతన** సంవత్సరాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణాభివృద్ధికి దిశానిర్దేశం చేసే కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రముఖ్యమంత్రి గ్రామపంచాయతీలకు ప్రత్యేకఆర్థిక సహాయం ప్రకటించడం గ్రామీణస్వయంపాలన వ్యవస్థకు ఊతమిచ్చే చర్యగా భావించవచ్చు. చిన్న గ్రామ పంచాయతీలకు రూ.5 లక్షలు, ప్రధాన గ్రామ పంచాయతీలకు రూ.10 లక్షల చొప్పున నిధులు కేటాయించడం ద్వారా ప్రభుత్వం గ్రామాల అవసరాలనుగుర్తించినట్లుస్పష్టమవుతోంది.గ్రామ పంచాయతీలు గ్రామస్థాయిలో పరిపాలనకు పునాది వంటివి.తాగునీటి సరఫరా, పారిశుద్ధ్యం, వీధిదీపాలు, అంతర్గత రహదారులు, పచ్చదనం వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధిలో పంచాయతీల పాత్ర ఎంతో కీలకం. కానీచాలాసార్లు నిధుల కొరత కారణంగా చిన్నచిన్న అభివృద్ధి పనులు కూడా ఆలస్యమవుతుంటాయి. ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వం నేరుగా నిధులు విడుదల చేయడం గ్రామీణ సమస్యలకు తక్షణ పరిష్కారాలను అందించే అవకాశాన్ని కల్పిస్తుంది.

-తిప్పర్తి శ్రీనివాస్, చొప్పదండి

## అవగాహన అవసరం

**ఈమధ్య** కాలంలోవివిధ రకాల ప్రకృతి, పారిశుద్యం లోపాలు, వ్యక్తుల అజాగ్రత్త మూలాన కొత్తవ్యాధులు బయటపడుతున్నాయి. అదే కోవకు చెందిన స్క్రబ్ టైఫ్స్ వల్ల కూడా రాష్ట్రంలో ప్రస్తుతం మరణాలు పెరిగినవి. బాధితులు తక్కువైన , వీటి లక్షణాలు తెలియక మరికొందరికి ఎక్కువ కావొచ్చు. సరైన మందుఅందక ఆలస్యంవల్ల మరణం సంభవించవచ్చు.ముందు జాగ్రత్తగా అన్ని ప్రధాన ఆసుపత్రుల్లో ఈ వార్తను ప్రజలకు నోటీసు బోర్డు ద్వారా తెలియజేస్తే చికిత్స మార్గం ద్వారా వ్యాప్తి, ప్రాణనష్టం నివారణ సాధ్యం కాగలదు.

-బొల్లోజు మేఘనాథం, విశాఖపట్నం

## ఉచిత ప్రయాణం పేద విద్యార్థి హక్కు

ప్రభుత్వం మహిళల పేరిట ఉచిత ప్రయాణ పథకాన్ని అమలు పరిచింది. వెంటనే ఈ ఉచిత ప్రయాణ వసతిని తొలగించాలి. ఉచితబస్సు ప్రయాణం పేదవిద్యార్థులకు చెందవలసిన హక్కు మాత్రమేకానీ రాజకీయ వ్యూహాలతో అనవసర పథకాలు పెట్టాల్సి నపనిలేదు.పథకాలుపేదవాడికి భరోసానివ్వాలికానీ భారాన్ని మిగల్చొద్దు. కాబట్టి ఈ పథకాన్ని రద్దుపరిచి దీని స్థానంలో పేద విద్యార్థులకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలి.

-కె. నిఖిత, నల్గొండ జిల్లా

**మన వి** ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# రాజకీయ అవినీతే అసలు సమస్య!

**ప్రజలందరి ముందు వికృతరూపం దాల్చి నాట్యం చేసేది మరొక రకపు అవినీతి. అది ప్రజలకే కాదు పాలకులకు కూడా స్పష్టంగా తెలుసు. ప్రభుత్వం అప్రతిష్టపాలయ్యేది కూడా ఈ అవినీతితోనే. తెలుగు రాష్ట్రాల్లో ఈ అవినీతి అదుపు తప్పిపోతున్నది. చీకటిలో మూడోకంటికి తెలియకుండా జరుగుతున్న అవినీతిని అరికట్టలేకపోతే పోయారు కనీసం ప్రజలను వేధిస్తూ కళ్లముందు బాహాటంగా జరుగుతున్న అవినీతిని నియంత్రించకపోతే అప్రతిష్టపాలుకాక తప్పదు. రాజకీయ అవినీతిని అదుపుచేయకుండా ఎన్ని లక్షల కోట్లు అప్పు చేసినా పన్నుల రూపేణా ప్రజల ముక్కుపిండి ఎన్నివేల కోట్లు వసూల్ చేసి సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినా ఆశించిన ఫలితాలు చేకూరవు.**

దామెర్ల సాయిబాబ

'పరంబు పంజైన పసులకాపరీ తప్పు, ప్రజలు దుర్జనులైన ప్రభువుల తప్పు, భార్య గయ్యాలి అయిన ప్రాణనాధుని తప్పు,తనయుడు దుష్టుడైన తండ్రితప్పు, కూతురు చెడిన మాత తప్పు, సైన్యంబు చెదిరిన సైన్యనాధుని తప్పు..అంటూ ఎవరు తప్పుచేస్తే ఎవరు బాధ్యులో ఏనాడో ధర్మపురి లక్ష్మినరసింహస్వామి శతకంలో శేషప్ప కవి చెప్పారు. దేశంలో అవినీతి, అక్రమాలు,ఆశ్రిత పక్షపాతాలు పెరిగిపోతున్నాయని,అందరూ ఆవేదన వ్యక్తం చేస్తూనే ఉంటారు. ఈ వ్యవస్థ ఇలా దిగజారిపోవడానికి ఎవరు బాధ్యులో తెలియనివారు లేరు. ఈ పార్టీ, ఆపార్టీ అనికాదు తర, తమ బేధాలు లేకుండా ఎవరు అధికారంలో ఉన్నా తిలాపాపం తలాపిడికెడు అన్నట్లు మానవతా విలువలు మంటగల్పుతున్నారు. దేశంలోని అవినీతి అంతకంతకు పెరిగిపోతున్నది. పాలకులు అభివృద్ధి పేరుతో ఎన్నిలక్షల కోట్లు అప్పు తెస్తున్నారో అదేస్థాయిలో అవినీతి విజృంభిస్తున్నది. ప్రపంచ బ్యాంకు, ఆసియన్ డెవలప్‌మెంట్ బ్యాంకు ఒకటేమిటి ఎక్కడ అప్పు దొరుకుతుందో దుర్భిణి పెట్టి వెతికి అక్కడికి వెళ్లి రకరకాల విన్యాసాలు చేసి వారిని ఒప్పించి, మెప్పించి అప్పులు తెచ్చుకుంటున్నారు. అప్పులు తేవడమే గొప్పగా చెప్పుకునే దురదృష్టపు రోజులు దాపురించాయి. నిర్మాణాత్మకమైన అభివృద్ధికి అప్పులు అవసరమే.అందులో మరో అభిప్రాయానికి తావులేదు. అవి ఎలాతీర్చాలో నిర్దిష్టమైన ప్రణాళిక, పథకాలుండాలి. వేలాది రూపాయలు ఏటా వడ్డీరూపేణా ఇప్పటికే చెల్లిస్తున్నారు. ఇటు పన్నులు రూపేణా ప్రజల ముక్కుపిండి వసూలు చేస్తున్న డబ్బు, అటు అప్పులు తెస్తున్న వేలాదికోట్ల రూపాయలు అవినీతి, అక్రమార్కుల పాలు కాకుండా చూడాల్సిన గురుతర బాధ్యత పాలకులపై ఉంది. అప్పులు పెరిగి అందుకు తగ్గట్టుగా ఆదాయం రాకపోతే పరిస్థితి ఎలాఉంటుందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. పొరుగునున్న శ్రీలంకను చూశాం. ఇప్పటికీ ఆ దేశం కోలుకోలేకపోతున్నది. అభివృద్ధి, అవినీతి రెండూ కలిసి పయనించలేవు. అభివృద్ధి ముందుకు నడుస్తుంటే అవినీతితూట్లు పొడుస్తూ వెనక్కి గుంజుతుంటుంది.దిగజారిపోతున్న మానవతా విలువలు అవినీతిని పెంచిపోషిస్తున్నాయి.అంతోఇంతో నిజాయితీతో జీవనం సాగిస్తున్న అధికారులను అసమర్థులుగా పరిగణించే పరిస్థితులు దాపురించాయి. ఎలుకలనుచూసి పిల్లి తప్పుకున్నట్లుగా అవినీతిపరుల ముందు నీతివంతులు తలవంచుకునే నికృష్టపు రోజులు వచ్చాయి. మరొకపక్క రాష్ట్రాల పరిధుల్లో ఎసిబి కానీ, కేంద్రస్థాయిలో సిబిఐ విజిలెన్స్ కొత్తగా ఏర్పడ్డ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ తదితర విభాగాలు రాజకీయ ఒత్తిడిల నుంచి బయటపడలేకపోతున్నాయి. అన్నింటికంటే మించి రాజకీయ అవినీతి శృతిమించిపోతున్నది. ఆవు చేలో మేస్తే దూడగట్టుపై మేస్తుందన్నట్లు కొందరు రాజకీయ నాయకుల అవినీతి అధికారులకు మార్గాన్ని చూపెడుతున్నది. అధికారుల్లో ఉన్న అవినీతి ఒక ఎత్తైతే కీలకపదవులు నిర్వహిస్తున్న కొందరు పెద్దలు ప్రజాసేవ ముసుగులో చెలామణి అవుతున్న మరికొందరు రాజకీయ నాయకులు, దళారుల వల్లనే పరిస్థితి అదుపు తప్పుతున్నదేమోననిపిస్తున్నది. వారి రాజకీయ అధికారం ధాటికి నిజాయితీ, సమర్థులైన అధికారులు సైతం నిస్సహాయంగా ఉండిపోతున్నారు. అవినీతి మూలంగా స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు భారత్ ఎన్ని లక్షలకోట్ల రూపాయలు కోల్పోయిందో అంచనాలకే అందదు.అవినీతినిఅంతం చేయాల్సిన కీలక పదవుల్లో ఉన్నకొందరు రాజకీయ నాయకులే చట్టానికి చుట్టాలై చక్రం తిప్పుతున్న సంఘటనలు గతంలో ఎన్నో బయటపడ్డాయి. పశ్చిమబెంగాల్‌లో మాజీ మంత్రి ఒకరు ఉపాధ్యాయ నియామక కుంభకోణంలో కోట్లాది రూపాయలు దిగమింగి తన ఆప్తమిత్రురాలు ఇంట్లో

## ఒక్క మాట

గుట్టుచప్పుడు కాకుండా దాచిన వైనాన్ని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ రట్టుచేసింది. ఆ మధ్య కర్ణాటకలో బాధ్యత కలిగిన మంత్రే తన చావుకు కారణమని తనను ఏ రకంగా డబ్బు కొరకు వేధించారో వివరిస్తూ ఒక యువ గుత్తేదారు ఆత్మహత్య చేసుకున్నాడు. దాంతో విధిలేని పరిస్థితుల్లో ఆ మంత్రి రాజీనామా చేయాల్సివచ్చింది. ఇక సబ్బుల తయారీకి అవసరమైన ముడిసరుకుల టెండర్ ఆమోదముద్ర పొందడానికి లంచం ముట్టచెప్పాల్సిందేనని గుత్తేదారుకు ఆ ప్రాంత శాసనసభ్యుడు తన కుమారుడికి అప్పగించడంతో ఏకంగా నలభైలక్షల రూపాయలు తీసుకుంటూ లోకాయుక్త పోలీసుల ఉచ్చులో చిక్కుకున్నాడు. ఇక సాక్షాత్తు హైకోర్టు న్యాయమూర్తి ఇంట్లో జరిగిన అగ్నిప్రమాదంలో లక్షలాది రూపాయల నోట్ల కట్టలు బయటపడ్డాయి. రాజ్యాంగం కల్పించిన రక్షణ వల్ల ఆయనపై ఎఫ్ఐఆర్ కూడా వెంటనే నమోదు చేయలేని నిస్సహాయక పరిస్థితి. దీంతో ఆ డబ్బు ఎక్కడి నుంచి వచ్చింది?ఎందుకోసం ఎవరు ఇచ్చారు? తదితర ప్రశ్నలకు జవాబు లేకుండా పోయింది. ఇటీవల ఒడిశాలో సబ్‌కలెక్టర్‌గా పనిచేస్తున్న ఐఎఎస్ అధికారి పదిలక్షల లంచం తీసుకుంటూ పట్టుబడ్డాడు. ఆయన ఇంట్లో సోదా చేసి నలభై లక్షలకుపైగా నగదును అధికారులు కనుగొన్నారు. తెలుగు రాష్ట్రాల్లో ఎంతో మంది ఉన్నతాధికారులపై గతంలోనూ, ఇప్పుడు కూడా అవినీతి ఆరోపణలు తరచుగా వినిపిస్తూనే ఉన్నాయి. ఎసిబి దర్యాప్తు చేసి చర్యలకు సిద్ధమైనా ప్రభుత్వం అనుమతించక ఆగిపోయిన సంఘటనలు కోకొల్లలు. ఇప్పుడే కాదు గతం నుంచి ఈ సంప్రదాయం కొనసాగుతూనే ఉన్నది. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విజిలెన్స్ కమిషన్ రాంచంద్రన్ సమాల్‌పై ఏకంగా విలేకరుల సమావేశం పెట్టి వెల్లడించిన విషయాలు అందుకు అద్దం పడుతున్నాయి. అప్పుడే కాదు నేటికీ కొందరు సీనియర్ రాజకీయ నాయకులు, మరికొందరు ఉన్నతాధికారులు అవినీతిలో మునిగి తేలుతున్నారు.

కాంట్రాక్టుల కోసం ఏకంగా మంత్రులే బహిరంగంగా పోటీపడుతూ విమర్శనాస్త్రాలను కురిపించుకుంటే ఏమనుకోవాలి? ఎవరికి చెప్పుకోవాలి? ఇక కిందిస్థాయిలో పరిస్థితి అదుపుతప్పిపోతున్నదేమోననిపిస్తున్నది. తాజాగా ఈవారంలో మహబూబ్‌నగర్‌లో రోడ్డు రవాణాకు సంబంధించిన అధికారిపై ఎసిబి అధికారులు చేసిన దాడుల్లో బహిరంగ మార్కెట్ విలువ ప్రకారం రెండువందల కోట్లకు పైగా ఆదాయానికి మించిన ఆస్తులు కనుగొన్నట్లు ప్రకటించారు. ఇక రెవెన్యూ, ఎక్సైజ్, రెవెన్యూ, ఇరిగేషన్, మున్సిపల్, విద్యుత్ తదితర శాఖల్లో అవినీతి తారస్థాయికి చేరినట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఎసిబికి పట్టుపడుతున్న కేసులు కూడా ఇందుకు అద్దంపడుతున్నాయి. తెలంగాణలో ఇద్దరు ముగ్గురు మంత్రులు కోట్లాది రూపాయలు అక్రమాస్తులు కూడబెట్టుకున్నారని సాక్ష్యాత్తు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ మొన్న గురువారం రోజు బహరంగంగానే ఆరోపించారు.అంతేకాదు కేంద్ర నిఘా విభాగాల దృష్టిలోఉన్నాయని, వాళ్ల జైలుకు వెళ్లడం తప్పదన్నట్లుగా వ్యాఖ్యానించారు. వాస్తవంగా చూసినా ఈ యేడాది ఎసిబి అధికారులు తెలంగాణ రాష్ట్రంలో గతంలో ఎన్నడూ లేని విధంగా రెండువందల ఇరవై కేసులకుపైగానూటయాభై మందిని అధికారులను అరెస్టు చేశారు. ఇవన్నీ ప్రత్యక్షంగా డబ్బు తీసుకుంటూ పట్టుబడిన కేసులే. ప్రజలు ఇచ్చిన సమాచారం మేరకే చిక్కిన కేసులుగానే చెప్పొచ్చు. అవినీతిలో మరోరకం మూడో మనిషి కంటికి కనపడదు. ఇచ్చిపుచ్చుకునే చేతులు రెండూఅదృశ్యంగానే ఉంటాయి.మూడో నేత్రానికి దృశ్యగోచరమయ్యే అవకాశం ఉండదు. సమయం, సందర్భాన్ని బట్టి వదంతులు,ఆరోపణలు, నిజానిజాలు, వ్యక్తిగత గుణగణాలు, గత, ప్రస్తుత పరిస్థితులను బట్టి వనరులు, తాహతును అంచనా వేసుకొని ఎవరికివారే ఊహాజనితమైన నిర్ణయానికి రావాల్సిందే తప్ప ప్రత్యక్ష సాక్షులతో రుజువు చేయడం అసాధ్యం. ఇది పైస్థాయిలో అయితే మరింత కష్టం. ముడుపులు ఇచ్చినవారు ఇచ్చినట్లు కానీ, తీసుకున్నవారు తీసుకున్నట్లు కానీ ఏ పరిస్థితుల్లోనూ బయటకు చెప్పరు. ఎవరైనా ఆరోపణలు చేసినా ఇద్దరు కలిసి ఖండించడమే కాదు తమ పరువుకు భంగం కలిగించారంటూ న్యాయస్థానం మెట్లెక్కడానికి కూడా వెనుకాడరు. ఇక ప్రజలందరి ముందు వికృతరూపం దాల్చి నాట్యం చేసేది మరోకరకపు అవినీతి. అది ప్రజలకే కాదు పాలకులకు కూడా స్పష్టంగా తెలుసు. ప్రభుత్వం అప్రతిష్టపాలయ్యేది కూడా ఈ అవినీతితోనే. తెలుగు రాష్ట్రాల్లో ఈ అవినీతి అదుపు తప్పిపోతున్నది. చీకటిలో మూడోకంటికి తెలియకుండా జరుగుతున్న అవినీతిని అరికట్టలేకపోతే పోయారు కనీసం ప్రజలను వేధిస్తూ కళ్లముందు బాహాటంగా జరుగుతున్న అవినీతిని నియంత్రించకపోతే అప్రతిష్టపాలుకాక తప్పదు. అవినీతిని అదుపుచేయకుండా ఎన్ని లక్షల కోట్లు అప్పు చేసినా పన్నుల రూపేణా ప్రజల ముక్కుపిండి ఎన్ని కోట్లు వసూలు చేసి సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినా ఆశించిన ఫలితాలు చేకూరవు. ●

# నేతన్న 'భరోసా'తో ఉజ్జ్వల భవిష్యత్

చిలగాని జనార్ధన్

శిక్షణ, ఉత్పత్తి, మార్కెటింగ్, తద్వారా వచ్చేలాభాలు.. పరిశ్రమ ఏదైనా ఈ మూల సూత్రాలపైనే భవితవ్యం ఆధారపడి ఉంటుంది. మారుతోన్న కాలానుగుణంగా డిమాండ్ ఉన్న వస్తువుల ఉత్పత్తితో పాటు మార్కెటింగ్ చేసి లాభాల బాటలో సాగకుంటే ఎప్పుడోకప్పుడు పతనం తప్పదు. గత బీఆర్ఎస్ పాలనతో తీసుకున్న కొన్ని నిర్ణయాలు చేనేత రంగ భవిష్యత్‌ను ప్రశ్నార్థకంగా మార్చేసింది. శరవేగంగా మారుతోన్న కాలానుగుణంగా వస్త్ర పరిశ్రమల్లో మార్పులను అంచనా వేయలేక, కేవలం ప్రభుత్వంపైనే ఆధారపడడం వల్ల నేడు చేనేత రంగం తీవ్ర సంక్షోభంలో కొట్టుమిట్టాడుతోంది. ఈ సవాల్‌ను స్వీకరించిన ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త ఆలోచనలతో ప్రణాళిక సిద్ధం చేస్తుంది. రాష్ట్రంలోని వస్త్ర పరిశ్రమను గట్టేక్కించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తుంది. చేనేత కార్మికులకు శిక్షణ, పెట్టుబడికి వడ్డీలేని రుణాలు, డిమాండ్ ఉన్న వస్త్రాలు కార్మికులు తయారు చేయడం లేదనే విమర్శలున్నాయి. చేనేత వస్త్రాలు కొనుగోలు చేయాలని ఉన్నా అందుబాటులో లేకపోవడంతో మార్కెట్‌లో కొనుగోలు చేసి ధరిస్తున్నారు ఉద్యోగులు. గతంలోనూ శిక్షణ కేంద్రం ద్వారా మార్కెట్‌కు అనుగుణంగా చేనేత ఉత్పత్తులు జరిగేవి. మార్కెటింగ్ ద్వారా లాభాలు కూడా వచ్చేవి. కరీంనగర్ ఉమ్మడి జిల్లాలోని సిరిసిల్లలో 1990లో చేనేత శిక్షణ కేంద్రాన్ని అప్పటి ప్రభుత్వం ప్రారంభించింది.



2006 తరువాత దీన్ని కరీంనగర్‌కు మార్చారు.రాజకీయ, నాటకీయ పరిణామంలో భాగంగా 2014 డిసెంబరు చివరన తిరిగి సిరిసిల్లకు కేంద్రాన్ని తరలించి మూసి వేశారు. కేంద్ర ప్రభుత్వ పరిధిలో హైదరాబాద్ వీవర్ సర్వీసింగ్ సెంటర్‌కూడాఉంది. ఇది కూడా నామమాత్రం.గత ప్రభుత్వాల నిర్లక్ష్యం ఇందుకు అద్దం పడుతుంది. అత్యాధునిక పద్ధతిలో డిమాండ్ ఉన్న వస్త్రాలు కార్మికులకు శిక్షణ ఇచ్చి ఆయా రకాల ఉత్పత్తులతో లాభాలు ఆర్జించే అవకాశాలున్నా,ఆ దిశగా చర్యలేవీ చేపట్టడం లేదు. దీంతో మార్కెట్ పోటీకి అనుగుణంగా వస్త్రోత్పత్తులు జరగని పరిస్థితులు ఏర్పడ్డాయి. పదేళ్లక్రితంవరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా క్లస్టర్లుగా ఏర్పాటు చేసి చేనేత కార్మికులకు శిక్షణ కార్యక్రమాలు చేపట్టేవి. గత పదేళ్లుగా ఈ ఊసే లేదు. దీనికితోడు టెస్కోను విస్తరించి బ్రాండ్ ఇమేజ్‌ను పెంచే విధంగా కృషి కూడా జరగలేదు. తెలంగాణలోని పేరెన్నిక గల వస్త్రాలు మంచి డిమాండ్ ఉండేది. కరీంనగర్ జిల్లాకు చెందిన కొత్తపల్లి దోవతులు, చీరలు పోచంపల్లి చీరలు, కాటన్ షర్టింగ్..ఇలా పలు వస్త్రాలు ఎంతధరైనా చెల్లించి కొనుగోలు చేసేవారు. ప్రభుత్వాలు ఏర్పాటు చేసే ఎగ్జిబిషన్‌కు మంచి స్పందన ఉండేది. గతంలో అప్కో ట్రేడ్‌మార్క్‌తో వస్త్రాలు విరివిగా అమ్ముడుపోయేవి. దురదృష్టవ శాత్తు గత పదేళ్ల కాలంలో టెస్కో పూర్తి స్థాయిలో నిర్వీర్యమైంది. ప్రస్తుతం టెస్కోగుర్తింపు,నాణ్యత, నమ్మకాన్ని మార్కెట్‌లో పెంచాల్సిన అసరం ఎంతైనాఉంది. ఆ దిశగా కృషి జరగాలి. చేనేత సంఘాల్లో ఉత్పత్తి అయ్యే వస్త్రాల నాణ్యతను గుర్తించేలా టెస్టింగ్ యూనిట్‌ను ఏర్పాటు చేయాలి.ఇందులోని నిపుణులు సర్టిఫైడ్ చేసి నాణ్యతను గుర్తించి మార్కెట్‌లో విక్రయాలు చేయించాలి. ●

# విద్య ఇక్కడ..ఉద్యోగాలు విదేశాల్లోనా!

దాడిశెట్టి శ్యామ్ కుమార్

భారతదేశంలో ఉత్తమమైన విద్యాభ్యాసంలో పరిపూర్ణత సాధించిన కొందరు విద్యావంతులు దేశంలో సామాజిక ఆర్థికశాస్త్ర సాంకేతిక రంగాల్లో ప్రతిభను చాటుతున్న అప్పటికి,కొన్ని దశాబ్దాలుగా దేశంలోని ప్రముఖ సాంకేతిక కళాశాలలో అభ్యసించిన విద్యార్థులు మరికొందరు ప్రతిభ నైపుణ్యం కలిగి ఉండి విదేశాల్లో ఉద్యోగుల కొరకు వెళ్తున్న క్రమంలో స్వదేశానికి ఉపయోగపడవలసిన అత్యున్నతమేధాశక్తిని విదేశాలు అందిపుచ్చుకుంటూ ఉన్నాయా అనే సంశయం కలగకమానదు. కారణాలు ఏవైనా విదేశాల్లో వేతనాలు ఎక్కువగా ఉంటున్నాయా లేక ఉద్యోగ అవకాశాలు అధికంగా ఉంటున్నాయా అనే భావనతోనైనా కావచ్చేమో నిజమైనా కాకపోయినా భారతదేశంలోని శాస్త్ర ఆధునిక సాంకేతిక నైపుణ్యం కలిగినటువంటి చాలామంది విద్యావంతులు విదేశాల వైపు మొగ్గు చూపుతున్నారా అనే సంశయం కలగక మానదు. భారతదేశానికి స్వతంత్రం వచ్చే నాటికి దేశంలోని ప్రజలలో అక్షరాస్యత శాతం చాలా తక్కువగా ఉండేదని గణాంకాలు చెప్తున్నాయి. దేశంలో ఆర్థిక వ్యవస్థ కూడా అంతంత మాత్రంగానే ఉండడం ఒకవైపు, పేదరికం మరోవైపు. ఆర్థిక వ్యవస్థ అనుకున్న రీతిలోలేకపోవడం వల్ల అధిక స్థాయిలో విద్యా ప్రమాణాలను అందరికీ అందించడంలో కొంత ఆలస్యంగా జరిగిందనే భిన్న వాదనలు సమాజంలో లేకపోలేదు. తద్వారా ప్రజలు ఎక్కువగా వ్యవసాయ రంగం మీద ఆధారపడి జీవించేవారు. అనంతరం జరిగిన పరిణామ క్రమంలో గణనీయంగా విద్యకు ప్రాముఖ్యత అవసరం కావడం దేశాభివృద్ధిలో అక్షరాస్యతక్రమం ప్రధానంగా మారింది. ప్రభుత్వాలు విద్యకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వడంతో క్రమేణా దేశంలో అనేక రాష్ట్రాల్లో ప్రతిభావంతులైన బోధకుల చేత విద్య అభ్యసించిన వారిసంఖ్య క్రమక్రమంగా పెరుగుతూ భారత దేశ జనాభాలో గణనీయంగా అక్షరాస్యత శాతం పెరుగుతూ వస్తున్నది.ఎక్కువగా ఇంజనీరింగ్ విద్యావ్యవస్థకు భారతదేశంలో ఉన్న అన్ని యూనివర్సిటీలు ఉత్తమమైన నాణ్యమైన విద్యను అందిస్తున్నాయి. దీనివల్ల ఇంజనీరింగ్ వ్యవస్థ అనేది భారతదేశంలో విస్తృతంగా ఉపాధి అవకాశాలు ఉన్న వ్యవస్థగా మారింది. ఇంజనీరింగ్ చదువుకున్న విద్యార్థులు డిగ్రీలు పుచ్చుకొని స్వదేశంలోనే కాకుండా ఇతర దేశాల్లోనూ ఉపాధి అవకాశాలను పొందుతున్నారు.అయితే చాలావరకు భారతదేశంలోని ఇంజినీరింగ్ చదివి ప్రతిభా నైపుణ్యం ఉన్న వారిని స్వదేశంలో ఉపాధి కంటే విదేశాల్లో ఉపాధి అవకాశాలు ఆకర్షించయో ఏమోకానీ చాలామంది ఉన్నత విజ్ఞానవంతులు కూడా భారత దేశాన్నివిడిచి ఆసియా దేశాలు,అమెరికా, ఆస్ట్రేలియా ,యూరప్ లాంటి అనేక దేశాల్లో ఉన్న ప్రముఖ సంస్థల్లో పారిశ్రామిక వాణిజ్య వ్యవస్థలలో చేరడానికి స్వదేశంలో చదివిన నాణ్యమైన విద్య విదేశాల్లో ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుందనే భిన్నాభిప్రాయాలు లేకపోలేదు. దీనితో భారతదేశంలో ఉన్న సాంకేతిక విద్యావ్యవస్థకు అగ్రదేశాలు, పాశ్చాత్య దేశాల్లో కూడా మంచి విలువలు ఉంటున్నాయి అనే వాదనలు బలపడుతూ వస్తున్నాయి. ప్రాచీన కాలం నుండి అనేక సంస్కృతి సాంప్రదాయాలకు ఆచార వ్యవహారాలకు నిలయమై ఉన్న భారత దేశంలో బహుముఖ ప్రజ్ఞ కలిగినటువంటి అనేకమంది విజ్ఞానవేత్తలు, జ్ఞానులు తత్వవేత్తలు,రాజకీయ వేత్తలు మరెందరో ప్రముఖులు భారతదేశ ప్రాచీన ఆధునిక చరిత్రలో సుస్థిరంగా నిలిచిపోయి భారతదేశం ప్రఖ్యాతి ఔన్నత్యాన్ని విశ్వవ్యాప్తం చేసినవారు లేకపోలేదు.ప్రాచీన కాలం నుండి కూడా భారతదేశం విద్యాపరంగా ప్రపంచవ్యాప్తంగా మూల బిందువుగా ఉండేదనినలందా, తక్షశిల లాంటి విశ్వవిద్యాలయాల్లో అనేక దేశాల నుండి అభ్యాసకులు వచ్చి విద్యను అభ్యసించి వెళ్లే వారని చరిత్రకారులు చెపుతారు. కానీ భిన్నంగా తరచుగా స్వదేశంలో ఉన్న విద్యావంతులు వేరేదేశాల్లో ఉన్నత చదువులకు ఉద్యోగాలకు వలసలు వెళుతున్న దృశ్యాలు అడపాదడపా గోచరిస్తుండడం ఆశ్చర్యకరం. సుమారు మూడు దశాబ్దాల నుండి చాలామంది భారతదేశంలో ఇంజినీరింగ్ విద్యలో పరిపూర్ణమైన నైపుణ్యత గల విద్యాభ్యాసాన్ని పూర్తిచేసి అమెరికా ఆస్ట్రేలియా యూరప్ దేశాల్లో ఉద్యోగాల కోసం ప్రయత్నం చేయడం,చాలామంది ఆయాదేశాల్లో పౌరసత్వం తీసుకుని స్థిరపడడం కూడా జరుగుతూ వచ్చింది. దీనితో స్వదేశంలో ఉత్తమమైన విద్యను అభ్యసించి సాంకేతిక రంగాల్లో నిపుణత కలిగిన ప్రతిభావంతుల నైపుణ్యతను మేధాసంపత్తిని పాశ్చాత్య దేశాలు విరివిగా ఉపయోగించుకుంటున్నాయా అనే వాదనలు తెరపైకి వస్తున్నాయి.కానీ స్వదేశం మీద అభిమానం కలిగి అనేక విషయాలపై నిపుణత కలిగిన విద్యావంతులు, మేధావులు, అన్నిరంగాల్లో క్షేత్రస్థాయిలో అత్యున్నతమైన ప్రతిభను ప్రదర్శిస్తూ భారతదేశాన్ని అన్ని రంగాల్లో మరింత ముందుకు తీసుకుపోతున్న వారు లేకపోలేదు. అలాంటి వారు విదేశాలకువెళ్లి ఏదో సాధించుకోవాలని కాకుండా దేశభక్తి,దేశ అభిమానంతోపాటు దేశానికి ఎంతో కొంత సేవచేయాలని వారికున్న జ్ఞానాన్ని స్వదేశానికి అంకితపరుస్తూ శాస్త్రవేత్తలుగా, వైద్యులుగా, ఇంజినీర్లుగా, అనేక రకాలైనటువంటి టెక్నీషియన్లుగా, పరిశోధకులుగా మరెన్నో విషయాలలో తమవంతు కృషి చేస్తుండడం శుభపరిణామం. స్వదేశంలో ఉత్తమమైన విద్యను, పరిపూర్ణ విజ్ఞానాన్ని సంపూర్ణంగా నేర్చుకుంటున్న యువత భారతదేశ పురోగతిలో సమాజ అభివృద్ధి కొరకు తోడ్పడే విధంగా మరింతగా తమ వంతు పాత్ర పోషించాల్సి ఉంది. అయినప్పటికీ,చాలావరకు స్వదేశంలో ఉన్నతవిద్యను అభ్యసించిన యువత విదేశాల వైపు పరుగులు పెడుతుండడం సర్వసాధనమైపోతుందా అనిపిస్తుంది. ఈవిధానంలో పాశ్చాత్య దేశాలఅభివృద్ధిలో భారతీయ మేధావులు ఆయాదేశాల్లో వివిధ రంగాల్లో ప్రత్యక్షంగా పరోక్షంగా భాగస్వాములు అవుతున్నారా అనే సంశయం కలగక మానదు. ఏదిఏమైనప్పటికీ భారతదేశంలో అత్యున్నతమైన మేధాసంపత్తి కలిగిఅన్ని రంగాల్లో నైపుణ్యం కలిగినటువంటి ప్రతిభావంతులు మారుతున్నకాలానికి అనుగుణంగా స్వదేశంలోనే అధునాతన శాస్త్ర సాంకేతిక పోకడలతో మరింతగా దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తారని ఆశించడంలో సందేహంలేదేమో. ●





# నైజీరియాలో అమెరికా సైన్యం భీకర దాడులు

## హ్యాపీ క్రిస్మస్ అంటూ ట్రంప్ పోస్టు!

**అబూజా, డిసెంబరు 26:** నైజీరియాలో ఐసిస్ (ఇస్లామిక్ స్టేట్ ఆఫ్ ఇరాక్ అండ్ సిరియా) ఉగ్రవాద స్థావరాలపై అగ్రరాజ్యం అమెరికా సైన్యం విరుచుకుపడింది. నైజీరియాలో క్రైస్తవుల హత్యలను ఆపాలని ఐసిస్‌ను అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరించిన కొద్ది రోజుల్లోనే ఈ దాడులు చేపట్టడం గమనార్హం. క్రైస్తవులను దాడులను నిరోధించడంలో భాగంగా ఈ చర్యలు తీసుకున్నట్లు ట్రంప్ స్పష్టం చేశారు. ఈ మేరకు తన సొంత సామాజిక మాధ్యమం ట్రూత్ సోషల్ వేదికగా పోస్టు పెట్టారు. వాయువ్య నైజీరియాలోని ఐసిఎస్ ఉగ్రవాదులే లక్ష్యంగా తమ సైన్యం భీకర దాడులు నిర్వహించినట్టు పేర్కొన్నారు. 'నైజీరియాలో ఐసిస్ ఉగ్రవాదులపై అమెరికా శక్తిమంతమైన దాడులు చేపట్టింది. ముఖ్యంగా అమాయక క్రైస్తవులను లక్ష్యంగా చేసుకుని దారుణ హత్యలకు పాల్పడుతున్న వారిపై ఇవి జరిగాయి. ఈ ఊచకోతలు ఆపకపోతే నరకం చూపిస్తానని గతంలోనే హెచ్చరించాను. అయినా వాటిని ఉగ్రవాదులు పెడచెవిన పెట్టి ఇప్పుడు దానికి ఫలితం అనుభవిస్తున్నారు. రాడికల్ ఇస్లామిక్ తీవ్రవాదాన్ని సహించను' అని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. 'మన సైన్యానికి ఆ భగవంతుడు ఆశీస్సులు ఉండాలి.. హతమైన ఉగ్రవాదులు సహా అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు.. ఈ హత్యాకాండ కొనసాగితే.. మా దాడులు కూడా జరుగుతూనే ఉంటాయి..' అని అమెరికా అధ్యక్షుడు వార్నింగ్ ఇచ్చారు. నైజీరియా అభ్యర్థన మేరకు దాడులు చేపట్టి, పలువురు ఉగ్రవాదులను హతమార్చినట్టు అమెరికా రక్షణ శాఖ వెల్లడించింది. కాగా, నైజీరియా అధికారుల అభ్యర్థన మేరకు (సోకోటో రాష్ట్రంలో) ఒక దాడిని నిర్వహించి.. పలువురు ఐసిస్ ఉగ్రవాదులను హతమార్చినట్లు అమెరికా ఆఫ్రికా కమాండ్ ఎక్స్ (ట్విట్టర్) పోస్టులో తెలిపింది. పెంటగాన్ ఛీఫ్ పెటే హెగ్‌సేథ్ సైతం నైజీరియాలో తమ సైన్యం చర్యలు, సంసిద్ధతపై ప్రశంసలు కురిపించారు. ఈ విషయంలో నైజీరియా ప్రభుత్వ మద్దతు, సహకారానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఇక, అమెరికా దళాలు నైజీరియాలో ట్రంప్ ఆధ్వర్యంలో మొదటిసారిగా దాడులు చేశాయి. అక్టోబరు, నవంబరు నెలల్లో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ నైజీరియాపై తీవ్ర విమర్శలు చేశారు. అక్కడ క్రైస్తవులు అస్తిత్వ ముప్పు ఎదుర్కొంటున్నారని, ఇది జాతి నిర్మూలనతో సమానమని ఆయన అన్నారు.

## అయోధ్యలో కొరియా రాణి విగ్రహావిష్కరణ



**అయోధ్య, డిసెంబరు 26:** భారత్, దక్షిణ కొరియాల మధ్య ఉన్న పురాతన సాంస్కృతిక బంధానికి ప్రతీకగా శ్రీరాముడి జన్మస్థలమైన అయోధ్యలో కొరియా రాణి హెయో హ్వాంగ్‌ఓక్ (సురిరత్న) కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించారు. సుమారు 2000 ఏళ్ల క్రితం అయోధ్యకు చెందిన యువరాణి కొరియాకు వెళ్లి అక్కడి రాజును వివాహమాడారనే చారిత్రక విశ్వాసానికి గుర్తుగా ఈ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. కొరియన్ ఇతిహాసాల ప్రకారం, క్రీ.శ. 48లో అయోధ్య రాజు తన కుమార్తె సురి రత్నను, దైవాజ్ఞ మేరకు సముద్ర మార్గంలో కొరియాకు పంపారు. అక్కడ ఆమె గయ సామ్రాజ్య స్థాపకుడైన రాజు కిమ్ సురోను వివాహం చేసుకున్నారు. ఈ దంపతులకు పది మంది సంతానం కలగగా, వారి వారసులనే నేడు దక్షిణ కొరియాలో కరక్ తెగగా పిలుస్తారు. సుమారు 60 లక్షల మంది ఉన్న ఈ తెగ ప్రజలు, తమ మూలాలు అయోధ్యలోనే ఉన్నాయని దృఢంగా విశ్వసిస్తారు. ఈ బంధాన్ని గౌరవిస్తూ 2001లోనే ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం, దక్షిణ కొరియాలోని గిమ్హే నగరం కలిసి సరయూ నది ఒడ్డున రాణి సురి రత్న పేరుతో ఒక స్మారక పార్కును నిర్మించాయి. కొరియా ప్రతినిధుల కోరిక మేరకు ఇటీవల ఈ పార్కును మరింత సుందరీకరించి, తాజాగా రాణి కాంస్య విగ్రహాన్ని ప్రతిష్టించారు. 2018లో దక్షిణ కొరియా ప్రథమ మహిళ కిమ్ జంగ్‌సూక్ భారత పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌తో కలిసి ఈ పార్కు అభివృద్ధి పనులను ప్రారంభించడం గమనార్హం. ప్రతి ఏటా కరక్ తెగకు చెందిన వందలాది మంది కొరియన్లు అయోధ్యకు వచ్చి తమ పూర్వీకురాలిని స్మరించుకుంటారు. ఈ విగ్రహ ఏర్పాటుతో అయోధ్య, గిమ్హే నగరాల మధ్య ఉన్న సోదర బంధం మరింత బలపడింది. ఈ పరిణామం రెండు దేశాల మధ్య కేవలం దౌత్యపరమైన సంబంధాలకే కాకుండా, చారిత్రక, సాంస్కృతిక బంధానికి నిలువుటద్దంగా నిలుస్తోంది.

## దాయాది పాకిస్థాన్‌కు మరిన్ని కష్టాలు

### వైమానిక దళం ఏర్పాటుకు ఉగ్రసంస్థ టిటిపి ప్రణాళిక!



**కాబూల్, డిసెంబరు 26:** అఫ్ఘానిస్థాన్‌లో తాలిబన్లు తిరిగి అధికారంలోకి వచ్చినప్పటి ను తెహ్రీకే తాలిబన్ పాకిస్థాన్ (టిటిపి) రెచ్చిపోతోంది. కొత్త యేడాదిలో సంస్థ కార్యకలాపాలను మరింత విస్తరించేలా ప్రణాళికలు చేసింది. ఇందులో భాగంగానే పాక్ సైన్యానికి పోటీగా వైమానిక దళం ఏర్పాటు చేయడానికి సిద్ధపడింది. దీనిపై సామాజిక మాధ్యమాల్లో పలు పోస్టులు చేసింది. ఈ వార్త పాక్ అధికారులను భయపెడుతోంది. 2026లో ఈ వైమానిక దళం ఏర్పాటు చేస్తామని టిటిపి ఓ ప్రకటనలో పేర్కొంది. సలీం హక్కానీ నాయకత్వంలో దీన్ని నడపనున్నట్లు తెలిపింది. దీంతోపాటు ప్రావిన్స్‌ల వారీగా మోహరింపులు, మిలిటరీ యూనిట్లు ఏర్పాటు చేయాలని భావిస్తోంది. మిలిటరీ కమాండర్లతో కూడిన రెండు కొత్త పర్యవేక్షణ జోన్‌లను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపింది. కాశ్మీర్, గిల్గిత్-బాల్టిస్థాన్‌తో సహా మరికొన్ని ప్రావిన్స్‌లను తమ అధీనంలోకి తీసుకోవాలని ప్లాన్ చేస్తోంది. మిలిటరీ యూనిట్లలో నాయకత్వ మార్పులు కూడా చేపట్టింది. 2022 నవంబరులో పాక్ ప్రభుత్వంతో చేసుకున్న కాల్పుల విరమణ ఒప్పందాన్ని టిటిపి ముగించింది. ఆ తర్వాత నుంచి పాక్ భద్రతా దళాలు, పోలీసులు, అధికారులపై టిటిపి వరుస దాడులకు పాల్పడుతోంది. ముఖ్యంగా ఖైబర్ పఖ్తుంఖ్వా, బలోచిస్థాన్ ప్రావిన్స్‌లలో కార్యకలాపాలు విస్తరించింది. అఫ్ఘానిస్థాన్ భూభాగం నుంచి టిటిపి ఉగ్రదాడులకు పాల్పడుతుందని పాక్ అధికారులు ఆరోపిస్తున్నారు. అయితే, తాలిబన్ ప్రభుత్వం వీటిని ఖండిస్తోంది.

## మహిళా మేనేజర్‌పై సామూహిక అత్యాచారం.. కంపెనీ సిఇఒతోపాటు మరో ఇద్దరి అరెస్టు

**జైపూర్, డిసెంబరు 26:** రాజస్థాన్‌లోని ఓ కంపెనీ మేనేజర్‌గా పనిచేస్తున్న మహిళ గ్యాంగ్ రేప్‌నకు గురైంది. ఈ ఘటన ఉదయ్‌పూర్‌లో జరిగింది. ఆ కేసుతో సంబంధం ఉన్న ప్రైవేట్ కంపెనీ సిఇఒతోపాటు మరో ఇద్దరిని పోలీసులు అరెస్టు చేశారు. ఓ ప్రైవేటు కంపెనీలో సిఇఒగా పనిచేస్తున్న జితేశ్ సిసోడియా.. వారం క్రితం పుట్టినరోజు పార్టీ ఇచ్చాడు. ఆ పార్టీకి మహిళా మేనేజర్ కూడా హాజరయ్యారు. ఈ కేసులో మరో మహిళా ఎగ్జిక్యూటివ్, ఆమె భర్త గౌరవ్ సిరోహి నిందితులుగా ఉన్నారు. గురువారం ముగ్గురిని అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచారు. వారిని నాలుగురోజుల కస్టడీలోకి తీసుకున్నారు. బిఎన్ఎస్ చట్టంలోని సంబంధిత సెక్షన్ల కింద సుఖేర్ పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. నిందితులను రిమాండ్‌కు పంపినట్లు ఉదయ్‌పూర్ ఎస్పీ యోగేశ్‌గోయల్ తెలిపారు. బర్త్‌డే పార్టీ ముగిసిన తర్వాత అతిథులు అందరూ వెళ్లిపోయారని, అయితే మహిళా ఎగ్జిక్యూటివ్.. లేడీ మేనేజర్‌ను ఇంటి వద్ద డ్రాప్ చేస్తానని చెప్పింది. కారులో బాధిత మేనేజర్‌తోపాటు సిసోడియా, సిరోహి ఉన్నారు. దారిలో ఓ చోట ఆగి సిగరెట్లు కొన్నారని, ఆ సిగరేట్ తాగిన తర్వాత స్పృహ కోల్పోయినట్లు మేనేజర్ చెప్పింది. మరుసటి రోజు మళ్లీ నిద్ర లేచినట్లు పేర్కొన్నది. అయితే తనపై లైంగిక దాడి జరిగినట్లు అప్పుడు గుర్తించినట్లు ఆమె తెలిపారు. బాధిత మహిళ ఇచ్చి ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేశారు. నిందితుల్ని అరెస్టు చేసి దర్యాప్తు చేపడుతున్నారు. లేడీ మేనేజర్‌కు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఆమె వాంగ్మూలాన్ని రికార్డు చేశారు. ఎఎస్పీ మాధురీవర్మకు దర్యాప్తు వివరాలు అందజేసినట్లు తెలుస్తోంది.

# ఢిల్లీని కమ్మేసిన పొగమంచు

## ప్రమాదకర స్థాయిలో వాయుకాలుష్యం

## గాలి నాణ్యత ఎక్యూఐ 400గా నమోదు

## ఎయిర్ ప్యూరిఫైయర్లపై జిఎస్‌టి తగ్గించలేం..

## ఢిల్లీ హైకోర్టులో తేల్చిచెప్పిన కేంద్రం

**న్యూఢిల్లీ, డిసెంబరు 26:** దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం రోజురోజుకు పెరుగుటతంది. ప్రమాదకర స్థాయిలో పెరుగుతోందని పర్యావరణ నిపుణులు ఆందోళన వ్యక్తం చేశారు. శుక్రవారం ఉదయం హానికర పొగమంచు ఢిల్లీలోని అనేక ప్రాంతాలను కమ్మేసింది. దీంతో దృశ్య నాణ్యత కూడా బాగా పడిపోయింది. గాలి నాణ్యత గణనీయంగా క్షీ ణించింది. ఢిల్లీ వ్యాప్తంగా గాలి నాణ్యత సూచి (ఏక్యూఐ) గురువారం ఉదయం 220గా నమోదైంది. ఓ సమయంలో 310గా కూడా నమోదైనట్లు కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి వెల్లడించింది. అదే శుక్రవారం ఉదయం గాలి నాణ్యత సూచి 400గా నమోదైనట్లు తెలిపింది.

ఉదయం 8 గంటల ప్రాంతంలో నగరంలో ఓవరాల్ ఏక్యూఐ లెవెల్స్ 305గా నమోదైంది. అత్యధికంగా ఆనంద్ విహార్ ప్రాంతంలో గాలి నాణ్యత సూచిక 390గా నమోదైంది. బవానాలో 379, నరేలా ప్రాంతంలో 356, ఆర్కే పురంలో 320గా ఏక్యూఐ నమోదైంది. నగరంలోని మరికొన్ని ప్రాంతాల్లో గాలి నాణ్యత మెరుగ్గా నమోదైంది.

ద్వారకలో 253, అరబిందో మార్గ్ (258), మందిర్ మార్గ్ (234), విమానాశ్రయం ప్రాంతంలో (239)గా గాలి నాణ్యత నమోదైంది. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వాయుకాలుష్యం తీవ్రంగా ఉండటంతో గ్రేడెడ్ రెస్పాన్స్ యాక్షన్ ప్లాన్ స్టేజ్ 4 కింద ఢిల్లీ ప్రభుత్వం ఆంక్షలు అమలు చేస్తోంది.

**ఎయిర్ ప్యూరిఫైయర్లపై జిఎస్‌టి తగ్గించలేం: కేంద్రం**

ఢిల్లీలో గాలి కాలుష్యం తీవ్రంగా ఉన్న నేపథ్యంలో ఎయిర్ ప్యూరిఫైయర్లపై జిఎస్‌టి తగ్గించాలన్న అభ్యర్థనను కేంద్రం తోసిపుచ్చింది. అది ఆమోదయోగ్యం కాదని పేర్కొంది. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం ఢిల్లీ హైకోర్టులో అఫిడవిట్ దాఖలు చేసింది. ప్రముఖ న్యాయవాది కపిల్ మదన్ దాఖలు చేసిన ప్రజాప్రయోజనాల వ్యాజ్యంపై విచారణ చేపట్టిన ఢిల్లీ హైకోర్టు జిఎస్‌టి తగ్గింపు అంశంపై వివరణాత్మక స్పందన తెలియజేయాలని కోరిన నేపథ్యంలో శుక్రవారం మరోసారి చేపట్టింది. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వంపై న్యాయస్థానం తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. జిఎస్‌టి తగ్గింపుపై నిర్ణయం తీసుకునేందుకు జిఎస్‌టి మండలికి ఇబ్బందేమిటని ప్రశ్నించింది. వైద్య పరికరాల వర్గీకరణను ఆరోగ్య మంత్రిత్వ శాఖ నిర్వహిస్తుందని, ఈ విషయంపై జిఎస్‌టి కౌన్సిల్ నిర్ణయం తీసుకోలేదని తెలిపింది. జిఎస్‌టి కౌన్సిల్ ఒక రాజ్యాంగ సంస్థ అని.. అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు ఇందులో పాల్గొంటున్నందున జిఎస్‌టి తగ్గింపు ప్రక్రియను రెండు రోజుల్లో పూర్తి చేయలేమని కేంద్రం తరపున విచారణకు హాజరైన అదనపు సొలిసిటర్ జనరల్ ఎన్ వెంకట్రామన్ అన్నారు. ఈ విషయంపై వివరణాత్మక అఫిడవిట్ దాఖలు చేయడానికి సమయం ఇవ్వాలని ఆయన కోర్టును కోరారు. దీంతో కోర్టు 10 రోజుల సమయం ఇచ్చింది. తదుపరి విచారణ 9కివాయిదా.

## పెంచిన రైల్వేఛార్జీలు అమల్లోకి!



**న్యూఢిల్లీ, డిసెంబరు 26:** దేశవ్యాప్తంగా రైల్వేశాఖ పెంచిన రైలు ఛార్జీలు శుక్రవారం నుంచి అమల్లోకి వచ్చాయి. ఈ ఏడాది జులైలో ఒకసారి ఛార్జీలు పెంచిన రైల్వే శాఖ, కేవలం ఐదు నెలల వ్యవధిలోనే రెండోసారి ధరలను పెంచడం గమనార్హం. మెయిల్/ఎక్స్‌ప్రెస్, ఏసీ క్లాసులతో పాటు, 215 కిలోమీటర్ల కంటే ఎక్కువ దూరం ప్రయాణించే ఆర్డినరీ నాన్ ఏసీ క్లాసులపై కూడా ఈ పెంపు ప్రభావం చూపనుంది. అయితే, సబర్బన్ (లోకల్) రైళ్లు, సీజన్ టికెట్లకు ఈ పెంపు నుంచి పూర్తిగా మినహాయింపు ఇవ్వడం సామాన్య ప్రయాణికులకు కొంత ఊరటనిచ్చే అంశం. భారీగా పెరిగిన నిర్వహణ ఖర్చులు, ముఖ్యంగా సిబ్బంది జీతభత్యాలు రూ.1,15,000 కోట్లు, పెన్షన్ల బిల్లు రూ.60,000 కోట్లు భారాన్ని తగ్గించుకునేందుకే ఈ ఛార్జీల హేతుబద్ధీకరణ చేపట్టినట్లు రైల్వే మంత్రిత్వ శాఖవెల్లడించింది. ఈ పెంపు ద్వారా ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ముగిసేలోగా సుమారు రూ.600 కోట్ల అదనపు ఆదాయం సమకూరుతుందని అంచనా వేస్తున్నారు. ఛార్జీలు పెంచినప్పటికీ, ఇప్పటికీ ప్రయాణికుల టికెట్ ధరలో దాదాపు 50 శాతం సబ్సిడీ రూపంలో తామే భరిస్తున్నామని రైల్వే శాఖ పేర్కొంది. ౦ల్వే బోర్డు జారీ చేసిన కమర్షియల్ సర్క్యులర్ నం. 24 ప్రకారం, ఛార్జీల పెంపు సబర్బన్, సీజన్ టికెట్లకు ఎలాంటి మార్పు లేదు. ఆర్డినరీ నాన్‌ఏసీ 215 కిలోమీటర్ల వరకు ప్రయాణించే వారికి పాత ఛార్జీలే వర్తిస్తాయి. ఆ తర్వాత దూర ప్రయాణాలపై శ్లాబుల వారీగా రూ.5 నుంచి రూ.20 వరకు పెంచారు. స్లీపర్ క్లాస్ (ఆర్డినరీ): కిలోమీటర్‌కు 1 పైసా పెరిగింది. మెయిల్/ఎక్స్‌ప్రెస్ (నాన్‌ఏసీ, ఏసీ క్లాసులు స్లీపర్, ఏసీ చైర్ కార్, ఏసీ 3టైర్, 2టైర్, ఫస్ట్ క్లాస్‌తో పాటు రాజధాని, శతాబ్ది, వందే భారత్ వంటి అన్ని ప్రీమియం రైళ్లలో కిలోమీటర్‌కు 2 పైసల చొప్పున ఛార్జీలు పెరిగాయి. ఈనెల 26కు ముందే టికెట్లు బుక్ చేసుకున్న ప్రయాణికులు అదనపు ఛార్జీలు చెల్లించాల్సిన అవసరం లేదని రైల్వే శాఖ స్పష్టం చేసింది. రిజర్వేషన్ ఫీజు, సూపర్‌ఫాస్ట్ సర్‌ఛార్జీలలో ఎలాంటి మార్పులు చేయలేదు.

**ప్రభుత్వంపై విపక్షాల తీవ్ర విమర్శలు**

రైలు ఛార్జీల పెంపుపై విపక్షాలు తీవ్రంగా మండిపడ్డాయి. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే స్పందిస్తూ, "మోదీ ప్రభుత్వం సామాన్య ప్రజలను దోచుకోవడానికి ఏ అవకాశాన్నీ వదలడం లేదు. బడ్జెట్‌కు కొన్ని రోజుల ముందు, పార్లమెంటులో చర్చ లేకుండా ఛార్జీలు పెంచారు. ప్రత్యేక రైల్వే బడ్జెట్ లేకపోవడంతో జవాబుదారీతనం కనుమరుగైంది" అని విమర్శించారు. రైల్వే భద్రతా వ్యవస్థ కవచ్ కేవలం 3 మార్గాలకే పరిమితమైందని, ఇది కేవలం ప్రచారానికే తప్ప ఆచరణలో విఫలమైందని ఆరోపించారు. కాంగ్రెస్ నేతలు రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ రాజీనామా చేయాలని కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ విమర్శించారు.

## సీక్రెట్‌గా ఫోన్ వాడుతోందని భార్యను చంపి ఇంట్లోనే పూడ్చిపెట్టిన భర్త




**గోరఖ్‌పూర్, డిసెంబరు 26:** భార్య రహస్యంగా మొబైల్ ఫోన్ వాడుతోందన్న కోపంతో ఓ భర్త ఆమెను దారుణంగా హత్య చేసి మృతదేహాన్ని ఇంటి వెనుకే గొయ్యి తీసి పూడ్చిపెట్టి, ఆమె ఆత్మహత్య చేసుకుందని పోలీసులను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేశాడు. లూథియానాలో కూలీగా పనిచేసే అర్జున్, ఈ నెల 21న యూపి గోరఖ్‌పూర్‌లోని తన ఇంటికి తిరిగి వచ్చాడు. ఆ సమయంలో అతని భార్య ఖుష్బూ రహస్యంగా మొబైల్ ఫోన్ వాడటాన్ని గమనించాడు. ఈ విషయమై ఇద్దరి మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. ఆగ్రహంతో ఊగిపోయిన అర్జున్, ఖుష్బూ గొంతు నులిమి హత్య చేశాడు. ఆ తర్వాత ఇంటి వెనుక ఆరడుగుల గొయ్యి తవ్వి, ఓ మడత మంచం సహా ఆమె మృతదేహాన్ని అందులో పూడ్చిపెట్టాడు. అనంతరం ఖుష్బూ ఎవరికీ చెప్పకుండా ఇంట్లోంచి వెళ్లిపోయిందని కుటుంబ సభ్యులను నమ్మించాడు. రోజులు గడుస్తున్నా ఆమె ఆచూకీ లభించకపోవడంతో ఖుష్బూ తండ్రి తన అల్లుడిపై అనుమానంతో పోలీసులకు ఫిర్యాదు చేశాడు. రంగంలోకి దిగిన పోలీసులు అర్జున్‌ను అదుపులోకి తీసుకుని విచారించగా తన భార్య ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుందని, మృతదేహాన్ని నదిలో పడేశానని చెప్పాడు. పోలీసులను గ్రామ సమీపంలోని నదీ తీరానికి తీసుకెళ్లి గంటలపాటు తప్పుదోవ పట్టించాడు. నదిలో గాలింపు విఫలమవడంతో పోలీసులు తమదైన శైలిలో అర్జున్‌ను మరోసారి విచారించగా, అతను నేరాన్ని అంగీకరించాడు. నిందితుడు ఇచ్చిన సమాచారంతో ఇంటి వెనుక తవ్వకాలు జరపగా మృతదేహం లభ్యమైందని గోరఖ్‌పూర్ సర్కిల్ ఆఫీసర్ శిల్పా కుమారి తెలిపారు. వివాహేతర సంబంధంపై అనుమానంతోనే అర్జున్ ఈ హత్య చేసినట్లు పోలీసులు భావిస్తున్నారు. మృతురాలి సోదరుడి ఫిర్యాదు మేరకు నిందితుడిని అరెస్ట్ చేసి, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. రెండేళ్ల క్రితం వివాహం చేసుకున్న ఈ దంపతులకు పిల్లలు లేరు.

## ఢిల్లీలోనూ రూ.5లకే భోజనం

### అటల్ క్యాంటీన్ పేరుతో ప్రారంభం

### 45 ప్రాంతాల్లో ప్రారంభించిన ప్రభుత్వం



**న్యూఢిల్లీ, డిసెంబరు 26:** దక్షిణాది రాష్ట్రాల్లో పేదల కడుపు నింపుతున్న రూ.5లకే భోజనం పథకం తాజాగా దేశ రాజధాని ఢిల్లీలోనూ అందుబాటులోకి వచ్చింది. సిఎం రేఖా గుప్త నేతృత్వంలోని ఢిల్లీ ప్రభుత్వం మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయి జయంతిని పురస్కరించుకుని ఢిల్లీ నగర వ్యాప్తంగా 'అటల్ క్యాంటీన్' పేరుతో రూ.5లకే భోజన పథకానికి శ్రీకారం చుట్టింది. ఢిల్లీ నగరంలో 45 ప్రాంతాల్లో అటల్ క్యాంటీన్‌లను ప్రారంభించారు. త్వరలో 100 ప్రాంతాలకు విస్తరించాలని యోచిస్తున్నట్లు ముఖ్యమంత్రి రేఖా గుప్త తెలిపారు. దేశరాజధాని ఢిల్లీలో నివసిస్తున్న పేదలు చాలా మంది ఆహారం లేక ఇబ్బందులు పడుతున్నారు. తమ ఆదాయంలో ఎక్కువ మొత్తాన్ని ఆహారం కోసం ఖర్చు చేయాల్సి వస్తోంది. ఇతర మౌలిక అవసరాలకు వదులుకోవాల్సిన పరిస్థితి. ఈ సమస్యను దృష్టిలో పెట్టుకుని ఎవరూ ఆకలితో బాధపడకూడదనే లక్ష్యంతో రూ.5లకే భోజనం అందించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు సిఎం రేఖా గుప్త వివరించారు. అటల్ క్యాంటీన్ మెనూలో అన్నం, పప్పులు, కూరగాయలు, బ్రెడ్ వంటి పోషకాహార పదార్థాలుంటాయని తెలిపారు. వీటి ద్వారా పేదలు, కార్మికులు, రోజువారీ వేతన జీవులు లబ్ధిపొందుతారని ఆశాభావం వ్యక్తం చేశారు.

అటల్ క్యాంటీన్‌లు ప్రారంభించిన అనంతరం కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్, ఢిల్లీ పట్టణాభివృద్ధి మంత్రి ఆశిష్ సూద్, బిజెపి నేతలతో కలిసి క్యాంటీన్‌లోనే భోజనం చేశారు.

## వివాదాల పరిష్కారంలో మధ్యవర్తిత్వమే మేలు

### చీఫ్ జస్టిస్ సూర్యకాంత్



**పనాజి, డిసెంబరు 26:** వివాదాల పరిష్కారంలో మధ్యవర్తిత్వం ఎంతో విజయవంతమైన, తక్కువ ఖర్చుతో కూడిన ప్రక్రియ అని భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ అన్నారు. ఇది కేసులోని ఇరుపక్షాలకూ గెలుపుగెలుపు పరిస్థితిని కల్పిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈరోజు గోవాలోని పనాజీలో మధ్యవర్తిత్వంపై అవగాహన కోసం ఏర్పాటు చేసిన పాదయాత్రలో పాల్గొన్న అనంతరం ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. మధ్యవర్తిత్వ ప్రక్రియలో మధ్యవర్తి ఎవరిపైనా తమ నిర్ణయాలను రుద్దరని సీజేఐ స్పష్టం చేశారు. వివాదంలో ఉన్న పక్షాలు కోరుకున్న పరిష్కారాన్నే దీని ద్వారా సాధించవచ్చని తెలిపారు. ఇది ఇరువర్గాల అంగీకారంతో జరిగే పరిష్కారం కాబట్టి, ఇద్దరికీ ప్రయోజనకరంగా ఉంటుందని వివరించారు. సుప్రీంకోర్టు ఖిదేశం కోసం మధ్యవర్తిత్వం అనే కార్యక్రమాన్ని ప్రారంభించిందని జస్టిస్ సూర్యకాంత్ వెల్లడించారు.

న్యాయవ్యవస్థలోని భాగస్వాములైన న్యాయవాదులు, న్యాయమూర్తులతో పాటు సాధారణ ప్రజలకు కూడా దీని ప్రాముఖ్యతను తెలియజేయడమే ఈ కార్యక్రమ ఉద్దేశమని పేర్కొన్నారు. మధ్యవర్తిత్వం ఒక విజయవంతమైన సాధనమని ప్రజలు గుర్తించినప్పుడు మంచి ఫలితాలు వస్తాయని ఆయన అన్నారు. కొన్ని ప్రత్యేక కేసులను మధ్యవర్తిత్వానికి పంపమని హైకోర్టులను, జిల్లా కోర్టులను ఒప్పించగలిగామని తెలిపారు. ఇది పాత, కొత్త కేసులకే కాకుండా, కోర్టుకు రాకముందు దశలో (ప్రీలిటిగేషన్) ఉన్న వివాదాలకు కూడా వర్తిస్తుందని, ఇది నిరంతర ప్రక్రియ అని ఆయన పేర్కొన్నారు.

## సంక్షిప్తంగా..

### 31న గిగ్ వర్కర్ల దేశవ్యాప్త సమ్మె

**న్యూఢిల్లీ, డిసెంబరు 26:** దేశవ్యాప్తంగా యాప్ ఆధారిత సంస్థల్లో పనిచేస్తున్న గిగ్ వర్కర్లు మరోసారి ఆందోళన బాట పట్టారు. తమ దీర్ఘకాలిక డిమాండ్ల సాధన కోసం నూతన సంవత్సర వేడుకల రోజైన డిసెంబర్ 31న దేశవ్యాప్త మెగా సమ్మెకు పిలుపునిచ్చారు. ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ యాప్‌బేస్డ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్, తెలంగాణ గిగ్ అండ్ ప్లాట్‌ఫామ్ వర్కర్స్ యూనియన్ వంటి ప్రధాన కార్మిక సంఘాలు ఈ సమ్మెకు నాయకత్వం వహిస్తున్నాయి. స్విగ్గీ, జొమాటో, బ్లింకిట్, జెప్టో, అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ వంటి ప్రముఖ సంస్థల డెలివరీ భాగస్వాములు ఈ సమ్మెలో పాల్గొననున్నారు. ఈనెల 31న తలపెట్టిన ఈ మెగా సమ్మెకు ముందు, క్రిస్మస్ పండుగ రోజైన 25న కూడా గిగ్ వర్కర్లు ఫ్లాష్ స్ట్రైక్ నిర్వహించారు. గురుగ్రామ్, హైదరాబాద్ వంటి నగరాల్లో ఈ సమ్మె ప్రభావం స్పష్టంగా కనిపించింది. గురుగ్రామ్‌లో ఫుడ్ డెలివరీ సేవలకు తీవ్ర అంతరాయం కలగగా, హైదరాబాద్‌లోని గచ్చిబౌలి, కొండాపూర్ ప్రాంతాల్లో 2,000 మందికి పైగా కార్మికులు బైక్ ర్యాలీ నిర్వహించారు.

### తిరువనంతపురం మేయర్‌గా బిజెపి అభ్యర్థి రాజేశ్



**తిరువనంతపురం, డిసెంబరు 26:** కేరళ రాజకీయాల్లో బీజేపీ సరికొత్త రికార్డు సృష్టించింది. తిరువనంతపురం కార్పొరేషన్ మేయర్‌గా బీజేపీ నేత వి.వి. రాజేశ్ (49) ఎన్నికయ్యారు. శుక్రవారం జరిగిన మేయర్ ఎన్నికల్లో ఆయన 51 ఓట్లతో విజయం సాధించారు. రాష్ట్ర చరిత్రలో ఒక బీజేపీ నేత మేయర్ పీఠాన్ని అధిరోహించడం ఇదే తొలిసారి కావడంతో ఇది ఒక చరిత్రాత్మక ఘట్టంగా నిలిచింది. ఈ ఎన్నికల్లో సీపీఎం నేతృత్వంలోని లెఫ్ట్ కూటమి (ఎల్‌డీఎఫ్) అభ్యర్థి ఆర్.పి. శివాజీకి 29 ఓట్లు రాగా, కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే కె.ఎస్. శబరినాథన్‌కు 19 ఓట్లు మాత్రమే లభించాయి. ఒక ఇండిపెండెంట్ కౌన్సిలర్ ఓటింగ్‌కు దూరంగా ఉన్నారు.

### టొరాంటో వర్సిటీలో భారతీయ విద్యార్థి హత్య!



**ఒట్టావా, డిసెంబర్ 26:** కెనడాలో మరో ఘోరం జరిగింది. ఇటీవల టొరంటోలో 30 ఏళ్ల భారతీయ మహిళ హిమాన్షి ఖురానా హత్య ఘటన మరువక ముందే మరో భారతీయ విద్యార్థి శివంక్ అవస్థి (20) హత్యకు గురయ్యాడు. దీంతో భారతీయుల్లో తీవ్ర భయాందోళనలు నెలకొన్నాయి. టొరంటో విశ్వవిద్యాలయంలోని స్కార్‌బరో క్యాంపస్ సమీపంలో 20 ఏళ్ల భారతీయ విద్యార్థి శివాంక్ అవస్థిపై దుండగుడు కాల్పులు జరిపాడు. తీవ్ర గాయాలతో ఉండగా పోలీసులు గమనించారు. ఆసుపత్రికి తరలించే లోపే ప్రాణాలు కోల్పోయాడు. దీంతో పోలీసులు కేసు నమోదు చేశారు. నిందితుడి కోసం గాలిస్తున్నారు. ఈ ఏడాది టొరంటోలో జరిగిన 41వ హత్య కేసుగా పోలీసులు తెలిపారు.

### లాలూఫ్యామిలీకి షాక్.. ప్రభుత్వ బంగ్లా నుంచి వస్తువులు తరలింపు



**పాట్నా, డిసెంబర్ 26:** ఎట్టకేలకు లాలూ ప్రసాద్ యాదవ్ కుటుంబం ప్రభుత్వ బంగ్లాను ఖాళీ చేసింది. పాట్నాలోని 10 సర్క్యులర్ రోడ్‌లోని బంగ్లాలో 19 ఏళ్ల నుంచి నివాసం ఉంటున్నారు. అయితే ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఆర్జేడి ఘోర పరాజయం పాలైంది. ఎన్డీఎ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. దీంతో ప్రభుత్వ బంగ్లాను ఖాళీ చేయాలని లాలూ కుటుంబానికి నోటీసులు ఇచ్చింది. దీనిపై గత కొద్దిరోజులుగా రాజకీయ దుమారం కొనసాగుతోంది. ఖాళీ చేసేందుకు నిరాకరించింది. ముఖ్యమంత్రులుగా పని చేసిన తమకు బంగ్లాను కేటాయించారా? అని ఆర్జేడీ నిలదీసింది. పైగా లాలూ ప్రసాద్‌కు అనారోగ్యం కారణంగా ఇదే బంగ్లా కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. కానీ ప్రభుత్వం నిరాకరించింది.

### ప్రాథమిక స్థాయి నుంచి వార్తాపత్రికలు చదవాల్సిందే: యుపి సర్కార్

**లక్నో, డిసెంబరు 26:** విద్యార్థులు మొబైల్‌ఫోన్లకు బానిసలు కాకుండా చూడటంతోపాటు వారికి ప్రాపంచిక పరిజ్ఞానం మరింతగా పెంపొందించేదిశగా యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ చేపట్టింది. అన్ని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల విద్యార్థులు వార్తాపత్రికలు చదవడాన్ని తప్పనిసరిచేసింది. శుక్రవారం ఇందుకు సంబంధించి మార్గదర్శకాలు కూడా జారీచేసింది. విద్యార్థుల్లో పఠనాసక్తినిపెంచడం, డిజిటల్‌స్క్రీన్‌టైమ్‌ను తగ్గించాలన్న లక్ష్యంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రకటించింది. విద్యార్థులకోసం పాఠశాలల గ్రంథాలయాల్లో హిందీ, ఇంగ్లీషు పేపర్లను అందుబాటులో ఉంచనున్నారు. ఉదయం స్కూలు అసెంబ్లీలో కనీసం పదినిమిషాలు వార్తాపత్రిక చదవడానికి కేటాయించాలి. జాతీయ, అంతర్జాతీయ, క్రీడారంగాల అంశాలను విద్యార్థులు చదవాలి.

27-12Pg6exHMNWJQE.qxd:27-12Pg6exHMNWJQE.qxd 1/1/02 7:55 AM Page 1





## కోనలో వైభవంగా గోదాదేవి క్షేత్రోత్సవం

రాపూరు (నెల్లూరు), డిసెంబరు 26 ప్రభాతవార్త: ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలో ధనుర్మాసంలోని మొదటి శుక్రవారం సందర్భంగా గోదా అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇందులో బాగంగా అమ్మవారికి ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం అమ్మవారికి క్షేత్రోత్స వం నిర్వహించారు. ప్రధానార్చకులు, వేదపండితులు, మంత్రోచ్ఛరణలతో, మంగళ వాయిద్యాల నడుమ అత్యంత వైభవంగా ఆలయ ఉప కమీషనర్ పోరెడ్డి శ్రీనివాసుల రెడ్డి పర్యవేక్షణలో ఈ క్షేత్రోత్స వం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధానార్చకులు పెంచల పెంచలయ్య స్వామి, ఆలయ సూపరిడెంట్ పాలవల్లి లక్ష్మీనారాయణ,ముఖ్య అర్చకుడు గుండ్లూరు శశీ స్వామి, అర్చకులు మధు స్వామి, వినోధ్ స్వామి, వెంకట బాలాజీ స్వామి, నాగరాజు స్వామి, సాయి స్వామి, ఆలయ సిబ్బంది, భక్తులు వున్నారు.

# గర్భిణులకు చిరునవ్వుతో సూచనలు

● కిల్కారి ద్వారా ప్రతి ఏడాది 2.5 లక్షల మందికి ఐవిఆర్ఎస్ వాయిస్ కాల్స్ ● నెలవారీ తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన



విజయవాడ, డిసెంబరు 26 ప్రభాతవార్త ప్రతినిధి: మాతా, శిశు మరణాల్ని గణనీయంగా తగ్గించే చర్యల్లో భాగంగా కిల్కారి (చిన్నారి చిరునవ్వు) కార్యక్రమం ద్వారా ఐవిఆర్ఎస్ విధానంలో గర్భిణిలు, బాలింతలకు సలహాలు, సూచనలు ఇస్తున్నామని ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్ జి.వీరపాండియన్ తెలిపారు. ప్రతి ఏడాదీ ఐవిఆర్ఎస్ ద్వారా సగటున 2.5 లక్షల మంది గర్భిణులకు ఐవీఆర్ఎస్ వాయిస్ కాల్స్ ద్వారా తల్లి, బిడ్డల ఆరోగ్య సంరక్షణ, పోషణ, టీకాల ప్రాముఖ్యత, కుటుంబ నియంత్రణ, ఇతర అంశాలపై కనీసం 4 నిమిషాలపాటు వివరిస్తున్నట్లు పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం జాతీయ స్థాయిలో ఈ కార్యక్రమాన్ని తెలుగుతో పాటు 13 భాషల్లో నిర్వహిస్తోంది. ఈ క్రమంలో తాజాగా ఫోన్ నంబర్లను మార్చింది. జాతీయ ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖకు చెందిన పోర్టల్ (ఆర్సీ హెచ్)లో గర్భిణిల వివరాల్ని చరవాణి నెంబరుతో సహ ఎ.ఎన్.ఎం. వివరాలు నమోదుచేసిన వెంటనే ఐవీఆర్ఎస్ కాల్స్ గర్భిణులకు వెళ్తాయి. సాంకేతికంగా చేసిన మార్పుల్లో భాగంగా ఇటీవల కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ఫోన్ నెంబర్లను మార్చింది. ఐవీఆర్ఎస్ వాయిస్ కాల్స్ సంఖ్యను కూడా తగ్గించింది. అయితే కంటెంటుపరంగా ఎటువంటి మార్పులు చేయకుండా విషయం నేరుగా, సంక్షి ప్తంగా ఉండేలా జాగ్రత్తలు తీసుకుంది. గర్భిణిల సంపూర్ణ ఆరోగ్య సంరక్షణ కోసం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కల్కారి కార్యక్రమంపై ప్రజల్లో విస్తృతంగా అవగాన కల్పించాలని, ముఖ్యంగా జిల్లా వైద్యారోగ్య అధికారులు దీనిపై ప్రత్యేక దృష్టి పెట్టేలా చర్యలు తీసుకోవాలని వైద్యారోగ్య శాఖా మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ ఉన్నతాధికారులను ఆదేశించారు.

### నెలకో సారి వాయిస్ కాల్..

ఇంతకుముందు నాలుగో నెలలో ప్రవేశించిన గర్భిణికి వారానికొకసారి చొప్పున ప్రసవం జరిగే వరకు ఐవిఆర్ఎస్ వాయిస్ కాల్స్ వెళ్లగా, తాజాగా నెలకోసారి వాయిస్ కాల్స్ వెళ్లేలా మార్పులు జరిగినట్లు రాష్ట్ర సమన్వయాధికారి డాక్టర్ శిరీష తెలిపారు. గతంలో ఉన్న నెంబరు (0124451660) స్థానంలో కొత్తగా 1600403 660 నెంబరును ఖరారు చేశారు. కిల్కారి రీడయల్ నెంబర్లను కూడా 14423/ 18001321255గా మార్చినట్లు అధికారులు వెల్లడించారు. కిల్కారి కార్యక్రమం పట్ల ప్రజల్లో ఆదరణ పెరుగుతోందని అధికారులు తెలిపారు.

### ఫోన్ కాల్ రిసీవ్ చేయని పక్షంలో.....

గర్భం దాల్చినప్పటి నుంచి ప్రసవం జరిగే వరకు, పుట్టిన బిడ్డ ఏడాది వయస్సు వచ్చే వరకు, ప్రతి నెలా చరవాణికి ఒక ఆడియో కాల్ సమాచారం వెళ్తుంది. ఇందులో తల్లి, బిడ్డ ఆరోగ్య సంరక్షణ, పోషణ, టీకాల ప్రాముఖ్యత, కుటుంబ నియంత్రణ, మాతాశిశు మరణాల విషయాల్లో చైతన్యం తీసుకువచ్చే సమాచారం ఉంటుంది. ఒకవేళ కాల్ వచ్చినప్పుడు రిసీవ్ చేయని పక్షంలో రీడయల్ (14423/ 18005321255) ద్వారా కాల్‌లోని సమాచారాన్ని వినే అవకాశాన్ని కూడా గర్భిణులకు కల్పించారు.

### గర్భిణి పేరు నమోదుతో కిల్కారి సేవలు

ఆశా వర్కర్ లేదా ఎ.ఎన్.ఎం. ధ్రువీకరించిన వెంటనే గర్భిణి పేరును ఆర్సీ హెచ్ పోర్టల్‌లో రిజిస్టర్ చేస్తారు. నమోదు తరువాత ఆమె ఫోన్ నెంబరుకు నెలకు ఒకసారి ఆడియో కాల్ రూపంలో సమాచారం వస్తుంది. గర్భిణుల చరవాణిలో పైన పేర్కొన్న కిల్కారీ నెంబర్లను ఎ.ఎన్.ఎం.లు సేవ్ చేయిస్తారు. వరుసగా 6 నెలలపాటు కాల్స్ కి స్పందించకుండా ఉంటే ఆటోమేటిక్ గా అది డిస్కనెక్ట్ అవుతుంది.

### మొబైల్ అకాడమీ ద్వారా డిజిటల్ ట్రైనింగ్..

మొబైల్ అకాడమీ ద్వారా ఆశా వర్కర్లకు దైనందిన విధుల్లో అనుసరించాల్సి న పద్ధతుల గురించి అధికారులు వివరిస్తున్నారు. డిజిటల్ ట్రైనింగ్ కోర్సులో భాగంగా 4 గంటలపాటు ఈ కోర్సు ను నిర్వహిస్తున్నారు. ఇందులోనే కిల్కారీ కార్యక్రమం గురించి అవగాహన కల్పిస్తున్నారు. 42వేల మందిలో 41వేల మంది ఈ శిక్షణ పూర్తిచేశారు.




## తిరుపతి ఎస్వీలో అసోసియేట్ ప్రొఫెసర్ అనుమానాస్పద మృతి

● మూడు రోజులుగా విగతజీవిగా కారులోనే ● సిఎం పర్యటనతో పోలీసుల తనిఖీలతో వెలుగులోకి

తిరుపతి, డిసెంబరు 26 ప్రభాతవార్త ప్రతినిధి: తిరుపతి శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం అసోసియేట్ ప్రొఫెసర్ గుగులోతు సర్దార్‌నాయక్ మృతి చెందాడు. ఆయన తన సొంతకారులోనే పడుకుని ప్రాణాలు కోల్పోయినట్లు తిరుపతి వెస్ట్ పోలీసులు శుక్రవారం ఉదయం కనుగొన్నారు. అతిగా మద్య సేవించడం వల్ల ఆయన ప్రాణాలు కోల్పోయి ఉంటాడని పోలీసులు అనుమాని స్తున్నారు. పోలీసుల కథనం మేరకు..... తెలంగాణ మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం తాండ ధర్మారంకు చెందిన డాక్టర్ సర్దార్‌నాయక్ తిరుపతి శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో మేనేజ్‌మెంట్ కంప్యూటర్‌సైన్స్ (ఎంబిఏ) కళాశాలలో అసోసియేట్ ప్రొఫెసర్‌గా పనిచేసేవాడు. మూడునెలల క్రిందట తరగతి గదిలో ఓ విద్యార్థిని కొట్టడంతో ఆయనపై సస్పెన్షన్‌వేటు వేశారు. ఆయన మద్యానికి బానిసై విశ్వవిద్యాలయంలో విద్యార్థులతో దురుసుగా వ్యవహరించేవాడని తెలిపారు. దీంతో ఆయన కొద్దిరోజులుగా మద్యంసేవిస్తూ కారులోనే తిరుగుతూ ఉంటాడని తెలిసింది. ఆయన భార్య మీనాబాయ్ చిత్తూరు జిల్లా గుడిపల్లిమండలం శెట్టిపల్లి జడ్పీహైస్కూల్‌లో స్కూల్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్నారు. వీరికి ఇద్దరు అమ్మాయిలు. ఇద్దరూ తల్లినే చదివిస్తున్నారు. అసోసియేట్ ప్రొఫెసర్ నాయక్ మూడురోజుల క్రిందట అలిపిరి సమీపంలో అతిగా మద్యంసేవించి కారులోనే పడుకున్నాడని తెలుస్తోంది. కారులోనే ఊపిరాడక విగతజీవిగా మారాడు. శుక్రవారం సిఎం చంద్రబాబు పర్యటనతో పోలీసులు పరిసరాలను క్షుణ్ణంగా తనిఖీచేసే సమయంలో కారు ఆగి ఉండటాన్ని గమనించారు. కారులోపల వ్యక్తి పడివుండటాన్ని కనుగొని పోలీసులు చర్యలు చేపట్టారు. అప్పటికే ఆయన ప్రాణాలు కోల్పోయినట్లు గుర్తించారు. అతని జేబులోని గుర్తింపుకార్డు ఆధారంగా వివరాలు రాబట్టారు. పోలీసులు మృతదేహాన్ని ఎస్వీ వైద్య కళాశాలకు తరలించారు. భార్యకు సమాచారం అందించారు. మృతికి కారణాలను అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నామని, కేసు నమోదు చేసినట్లు వెస్టు పోలీసులు తెలిపారు.

## శివనామస్మరణతో మారుమ్రోగిన శ్రీకాళహస్తీశ్వరాలయం



శ్రీకాళహస్తి, డిసెంబరు 26 ప్రభాతవార్త: శ్రీకాళహస్తీశ్వ రాలయం భక్తులతో కిటకిట లాడింది. వరుస సెలవులతో ఆలయంలో ఎటు చూసినా భక్త జనులే. కన్నడ, తమిళనాడు నుంచి తండోపతండాలుగా భక్తులు కదలి వచ్చారు. దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శివానందైక నిలయానికి భక్తులు పోటెత్తారు. అడుగు తీసి అడుగు వేయలేని స్థితి చోటు చేసుకుంది. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ఎలాంటి ఇబ్బంది లేకుండా సిబ్బంది ఆలయ ఎఇఓ మోహన్, విద్యాసాగర్‌రెడ్డి టెంపుల్ ఇన్స్ పెక్టర్లు వెంకటస్వామి, సుదర్శనం, హరికృష్ణ వారి సహచరులు ఏర్పాట్లు పర్యవేక్షించారు. ఉదయం నుంచి ఆలయంలో ఎటు చూసినా భక్తుల శివనామస్మరణతో పునీతమైంది. శనీశ్వరుని ఆలయం వద్ద, అభయ వెంకటేశ్వరస్వామి ఆలయం వద్ద భక్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు. వేదపండితులు, అర్చకులు స్వామి సన్నిధిలో వేద మంత్రాలను పఠిస్తూ షోడశాభిషేకాలు జరిపారు. ఇక రాహుకేతుదోష నివారణ పూజలు కూడా రికార్డు స్థాయిలో జరిగాయి. దేవస్థానం అందించిన సమాచారం మేరకు సుమారు 30వేల మంది స్వామి అమ్మవార్లను దర్శనం చేసుకున్నారని ఆలయాధికారులు చెబుతున్నారు.

## వేదాంత లిమిటెడ్‌కు షరతులతో అనుమతులు

విజయవాడ, డిసెంబరు 26 ప్రభాతవార్త ప్రతినిధి: ఏపీలో ఆన్ షోర్ చమురు గ్యాస్ డ్రిల్లింగ్‌కు రాష్ట్ర ప్రభుత్వం షరతులతో కూడిన ఎన్‌ఓసీ ఇచ్చింది. ఈ అనుమతులతో కృష్ణా జిల్లాలో 20 చోట్ల డ్రిల్లింగ్ పనులు జరుగనున్నాయి. డిస్కవర్డ్ స్మాల్ ఫీల్డ్ పాలసీ 2018 కింద వేదాంత లిమిటెడ్‌ను ప్రభుత్వం ఇప్పటికే అనుమతులనిచ్చింది. సంస్థ 35 చోట్ల డ్రిల్లింగ్‌కు ఎన్‌ఓసి కోరగా... కేవలం 20 చోట్ల మాత్రమే ఎన్‌ఓసీని ప్రభుత్వం మంజూరు చేసింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కృష్ణా జిల్లాలో చమురు, సహజ వాయువు అన్వేషణ కోసం వేదాంత లిమిటెడ్ (కైర్న్ ఆయిల్ అండ్ గ్యాస్) సంస్థకు షరతులతో కూడిన అనుమతులు మంజూరు చేసింది.

కృష్ణా జిల్లాలోని మొవ్వ, గూడూరు మండలాల్లో ఉన్న 'కాజా బ్లాక్'లో 20 బావుల త్వకానికి జలవనరుల శాఖ 'నో అబ్జెక్షన్ సర్టిఫికెట్' జారీ చేసింది. డిస్కవర్డ్ స్మాల్ ఫీల్డ్ పాలసీ కింద ఈ ప్రాజెక్టును చేపట్టనున్నారు. అయితే అందుకు సంబంధించి ప్రభుత్వం కొన్ని నిబంధనలను విధించింది. బందరు కాలువ, కేడీఎస్ నెట్ వర్క్, స్థానిక ఎరువుల నుంచి ఉపరితల నీటిని వాడుకోవడానికి వీల్లేదని స్పష్టం చేసింది. కాలువలు, డ్రైన్లకు 500 మీటర్ల లోపు ఎటువంటి నిర్మాణాలు, తవ్వకాలు జరపకూడదని వేదాంతకు సూచించింది. డ్రిల్లింగ్ వ్యర్థాల వల్ల భూగర్భ జలాలు, కాలువ నీరు కలుషితమైతే, తక్షణమే అనుమతులు రద్దు చేస్తామని ప్రభుత్వం తెలిపింది. జలవనరుల శాఖ అధికారులు ఎప్పుడైనా ముందస్తు సమాచారం లేకుండా సైట్‌ను తనిఖీ చేసే అధికారం కల్గి ఉంటారని సంస్థకు సూచించింది. అదే విధంగా వేదాంత సంస్థ మొత్తం 35 ప్రాంతాల్లో తవ్వకాలకు అనుమతి కోరగా, సాగునీటి వ్యవస్థలకు నష్టం వాటిల్లే ప్రమాదం ఉన్నందున 15 ప్రాంతాలను ప్రభుత్వం తిరస్కరించింది. కేవలం 20 ప్రాంతాలకు మాత్రమే గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. పనులు ప్రారంభించే ముందు వేదాంత సంస్థ ఏపీ వాల్టా చట్టం ప్రకారం భూగర్భ జలాల వినియోగానికి సంబంధించి మరిన్ని అనుమతులు తీసుకోవాల్సి ఉంటుంది. హైడ్రాలిక్ ఫ్రాక్చరింగ్ ప్రక్రియ వల్ల పర్యావరణానికి, తాగునీటికి ముప్పు పొంది ఉందని స్థానిక రైతులు,పర్యావరణవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం ఈ కఠిన నిబంధనలను ప్రభుత్వం విధించింది.



## నీటి తొట్టిలో పడి బాలుడు మృతి

మదనపల్లె క్రైమ్, డిసెంబరు 26 ప్రభాతవార్త: ఆడుకుంటూ వెళ్లిన ఓ నాలుగేళ్ల చిన్నారి ప్రమాదవశాత్తు నీటి సంపులో పడి ప్రాణాలు కోల్పోయిన విషాదకర సంఘటన మదనపల్లెలో చోటుచేసుకుంది. బాధితుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. చిత్తూరు జిల్లా సోమల మండలానికి చెందిన జ్యోతిప్రకాష్ గత రెండేళ్లుగా మదనపల్లి మండలం వలసపల్లి గ్రామ సమీపంలోని ఒక మామిడి తోటకు కాపలాగా ఉంటూన్నారు. శుక్రవారం సాయంత్రం జ్యోతిప్రకాష్ కుమారుడు విక్రాంత్ (4) ఇంటి ముందు ఆడుకుంటూ, సమీపంలో ఉన్న నీటి సంపు వద్దకు వెళ్లిన బాలుడు, ప్రమాదవశాత్తు అందులో పడిపోయాడు. కొంతసేపటికి బాలుడు కనిపించకపోవ డంతో తల్లిదండ్రులు ఆందోళనతో చుట్టుపక్కల వెతికారు. చివరకు నీటి తొట్టిలో విగతజీవిగా పడి ఉన్న విక్రాంత్‌ను చూసి వారు తల్లడిల్లిపోయారు. అల్లారుముద్దుగా పెరుగుతున్న కొడుకు కళ్ల ముందే విగతజీవిగా మారడంతో ఆ తల్లిదండ్రుల రోదనలు మిన్నంటాయి. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## రాజంపేట జిల్లాను నువ్వే తెచ్చుకో అన్నమయ్య!
# థీమ్ పార్కులో ప్రజల వినూత్న నిరసన

రాజంపేట, డిసెంబరు 26 ప్రభాతవార్త: స్వామి అన్నమయ్య కలియుగ దైవం వెంకటేశ్వరస్వామిపై 32 వేల సంకీర్తన రచించి అంకితం చేసి ఈ ప్రాంతంలో జన్మించిన మీరు మీ పేరుతో ఏర్పాటు చేసిన జిల్లాను మీరే తెచ్చుకోవాలంటూ ప్రజలు మొరపెట్టుకున్నారు. రాజంపేట జిల్లా రాజంపేట జిల్లా సాధన సమితి ఆధ్వర్యంలో జేఏసీ నేతలు ఇచ్చిన పిలుపుమేరకు కడప రేణిగుంట జాతీయ రహదారిలోని అన్నమయ్య థీమ్ పార్క్ వద్దకు వేలాదిగా ప్రజలు చేరుకున్నారు. అన్నమయ్య విగ్రహం ఎదుట వంటావార్పు కార్యక్రమంలో పాల్గొన్నారు. జేఏసీ నేతలు అన్నమయ్య విగ్రహం వద్ద వినతి పత్రం అందజేసి మీ జిల్లాను మీరే తెచ్చుకోవాలి అంటూ వేడుకున్నారు. అన్నమయ్య జిల్లా కేంద్రంగా రాజంపేటను ప్రకటించాలని డిమాండ్ చేశారు. జాతీయ రహదారిపై ఆకస్మికంగా బైఠాయించారు. ఎంతో వాహనాలు పెద్ద ఎత్తున జాతీయ రహదారిపై నిలిచిపోయాయి. ఈ సందర్భంగా జనసేన పార్టీ రాజంపేట నియోజకవర్గం నేత ఎల్లటూరి శ్రీనివాస్ రాజు మాట్లాడుతూ జగన్ సర్కార్ చేసిన పాపం రాజంపేటను వెంటాడుతోందని విమర్శించారు. వైకాపా హాయంలో జరిగిన తప్పును కూటమి ప్రభుత్వం సరిదిద్ది రాజంపేటను జిల్లా కేంద్రంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. త్వరలోనే జనసేన నేత పవన్ కళ్యాణ్‌ను కలిసి రాజపేట జిల్లా కేంద్రం చేయాలని కోరతామన్నారు. రాజంపేట బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు కొండూరు శరత్ కుమార్ రాజు తదితరులు ప్రసంగించారు. మరోవైపు జెఏసి ఆధ్వర్యంలో రాజంపేటలో జరుగుతున్న నిరాహార దీక్షలు 17 రోజులు చేరుకున్నాయి. టిడిపి అసెంబ్లీ జగన్ మోహన్ రాజు దీక్షలకు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నేతలు టి.లక్షీ ్మనారాయణ, పూల భాస్కర్, ప్రభాకర్ నాయుడు, డాక్టర్ సుధాకర్, డాక్టర్ నవీన్, తదితరులు పాల్గొన్నారు.



## గ్రామపంచాయతీలలో బిల్లులు పాసయ్యేలా చూడండి

రాష్ట్ర సర్పంచుల సంక్షేమ సంఘం సలహాదారు జాస్తి వీరాంజనేయులు

విజయవాడ, డిసెంబరు 26 ప్రభాతవార్త ప్రతినిధి: రాష్ట్రంలోని గ్రామపంచాయతీలలో సాధారణ నిధుల (జనరల్ ఫండ్స్) బిల్లులు పాసయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సర్పంచుల సంక్షేమ సంఘం ముఖ్య సలహాదారు డాక్టర్ జాస్తి వీరాంజనేయులు కోరారు. ఈ మేరకు ఆయన గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ మైలవరపు కృష్ణ తేజని, ఆర్థిక శాఖ సమగ్ర ఆర్థిక నిర్వహణ వ్యవస్థ (సిఎఫ్ఎంఎస్) ముఖ్య కార్యనిర్వహణాధికారి ఏ గౌతమ్‌ని మంగళగిరిలోని వారి కార్యాలయంలో కలిసారు. రాష్ట్రవ్యాప్తంగా సర్పంచులు జనరల్ ఫండ్స్ నిధుల బిల్లులు పాస్ కాకుండా పడుతున్న ఇబ్బందులను వారి దృష్టికి తీసుకు వెళ్లారు. వినతి పత్రాన్ని అందించారు.

సర్పంచులు గ్రామాల్లో పారిశుధ్య పనులు ఇతర కార్యక్రమాలు చేసిన కార్మికులకు ఇతర గ్రామపంచాయతీలో అవసరాల కోసం ఖర్చు పెట్టే సాధారణ నిధులను కూడా చెల్లించే పరిస్థితి 25 రోజులుగా లేకుండా ఉన్నది కావున ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ మైలవరపు కృష్ణ తేజ, ఆర్థిక శాఖ సమగ్ర ఆర్థిక నిర్వహణ వ్యవస్థ (సిఎఫ్ఎంఎస్) ముఖ్య కార్యనిర్వ హణాధికారి ఏ గౌతమ్ మాట్లాడుతూ త్వరలో సాధారణ నిధుల బిల్లులు పాస్ అయ్యే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మంచాల గ్రామ సర్పంచ్, ఆంధ్రప్రదేశ్ సర్పంచుల సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చందు వెంకట సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.




## సంతకాలు లేకుండా బిల్లులు డ్రా
### - సామాజిక తనిఖీ ప్రజావేదికలో వెల్లడి

కోట, డిసెంబరు 26 ప్రభాతవార్త: కోట మండలంలోని పలు గ్రామాల్లో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో అక్రమాలు చోటుచేసుకున్నాయని ఎస్ఆర్‌పిలు సామాజిక తనిఖీ ప్రజా వేదిక సాక్షిగా గణాంకాలతో సహా వెల్లడించారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద సామాజిక తనిఖీ ప్రజా వేదిక సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఆర్‌పిలు పలు గ్రామాల్లో క్షేత్రస్థాయిలో విచారణ జరిపి నివేదిక సమర్పించారు. కోటలో జాబ్ కార్డుల కోసం డబ్బులు వసూలు చేశారని, కేశవరంలో విఓఎ పేరుతో జాబ్‌కార్డు ఇచ్చారని, ఊనుగుంటపాలెంలో గోశాలను బినామీల పేరుతో నిర్మించారని, నీరు-చెట్టు కింద పనులు మొక్కలు వేయకుండానే నిధులు దారి మళ్లించారని, కొలతలు సక్రమంగా లేవని తమ దృష్టికి వచ్చినట్లు ఎస్ఆర్‌పిలు నివేదించారు. అయితే అందరికీ నోటీసులు జారీ చేయాలంటూ పిడి శ్రీనివాస ప్రసాద్ చెప్పుకొచ్చారు. చివరలో మాత్రం ఆయన అంతా సక్రమమేనని కితాబివ్వడం కొసమెరుపు. గత సంవత్స రం అవకతవకలకు పాల్పడిన సిబ్బంది నుంచి వందశాతం రికవరీ చేశామని చెప్పారు. కేంద్రప్రభుత్వం నుంచి 157 కోట్లు నిధులు రావలసి ఉండగా, 118 కోట్లు నిధులు విడుదలయ్యాయని చెప్పారు. ఈ సమావేశంలో ఎంపిడిఓ దిలీప్‌కుమార్ మాట్లాడుతూ కోట మండలంలో 11 కోట్ల మేరకు ఉపాధి హామీ పనులు జరిగినట్లు చెప్పారు. ఈ సమావేశంలో రిసోర్స్ పర్స న్లు పాల్గొన్నారు. సామాజిక ప్రజావేదిక జరుగుతుందని అధికారులు గ్రామాల్లో చెప్పకుండా గోప్యంగా ఉంచారని విమర్శలు వినవస్తున్నాయి.

## నెల్లూరు జిల్లాలోనే వుంచి రాపూరును కాపాడండి
### అభ్యంతరాలకు చివరి రోజున మండల వాసుల ఆవేదన

రాపూరు (నెల్లూరు), డిసెంబరు 26 ప్రభాతవార్త: వెనుకబడిన ప్రాంతమైన రాపూరు మండలంలోని తాము ఇప్పటికే కండలేరు జలాశయం నిర్మాణంతో వున్న భూములను కోల్పోయామని, గతంలో నియోజకవర్గ కేంద్రంగా వున్న రాపూరు నియోజకవర్గాన్ని కోల్పోయామని, ఎన్నో ఏళ్ళుగా రాపూరులో వున్న పలు ప్రభుత్వ కార్యాలయాలు ఇతర నియోజకవర్గాలకు తరలిపోయాయని, ఇటువంటి ఇబ్బందులలో వున్న తమ మండలాన్ని తమకు సౌకర్యంగా వున్న నెల్లూరులో కాకుండా తిరుపతి జిల్లాకు మార్చవద్దని శుక్రవారం రాపూరు రాపూరు మండల జెఎసి ఆధ్వర్యం జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లాకు, రాష్ట దేవాదాయ శాఖా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డికి, నెల్లూరు పార్లమెంట్ జిల్లా ఆధ్యక్షుడు బీదా రవిచంద్రకు వినతి పత్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా వారు రాపూరు మండలంలోని ప్రజల అభిప్రాయాన్ని పరిగణలోకి తీసుకోని తమను నెల్లూరు జిల్లాలోనే వుంచేలా చూడాలని కోరారు. ఈ సందర్భంగా విఆర్‌సి గ్రౌండ్ నుండి జిల్లా కలెక్టరెట్ వరకు పెద్ద ఎత్తున తిరుపతి జిల్లా వద్దు నెల్లూరు జిల్లా ముద్దు, సేవ్ రాపూరు, సింహపురి బిడ్డలం నెల్లూరు వదలం అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ కలెక్టర్ కార్యలయానికి చేరుకోని కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో పెంచలకోన దేవస్థానం మాజీ ఛైర్మన్ చెన్ను తిరిపాల్ రెడ్డి, మండల తెలుగుదేశం పార్టీ ఆధ్యక్షుడు చెన్ను అశోక్ రెడ్డి, రాపూరు సొసైటీ మాజీ ఆధ్యక్షుడు చెన్ను బాస్కర రెడ్డి, రాపూరు క్లస్టర్ ఇన్‌చార్జ్ నువ్వుల శివరామకృష్ణ, మండల ప్రదాన కార్యదర్శి మూరంరెడ్డి మధుసూదన్ రెడ్డి, రాపూరు జాయింట్ ఏక్షన్ కమిటీ నాయకులు దామిశెట్టి సురేష్, షోహేల్, సికిందర్,అహమద్, ఆరీఫా, అమ్ములు, జనసేన నాయకురాలు కస్తూరి, పలువురు కాంగ్రెస్, బిజేపి నాయకులు వున్నారు.

## రాపూరు, కలువాయి, సైదాపురం మండలాలను
# నెల్లూరు జిల్లాలోనే కొనసాగించాలి
### - మంత్రి ఆనం రామనారాయణరెడ్డి



నెల్లూరు, డిసెంబరు 26 ప్రభాతవార్త-వైద్యం: రాపూరు, కలువాయి, సైదాపురం మండలాలను నెల్లూరు జిల్లాలోనే కొనసాగించాలని ప్రభుత్వాన్ని కోరుతూ ముఖ్యమంత్రి చంద్రబాబుకి, రెవెన్యూ మంత్రికి, జిల్లా కలెక్టర్‌కి తన తరపున విజ్ఞప్తి నివేదికలను అందజేశానని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. విభజన నోటిఫికేషన్‌కు సంబంధించి అభ్యంతరాలు తెలియజేయడానికి నేటితో ఆఖరి రోజు కావడంతో ప్రజల మనోభావాలను దృష్టిలో ఉంచుకుని ఈ అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినట్లు ఆయన చెప్పారు. శుక్రవారం నెల్లూరులోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్సీ బీద రవిచంద్రతో మంత్రి ఆనం పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం మాట్లాడుతూ రాపూరు, కలువాయి, సైదాపురం మండలాల జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు ఎమ్మెల్సీ, జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బీద రవిచంద్రకు తమ వినతి పత్రాలు, అభ్యంతరాలను అందజేశారని మంత్రి వివరించారు. తాను రాపూరు, వెంకటగిరి నియోజకవర్గాలకు ఎమ్మెల్యేగా పని చేసిన అనుభవంతో పాటు, ఆ ప్రాంతాల ప్రతినిధిగా మంత్రిగా నెల్లూరు జిల్లా భవిష్యత్ దృష్ట్యా ఈ మూడు మండలాలను నెల్లూరు జిల్లాలోనే కొనసాగించాలని, అలాగే ఆత్మకూరు రెవెన్యూ డివిజన్‌లో కలపాలని ముఖ్యమంత్రికి విన్నవించానన్నారు. ఈ విషయమై జిల్లా పార్టీ అధ్యక్షులు బీద రవిచంద్రకి కూడా తన విజ్ఞాపన పత్రాన్ని అందజేశానని తెలిపారు.

### నూతనంగా బాధ్యతలు చేపట్టిన నేతలకు అభినందనలు

నూతనంగా తెలుగుదేశం పార్టీ జిల్లా అద్యక్షులుగా బాధ్యతలు చేపట్టిన బీద రవిచంద్ర, ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వరరెడ్డి, నెల్లూరు ఇన్‌ఛార్జి మేయర్‌గా బాధ్యతలు చేపట్టిన రూప్ కుమార్ యాదవ్‌లను మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే నెల్లూరు జిల్లా పార్లమెంట్ టీడీపీ కమిటీకి ఎంపికైన ఆత్మకూరు నేతలను, రాష్ట్రస్థాయిలో డైరక్టర్ పదవులు పొందిన వారిని మంత్రి ఆనం సత్కరించారు. దివంగత ఎన్టీఆర్ శతజయంతి సందర్భంగా భారత ప్రభుత్వం ముద్రించిన వంద రూపాయల నాణేలను జిల్లా పార్లమెంట్ టీడీపీ కమిటీ సభ్యులకు అందజేస్తూ, ఎన్టీఆర్ స్ఫూర్తి, పరిపాలనా దక్షతను ఆదర్శంగా తీసుకుని పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని మంత్రి పిలుపునిచ్చారు.

### సమర్ధవంతమైన నాయకత్వంతో జిల్లా పార్టీ కమిటీ

జిల్లాలో పార్టీ పటిష్టతకు సమర్ధవంతమైన నాయకత్వంలో కూడిన జిల్లా కమిటీని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ నియమించడం ఎంతో ఆనందకరమని మంత్రి ఆనం తెలిపారు. అనుభవం ఉన్న నాయకులు బీద రవిచంద్ర, చేజర్ల వెంకటేశ్వరరెడ్డి వంటి వారికి, సుదీర్ఘకాలంగా పార్టీలో క్రియాశీలకంగా పని చేసిన నాయకులకు బాధ్యతలు అప్పగించడం సంతోషకరమని పేర్కొన్నారు, మంత్రి, ఈ సమర్ధవంతమైన టీమ్‌తో అందరిని సమన్వయం చేసుకుంటూ తెలుగుదేశం పార్టీ బలోపేతానికి, అలాగే నెల్లూరు జిల్లా అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్‌డీసీసీ బ్యాంకు ఛైర్మన్ మెట్టుకూరు ధనుంజరెడ్డి, మాజీ శాసనసభ్యులు కంభం విజయ రామిరెడ్డి, స్థానిక నేతలు గిరి నాయుడు, పలువురు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

27-12P g7exHMNWJQE.qxd:27-12P g7exHMNWJQE.qxd 1/1/02 7:56 AM Page 1





## దుర్గమ్మవారి ఆలయంలో వేదోక్తంగా శ్రీ సుబ్రమ్మాణ్య స్వామివార్ల కల్యాణం

ఇంద్రకీలాద్రి, డిసెంబరు 26, ప్రభాతవార్త: శ్రీ దుర్గమ్మవారి ఆలయంలో వేదోక్తంగా శ్రీ సుబ్రహ్మణ్య స్వామి వార్ల కళ్యాణం శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమంలో ఇఒ వికె శీనా నాయక్, పాలకమండలి సభ్యులు బడేటి ధర్మారావు తదితరులు పాల్గొన్నారు. దుర్గమ్మవారిని దర్శించుకోటానికి శుక్రవారం పెద్ద ఎత్తున భక్తులు క్యూలైన్లలో బారులు తీరారు. ఇఒ వికె శీనా నాయక్ సిసి కెమేరాల ద్వారా సమీక్షిస్తూ అధికారులకు, సిబ్బందికి ఆదేశాలిస్తూ భక్తులకు సులభంగా దర్శనమయ్యేలా చర్యలు తీసుకున్నారు. దుర్గమ్మవారి ఆలయంలో జరిగే నిత్యాన్నదాన పథకానికి విజయవాడకు చెందిన బొర్రా వేంకటేశ్వరరావు రు.1లక్ష విరాళం శుక్రవారం అందించారు.దాత ఎ దుర్గమ్మవారి దర్శనం ఏర్పాటు చేసిన అనంతరం వారికి ఇఒ దుర్గమ్మవారి చిత్రపటం, ప్రసాదం, శేషవస్త్రం అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

# విద్య ఒక్కటే అభివృద్ధికి రాజమార్గం

● మాజీ పార్లమెంటు సభ్యులు సర్గీయ కొలుసు పెద రెడ్డయ్య ఛారిటబుల్ ట్రస్టు ద్వారా చేస్తున్న ఈ సేవా కార్యక్రమానికి "నారా లోకేష్ విద్యాఅమృతం" పేరిట శ్రీకారం ● 32 ఉన్నత పాఠశాలలో 1836 విద్యార్థిని, విద్యార్థులకు 100 రోజులు పౌష్టికాహారం

● నూజివీడు నియోజకవర్గంలో విద్యారంగానికి ఒక మైలురాయిగా నిలుస్తుంది: మంత్రి కొలుసు పార్థసారథి

ఏలూరు/ఆగిరిపల్లి, డిసెంబరు 26 ప్రభాతవార్త: ఆగిరిపల్లి మండలం ఆగిరిపల్లి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో శుక్రవారం తన తండ్రి మాజీ పార్లమెంటు సభ్యులు సర్గీయ కొలుసు పెద రెడ్డయ్య ఛారిటబుల్ ట్రస్టు ద్వారా చేస్తున్న ఈ సేవా కార్యక్రమానికి "నారా లోకేష్ విద్యాఅమృతం" పేరిట రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి శ్రీకారం చుట్టి, సంబంధిత ఉన్నత పాఠశాలలకు విద్యాఅమృతం సరుకుల వాహనాలను జెండా ఊపి ఆయా మండలాలకు పంపించారు. విభిన్న ప్రతిభావంతులు క్రీడల్లో గెలుపొందిన నాలుగు మందికి ప్రశంశా పత్రాలు, మెడల్స్ ను అందించి వారిని అభినందించారు. దాతలు సమకూర్చిన క్రీడా పరికరాలను విద్యార్థులకు అందించారు. పాఠశాల ఆవరణలో మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలుచేస్తూ, దేశంలో మన ఆంధ్రప్రదేశ్‌కు గుర్తింపును తీసుకొచ్చేలా ముఖ్యమంత్రి చంద్రబాబు అహర్నిశలు కృషి చేస్తున్నారని అన్నారు. పీ4 కార్యక్రమాన్ని దేశంలో అన్ని రాష్ట్రాలు మన ఆంధ్రప్రదేశ్ ను ఆసక్తిగా గమనిస్తున్నారని అన్నారు. మా తండ్రి నిరుపేద కుటుంబంలో పుట్టారని, ఆర్టీసీలో ప్రయాణం



చేస్తే డబ్బులు అవుతాయని క్వారీ లారీలను ఆపి ప్రయాణించేవారని, మా తల్లి, నన్ను అలాగే ప్రయాణం చేసేలా చేసేవారని అన్నారు. ఆయన చేసిన సేవలు, పడ్డ కష్టానికి రుణం తీర్చుకోవాలని ఆయన పేరిట చారిటబుల్ ట్రస్ట్‌ను ఏర్పాటు చేసి, నియోజకవర్గంలో ప్రభుత్వ కార్యక్రమాలతో పాటు, సేవా కార్యక్రమాలు చేస్తున్నామని అన్నారు. నూజివీడు నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 10వ తరగతి విద్యార్థులు భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని, చదువులో ఏకాగ్రత పెంపొందించడం, మంచి ఫలితాలు రావాలనే ఉద్దేశంతో వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని అన్నారు. నూజివీడు నియోజకవర్గ పరిధిలోని నూజివీడు, ఆగిరిపల్లి, ముసునూరు, చాట్రాయి మండలాలు మరియు నూజివీడు పట్టణంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ప్రతిరోజు సాయంత్రం 4 గంటలకు అల్పాహారం ఈ రోజు నుండి అందించ నున్నామని తెలిపారు. నూజివీడు నియోజక వర్గంలో 32 ఉన్నత పాఠశాలలు, మొత్తం విద్యార్థులు సంఖ్య 1,836 మంది ఉన్నారని అన్నారు. పబ్లిక్ పరీక్షలు అయ్యే వరకు ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు మధ్యాహ్నం పౌష్టిక అల్పాహారం అందించ బడుతుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు పోషకాహార లోపం లేకుండా చదువుపై పూర్తి దృష్టి సారించి ఉత్తమ ఫలితాలు సాధించాలనే సంకల్పంతో చేపట్టిన ఈ "లోకేష్ విద్యామృతం" పేరిట నూజివీడు నియోజక వర్గంలో విద్యారంగానికి ఒక మైలురాయిగా నిలవనుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ఉప విద్యాశాఖ అధికారి పి.యస్. సుధాకర్, తహశీల్దారు ప్రసాదు, యంపిడిఒ బి.భార్గవి, డివిజన్ వివిధ శాఖల అధికారులు, మున్సిపల్ వైస్ చైర్మన్ పగడాల సత్యనారాయణ, ఉన్నత పాఠశాల హెచ్‌యం పి.పుష్పలత, ఉపాధ్యాయులు, విద్యా కమిటి చైర్మన్ ఆవుల నరేష్, నాన్ టీచింగు సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు తల్లితండ్రులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

### ఆర్టీసి ఉద్యోగులకు తీపికబురు

## మెడికల్ అన్‌ఫిట్ అయినోళ్లకు ప్రత్యామ్నాయ ఉద్యోగాలు

**రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం... ఉత్తర్వులు జారీ**

సచివాలయం, డిసెంబరు 26 ప్రభాత వార్త: ఆర్టీసీలో పనిచేస్తూ మెడికల్ అన్‌ఫిట్ అయిన ఉద్యోగులకు ప్రత్యామ్నాయ ఉద్యోగాలివ్వాలని నిర్ణయిస్తూ శుక్రవారం ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. 2020 జనవరి 1 తర్వాత మెడికల్ అన్‌ఫిట్ అయిన ఉద్యోగులకు ప్రత్యామ్నాయ ఉద్యోగాలు విలీనానికి ముందు మెడికల్ అన్‌ఫిట్ అయిన డ్రైవర్లకు మాత్రమే ప్రత్యామ్నాయ ఉద్యోగాలిచ్చే విధానం తీసుకొచ్చారు. ఇకపై ఆర్టీసీలో డ్రైవర్లు, కండక్టర్లు సహా మిగిలిన ఉద్యోగులందరికి ప్రత్యామ్నాయ ఉద్యోగాలు ఇచ్చేవారు. విలీనం తర్వాత కూడా 21 కేటగిరిల్లో మెడికల్ అన్‌ఫిట్ అయిన వారికి ప్రత్యామ్నాయ ఉద్యోగాలివ్వాలని నిర్ణయం తీసుకుంది. ఆర్టీసీలో ఇచ్చే ఉద్యోగానికి అర్హత లేకపోతే ప్రభుత్వ విభాగాల్లో అర్హతను బట్టి కలెక్టర్ల ద్వారా ప్రభుత్వ అర్హత మేరకు ఉద్యోగాలివ్వాలని, ఏ ఉద్యోగానికి అర్హత లేని వారికి అదనపు మానిటరీ ప్రయోజనాలు ఇవ్వాలని ప్రభుత్వం ఆదేశించింది. మెడికల్ అన్‌ఫిట్ అయిన ఉద్యోగులందరికీ ప్రత్యామ్నాయ ఉద్యోగాలివ్వడం పై సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలు తెలిపిన ఆర్టీసీ యూనియన్ నేతలు హర్షం వ్యక్తం చేశారు.

## మున్సిపల్ కమీషనర్ల బదిలీలు

సచివాలయం, డిసెంబరు 26 ప్రభాతవార్త: రాష్ట్రంలో 11 మున్సిపల్ కమీషనర్ల బదిలీలు,పోస్టింగ్స్ ఇస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. పార్వతీపురం మున్సిపల్ కమీషనర్‌గా పావని,అనంతపురం డిప్యూటీ కమీషనర్‌గా ఎం.అంజయ్య, నరసాపూర్ మున్సిపల్ కమీషనర్‌గా ఆర్.వెంకట్రామిరెడ్డి,తిరుపతి అదనపు కమీషనర్‌గా యు.శారదాదేవి, పెడన మున్సిపల్ కమీషనర్‌గా డి.కొండయ్య, ప్రొద్దుటూరు మున్సిపల్ సహాయ కమీషనర్‌గా ఎం.మంజునాథ్ గౌడ్, చీరాల మున్సిపల్ కమీషనర్‌గా డానియల్ జోసఫ్ ఇప్పటి వరకు చీరాల మున్సిపల్ కమీషనర్‌గా ఉన్న అబ్దుల్ రషీద్‌ని బదిలీ చేస్తూ ఎంఎయుడి కమషనరేట్‌లో రిపోర్టు చేయాలని అబ్దుల్ రషీద్‌కు ఆదేశాలు జారీ చేశారు. రాజంపేట మున్సిపల్ కమీషనర్‌గా లక్ష్మీనారాయణ, గ్రేటర్ విశాఖ జోనల్ కమీషనర్‌గా వి.ఈ.పి.నాయుడు, నందికొట్కూరు మున్సిపల్ కమీషనర్‌గా జి,వెంకట రామిరెడ్డి, ప్రస్తుతం నందికొట్కూరు కమీషనర్ ఎస్.బేబిని మాతృశాఖ రెవెన్యూకు కేటాయింపు, కనిగిరి మున్సిపల్ కమీషనర్‌గా పి.శ్రీధర్‌ని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం కనిగిరి మున్సిపల్ కమీషనర్ పి.కృష్ణమోహన్ రెడ్డి జిఎడిలో రిపోర్టు చేయాలని తదుపరి చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమీషనర్‌కు పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్.సురేష్‌కుమార్ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు.

# సారస్ మినీ భారత సాంస్కృతిక, కళా సమ్మేళనం

● కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ వెల్లడి ● గుంటూరు కలెక్టరేట్‌లో అధికారులతో సమీక్ష

గుంటూరు, డిసెంబరు 26 ప్రభాతవార్త: సారస్ మినీ భారత సాంస్కృతిక, కళా సమ్మేళనంగా నిర్వహించడం జరుగుతుందని కేంద్ర కమ్యూనికేషన్లు, గ్రామీణ అభివృద్ధి శాఖ సహాయ మంత్రి డా.పెమ్మసాని చంద్ర శేఖర్ అన్నారు. సారస్ (సేల్ ఆఫ్ ఆర్టికల్స్ ఆఫ్ రూరల్ ఆర్టిసన్స్ సొసైటీ) ప్రదర్శన శాల ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం కేంద్ర మంత్రి సమీక్షి ంచారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దేశం నలుమూలల నుండి ఆరు వందల మందికి పైగా చేనేత, హస్త కళాకారులు, సాంస్కృతిక కళాకారులు వస్తున్నారని, 250కు పైగా ప్రదర్శన శాలలు ఏర్పాటు చేస్తున్నారన్నారు. హ్యాండ్లూమ్స్, హ్యాండిక్రాఫ్ట్స్, చీరలు, షాల్స్, కార్పెట్లు, బెడ్ షీట్‌లు, వెదురు, లోహ, గాజు ఉత్పత్తులు, సాంప్రదాయ, ఆర్గానిక్ ఆహార పదార్థాలు, ఆభరణాలు, గృహ అలంకరణ వస్తువులు, ఆహార పదార్థాలు వంటి ఉత్పత్తులు ప్రదర్శన, విక్రయం జరుగుతుందన్నారు. ఈ మినీ భారత సమ్మేళనానికి పెద్ద ఎత్తున ప్రచారం జరగాలన్నారు. పెద్ద సంఖ్యలో ప్రజలు ప్రదర్శనలను తిలకించడమే కాకుండా వివిధ రాష్ట్రాల సంస్కృతి, సాంప్రదాయాలు, హస్త కళలు, చేనేతలు, ఆహార పదార్థాల రుచులను తెలుసుకోవాలని కోరారు. సారస్ కు మంచి బ్రాండింగ్ జరగాలని, పర్యావరణ హిత కార్యక్రమంగా నిలవాలని పిలుపునిచ్చారు. ప్లాస్టిక్ ఉపయోగించని వేడుకగా నిర్వహించుటకు ప్రతి ఒక్కరూ సహకరించాలని అన్నారు. పారిశుధ్య నిర్వహణలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. వ్యర్థాలు నిర్వహణ పట్ల కార్యాచరణ ఉండాలన్నారు. ప్రజలు అధిక సంఖ్యలో వస్తారనే అంచనా ఉన్నందున అగ్ని ప్రమాదాలు జరగకుండాను, ట్రాఫిక్ రద్దీ సమస్యలు తలెత్తకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మొబైల్ నెట్వర్క్ సమస్య, వైఫై సమస్య ఉండరాదని అన్నారు.

### బ్రాండ్ అంబాసిడర్లను ఆహ్వానించాలి

సారస్ మినీ భారత సాంస్కృతిక, కళా సమ్మేళనంగా జాతీయ స్థాయిలో మంచి గుర్తింపు పొందుటకు క్రీడలతో పాటు వివిధ రంగాల్లో పేరు మోసిన వ్యక్తులు బ్రాండ్ అంబాసిడర్లుగా సందర్శించే విధంగా ఆహ్వానించాలని మంత్రి సూచించారు.



### ఉత్తమ, వినూత్న కళా ప్రదర్శనలు

సారస్‌లో భారత దేశ విభిన్న కళలు ఉట్టిపడే విధంగా కళా ప్రదర్శనలు ఏర్పాటు చేయాలని మంత్రి అన్నారు. వివిధ విశ్వవిద్యాలయాల విద్యార్థులు కొత్త ఆలోచనలకు అవకాశం కల్పించే ప్రదర్శనలు ఇచ్చే పరిస్థితీ ఉందని చెప్పారు.

### ఆహార శాలలు

### నవ రుచుల సమ్మేళనం కావాలి

ఏర్పాటు చేసే ఆహార శాలలలో (ఫుడ్ కోర్టు) ఆహార నాణ్యతలో రాజీ పడరాదని కేంద్ర మంత్రి సూచించారు. నవ రుచుల సమ్మేళనం కావాలని, గ్రామీణ వంటకాలు, చిరుధాన్యాల రుచులు అందించాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా న్యూ ఢిల్లీ నుండి పాల్గొన్న గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి స్వాతి మాట్లాడుతూ సారస్‌లో మినీ భారత దేశం కనిపిస్తుందన్నారు. ప్లాస్టిక్ ఫ్రీ జోన్ గా ఉండే విధంగా చూడాలని కోరారు. స్వయం సహాయక సంఘాల ఉత్తమ ఉత్పత్తులను ప్రోత్సహించడం సారస్ ముఖ్య ఉద్దేశం అన్నారు. జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా మాట్లాడుతూ జిల్లా యంత్రాంగం తరపున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ సమావేశంలో నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర, హాజ్ కమిటీ చైర్మన్ హాజీ షేక్ హాసన్ భాషా, గుంటూరు నగర పాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు, ఎస్పీ వకుల్ జిందాల్, కేంద్ర గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి అమరేంద్ర ప్రతాప్ సింగ్, జిల్లా రెవిన్యూ అధికారి ఎన్ఎస్‌కె ఖాజావలి, సెర్ప్ అదనపు సిఇఒ ఆర్.శ్రీరాములు నాయుడు, సెర్ప్ డైరెక్టర్ పద్మావతి, లీడ్ బ్యాంక్ మేనేజర్ మహిపాల్ రెడ్డి, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి వి.జ్యోతిబసు, ఉద్యాన శాఖ ఉప సంచాలకులు రవీంద్రబాబు, పశు సంవర్థక శాఖ సంయుక్త సంచాలకులు కెవివి సత్యనారాయణ, డిఆర్‌డిఎ ప్రాజెక్టు డైరెక్టర్ టి.విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



మన రోవర్ యాప్‌ను ఆవిష్కరిస్తున్న నేతలు

## ఒక కుటుంబం.. ఒక పారిశ్రామికవేత్త ఇదే కూటమి ప్రభుత్వ లక్ష్యం

**- ప్రభుత్వ విప్ కంచర్ల శ్రీకాంత్**

కుప్పం, డిసెంబరు 26 ప్రభాతవార్త: సిఎం చంద్రబాబునాయుడు ఆశయమైన ఒక కుటుంబంనుంచి ఒక పారి శ్రామికవేత్త రావాలనే దిశగా కుప్పంలో చర్యలు తీసుకుంటున్నట్లు ప్రభుత్వ విప్, కడ పిఎసి ఛైర్మన్ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక మండల కార్యాలయంలో కడతో ఒప్పందం కుదుర్చుకున్న రోవర్ సంస్థ ద్వారా మహిళలు, రైతులకు జరిగిన శిక్షణ కార్యక్రమంలో ఆయన పికెఎం ఉడా ఛైర్మన్ బిఆర్ సురేష్‌బాబు, ఎఎంసి ఛైర్మన్ జిఎం రాజు, మున్సిపల్ ఛైర్మన్ సెల్వరాజ్, రోవర్ గ్రూప్ డైరెక్టర్ శివకుమార్‌తో కలసి మన రోవర్ డిజిటల్ యాప్‌ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్త వ్యాపార అవకాశాల కోసం రోవర్ సంస్థ మన రోవర్ గ్రూపులు ఏర్పాటు చేస్తోందన్నారు. ఇందులో చేరేవారికి బ్యాంకు రుణాలు, సాంకేతిక సహకారం, శిక్షణ, వ్యాపార నైపుణ్యాలు నేర్పిస్తామన్నారు. యాప్ ద్వారా పంచాయతీ, మండల, నియోజకవర్గ స్థాయిలో డిజిటల్ మార్కెటింగ్ సదుపాయాలు అందుబాటులో వస్తాయన్నారు. మహిళలు,రైతులు సాధికారత దిగా ముందుకు సాగాలని సూచించారు. రోవర్ డైరెక్టర్ శివకుమార్ మాట్లాడుతూ నియోజక వర్గంలో వెయ్యి మంది అసోసియేట్లను నమోదు చేసి వారిని వ్యవస్థాపకులుగా తీర్చిదిద్దుతామన్నారు. కార్యక్రమంలో ఎడి పల్లవి, కార్పోరేషన్ డైరెక్టర్ బాబు, గుడుపల్లె అధ్యక్షుడు సుబ్బు, రామచంద్ర పాల్గొన్నారు.

# ఆయుధాల విక్రయ ముఠా అరెస్ట్

● 5 కంట్రీ మేడ్ ఫిస్టోళ్లు, 7 మ్యాగజైన్‌లు, 30 లైవ్ బుల్లెట్లు, 3 ఖాళీ బుల్లెట్ షెల్స్, తల్వార్‌లు స్వాధీనం

● మధ్యప్రదేశ్ గ్యాంగ్‌ను అరెస్టు చేసిన పోలీసులను అభినందించిన అనంతపురం జిల్లా ఎస్పీ జగదీష్

అనంతపురం కలెక్టరేట్, డిసెంబరు 26 ప్రభాతవార్త: మారణాయుధాలను విక్రయిస్తున్న ముఠాను అనంతపురం పోలీసులు అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి 5 కంట్రీ మేడ్ ఫిస్టోళ్లు, 7 మ్యాగజైన్ లు, 30 లైవ్ బుల్లెట్లు, 3 ఖాళీ బుల్లెట్ షెల్స్, తల్వార్‌లు స్వాధీనం చేసుకున్నారు. మధ్యప్రదేశ్ గ్యాంగ్ ను అరెస్టు చేసిన పోలీసులను జిల్లా ఎస్పీ పి జగదీష్ అభినందించారు. అనంతపురం నగరంలోని పోలీస్ క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం విలేకరుల సమావేశంలో అనేక అంశాలను ఆయన వెల్లడించారు. ఇదే సందర్భంగా జనసంచారాలలో అక్రమ మారణాయుధాలతో తిరగడము. అమ్మడం చట్టరీత్యా నేరమని ఇటువంటి వారిని ఎటువంటి పరిస్థితుల్లో సహించేది లేదని తీవ్రంగా ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు. అలాగే అరాచకాలకు పాల్పడి అరెస్టయిన ముగ్గురిలో ఇద్దరు మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన వారు కాగా ఒకరు అనంతపురం జిల్లా వాసిని ఆయన అన్నారు. మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని మొరేనా గ్వాలియర్ ప్రాంతాలలో కొనుగోలు చేసి, అనంతపురంలో విక్రయించేందుకు కుట్ర పన్నినట్లు విచారణలో వెల్లడైందన్నారు. అరెస్ట్ అయిన వారిలో మధ్యప్రదేశ్ రాష్ట్రం మొరాన జిల్లా వాసులు రోహిత్ పర్మార్ (24) శివం సింగ్ పరిహార్ (25) మరొక నిందితుడు అనంతపురం నగరంలో నివాసము ఉండు నల్లి రాజశేఖర్ రెడ్డి (32) వీరు ముగ్గురు కలిసి అక్రమ ఆయుధాలను కొనుగోలు నిలువ మరియు రవాణాలో కీలక పాత్ర పోషిస్తున్నారు. వీరి నుండి 5 కంట్రీ మేడ్ ఫిస్టోళ్లు, 2 మ్యాగజైన్లు, 30 లైవ్ బుల్లెట్లు, 3 ఖాళీ బుల్లెట్ షెల్స్, 1 తల్వార్ స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ ఘటనపై అనంతపురం 2 టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు అయింది. జిమ్ నిర్వాహకుడు నల్లి రాజశేఖర్ రెడ్డి అక్రమంగా గన్ కల్గిఉండి గన్‌తో హల్ చల్ చేయడంపై అనంతపురం 2వ పట్టణ పోలీసు స్టేషన్లో ఈనెల 12 వ తేదీన కేసు నమోదయింది అన్నారు. జిమ్ నిర్వాహకుడి వద్ద గన్ దొరకడాన్ని తీవ్రంగా పరిగణించి లోతుగా విచారణ చేపట్టడంతో ఈ విషయాలు వెలుగులోకి వచ్చాయన్నారు. అనంతపురంలో జిమ్ నిర్వాహకుడు వద్ద గన్ దొరికడాన్ని జిల్లా ఎస్పీ పి. జగదీష్, తీవ్రంగా పరిగణించారు. వెంటనే వివరాలు ఛేదించాలని ఆదేశించారు. దీంతో అనంతపురం అర్బన్ డీఎస్పీ వి.శ్రీనివాస రావు అద్వర్యంలో అనంతపురము 2 టౌన్ ఇన్స్పెక్టర్ ఎం.శ్రీకాంత్ , 3 టౌన్ పోలీస్ స్టేషన్ సీఐ, రాజేంద్ర నాథ్ యాదవ్, సిసిఎస్ సి ఐ, శేషగిరి, బొమ్మనహాల్ ఎస్సై, ఎస్.నబీ రసూల్ 2 టౌన్ పిఎస్ ఎస్సై సి. ఋషేంద్ర బాబు, సిసిఎస్ సిబ్బంది సిబ్బంది, 2 టౌన్ పోలీస్ స్టేషన్ సిబ్బంది కలిసి ప్రత్యేక బృందాలుగా ఏర్పడ్డారు. జిల్లా ఎస్పీ ప్రత్యేక పోలీసు బృందంతో కలసి గురువారం సాయంత్రం పక్కా రాబడిన సమాచారంతో స్థానిక ప్రసన్నాయపల్లి రైల్వే స్టేషన్ సమీపంలోని రైల్వే ట్రాక్ సమీప ప్రాంతంలో ముగ్గురు నిందితులను పోలీసు బృందాలు అరెస్టు చేశారు. మారణాయుధాలు సరఫరా చేస్తున్న వారి వెనుక ఎంతటి వారున్నా చట్టరీత్య చర్యలు తీసుకుంటామన్నారు. స్వాధీనం చేసుకున్న మారణాయుధాలు ఒక్కో గన్ 20 వేల నుండీ 30 వేలు అక్రమ ఆదాయం వస్తుందనే దురాశకు పాల్పడ్డారన్నారు. అలాగే ఒక్కో కంట్రీ మేడ్ గన్‌ను మధ్యప్రదేశ్ ప్రాంతాల్లో సుమారు 40 వేల నుండి 50 వేల వరకు కొనుగోలు చేసి, ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో విక్రయిస్తే ఒక్కో గన్‌పై 20 వేల నుండి 30 వేల వరకు అక్రమ లాభం పొందే అవకాశం ఉన్నట్లు వారు భావించారు. ఇదే ఆశతో ఎక్కువ సంఖ్యలో గన్స్‌ను తెప్పించి విక్రయించేందుకు కుట్ర పన్నినట్లు పోలీసులు తెలిపారు. ఈక్రమంలోనే ముగ్గురు పోలీసులకు చిక్కారు. ఈ కేసు సేదించిన పోలీసులు అధికారులను మరియు పోలీసు బృందాలను జిల్లా ఎస్పీ పి.జగదీష్ ప్రత్యేకంగా అభినందించారు. అనంతపురము అర్బన్ డీఎస్పీ వి.శ్రీనివాస రావు, అనంతపురము 2 టౌన్, 3 టౌన్ సిఐలు శ్రీకాంత్, రాజేంద్రనాథ్ యాదవ్, సిసిఎస్ సిఐ శేషగిరి, బొమ్మనహాల్ ఎస్సై, ఎస్.నబీ రసూల్, 2 టౌన్ పిఎస్ ఎస్సై సి.ఋషేంద్ర బాబు, అనంతపురము 2 టౌన్ పోలీస్ సిబ్బంది ఏఎస్ఐ. అమరేశ్వర్, కానిస్టేబుళ్ళు వన్నూరప్ప, అంజన కుమార్, సుధాకర్, పాండవ, మరియు సిబ్బంది పాల్గొన్నారు. వారికి ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పి జగదీష్ అభినందనలు తెలిపారు.



# ప్రతి మండలంలోనూ చిన్నపారిశ్రామిక పార్క్‌లు

**రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్**

విజయవాడ (గన్నవరం), డిసెంబరు 26, ప్రభాతవార్త: రాష్ట్రవ్యాప్తంగా ప్రతిమండలంలోనూ చిన్న పారిశ్రామికపార్క్‌లు ఏర్పాటు చేయాలని యోచిస్తున్నట్లు రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా 4వ డిఆర్సీ సమావేశం శుక్రవారం ఉదయం ఇరిగేషన్ కాంపౌండ్‌లోని రైతుశిక్షణా కేంద్రంలో మంత్రి అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా గత సమావేశాల్లో సభ్యులు ప్రస్తావించిన సమస్యలు వాటి పై తీసుకున్న చర్యలపై చర్చించారు. జిల్లాలో పరిశ్రమల స్థాపన, వైద్యఆరోగ్యం, రహదారుల అభివృద్ధి, శాంతిభద్రతల పరిరక్షణకు తీసుకున్న చర్యలపై చర్చించారు. ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ పలు సమస్యలను ప్రస్తావించి వాటిని సత్వరమే పరిష్కరించాలని కోరారు. విజయవాడ రూరల్ మండలంలోని పలు గ్రామాల ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తొలగించేందుకు కృష్ణానది నీటిని సరఫరా చేయాలని కోరారు. పలువురు ప్రజాప్రతినిధులు సమస్యలను సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. ఈకార్యక్రమంలో మంత్రి ప్రసంగిస్తూ గత సమావేశంలో ప్రజాప్రతినిధులు లేవనెత్తిన




61 అంశాల్లో 11 పరిష్కారం అయ్యాయని, మిగిలినవి వివిధ దశల్లో ఉన్నట్లు తెలిపారు. ఒకకుటుంబం ఒక పారిశ్రామికవేత్త నినాదాన్ని ముందుకు తీసుకువెళ్ళటంతో పాటు, యువతకు స్థానికంగా ఉపాధి కల్పనకు ఊతమిచ్చేలా ప్రతినియోజకవర్గంలో ఎంఎస్ఎంఈ పార్క్‌లతోపాటు ప్రతి మండలంలోనూ చిన్న పారిశ్రామిక పార్క్‌ల ఏర్పాటుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. 2023-24లో తలసరి ఆదాయం రూ.3,21,651 కాగా ప్రస్తుత ఆర్థిక సంవతరం లక్ష్యం రూ.4,17,412గా నిర్ధేశించినట్లు చెప్పారు. జిల్లా స్థూల ఉత్పత్తి 2024-25లో రూ.94,561 కోట్లు కాగా 2025-26లో 1,12,148 కోట్లు లక్ష్యంగా నిర్దేశించినట్లు తెలిపారు. ఈరెండు అంశాల్లోనూ లక్ష్యాలకు అనుగుణంగా ప్రగతి దిశగా పయనిస్తున్నట్లు మంత్రి వివరించారు. 2025-26 ఆర్థికసంవత్సరానికి జిల్లాలో 1,600 ఎంఎస్ఎంఈ యూనిట్ల రిజిస్ట్రేషన్ లక్ష్యంగా నిర్ణయించగా, గతనెల చివరికి 1,121 (70.06శాతం) పూర్తయ్యాయన్నారు. ప్రజాప్రతినిధుల సహకారంతో జిల్లాను అన్ని రంగాల్లో ముందువరుసలో నిలిపేందుకు కృషిచేస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు. క్రమం తప్పకుండా డిఆర్సీ సమావేశాలు నిర్వహించి జిల్లాలోని ప్రజల సమస్యలు పరిష్కరించటంతో పాటు జిల్లా అభివృద్ధికి కృషిచేస్తామని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో కెడిసిసి చైర్మన్ నెట్టెం రఘురాం, జిల్లాకలెక్టర్ లక్ష్మీశా, శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్, ఎమ్మెల్సీలు మొండితోక అరుణ్‌కుమార్, రుహుల్లా, ఏపి బిల్డింగ్ వర్కర్స్ అడ్వయిజరీ కమిటీ చైర్మన్ గొట్టుముక్కల రఘురామరాజు, జేసి ఎస్.ఇలక్కియ, విజయవాడ నగరపాలకసంస్థ కమీషనర్ ధ్యానచంద్ర, డిసిపి సరిత, డిఆర్వో లక్ష్మీనరసింహం తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ప్రజా ప్రతినిధులపై బ్లాక్ మెయిలింగ్ కొనసాగనివ్వం

**వైస్సార్సీపీ పంచాయతీ రాజ్ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు వెన్నపూస రవీంద్రారెడ్డి**

విజయవాడ, డిసెంబరు 26 ప్రభాతవార్త ప్రతినిధి: రాజ్యాంగ పరంగా పంచాయతీ రాజ్ శాఖకు లభించే 15 వ ఫైనాన్స్ నిధులను కూటమి ప్రభుత్వ కుట్రలో భాగంగా పంచాయతీ రాజ్ కమిషనర్ మోఖిక ఆదేశాలతో నిలిపివేయడం ఏ మేరకు సమంజసమని వైస్సార్సీపీ పంచాయతీ రాజ్ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు వెన్నపూస రవీంద్రారెడ్డి ప్రశించారు అయన మాట్లాడుతూ 15వ ఫైనాన్స్ నిధుల వినియోగ విషయమై పంచాయతీ రాజ్ శాఖ కమిషనర్ ఈ నెల 19వ తేదిన టెలికాన్ఫరెన్స్ నిర్వహించి రాష్ట్ర వ్యాప్తంగా సంబంధిత అధికారులతో ఆ నిధుల వినియోగం ఆపివేయాలని మోఖిక ఆదేశాలు జారీ చేయడం గ్రామ స్వరాజ్య స్ఫూర్తికి వ్యతిరేకమని శాఖలో ఏమి జరుగుతున్న మౌనంగా ఉన్న పవన్ కళ్యాణ్ కి వారి అన్న మంత్రి పదవి ఒక్కటే వస్తే చాలంటూ ఉన్నారని వెన్నపూస రవీంద్రారెడ్డి డిప్యూటీ సీఎంపై మండిపడ్డారు, ఇందులో భాగంగా విజయనగరం జిల్లాపరిషత్ సి.ఈ.ఓ గారు కమిషనర్ గారి మోఖిక ఆదేశాల మేరకు సర్కులర్ జారీచేసి 15వ ఫైనాన్స్ నిధులను ప్రభుత్వం నుండి తదుపరి ఆదేశాలు వచ్చేవరకు వినియోగం ఆపివేయాలని ఉత్తర్వులను వెలువరించడమంటే రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులను బ్లాక్ మెయిల్ చేయడంలో భాగమని సీఎం చంద్రబాబు ఇలాంటి రాజకీయాలు మానుకోవాలని 15 వ ఫైనాన్స్ కమిషన్ నిధులపై రాష్ట్ర ప్రభుత్వం పెత్తనమేమిటని వెన్నపూస రవీంద్రారెడ్డి నిలదీశారు,స్థానిక సంస్థల పట్ల ఇదే వైఖరి రాష్ట్ర ప్రభుత్వం కొనసాగిస్తే స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు, ప్రజలతో కలసి ఉద్యమానికి సమాయత్తం అవుతామని వైస్సార్సీపీ పంచాయతీ రాజ్ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు వెన్నపూస రవీంద్రారెడ్డి పేర్కొన్నారు.

27-12pg10.qxd:27-12pg10.qxd 1/1/02 7:58 AM Page 1




# విజయ్ హజారే ట్రోఫీలో.. అత్యధిక పరుగుల హీరోలు


అంకిత్ బావ్నే


దినేష్ కార్తిక్


మనీష్ పాండే


మయాంక్ అగర్వాల్


ప్రియాంక్ పంచల్

**న్యూఢిల్లీ:** ఈ మధ్య విజయ్ హజారే ట్రోఫీ వార్తల్లో నిలుస్తోంది. టీమిండియాకు చెందిన ఇద్దరు స్టార్ ఆటగాళ్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి ఈ టోర్నమెంట్‌లో ఆడుతున్నారు. ఇద్దరూ తమ తొలి మ్యాచ్‌లలో సెంచరీలు సాధించి, టోర్నమెంట్ ఉత్సాహాన్ని పెంచారు. కానీ ఈ టోర్నమెంట్ చరిత్రలో టాప్ ఐదుగురు అత్యధిక పరుగులు చేసిన ఆటగాళ్లు ఉన్నారు. ఈ జాబితాలో మహారాష్ట్ర బ్యాట్స్‌మన్ అంకిత్ బావ్నే అగ్రస్థానంలో ఉన్నాడు. అతను 95 మ్యాచ్‌ల్లో 56 సగటుతో 4,055 పరుగులు చేశాడు. అయితే అంకిత్ భారత సీనియర్ జట్టు తరపున ఏ ఫార్మాట్‌లోనూ ఒక్క మ్యాచ్ కూడా ఆడలేదు. లిస్ట్ ఎ క్రికెట్‌లో, అతను 127 మ్యాచ్‌ల్లో 4,695 పరుగులు చేశాడు. భారత మాజీ వికెట్ కీపర్ బ్యాట్స్ మాన్ దినేష్ కార్తీక్ రెండవ స్థానంలో ఉన్నాడు. అతను 79 ఈ ట్రోఫీ మ్యాచ్‌ల్లో 56 సగటుతో 3,433 పరుగులు చేశాడు. దినేష్ 260 మ్యాచ్‌లు ఆడి 7,603 పరుగులు చేసిన విస్తృతమైన లిస్ట్ ఎ క్రికెట్ అనుభవాన్ని కూడా కలిగి ఉన్నాడు. ఇక టీమిండియా మాజీ ఆటగాడు మనీష్ పాండే మూడో స్థానంలో ఉన్నాడు. అతను 103 హజారే ట్రోఫీ మ్యాచ్‌ల్లో 3,403 పరుగులు చేశాడు. సగటున 45. లిస్ట్ ఎ క్రికెట్‌లో అతను 192 మ్యాచ్‌ల్లో 6,310 పరుగులు చేశాడు. సగటున 45 కంటే కొంచెం ఎక్కువ. గుజరాత్‌కు చెందిన ప్రియాంక్ పంచల్ ఈ జాబితాలో నాల్గవ స్థానంలో ఉన్నాడు. ఈ ట్రోఫీలో అతను 83 మ్యాచ్‌ల్లో 3,395 పరుగులు చేశాడు, సగటున 43. లిస్ట్ ఎ క్రికెట్‌లో, అతను 97 మ్యాచ్‌లు ఆడి 3,672 పరుగులు చేశాడు. సగటున 41. ఆసక్తికరంగా, అంకిత్ లా ప్రియాంక్ కూడా భారతదేశం తరపున ఏ ఫార్మాట్‌లోనూ ఆడలేదు. చివరిగా మయాంక్ అగర్వాల్ ఐదో స్థానంలో ఉన్నాడు. విజయ్ హజారే ట్రోఫీలో 72 మ్యాచ్‌ల్లో 3,390 పరుగులు చేశాడు. సగటున 52. మయాంక్ ఐదు వన్డేలతో సహా మొత్తం 124 లిస్ట్ ఎ మ్యాచ్‌లు ఆడాడు. లిస్ట్ ఎ క్రికెట్‌లో దాదాపు 50 సగటుతో 5,670 పరుగులు చేశాడు మరియు 18 సెంచరీలు కూడా చేశాడు.

## అసాధారణ ప్రదర్శనలో బ్యాట్స్‌మన్



## న్యూజిలాండ్ వన్డే సిరీస్‌కు..
# కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్

**న్యూఢిల్లీ:** స్వదేశంలో న్యూజిలాండ్‌తో వన్డే సిరీస్‌కు భారత్ జట్టును జనవరి మొదటి వారంలో భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు ప్రకటించనుంది. అజిత్ ఆగార్కర్, గౌతమ్ గంభీర్ నేతృత్వంలోని సెలక్షన్ కమిటీ జనవరి 3 లేదా 4న వర్చువల్‌గా సమావేశం కానుంది. ఇందులో కివీస్‌తో వన్డేల కోసం భారత్ జట్టును ఖరారు చేయనుంది. కాగా గాయం కారణంగా దక్షిణాఫ్రికాతో వన్డే సిరీస్‌కు దూరమైన కెప్టెన్ శుభ్‌మన్ గిల్ తిరిగి రీ ఎంట్రీ ఇవ్వడం దాదాపు ఖాయమైంది. కివీస్‌తో వన్డే సిరీస్‌లో జట్టును నడిపించేందుకు గిల్ సిద్ధమైనట్లు సమాచారం. సౌతాఫ్రికాతో టెస్టు సిరీస్ మధ్యలో గాయం కారణంగా వైదొలగిన గిల్ వన్డేలకు దూరమయ్యాడు. దీంతో అతడి స్థానంలో కేఎల్ రాహుల్ జట్టు పగ్గాలను చేపట్టాడు. అనంతరం గిల్ తిరిగి టి20 సిరీస్‌కు అందుబాటులో వచ్చాడు. అయితే నాలుగో టి20కి ముందు గిల్ మరోసారి గాయం బారిన పడ్డాడు. దీంతో చివరి రెండు టి20లకు కూడా అతడు దూరమయ్యాడు. అనంతరం టి20 వరల్డ్ కప్ 2026 జట్టులో గిల్ చోటు దక్కించుకోలేకపోయాడు. కానీ గిల్ మాత్రం ప్రస్తుతం పూర్తి ఫిట్‌నెస్ సాధించాడు. ఇప్పుడు విజయ్ హజారే ట్రోఫీ కోసం మొహాలీలో తీవ్రంగా శ్రమిస్తున్నాడు. అయితే వన్డే జట్టు పగ్గాలను చేపట్టాక గిల్ పెద్దగా రాణించలేకపోయాడు. ఆసిస్‌తో వన్డే సిరీస్‌లో గిల్ విఫలమయ్యాడు. దీంతో తన రీ ఎంట్రీలో న్యూజిలాండ్‌పై సత్తా చాటాలని శుభ్‌మన్ ఉవ్విళ్లూరుతున్నాడు. న్యూజిలాండ్‌తో వన్డేలకు భారత్ జట్టులో శుభమన్ గిల్ (కెప్టెన్), యశస్వి జైస్వాల్, రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి, రుతురాజ్ గైక్వాడ్, కెఎల్ రాహుల్ (వికెట్ కీపర్), రవీంద్ర జడేజా, హర్షిత్ రాణా, కుల్దీప్ యాదవ్, అర్ష్‌దీప్ సింగ్, ప్రసిద్ధ్ కృష్ణ, రిషబ్ పంత్, నితీష్ కుమార్‌రెడ్డి, అక్షర్‌పటేల్, తిలక్ వర్మ ఉండొచ్చనే అంచనాలు ఉన్నాయి.

## ఇంగ్లండ్, ఆస్ట్రేలియా సిరీస్‌లో..
# నిప్పులు చెరిగిన బౌలర్లు
### ఒకే రోజు 20 వికెట్లు



**న్యూఢిల్లీ:** ప్రతిష్టాత్మక యాషెస్ సిరీస్‌లో భాగంగా ఆస్ట్రేలియా, ఇంగ్లండ్ మధ్య మెల్‌బోర్న్ వేదికగా జరుగుతున్న నాలుగో టెస్ట్‌లో బౌలర్లు నిప్పులు చెరిగారు. శుక్రవారం ప్రారంభమైన ఈ బాక్సింగ్ డే టెస్ట్‌లో ఇరు జట్ల పేసర్లు చెలరేగడంతో తొలి రోజే 20 వికెట్లు నేలకూలాయి. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన ఇంగ్లండ్ బౌలింగ్ ఎంచుకోగా, ముందుగా బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్‌లో 45.2 ఓవర్లలో 152 పరుగులకు ఆలౌటైంది. మైఖెల్ నెసర్(35), ఉస్మాన్ ఖవాజా(29), అలెక్స్ క్యారీ(20) టాప్ స్కోరర్లుగా నిలిచారు. ఇంగ్లండ్ బౌలర్లలో జోష్ టంగ్(5/45) 5 వికెట్లతో చెలరేగగా, గస్ అట్కిన్సన్(2/20) 2 వికెట్లు పడగొట్టాడు. బెన్ స్టోక్స్, బ్రైడన్ కార్స్‌కు చెరో వికెట్ దక్కింది. అనంతరం తొలి ఇన్నింగ్స్ ప్రారంభించిన ఇంగ్లండ్ 29.5 ఓవర్లలో 110 పరుగులకు ఆలౌటైంది. హ్యారీ బ్రూక్(41), బెన్ స్టోక్స్(16), గస్ అట్కిన్సన్(28) మినహా అంతా సింగిల్ డిజిట్‌కే పరిమితమయ్యారు. జాక్ క్రాలీ(5), బెన్ డకెట్(2), జాకోబ్ బెతెల్(1), జో రూట్(0), జేమీ స్మిత్(2), విల్ జాక్స్(5), బ్రైడన్ కార్స్(4) తీవ్రంగా నిరాశపర్చారు. ఆస్ట్రేలియా బౌలర్లలో మైఖెల్ నెసర్(4/45) 4 వికెట్లు తీయగా, మిచెల్ స్టార్క్(2/23) 2 వికెట్లు పడగొట్టాడు. స్కాట్ బోలాండ్(3/30) 3 వికెట్లు తీయగా, కామెరూన్ గ్రీన్ ఒక వికెట్ పడగొట్టాడు. 42 పరుగుల స్వల్ప ఆధిక్యంతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన ఆసీస్ తొలి రోజు ఆట ముగిసే సమయానికి ఒక ఓవర్‌లో వికెట్ నష్టపోకుండా 4 పరుగులు చేసింది. కాగా ఇప్పటికే ఈ సిరీస్‌ను ఆసీస్ 3-0తో కైవసం చేసుకుంది. చివరి రెండు టెస్ట్‌లను కూడా గెలిచి క్లీన్ స్వీప్ చేయాలనే లక్ష్యంతో ఉంది.





## గుజరాత్‌పై కోహ్లీ 77, రోహిత్ గోల్డెన్ డక్

**న్యూఢిల్లీ:** విజయ్ హజారే ట్రోఫీ ఎలైట్ గ్రూప్ సి మ్యాచ్‌లో ఉత్తరాఖండ్‌తో జరిగిన ముంబై ఇన్నింగ్స్ తొలి ఓవర్‌లోనే భారత మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ గోల్డెన్ డక్‌గా అవుటయ్యాడు. శుక్రవారం జరిగిన మ్యాచ్ మొదటి ఓవర్ చివరి బంతికి కుడిచేతి వాటం మీడియం పేసర్ ఆకాష్ మధ్వాల్ బోరా బౌలింగ్‌లో రోహిత్ డీప్ ఫైన్ లెగ్ వద్ద క్యాచ్ పొందాడు. జగ్మోహన్ నాగర్కోటి తన తొలి ప్రయత్నాన్ని విఫలమైన తర్వాత రెండోసారి క్యాచ్‌ను పట్టుకున్నాడు. ఇంతకు ముందు ముంబై తరఫున ఏడు సంవత్సరాల తర్వాత ఆడిన తొలి విజయ్ హజారే ట్రోఫీ మ్యాచ్‌లో రోహిత్ సిక్కింపై 62 బంతుల్లో సెంచరీ సాధించి, దేశీయ క్రికెట్‌లోకి సంచలనాత్మక పునరాగమనం చేశాడు. ముంబై జట్టు విజయవంతమైన ఛేజింగ్‌లో అతను 98 బంతుల్లో 155 పరుగులు చేశాడు. అయితే ఈ సారి విఫలం చెందాడు.


మరోవైపు, విజయ్ హజారే ట్రోఫీలో ఢిల్లీ తరపున తన అద్భుతమైన ఫామ్‌ను కొనసాగించిన విరాట్ కోహ్లీ బెంగళూరులో గుజరాత్ ఎలైట్ గ్రూప్ డి మ్యాచ్‌లో 77 పరుగులు చేశాడు. కోహ్లీ ఇన్నింగ్స్ 14 బౌండరీలతో నిండి ఉంది. అర్పిత్ రాణాతో కలిసి రెండో వికెట్‌కు 72 పరుగుల భాగస్వామ్యాన్ని, నితీష్ రాణాతో కలిసి 24 పరుగుల భాగస్వామ్యాన్ని, ఆ తర్వాత రిషబ్ పంత్‌తో కలిసి 10 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. ఆ తర్వాత 22వ ఓవర్‌లో విశాల్ జైస్వాల్‌కు బలయ్యాడు. ఇంతకు ముందు మ్యాచ్‌లో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో ఆంధ్రప్రదేశ్‌తో జరిగిన మ్యాచ్‌లో ఢిల్లీ తరపున ఆడుతున్న కోహ్లీ, జట్టు 299 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో తన మొదటి పరుగుతో 16 వేల లిస్ట్ ఎ పరుగుల మైలురాయిని చేరుకున్నాడు.

## వరల్డ్ టెన్నిస్ లీగ్‌లో..
# విజయానికి చేరువలో ఆస్ట్రేలియన్



**న్యూఢిల్లీ:** దక్షిణేశ్వర్ సురేష్ నాయకత్వంలో ఆస్ట్రేలియన్ మావెరిక్స్ కైట్స్ జట్టు వరల్డ్ టెన్నిస్ లీగ్ విజయానికి చేరుకుంది. అలాగే తెలంగాణ ప్లేయర్ భమిడిపాటి శ్రీవల్లి ఆకట్టుకునే ప్రదర్శన చేసింది. శుక్రవారం జరిగిన వరల్డ్ టెన్నిస్ లీగ్ యొక్క నాల్గవ ఎడిషన్‌ను ఎఒఎస్ ఈగల్స్‌ను 22-19 తేడాతో ఓడించి గెలుచుకున్న ఆస్ట్రేలియన్ మావెరిక్స్ కైట్స్ తరపున దక్షిణేశ్వర్ కీలకమయ్యాడు. ముందు ఆస్ట్రేలియన్ మావెరిక్స్‌కు చెందిన భారత ఆటగాడు దక్షిణేశ్వర్ తన స్వదేశీయుడు సుమిత్ నాగల్‌తో జరిగిన ఫైనల్ మ్యాచ్‌లోకి అడుగుపెట్టాడు. దక్షిణేశ్వర్ తన జట్టుకు 15-13 ఆధిక్యానికి చేర్చే బాధ్యతను తీసుకున్నాడు. 25 ఏళ్ల ఈ యువకుడు చక్కటి సెట్‌ను ఆడటంతో టైబ్రేక్‌తో నాలుగు పాయింట్లకు గెలిచింది. కాగా దక్షిణేశ్వర్ ఆడిన మూడు మ్యాచ్‌లలో రెండింటిలో గెలిచాడు. మొదటి రెండు రౌండ్ రాబిన్ మ్యాచ్‌లలో ఓడిపోయిన తర్వాత తక్కువ తేడాతో ఫైనల్‌లోకి ప్రవేశించిన జట్టును తన ఆధిక్యంలో ఉంచుకున్నాడు. కాగా మహిళల విభాగంలో మరో భారత్ క్రీడాకారిణి భమిడిపాటి శ్రీవల్లి ఈగల్స్ తరఫున ఆకట్టుకునే ప్రదర్శన చేసింది. మార్తా కోస్ట్యుక్‌తో జరిగిన ఆమె సింగిల్స్ పోటీలోను, డబుల్స్‌లోను ఫ్రెంచ్‌కు చెందిన గేల్ మోన్‌ఫిల్స్‌తో కలిసి కోస్ట్యుక్ మరియు దక్షిణేశ్వర్‌లతో జరిగిన పోటీలో ఆమె ఆకట్టుకుంది.

# ఐటి, ఆటో రంగాల్లో భారీ అమ్మకాలు
## వారాంతంలో సెన్సెక్స్ నిఫ్టీలకు నష్టాలు




**ముంబయి డిసెంబరు 26:** ఐటీ, ఆటో రంగాల షేర్లలో అమ్మకాల ఒత్తిడికారణంగా దేశీయ స్టాక్ మార్కెట్లు వారాంతంలో నష్టాల్లోనే ముగిసాయి. సూచీలపై ప్రతికూల ప్రభావం చూపింది. ట్రేడింగ్ ముగిసే సమయానికి, సెన్సెక్స్ 367.25 పాయింట్లు నష్టపోయి 85,041.45 వద్ద స్థిరపడింది. నిఫ్టీ కూడా 99.80 పాయింట్లు క్షీణించి 26,042.30 వద్ద ముగిసింది. సెలవుల కారణంగా ఈ వారం ట్రేడింగ్ సెషన్లు తక్కువగా ఉండటం, మార్కెట్‌ను నడిపించే బలమైన సానుకూల సంకేతాలు లేకపోవడంతో ఇన్వెస్టర్లు అప్రమత్తంగా వ్యవహరించారు. దీంతో పాటు సెన్సెక్స్ డెరివేటివ్‌ల గడువు ముగియడం కూడా మార్కెట్ సెంటిమెంట్‌ను బలహీన పరిచింది. బీఎస్ఈలో టైటన్, ఎన్టీపీసీ, హిందుస్థాన్ యూనిలీవర్ షేర్లు లాభపడగా, బజాజ్ ఫైనాన్స్, ఏషియన్ పెయింట్స్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ వంటి షేర్లు నష్టపోయాయి. ఎన్ఎస్ఈలో టైటన్, హిందాల్కో, నెస్లే ఇండియా లాభపడిన వాటిలో ఉన్నాయి. ఏషియన్ పెయింట్స్, శ్రీరామ్ ఫైనాన్స్, బజాజ్ ఫైనాన్స్ నష్టాలను చవిచూశాయి. స్మాల్, మిడ్ క్యాప్ మార్కెట్ లోనూ అమ్మకాల ఒత్తిడి కనిపించింది. నిఫ్టీ మిడ్ క్యాప్ 100 ఇండెక్స్ 0.23 శాతం, స్మాల్‌క్యాప్ 100 ఇండెక్స్ 0.08 శాతం మేర నష్టపోయాయి. రంగాల వారీగా చూస్తే, నిఫ్టీ ఐటీ ఇండెక్స్ 1.03 శాతం, ఆటో ఇండెక్స్ 0.52 శాతం పతనమయ్యాయి. అయితే, దీనికి భిన్నంగా మెటల్ షేర్లు రాణించడంతో నిఫ్టీ మెటల్ ఇండెక్స్ 0.59 శాతం లాభపడింది.



## నెదర్లాండ్స్ టాటాస్టీల్‌పై పోరాటం
### రూ.14,370 కోట్లు చెల్లించాలంటూ పిటిషన్

**ఆమ్‌స్టర్‌డామ్, డిసెంబరు 46:** టాటా గ్రూప్‌కు చెందిన టాటా స్టీల్ నెదర్లాండ్ యూనిట్‌పై అక్కడి స్వచ్ఛంద సంస్థ న్యాయపోరాటానికి దిగింది. కంపెనీ కార్యకలాపాల వల్ల స్థానిక ప్రజల ఆరోగ్యానికి ముప్పు వాటిల్లుతోందని, పర్యావరణానికి తీవ్ర నష్టం జరుగుతోందని ఆరోపిస్తూ నెదర్లాండ్స్‌లోని నార్త్ హాలెండ్ డిస్ట్రిక్ట్ కోర్టులో దావా దాఖలు చేసింది. పరిహారంగా 1.6 బిలియన్ డాలర్లు, అంటే భారత కరెన్సీలో సుమారు రూ.14,370 కోట్లను చెల్లించాలని డిమాండ్ చేసింది. టాటా స్టీల్ అధికారికంగా ఈసమాచారం వెల్లడించింది. నెదర్లాండ్స్‌లోని వెల్సన్‌నూర్డ్ ప్రాంతంలో ఉన్న ఐజ్మొయిడన్ బీవీ ప్లాంట్ నుంచి వెలువడే కాలుష్యకారకాలు స్థానికుల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపుతున్నాయని ఆ స్వచ్ఛంద సంస్థ ఆరోపిస్తోంది. కాలుష్య ప్రభావంతో ప్రజలు నిరంతర భయాందోళనల్లో జీవించాల్సి వస్తోందని, ఇంట్లో ప్రశాంతంగా గడపలేకపోతున్నారని, ఆ ప్రాంతంలోని ఆస్తుల విలువ కూడా పడిపోయిందనేది ఎన్‌జీవో వాదనగా ఉంది. ఈ ఆరోపణలను టాటా స్టీల్ తీవ్రంగా ఖండించింది. ఎన్‌జీవో చేసిన ఆరోపణలకు ఎలాంటి ఆధారాలు లేవని స్పష్టం చేసింది. తమ కార్యకలాపాలు నిబంధనలకు అనుగుణంగానే సాగుతున్నాయని, పర్యావరణ పరిరక్షణ విషయంలో తమకు అనుకూలంగా బలమైన ఆధారాలు ఉన్నాయని టాటా స్టీల్ రెగ్యులేటరీ ఫైలింగ్‌లో పేర్కొంది. ఈ కేసు విచారణ రెండు దశల్లో కొనసాగుతుందని, ఒక్కో దశ పూర్తయ్యేందుకు కనీసం రెండు నుంచి మూడు సంవత్సరాల వరకు సమయం పట్టే అవకాశం ఉందని తెలిపింది. అందువల్ల ఇప్పట్లో పరిహారం చెల్లించే అంశం తలెత్తే అవకాశమే లేదని టాటా స్టీల్ స్పష్టం చేసింది. మరోవైపు, నెదర్లాండ్స్ ప్రభుత్వంతో కలిసి పర్యావరణ కాలుష్యాన్ని తగ్గించేందుకు ఇప్పటికే పలు చర్యలు చేపట్టామని, ఉద్గారాలను నియంత్రించే దిశగా పెట్టుబడులు పెట్టి ఆధునిక సాంకేతికతను అమలు చేస్తున్నామని టాటా స్టీల్ పేర్కొంది.

## ఉద్యోగుల సంక్షేమంపై సిఇఒ ఉదారత
# రూ.2155 కోట్లు సిబ్బందికి పంపిణీ



**లూసియానా, డిసెంబరు 26:** ఉద్యోగుల సంక్షేమానికి తన విశాల హృదయం చాటుకున్న సిఇఒపై ప్రపంచస్థాయిలో ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. ఫైబర్‌బాండ్ సిఇఒ గ్రాహం వాకర్ తాను స్థాపించిన కంపెనీని అమ్మిన తర్వాత వచ్చిన లాభాల్లో ఏకంగా 240 మిలియన్ డాలర్లు అంటే సుమారు రూ. 2,155 కోట్లు తన ఉద్యోగులకు పంచిపెట్టి ఆయన తన ఉదారతను చాటుకున్నారు. లూసియానాకు చెందిన గ్రహం వాకర్, ఎలక్ట్రికల్ పరికరాల కోసం ఎన్‌క్లోజర్‌లను తయారుచేసే ఫైబర్‌బాండ్ అనే తన కుటుంబ వ్యాపారాన్ని ఈటన్ కార్పొరేషన్‌కు 1.7 బిలియన్ డాలర్లకు అంటే సుమారు రూ. 15,265 కోట్లకు విక్రయించారు. ఈ ఒప్పందం కుదుర్చుకోవడానికి ముందే ఆయన ఒక ముఖ్యమైన షరతు పెట్టారు. కంపెనీ అమ్మకం ద్వారా వచ్చే మొత్తంలో 15 శాతాన్ని తన 540 మంది ఉద్యోగులకు చెల్లించాలని స్పష్టం చేశారు. ఈ షరతుకు కొనుగోలుదారులు అంగీకరించడంతో ఒప్పందం ఖరారైంది. ఈ ఏడాది జూన్ నుంచి ఉద్యోగులకు చెల్లింపులు ప్రారంభమయ్యాయి. దీని ప్రకారం, ఒక్కో ఉద్యోగికి సగటున 4.43 లక్షల డాలర్లు మన కరెన్సీలో సుమారు రూ. 3.70 కోట్లు అందను న్నాయి. ఈ మొత్తాన్ని ఐదేళ్ల పాటు, వారు కంపెనీలో కొనసాగే ప్రాతిపదికన చెల్లిస్తారు. కష్టకాలంలో, ముఖ్యంగా 1998లో ఫ్యాక్టరీ కాలిపోయినప్పుడు, డాట్‌కామ్ సంక్షోభం సమయంలోనూ ఉద్యోగులు కంపెనీకి అండగా నిలిచారని, వారి విధేయతకు కృతజ్ఞతగా ఈ నిర్ణయం తీసుకున్నానని వాకర్ తెలిపారు. అనూహ్య బోనస్‌తో ఉద్యోగుల ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. చాలామంది ఈ డబ్బుతో తమ అప్పులు, ఇంటి లోన్లు తీర్చుకున్నారు. మరికొందరు కార్లు కొనుగోలు చేయగా, తమ పిల్లల ఉన్నత విద్య కోసం, రిటైర్మెంట్ కోసం పొదుపు చేసుకుంటున్నారు. వాకర్ తీసుకున్న ఈ నిర్ణయంపై నెటిజన్లు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు.

# జీవనకాల గరిష్టానికి వెండి, బంగారం ధరలు
## తులం బంగారం రూ.1.40 లక్షలు
### కిలో వెండి రూ.2.40 లక్షలు



**ముంబయి, డిసెంబరు 26:** భారత బులియన్ మార్కెట్‌లో శుక్రవారం బంగారం, వెండి ధరలు సరికొత్త చరిత్ర సృష్టించాయి. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ (ఎంసిఎక్స్)లో ట్రేడింగ్ ప్రారంభమైన కొద్దిసేపటికే ధరలు ఆకాశమే హద్దుగా దూసుకుపోయాయి. హైదరాబాద్‌లో 10 గ్రాముల బంగారం ధర తొలిసారిగా రూ.1,40,000 వద్ద ఆల్ టైమ్ గరిష్ఠాన్ని తాకింది. మరోవైపు, వెండి ధర కూడా ఊహించని రీతిలో పెరిగి కిలోకు రూ.2.40లక్షల వద్ద జీవితకాల గరిష్ఠ స్థాయికి చేరింది. ఈ ధరల పెరుగుదల వెనుక పలు అంత ర్జాతీయ పరిణామాలు ఉన్నాయి. ముఖ్యంగా, అమెరికా ఫెడరల్ రిజర్వ్ 2026లో వడ్డీ రేట్లను తగ్గిస్తుందన్న బలమైన అంచనాలు ప్రధాన కారణంగా నిలుస్తున్నాయి. వడ్డీ రేట్లు తగ్గితే, బంగారం వంటి వడ్డీరహిత ఆస్తులపై పెట్టుబడిపెట్టేందుకు చేసేందుకు ఇన్వెస్టర్లు మొగ్గుచూపుతారు. దీనికి తోడు రష్యాఉక్రెయిన్ యుద్ధం, అమెరికావెనిజులా మధ్య ఉద్రిక్తతలు, నైజీరియాలో అమెరికా సైనిక చర్యలు వంటి భౌగోళిక రాజకీయ అనిశ్చితి వల్ల సురక్షితమైన పెట్టుబడిగా బంగారం వైపు డిమాండ్ భారీగా పెరిగింది. డాలర్ బలహీనపడటం కూడా పసిడి, వెండి ధరల పెరుగుదలకు దోహదపడింది. రిలయన్స్ సెక్యూరిటీస్ సీనియర్ రీసెర్చ్ అనలిస్ట్ జిగర్ త్రివేది మాట్లాడుతూ పెరుగుతున్న భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్ల కోత అంచనాల నేపథ్యంలో సురక్షితమైన పెట్టుబడి సాధనంగా బంగారానికి డిమాండ్ పెరిగింది. దీంతో శుక్రవారం ప్రపంచ మార్కెట్లో ఔన్సు బంగారం ధర 4,500 డాలర్ల స్థాయిని చేరిందని వివరించారు. ధరలు రికార్డు స్థాయిలో పెరగడంతో దేశీయంగా రిటైల్ మార్కెట్‌లో అమ్మకాలు దారుణంగా పడిపోయాయి. గత 15 రోజుల్లో అమ్మకాలు 50 శాతానికి పైగా తగ్గాయని జెమ్ అండ్ జ్యువెలరీ డొమెస్టిక్ కౌన్సిల్ (జెఅండ్‌జె) మాజీ ఛైర్మన్ అనంత పద్మనాభన్ తెలిపారు. క్రిస్మస్, నూతన సంవత్సర సెలవులు, ఎన్నారైల రాక ఉన్నప్పటికీ మార్కెట్‌లో పెద్దగా కదలిక లేదని ఆయన పేర్కొన్నారు. అహ్మదాబాద్ జ్యువెలర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ జిగర్ సోనీ మాట్లాడుతూ, ప్రస్తుత ధరల వద్ద వినియోగదారులు చాలా జాగ్రత్తగా ఉంటున్నారు. పెళ్లిళ్ల కోసం కూడా 22 క్యారెట్ల బంగారానికి బదులుగా 14 లేదా 18 క్యారెట్ల ఆభరణాలను కొనుగోలు చేస్తున్నారు. చాలా మంది కొత్త బంగారం కొనడానికి బదులుగా తమ వద్ద ఉన్న పాత బంగారాన్ని మార్చుకోవడానికే ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. బంగారంతో పోలిస్తే వెండి ధర మరింత వేగంగా పెరిగింది. దీనికి పారిశ్రామిక డిమాండ్ ఒక ముఖ్య కారణం. ఎలక్ట్రిక్ వాహనాలు , సోలార్ ప్యానెళ్లు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ హార్డ్‌వేర్ రంగాల్లో వెండి వినియోగం విపరీతంగా పెరిగింది. సరఫరా కంటే డిమాండ్ ఎక్కువగా ఉండటంతో వరుసగా నాలుగో ఏడాది కూడా వెండి లోటును ఎదుర్కొంటోంది. ఈ కారణంగానే ఈ ఏడాది వెండి ధర ప్రపంచవ్యాప్తంగా దాదాపు 158 శాతం పెరిగింది. మార్కెట్ నిపుణుల అంచనాల ప్రకారం, ఈ బులియన్ ర్యాలీ ఇప్పట్లో ఆగేలా కనిపించడం లేదు. 2026 ప్రథమార్థంలో ఔన్సు బంగారం ధర 5,000 డాలర్లకు, వెండి 90 డాలర్లకు చేరే అవకాశం ఉందని ఒవాండా సీనియర్ మార్కెట్ అనలిస్ట్ కెల్విన్ వాంగ్ అంచనా వేశారు. దేశీయంగా తులం బంగారం రూ.1,50,000, కిలో వెండి రూ.2,50,000 స్థాయిలను తాకే అవకాశం ఉందని అంచనా.

## అమ్మకాలు పెరిగినా 'జెప్టో'కు తప్పని నష్టాలు..
# ఐపిఒతో ఆర్థికపరిపుష్టికి కంపెనీ నిర్ణయం



**ముంబయి, డిసెంబరు 26:** క్విక్ కామర్స్ సంస్థ జెప్టో 2024-25 ఆర్థిక సంవత్సరంలో అమ్మ కాల్లో అద్భుతమైన వృద్ధిని సాధించినప్పటికీ, నష్టాలు భారీ స్థాయిలో పెరిగాయి. కంపెనీ నివేదికల ప్రకారం అమ్మకాలు రెట్టింపు కాగా, నష్టాలు అంతకుమించి పెరిగాయి. 2024-25 ఆర్థిక సంవత్సరంలో జెప్టో మొత్తం అమ్మకాలు రూ. 9,668.8 కోట్లుగా నమోదయ్యాయి. గత ఆర్థిక సంవత్సరంలో ఇవి రూ. 4,223.9 కోట్లుగా ఉండగా, ఏకంగా 129 శాతం వృద్ధి కనిపించింది. అదే సమయంలో కంపెనీ నికర నష్టం 177 % పెరిగి రూ. 3,367.3 కోట్లకు చేరింది. గత ఆర్థిక సంవత్సరంలో ఈ నష్టం రూ. 1,214.7 కోట్లు మాత్రమే. మార్కెట్లో పోటీ తీవ్రతరం కావడంతో కార్యకలాపాల విస్తరణ, కొత్త డార్క్ స్టోర్ల ఏర్పాటు, కస్టమర్లను ఆకర్షించడం కోసం భారీగా ఖర్చు చేయాల్సి రావడమే ఈ నష్టాలకు ప్రధాన కారణంగా తెలుస్తోంది. టర్నోవర్‌తో పోలిస్తే నష్టాల వాటా 2024లో 29 శాతంగా ఉండగా, 2025 నాటికి అది 35 శాతానికి పెరిగింది. ఇలాంటి ఆర్థిక ఫలితాల నేపథ్యంలోనే జెప్టో పబ్లిక్ మార్కెట్లలోకి అడుగుపెట్టేందుకు సిద్ధమవుతోంది. ఈరోజు ఐపీఓ కోసం రహస్యంగా ముసాయిదా పత్రాలను దాఖలు చేయనుందని సమాచారం. ఈ నెల 23న జరిగిన వాటాదారుల సమావేశంలో కంపెనీ వ్యవస్థాపకులు ఆదిత్య పాలిచా, కైవల్య వోహ్రా, సీఎఫ్ఓ రమేశ్ బఫ్నాలను పూర్తికాల డైరెక్టర్లుగా నియమిస్తూ బోర్డులో కీలక మార్పులు చేశారు.

## అగర్‌బత్తీలకు బిఐఎస్ బార్‌కోడ్ తప్పనిసరి: రసాయన వినియోగాలపై ఆంక్షలు

**న్యూఢిల్లీ, డిసెంబరు 26:** వినియోగదారుల భద్రతను దృష్టిలో ఉంచుకుని అగర్‌బత్తీలకు కేంద్రం కొత్తప్రమాణాలు జారీచేసింది. హానికర రసాయనాల వినియోగంపై నిషేధం ప్రకటించింది. వినియోగదారుల భద్రత, ఇండోర్ గాలి నాణ్యత పర్యావరణంపై ప్రభావంతోపాటు సువాసన సమ్మేళనాలు రసాయనాలపై అంతర్జా తీయంగా ఉన్న ఆంక్షలను దృష్టిలో పెట్టుకుని అగర్‌బత్తీలకోసం ఐఎస్ 19412ః 2025 ప్రమాణాన్ని బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ బిఐఎస్ హాల్‌మార్క్ తప్పనిసరి చేసింది. దీనితో కొనుగోలుదారులు నమ్మకంతో కొంటారని కేంద్ర వినియోగదారుల వ్యవహారాల మంత్రిత్వశాఖ వెల్లడించింది. అలెత్రిన్, పెర్మెత్రిన్, సైపర్‌మెత్రిన్, డెల్టామెత్రిన్, ఫిప్రోనిల్ వంటి రసా యనాలు వినియోగించడాన్ని కేంద్రం నిషేధిం చింది. బెంజైల్ సైనేడ్; ఇథైల్ అక్రిలేట్, డైఫి నైలమైన్ వంటి సింథటిక్ సుగంధ పదార్థాల విని యోగంపైనా ఆంక్షలు విధించింది. ప్రస్తుతం ఏటా రూ.8వేలకోట్ల అగర్‌బత్తీలవ్యాపారంజరుగుతోంది. అమెరికా, మలేసియా, నైజీరియా, బ్రెజి ల్,మెక్సికోవంటి దేశాలకు రూ.1200 కోట్లకుపైగానే మన అగర్‌బత్తీ ఎగుమతులు జరుగుతున్నాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.

## ప్రముఖ యూట్యూబర్‌లను సత్కరించిన రైటర్స్ అకాడమీ




**విశాఖపట్నం, డిసెంబర్ 26 ప్రభాతవార్త**
అతి తక్కువ కాలంలో ప్రజలను ఆకట్టుకుంటున్న యూట్యూబర్ లను రైటర్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. శుక్రవారం మద్దిలపాలెం వద్ద గల కళాభారతిలో నిషా శరత్ కి సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాజీమంత్రి గంటా శ్రీనివాసరావు, దాడి వీరభద్ర రావు వారికి శాలువా కప్పి జ్ఞాపకం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సోషల్ మీడియాలో విశేష ప్రాచుర్యం పొందిన విశాఖకు చెందిన యూ ట్యూబర్ల జంట శరత్ నిషాలను శుభాకాంక్షలు తెలిపారు.



ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ సింగ్ భగవత్ తిరుమల పర్యటన సందర్భంగా అన్న ప్రసాదం భవనంలో ఆయనతో కలిసి అన్న ప్రసాదాన్ని స్వీకరిస్తున్న టీటీడీ చైర్మన్ బిఆర్ నాయుడు, అడిషనల్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సిహెచ్ వెంకయ్య చౌదరి, మరియు బ్రాండిక్స్ దొరస్వామి





విశాఖపట్నం అనకాపల్లి అల్లూరి సీతారామరాజు

వార్త 26

## అప్పలరాజు కుటుంబానికి అండగా సిపిఎం పార్టీ

- సీపీఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు



**ఎస్.రాయవరం, ప్రభాతవార్త**
అక్రమ కేసుల్లో అరెస్టయిన సిపిఎం నాయకుడు ఎం.అప్పల రాజు కుటుంబానికి సిపిఎం పార్టీ అండగా ఉంటుందని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు తెలిపారు. శుక్రవారం మండలంలోని ధర్మవరం గ్రామంలో అప్పలరాజు కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమం కోసం నిరంతరం ప్రజా సమస్యలపై పోరాటం చేసే సిపిఎం నాయకులను తప్పుడు కేసుల్లో అరెస్ట్ చేయడం దారుణం అని పేర్కొన్నారు. రాజయ్యపేట మత్స్యకారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు బల్క్ డ్రగ్ పార్క్ ఏర్పాటు చేయమని హామీ ఇచ్చిన నేపథ్యంలో నిరసన కార్యక్రమాలు నిలిపివేయడం అందరికీ తెలిసిన విషయమని, అయితే తరువాత అప్పలరాజు అరెస్ట్ చేయడం ఎందుకు జరిగిందని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ప్రజా సమస్యల పోరాటంలో సిపిఎం నాయకులు, కార్యకర్తలు వివిధ రూపాల్లో పాల్గొంటూ ఉంటారని, అందరినీ అరెస్ట్ చేయగలరని తెలిపారు. అలాగే, రాష్ట్ర ముఖ్యమంత్రి మీద 24 కేసులు ఉన్నా, ప్రతిపక్ష నాయకులపై తప్పుడు కేసులు పెట్టడం అన్యాయమని, 19 కేసులు ఉన్న వ్యక్తిపై పీడీ యాక్ట్ పెట్టడం జరుగుతుంటే 24 కేసులు ఉన్న ముఖ్యమంత్రి మీద ఎందుకు కేసులు పెట్టలేదని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర సభ్యులు కె. లోకనాదమ్, కోటేశ్వరరావు, గ్రామ మాజీ సర్పంచ్ వెదుళ్ల బంగారి, టిడిపి నాయకులు సుంకర శ్రీను, కర్రి శ్రీను, బందారు నాగేష్, సిపిఎం నాయకులు ఎం.సత్తిబాబు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## వంగవీటి రంగాకు గంటా నివాళి



**విశాఖపట్నం, డిసెంబర్ 26, ప్రభాతవార్త**
వంగవీటి మోహన రంగా 37వ వర్ధంతిని పురస్కరించుకుని జీవీఎంసీ 92వ వార్డు పద్మనాభనగర్ లోని రంగా విగ్రహానికి భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు శుక్ర వారం పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ పేద, బడుగు వర్గాల అభ్యు న్నతి కోసం రంగా ఎంతగానో కృషి చేశారని పేర్కొన్నారు. పేదలకు దుప్పట్లు పంపిణీచేశారు.

### బంగ్లాదేశ్‌లో చిక్కుకున్న మత్స్యకారుల విడుదలకు

## కూటమి ప్రభుత్వం తీవ్రంగా కృషి చేస్తుంది

- మత్స్యకారుల విడుదలపై ప్రభుత్వం చేపడుతున్న చర్యలపై కలెక్టర్‌ను కలిసిన ఎమ్మెల్యే వంశీ శ్రీనివాస్
- ఎమ్మెల్యేను కలిసిన బోట్ అసోసియేషన్ పెద్దలు



**విశాఖపట్నం, డిసెంబర్ 26, ప్రభాతవార్త**
బంగ్లాదేశ్ సముద్ర జలాల్లోకి పొరపాటున ప్రవేశించి బందీలుగా ఉన్న 9 మంది మత్స్యకారుల విడుదల చేయాలని కోరుతూ దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్.. విశాఖ జిల్లా కలెక్టర్ హరేందర్ ప్రసాద్‌ని కలిశారు . మత్స్యకారులు విడుదలకు సంబంధించిన చర్యలు తీసుకోవాలని అదేవిధంగా మత్స్యకారుల కుటుంబాలను ఆదుకునే విధంగా తగు చర్యలు వెంటనే తీసుకోవాలని తెలిపారు. అనంతరం శివాజీ పాలెం క్యాంప్ కార్యాలయంలో బోటు అసోసియేషన్ పెద్దలు లక్ష్మణరావు, అప్పారావు ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ కి ఇప్పటి వరకు మత్స్యకారుల విడుదలకు తాము చేస్తున్న పనితీరును ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ వివరించారు. ఎఫ్ఐఆర్ కాపీ తో పాటు లాయరు వాంగ్మూలం, మత్స్యకారుల క్షేమ సమాచారం, ఆరోగ్య పరిస్థితిని గురించి వివరించారు. అసోసియేషన్ పెద్దల సమక్షంలో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్, కలెక్టర్ తో మాట్లాడి సెంట్రల్ సిబ్బంది, ఇతర పెద్దలతో చర్చలు జరిపి విడుదలకు సహకరించాలని తెలియజేశారు. కూటమి ప్రభుత్వం మత్స్యకారుల కుటుంబాలకు ఆదుకునే విధంగా చర్యలు చేపడుతుందని తెలియజేశారు. బంగ్లాదేశ్ లో ఉన్న మత్స్యకారుల విడుదలకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, స్థానిక ఎంపీ శ్రీభరత్ కృషి చేస్తున్నారని వివరించారు. అపోహలకు పోకుండా మత్స్యకార కుటుంబాలు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో అసోసియేషన్ పెద్దలు పాల్గొన్నారు.

## ప్రజాసమస్యల పరిష్కార వేదికలో గంటా



**పద్మనాభం, డిసెంబర్ 26, ప్రభాతవార్త**
పద్మనాభం ఎంపీడీఓ కార్యాలయంలో శుక్రవారం భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ప్రజాసమస్యల పరిష్కార వేదికను నిర్వహించారు. మండలంలోని వివిధ ప్రాంతాల నుంచి పెద్దఎత్తున ప్రజలు హాజరై వినతి పత్రాలు అందజేశారు. రెవిన్యూ,పెన్షన్లు, ఇళ్ల పట్టాలు తదితర అంశాలపై ఎక్కువగా ఫిర్యాదులు వచ్చాయి. వచ్చిన ప్రతి ఫిర్యాదు సమాచారాన్ని ఎమ్మెల్యే తెలుసుకున్నారు. ఆమోదయోగ్యమైన ఫిర్యాదులు పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎమ్మార్వో ఆనందరావు, ఇంచార్జి ఎంపీడీఓ నగేష్, కూటమి నాయకులు చిక్కాల విజయ్ బాబు, కోరాడ రమణ, కసిరెడ్డి దామోదరరావు, కాళ్ల నగేష్ కుమార్, మజ్జి నందీష్, కంటుభుక్త లక్ష్మీ తదితరులుపాల్గొన్నారు. అంగన్‌వాడీ వర్కర్లకు సెల్ ఫోన్లుమండలంలోని 60 మంది అంగన్ వాడీ వర్కర్లకు సెల్ ఫోన్లను ఎమ్మెల్యే శుక్రవారం ఎంపీడీఓ కార్యాలయంలో అందజేశారు. గతంలో అందించిన 4 జీ ఫోన్లు సరిగా పనిచేయక పోవడంతో తాజాగా 5 జీ ఫోన్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ ప్రాజెక్ట్ ఆఫీసర్ శ్రీదేవి పాల్గొన్నారు.ఎం.ఎస్.ఎం.ఈ. పార్కును సందర్శించిన గంటా ఎం.ఎస్. ఎం.ఈ. పార్కును భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు శుక్రవారం సందర్శించారు. మౌలిక సౌకర్యాల కల్పన పనులు వేగంగా జరగాలని ఆదేశించారు. శంకుస్థాపన చేసి ఆర్నెల్లు పూర్తవుతున్నా ఆశించిన స్థాయిలో పనుల పురోగతి లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. రోడ్లు, డ్రెయిన్లు, విద్యుత్ సరఫరా వంటి ప్రాథమిక సౌకర్యాల కల్పనకు 3,4 నెలలు పడుతుందని ఏపీఐసీసీ ప్రతినిధులు తెలియజేశారు. ఇప్పటికే ఆలస్యమైనదున.. యుద్ధప్రాతిపదికన పనులు పూర్తి చేయాలని గంటా చెప్పారు. జోనల్ మేనేజర్ సహా సంబంధిత అధికారులతో సమావేశమై త్వరితగతిన పార్కు పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటానని తెలిపారు.జిల్లా కమిటీలో పదవులు పొందిన నేతలకు అభినందఇటీవల నియమించిన టీడీపీ జిల్లా కమిటీలో భీమిలి నియోజకవర్గం నుంచి స్థానం పొందిన గరికిన ఎల్లయ్య (కింగ్), బమ్మిడి ఉమ, చిట్టిపల్లి గోపీ, బోర సూరిబాబు రెడ్డి, కొల్లి చిరంజీవిలను ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అభినందించారు. పార్టీ పటిష్టతకు కృషి చేయాలని,రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏకపక్ష విజయాన్ని అందించాలన్నారు.

### జిల్లా ఆర్థిక వృద్ధి..వ్యవసాయం..ఈపాలన..

# ఆన్‌లైన్ సేవలపై ప్రత్యేకదృష్టి..

జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్.. కలెక్టర్ల కాన్ఫరెన్స్ అంశాలపై వివరణ, మార్గదర్శకాలు

**విశాఖపట్నం, డిసెంబర్ 26, ప్రభాతవార్త**
జిల్లాలో సమగ్ర ఆర్థిక అభివృద్ధి సాధించడమే లక్ష్యంగా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ అధికారులను ఆదేశించారు. ఈ నెల 17, 18వ తేదీల్లో జరిగిన కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో ఆర్థిక వృద్ధి, వ్యవసాయం, పరిశ్రమలు, ఈపాలన, ఆన్‌లైన్ సేవలు, వివిధ రంగాల ప్రగతిపై జరిగిన సమీక్ష అంశాలను శుక్రవారం కలెక్టరేట్ మీటింగు హాలులో జరిగిన సమావేశంలో అధికారులకు వివరించారు. ఆర్థిక వృద్ధి రేటు, రాష్ట్రీయ స్థూల ఉత్పత్తి, రెండో త్రైమాసిక ప్రగతిపై విస్తృతంగా చర్చ జరిగిందన్నారు. స్థూల విలువ జోడింపు లో గణనీయమైన వృద్ధి నమోదైనట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ శాఖల పనితీరును మెరుగుపరిచేందుకు 300పై చిలుకు కీలక పనితీరు సూచికల ఆధారంగా కార్యాచరణ ప్రణాళిక అమలు చేస్తున్నట్లు తెలిపారు.విశాఖపట్నం జిల్లాలో అన్ని రంగాల్లో 15 శాతం వృద్ధి సాధించేలా కార్యాచరణ రూపొందించుకోవాలని, వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర లక్ష్యాల సాధనకు అనుగుణంగా పని చేయాలని నిర్దేశించారు. వ్యవసాయ రంగంలో నిర్దేశించిన లక్ష్యాల్లో 50 శాతం పైగా సాధన నమోదైందని, పరిశ్రమల రంగంలో సుమారు 44.9 శాతం వృద్ధి కనిపిస్తోందని కలెక్టర్ పేర్కొన్నారు. సేవల రంగంలో 2024-25లో రూ.1.48 లక్షల కోట్ల సాధన నమోదైనట్లు వెల్లడించారు. 2025-26 సంవత్సరానికి నిర్దేశించిన రూ.1.60 లక్షల కోట్ల లక్ష్యం మేరకు అందరూ పని చేయాలని సూచించారు. ఎం.ఎస్.ఎం.ఈ.ల నమోదు, పరిశ్రమల ప్రోత్సాహం,వ్యాపార వాతావరణం మెరుగుదల, ఉత్పత్తివ్యయం తగ్గింపు, పునరుత్పాదక ఇంధనం (రూఫ్‌టాప్ సోలార్), విద్యుత్ ఖర్చు తగ్గింపు, ఎం.ఓ.యు. అమలు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. పశుసంవర్ధక రంగంలో భాగంగా జిల్లాలోని మిల్క్ కలెక్షన్ సెంటర్ల కార్యకలా పాలను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని, ఫిషరీస్ విభాగంలో ఉత్పాదకత పెంచేలా చర్యలు చేపట్టాలని సూచించారు. పీఎంఈజీపీ కింద ఉపాధి అవకాశాలు పెంచేందుకు బ్యాంకులతో సమన్వయం చేసుకోవాలని చెప్పారు. వ్యవసాయ రంగంలో రిస్క్ ఆధారిత కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలని, వ్యవసాయ విస్తరణ అధికారులు క్షేత్రస్థాయిలో చురుకుగా పనిచేయాలని ఆదేశించారు. ముఖ్యంగా మామిడి పంటకు ఫ్రూట్ కవర్ కార్యక్రమంను విస్తృతంగా అమలుచేయాలని, చాంపియన్ ఫార్మర్స్ మోడల్ వంటి నమూనాలు విశాఖపట్నం జిల్లాలో కూడా అమలు చేయాలని, ఆర్థిక అంశాలపై రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు.గృహనిర్మాణ రంగంలో పిఎంఏవై-అర్బన్, గ్రామీణ గృహాల నిర్మాణాలను వేగవంతం చేసి, లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పనులు పూర్తి చేసి, నిర్ణీత సమయంలో ఇళ్లను అందించాలని ఆదేశించారు. పీజీఆర్ఎస్ ఫిర్యాదుల పరిష్కారంలో నాణ్యత పెంచి ప్రజల సంతృప్తి సాధించాల్సిన అవసరం ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రాయోజిత పథకాల అమలులో నోడల్ అధికారుల సమన్వయం, క్షేత్ర స్థాయిలో ఒప్పందాల అమలు, బిల్లుల చెల్లింపుల్లో వేగం, నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమాల విస్తరణ, పర్యాటక శాఖ ప్రతిపాదనల పురోగతిపై ప్రత్యేక దృష్టి సారించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వసతి గృహాల్లో భద్రతా పరమైన చర్యలు తీసుకోవాలని, వసతులు మెరుగుపరచాలని సూచించారు. కాలుష్య నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని, గాలి నాణ్యతకు సంబంధించిన నివేదికలను ప్రతి రోజూ పంపించాలని ఆదేశించారు. ప్రతి శాఖ తమ లక్ష్యాలను నిర్ణీత గడువులో సాధించేలా కార్యాచరణ ప్రణాళికలతో ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ కె మయూర్ అశోక్, ఇన్చార్జి డి.ఆర్.ఓ. సత్తిబాబు, వివిధ విభాగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## 3వ ప్రపంచ తెలుగు మహాసభలకు స్పీకర్ అయ్యన్నకు ఆహ్వానం

*- జనవరి 3,4,5 తేదీలలో గుంటూరు వేదికగా జరగనున్న తెలుగు పండు*
*- ఆహ్వాన పత్రికను అందజేసిన ఆంధ్ర సారస్వత పరిషత్తు అధ్యక్షులు డా. గజల్ శ్రీనివాస్*

**నర్సీపట్నం, డిసెంబర్ 26, ప్రభాతవార్త**
ఆంధ్ర సారస్వత పరిషత్తు ఆధ్వర్యంలో 2026లో అత్యంత ప్రతిష్టాత్మకంగా జరగనున్న "3వ ప్రపంచ తెలుగు మహాసభల"కు ముఖ్య అతిథిగా హాజరుకావలసిందిగా కోరుతూ, పరిషత్తు అధ్యక్షులు డాక్టర్ గజల్ శ్రీనివాస్, ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడుని మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు. శుక్రవారం స్పీకర్ నివాసంలో జరిగిన ఈ భేటీలో డాక్టర్ గజల్ శ్రీనివాస్ మహాసభల విశేషాలను స్పీకర్‌కి వివరించారు. "తెలుగు వారి అనురాగ సంగమం" అనే నినాదంతో, 2026 జనవరి 3,4,5 తేదీలలో గుంటూరు, అమరావతిలోని శ్రీ సత్యసాయి స్పిరిచువల్ సిటీ (సాయి బొమ్మిడాల నగర్) వేదికగా ఈ మహాసభలు జరుగుతాయని తెలిపారు. ఈ మహాసభలలో ప్రధాన వేదికకు "దివ్యశ్రీ నందమూరి తారక రామారావు వేదిక" గా నామకరణం చేశామని, అలాగే శ్రీనాథ కవి, జాషువా, ఘంటసాల వంటి మహనీయుల పేర్లతో ప్రత్యేక వేదికలు ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. మూడు రోజుల పాటు అవధానాలు, సంగీత విభావరి, సాహిత్య సదస్సులు, జానపద కళలు, నాటక ప్రదర్శనలతో తెలుగు భాషా వైభవాన్ని చాటేలా భారీ ఏర్పాట్లు చేస్తున్నట్లు గజల్ శ్రీనివాస్ స్పీకర్‌కి వివరించారు. ఈ ఆహ్వానంపై స్పీకర్ అయ్యన్నపాత్రుడు హర్షం వ్యక్తం చేశారు. ఎన్టీ రామారావు పేరుతో ఈ మహా వేదికను నిర్వహిస్తుండడం తెలుగుజాతికే గర్వకారణమని కొనియాడారు. ఈ మూడు



రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమంలో తాను తప్పకుండా పాల్గొంటానని నిర్వాహకులకు హామీ ఇచ్చారు. స్పీకర్‌ని కలిసిన వారిలో వైస్ ప్రెసిడెంట్ మేడికొండ శ్రీనివాస్ చౌదరి, సలహాదారు అడ్డాల వాసు ఉన్నారు. అలాగే నర్సీపట్నం నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ సూర్యచంద్ర, ఇతర నాయకులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## బాధితురాల్ని.. నిందితురాలుగా చేసేశారు..!

*- మహిళా మంత్రి పీఏ వేధింపుల కేసులో ప్రభుత్వం బరితెగింపు*
*- ఆగ్రహం వ్యక్తం చేసిన వైసీపీ ఎమ్మెల్సీ వరుదు కల్యాణి*

**విశాఖపట్నం, డిసెంబర్ 26, ప్రభాతవార్త**




ఈ దుర్మార్గపు ప్రభుత్వం ఒక బాధితురాలినే నిందితురాలిగా చేసేసిందని వైసీపీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ వరుదు కల్యాణి ఆవేదన వ్యక్తం చేశారు. విశాఖ వైసీపీ కార్యాలయంలో ఆమె మీడియాతో మాట్లాడారు. ఏపీ మహిళా మిగతా 10లో

## గంగమ్మ తల్లికి నీరాజనంసునామీకి 21 ఏళ్ళు



**విశాఖపట్నం, డిసెంబర్ 26, ప్రభాతవార్త**
కాపాడమ్మా.. గంగమ్మ తల్లీ.. కోటి దండాలంటూ మత్స్యకారులు మొక్కుకున్నారు. ఇండోనేషియాలోని సునామీ వచ్చి 21 ఏళ్ళవతున్న సందర్భంగా శుక్రవారం విశాఖ జాలర్లు సాగరానికి దండాలు పెట్టారు. తమ బతుకులను నాశనం చేయొద్దని, తమ కుటుంబాల్ని కాపాడాలంటూ శరణం వేడుకున్నారు. 2005 నుంచీ మత్స్యకారులు తీరం వద్ద పూజలు చేయడం ప్రారంభించారు. తొలుత ఇంట్లో పూజలు చేసి, పెద్ద జాలారిపేటలోని గంగమ్మ గుడి వద్ద అమ్మవారికి పుసుపు, కుంకుమ సమర్పించి అనంతరం కలిసికట్టుగా వెళ్లి సముద్రంలో వాటిని కలిపూ ఆచారం ఏళ్ల నుంచి వస్తుంది. శుక్రవారం ఇక్కడ వారంతా ఉదయం నుంచే తీరం వద్ద మరోసారి సునామీ రావద్దంటూ పూజలు చేశారు.

## అవంతి కళాశాల వైజ్ఞానిక వేడుకలల్లో వినూత్న ఆవిష్కరణలు

**విశాఖపట్నం, డిసెంబర్ 26, ప్రభాతవార్త**
తగరపువలస అవంతి ఇంజనీరింగ్ కళాశాలలో రెండు రోజులు పాటు గ్యాన్ 2కె25 పేరుతో జాతీయ స్థాయిలో సాంకేతిక ఉత్సవము అవంతి విద్యాసంస్థల చైర్మన్, మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఉత్సవాలు లో బాగంగా వివిధ కళాశాలలు నుండి వచ్చిన విద్యార్థులు వారు తయారు చేసిన వినూత్న ప్రయోగాలను ప్రదర్శించారు. విద్యార్థులు ప్రదర్శించిన ప్రయోగాలు ముఖ్య అతిథులను వీక్షకులను ఆకర్షితులను చేసాయి. అవంతి కళాశాల లో ఉంటే మా సొంత ఇంట్లో ఉన్న అనుభూతిని కలిగించేలా ఉంది అని విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు. అవంతి కళాశాల లో చదువుకున్న విద్యార్థులు పలు దేశాల్లోని ఉన్నత కంపెనీలలో ఉద్యోగులు గా స్థిరపడ్డారని ఇది విద్యాలయం అనడం కంటే యువత భవిష్యత్తుకు పునాది వేసే విద్యాక్షేత్రం అని ముఖ్య అతిథులు అన్నారు. విద్యార్థులను ఉద్దేశించి అవంతి శ్రీనివాసరావు మాట్లాడుతూ పుట్టుకతోనే ఎవ్వరూ గొప్పవాళ్ళు కాలేరు అని, మిగతా 10లో




## అన్ని ఫైళ్లూ ఈఆఫీస్ విధానంలోనే పంపించాలి..

- జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్



**విశాఖపట్నం, డిసెంబర్ 26, ప్రభాతవార్త**
జిల్లాలోని ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో ఇకపై ప్రతి ఫైలు తప్పనిసరిగా ఈఫైల్ రూపంలోనే నిర్వహించాలని, తనకి సమర్పించే ఫైళ్లను కూడా ఈవిధానంలోనే పంపించాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. ఫిజికల్ ఫైళ్ల నిర్వహణకు పూర్తిగా స్వస్తి పలికి, ఈఆఫీస్ విధానాన్ని సంపూర్ణంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. జనవరి 15వ తేదీ తర్వాత ప్రజలకు ప్రభుత్వం అందించే అన్ని సేవలను పూర్తిగా ఆన్‌లైన్‌లోనే అందించనున్నట్లు గుర్తు చేస్తూ స్థానిక అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ నెల 17, 18వ తేదీల్లో జరిగిన కలెక్టర్ల కాన్ఫరెన్స్ అంశాలపై వివరించే నిమిత్తం కలెక్టరేట్ మీటింగ్ హాలులో అధికారులతో శుక్రవారం ప్రత్యేక సమావేశం నిర్వహించిన ఆయన ఈ మేరకు పేర్కొన్నారు. మనమిత్రపై మరింత అవగాహన పెంచాలిప్రజలు తమ పనుల కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా, మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా సేవలందించడమే ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్య మని కలెక్టర్ పేర్కొన్నారు. మనమిత్ర (95523 00009)ను ప్రజలు సమర్థవంతంగా వినియోగించుకునేలా విస్తృత అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఈఫైల్ విధానం, ఆన్‌లైన్ సేవల అమలుపై జిల్లా స్థాయిలో నిరంతర పర్యవేక్షణ చేపట్టి, నిర్ణీత గడువులో లక్ష్యాలు సాధించాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. కార్యాలయ ఫైల్ నిర్వహణ, మెమోల జారీ, ఇతర అంశాల్లో ఏజెంట్ స్పేస్, సెర్చ్ బార్ అనే సాంకేతికసాధనాలను ఉపయోగించాలని సూచించారు. అధికారులు,సిబ్బంది బయోమెట్రిక్ వేయాలన్నారు.

## వస్త్ర పరిశ్రమలో కాలుష్య నివారణపై అధ్యయనం



**విశాఖపట్నం, డిసెంబర్ 26, ప్రభాతవార్త:**
వస్త్ర పరిశ్రమల నుంచి వెలువడే రసాయన వ్యర్థాల వల్ల ఏర్పడుతున్న జలకాలుష్యంపై జరిపిన పరిశోధనలకు గాను గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ టెక్నాలజి బయోటెక్నాలజీ విభాగం పరిశోధకుడు డాక్టర్ రవి విఠల్ కందిశ కు విశ్వవిద్యాలయం డాక్టరేట్‌ను ప్రకటించింది. వస్త్ర పరిశ్రమలలో సింథటిక్ రంగులను ముఖ్యంగా మిద్కెల్ బ్లూ, మాల్కెచెట్ గ్రీన్ రంగులను వాడటం వల్ల అవి పారిశ్రామిక వ్యర్థాలుగా పరిశ్రమల సమీపంలోని నీటి వనరులను కాలుష్యానికి గురుచేస్తున్నాయని డాక్టర్ రవి తెలిపారు. జల రాశుల తో పాటు మానవాళికి సహితం ప్రమాదకరంగా పరిణమించిన ఈ సింథటిక్ రంగులను శుద్ధి చేయడానికి విజ్ఞాట్రిలోబాట పేరుతో లభించే పదార్థాన్ని తన పరిశోధనల ద్వారా గుర్తించానని,దీని ద్వారా వస్త్ర పరిశ్రమలు ప్రమాదకర రసాయనాలను తమ ఫ్యాక్టరీ నుంచి బయటకు విడుదల చేసే సమయంలో శుద్ధి చేసి విడుదల చేయడం ద్వారా కాలుష్య తీవ్రత తగ్గుతుందని ఆయన వివరించారు. ప్రొఫెసర్ డాక్టర్ కె.వినారాయణ సాయిబాబా మార్గనిర్దేశకత్వంలో తన పరిశోధన జరిపినట్లు డాక్టర్ రవి విఠల్ తెలిపారు.

ong-8_ong-8.qxd 12/27/2025 12:45 AM Page 1



## అవంతి కళాశాల వైజ్ఞానిక వేడుకలల్లో వినూత్న ఆవిష్కరణలు

తరువాయిలు



దానికి మీరు ఎంతో కష్టపడాలి, ఎన్నో సవాళ్లను ఎదుర్కోవాలి అలాగే ప్రతి ఒక్కరు పెద్ద పెద్ద లక్ష్యాలను ఏర్పాటు చేసుకుని వాటిని సాధించే దిశగా ముందుకు వెళ్లాలని సూచించారు, పాఠ్య పుస్తకాల్లోని మూల సిద్ధాంతాలు వాటి ప్రయోగాత్మక నైపుణ్యంపై అవగాహన ఏర్పరచుకోవాలన్నారు. ప్రతి విద్యార్థికి ఉద్యోగ సాధన కోసము ప్రాక్టికల్ నాలెడ్జ్ ముఖ్యమైనది అని ఉద్ఘాటించారు. విద్యార్థులకు తరగతి గదిలో చెప్పే పాఠాలతో పాటు ప్రయోగశాల పరిజ్ఞానం కూడా కీలకమన్నారు. ఈ ఉత్సవానికి వివిధ కళాశాలలు నుండి సుమారు 3100 మంది విద్యార్థులు పాల్గొని, సుమారు 102 ప్రాజెక్ట్ లను ప్రదర్శించారు. విద్యార్థులు తయారు చేసిన ప్రాజెక్టును వాటియొక్క ఉపయోగము గురించి అడిగి తెలుసుకున్నారు. ఇందులో ముఖ్యాముగా స్టూడెంట్ ప్రాజెక్ట్ ఎక్స్‌పోలో స్మార్ట్ ప్రోస్తేటిక్ లెగ్ ఈ ప్రాజెక్ట్ దృష్టి, శారీరక వికలాంగులకు సురక్షితమైన, స్వతంత్ర కదలికను అందించేందుకు రూపొందించబడినది. వాయిస్ కంట్రోల్డ్ ఆర్టిఫిషయల్ ఇంటలిజెన్స్ రోబోట్. ఈ రోబోట్ సమాచారం సేకరణ, పనుల ఆటోమేషన్, రోజువారీ కార్యకలాపాలకు సహాయం వంటి విధులను నిర్వహించగలిగేలా రూపొందించబడింది. ఏరోలిత్ ఎక్స్ : ఎ ఐ ఆధారిత స్వయంచాలక నిర్మాణ ఆరోగ్య పర్యవేక్షణ స్వీయనయన వ్యవస్థ, సర్వేయలన్స్ డ్రోన్, రోబోటిక్ అర్మ్, ఎలక్ట్రిక్ వెహికల్, కాలేజ్ విచారణల కోసం ఎఐ చాట్‌బాట్, షెడ్యూలిక్స్, స్టాక్ మార్కెట్ అంచనా సారాంశం, రక్ష ఎక్స్ ఆఫ్లైన్ ఫస్ట్ పర్సన్ సేఫ్టీ సిస్టమ్ అనే మొదలగు విషయాలు గురుంచి తెలుసుకొని విద్యార్థులను ప్రశంసించారు. డా. రితుపర్ణ దత్త (అసోసియేట్ డైరెక్టర్ కాగ్నిజంట్, ఆర్టిఫిషయల్ ఇంటెలిజెన్స్ ల్యాబ్ బెంగళూరు) మాట్లాడుతూ ప్రతి విషయం పైన అవగాహన, నైపుణ్యం కలిగి ఉండాలని అని చెప్పారు. కళాశాలలో వైజ్ఞానిక వేడుకలు నిర్వహించడం వల్ల విద్యార్థుల సృజనాత్మకత వెలుగులోకి వస్తుందని, విద్యార్థులకు ఉద్యోగ సాధనే లక్ష్యంతో కృషి చేయాలనీ అని హితవు పలికారు. పరిశ్రమలకు తగిన విధంగా విద్యార్థులను సిద్ధంగా కావాలని సూచించారు. ముత్తంశెట్టి ప్రియాంక (జనరల్ సెక్రటరీ అవంతి గ్రూప్ ఆఫ్ కాలేజెస్) మాట్లాడుతూ క్వాంటమ్ కంప్యూటింగ్, డీప్ టెక్, ఆర్టిఫిషయల్ ఇంటలిజెన్స్, అడ్వాన్స్డ్ రీసెర్చ్ ఇన్నోవేషన్, లాంగ్వేజ్ లెర్నింగ్ మోడల్స్ పైన ఎక్కువగా రాష్ట్ర ప్రభుత్వం దృష్టి పెట్టిందని, ఆ ఆ రంగాలలో మీరు ప్రతిరోజు క్రొత్త, క్రొత్త అలోచనలతో పోటీ ప్రపంచంలో సవాళ్ళను ఎదుర్కొని ముందుకు సాగాలని చెప్పారు. శాస్త్ర సాంకేతిక రంగంలో అనేక మార్పులు వస్తున్నాయి అందుకు అనుకూలంగా విద్యనభ్యసించాలని విద్యార్థులకు సూచిస్తూ, విద్యార్థులు ప్రదర్శించిన పలు వైజ్ఞానిక ప్రదర్శనలు వారి ప్రతిభా పాటవాళ్లకు అద్దం పట్టాయని అన్నారు. వైజ్ఞానిక ప్రదర్శనలలో అత్యున్నత ప్రతిభ కనపరచిన విద్యార్థులకు సుమారు 2 లక్షల రూపాయలు వరకూ నగదు బహుమతులు అలాగే ప్రశంసా పత్రములను అందచేస్తామని చైర్మన్ ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. ఈ కార్యక్రమములో మెకానికల్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ నుంచి డా. పి. శ్రీధర్, అసిస్టెంట్ ప్రొఫెసర్, డిపార్ట్మెంట్ ఆఫ్ కెమికల్ ఇంజనీరింగ్, ఐ.ఐ.పి.ఈ, విశాఖపట్నం హైడ్రోజన్ అండ్ జీరో ఎమిషన్ వెహికల్స్ పైన విషయ సమాచారమును విద్యార్థులకు వివరరించారు. అలాగే ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ నుంచి డాక్టర్ అల్లం వంశీకృష్ణ, సీనియర్ మేనేజర్, అవెంటల్ లిమిటెడ్ విశాఖపట్నం డిజి టల్ ట్రాన్స్ఫర్మేషన్ టూల్స్ ఫర్ నెక్స్ట్ జనరేషన్ ఇండస్ట్రీస్ పైన విషయ సమాచారమును విద్యార్దులకు వివరించారు. ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ నుంచి డాక్టర్ బి. అమెందర్ రెడ్డి అసోసియేట్ ప్రొఫెసర్ ఆంధ్రా యూనివర్సిటీ ఫజీ లాజిక్ అప్లికేషన్స్ ఇన్ ఆర్టిఫిషయల్ ఇంటెలిజెన్స్ పైన సమాచారం అందించారు. కార్యక్రమంలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ నుంచి డా. రితుపమ దత్త, అసోసియేట్ డైరెక్టర్, కాగ్నిజంట్, ఆర్టిఫిషయల్ ఇంటెలిజెన్స్ ల్యాబ్, బెంగళూరు మాస్టరింగ్ ప్రాప్ట్ ఇంజనీరింగ్ ఫ్రమ్ కన్వర్జేషన్ టు ఆజెంటిక్ సిస్టమ్స్ నుండి మిసెస్ రిమ్జిహిమ్, అసిస్టెంట్ ప్రొఫెసర్, డిపార్ట్మెంట్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ డేటా సైన్స్, ఎన్.ఐ.టి., వరంగల్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ డేటా సైన్స్ ఇన్ బిగ్ టెక్ కంపెనీస్ పైన విషయ సమాచారమును విద్యార్దులకు అందించారు. మేనేజ్మెంట్ స్టడీస్ డాక్టర్ పి. శ్రీదేవి, అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆఫ్ కామర్స్ జే.ఎన్.టీ.యూ. జీవి, విజయనగరం ఫైనాన్షియల్ మేనేజ్మెంట్ పైన సమాచారం అందించారు. ఈ కార్యక్రమములో ప్రిన్సిపాల్ డా. బి. మురళీకృష్ణ, డైరెక్టర్ డా. ఏ. చంద్రశేఖర్, అడ్మిన్ డైరెక్టర్ విశ్వ ప్రసాద్, కన్వీనర్ డా. ఆర్. శశిధర్, యు. రాము, శామ్యూల్ సుశాన్ వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, భోదన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు

## బాధితురాల్ని.. నిందితురాలుగా చేసేశారు..!

మంత్రి సంధ్యారాణి డైరెక్షన్ లోనే ఈ సంఘటన చోటు చేసుకుందని, పోలీసుల విచారణ జరిగిందని ఆరోపించారు. ఇది ముమ్మాటికీ అధికార దుర్వినియోగమేనని, అధికార పార్టీ కార్యకర్తల్లా ఏపీ ఖాకీలు పచ్చ చొక్కాలు వేసుకున్నారని ధ్వజమెత్తారు. పోలీస్ వ్యవస్థ సిగ్గుతో తలదించుకోవాలని పేర్కొన్నారు. మహిళల పాలిట మంత్రి సంధ్యారాణి శాపంగా మారారని, కూటమి పాలనలో మహిళా రక్షణ శూన్యం అని స్పష్టం చేశారు. సాక్ష్యాత్తు ఒక బాధితురాలి వద్దే మహిళా మంత్రి పీఏ డబ్బు తీసుకున్నారని ఆరోపించారు మంత్రి పీఏ బాధితురాలిని లైంగికంగా వేధించిన మాట వాస్తవం కాదా? అని ప్రశ్నించారు. మంత్రి సంధ్యారాణి వీటన్నిటికీ సమాధానం చెప్పాలని వరుదు కళ్యాణి డిమాండ్ చేశారు. మహిళల్ని వేధిస్తే అదే ఆఖరి రోజన్న సీఎం చంద్రబాబు.. మహిళలపై చేయి వేస్తే తాట తీస్తానన్న డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఇప్పుడేమయ్యారన్నారు. మీ కేబినెట్ లోనే సహచర మంత్రి పీఏ వేధిస్తే చర్యలేవీ? అని అడిగారు. మీ పాలనపై సిగ్గుపడాలని కళ్యాణి ధ్వజమెత్తారు. మంత్రి పీఏ దారుణాలన్నీ ఇప్పటికే బయట పడ్డాయని, సమాధానాలు చెప్పేందుకు ప్రజాప్రతినిధులు సిద్ధంగా ఉండాలన్నారు. మంత్రి సంధ్యారాణి పీఏ కేసులో ఒక బాధితురాల్ని నిందితురాల్ని చేసేసిన కేసులో ప్రతి ఒక్కరూ బాధ్యులేనన్నారు.

## బలమైన కలాన్ని సద్వినియోగపరచండి

ఎస్సీఆర్డబ్ల్యూఏ డైరీ2026 ఆవిష్కరణ కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ డా. శంఖబ్రత బాగ్చి

విశాఖపట్నం, డిసెంబర్ 26, (ప్రభాతవార్త)



కలం చాలా బలమైనది, అది ఉపయోగించే తీరే అతి ముఖ్యమైనదని విశాఖ నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి అన్నారు. పాత్రికేయులు తమ కలాన్ని కచ్చితంగా ఉపయోగించాలని, ఊహాగానాల వైపు వెళ్లరాదని సూచించారు. పౌర గ్రంథాలయంలో శుక్రవారం నిర్వహించిన స్మార్ట్ సిటీ రిపోర్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ డైరీ2026 ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, జర్నలిస్టులు మంచి కథనాల ద్వారా వైజాగ్ బ్రాండ్ విలువను నిలబెట్టాలన్నారు. స్మార్ట్ సిటీ రిపోర్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జర్నలిస్టుల సంక్షేమం కోసం చేస్తున్న సేవలు అద్భుతమని యమన్నారు. సమాజ సేవలో కూడా జర్నలిస్టులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. వైజాగ్ బ్రాండ్ పెంచాలని తప్పా ప్రజలను పక్కదోవ పట్టించేలా ఏమాత్రంలా ఉండకూడదన్నారు. ఈ కార్యక్రమానికి అతిథిగా హాజరైన ఎన్.యు.జె.ఐ స్కూల్ ఆఫ్ జర్నలిజం అండ్ కమ్యూనికేషన్ ఛైర్మన్ ఎన్. నాగేశ్వరరావు అసోసియేషన్ తరఫున సత్కరిస్తున్న విభిన్న రంగాల్లో జర్నలిస్టులు అందిస్తున్న సేవలను వివరించి అభినందించారు. కార్యక్రమంలో కుమారి అవని స్వాగత నృత్యం, సంప్రదాయ నృత్యాలు, దేవి ప్రసాద్ సర్వావతారం, పలిహార్ల అంశాలతో కూడిన పాటలు అలరించవచ్చారు. ఈటీవీ ఫేమ్, జీ తెలుగు ఫేమ్ మిమిక్రీ కళాకారుడు ఎంఎస్ఆర్ నాయుడు చేసిన మిమిక్రీ మెప్పించింది. కామెడీ జోక్స్ తో జర్నలిస్టులకు ఉల్లాసాన్ని పంచారు. చందమామ క్రియేషన్స్, అక్షర సారథి, జర్నలిస్ట్ బి ఎస్ చంద్ర శేఖర్ మాస్టర్ ఆఫ్ శర్మనీ గా వ్యవహరించిన కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ డా శంఖ బ్రత బాగ్చి, అతిథి నాగేశ్వర రావు, అసోసియేషన్ అధ్యక్షులు బి అశోక్ కుమార్ ఇతర కార్యవర్గ సభ్యులు 11 మంది సీనియర్ రిపోర్టర్లను సత్కరించారు. అందుకున్న వారిలో ఆంగ్ల పత్రిక నుండి ఒకరు, 70 ఏళ్ల పైబడిన ముగ్గురు సీనియర్ జర్నలిస్టులు, ఇద్దరు మహిళా పాత్రికేయులు, ఫ్రీ లాన్స్ జర్నలిస్టులు, డిస్ట్రిక్ట్ బ్యూరో చీఫ్ గా ఉన్న ఐదుగురు పాత్రికేయులున్నారు. జి జనార్ధనరావు (తెలుగు ఫీచర్ డాట్ కం బిజినెస్ ఎడిటర్), సుంకరి చలపతిరావు(ఆంధ్రజ్యోతి), బి సుబ్రహ్మణ్యం(కల్యాణి), ఆదారి కొండలరావు (సీనియర్ రిపోర్టర్), పి.ఎ.రావు (జీవీఎంసీ), పి.ఎస్ భాస్కర్ (విఎంఆర్డిఏ), పి. భాస్కర్ (స్పోర్ట్స్), టి బంటయ్య (కల్చరల్), పి. విజయ్ కుమార్ (క్రైమ్), వేమల నరసింహం (ఏ యూ పి ఆర్ఓ), నండూరి నరసింహం (గీతం పిఆర్ఓ), యువి భాస్కర్ (క్రైమ్) సత్కారం అందుకున్న వారిలో ఉన్నారు. చిన్న పత్రికల సంఘం నాయకులు మసభూమి సత్యనారాయణ ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరయ్యారు. బంగారు అశోక్ కుమార్ నేతృత్వంలో 2026 నూతన సంవత్సర డైరీ, స్వీట్స్, పండ్లు జర్నలిస్టులకు పంపిణీ చేసి విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో స్మార్ట్ సిటీ రిపోర్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎన్ అశోక్ రెడ్డి, ఉపాధ్యక్షులు ఎం వి ఎస్ అప్పారావు, పి రవికుమార్, బి శిరీష్, జి శ్రీనివాసరావు, ఎంపీపి రాజు, పి. హేమ సుందర్, కోశాధికారి కే సత్యనారాయణ (సత్య) తదితరులు పాల్గొన్నారు.

## రెండవ పట్టణ పోలీసు స్టేషన్ను సందర్శించిన పోలీసు కమీషనర్

(విశాఖ క్రైమ్, ప్రభాతవార్త)



రెండవ పట్టణ పోలీసు స్టేషన్ ను శుక్రవారం పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి ఇన్స్పెక్షన్ నిర్వహించారు. పోలీసు స్టేషన్ పరిసరాలను సందర్శించిన సీపీ అధికారులు, సిబ్బంది విధులను సమీక్షించి, సిబ్బందికి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. స్టేషన్ రికార్డులు అన్నీ సక్రమముగా ఉన్నదీ లేనిదీ పరిశీలించి, సంబంధిత అధికారులకు తగు ఆదేశాలను జారీ చేశారు.సదరు ఇన్స్పెక్షన్ నందు డి.సి.పి 1 మణికంఠ చెందొలుతో పాటుగా ఈస్ట్ ఏ.సి.పి.,స్టేషన్ అధికారులు మరియు సిబ్బంది హాజరయ్యారు..

## విశాఖలో భారీ రికవరీ మేళా

నవంబర్ నెలలో నమోదైన 70 కేసుల్లో 53 కేసులు ఛేదించిన క్రైమ్ పోలీసులు

65 మంది నేరస్తులు అరెస్ట్ రూ.కోటి లక్షా 97 వేలు చోరీ సొత్తును స్వాధీనం

చాట్‌బాట్ సీఈఆర్ ల ద్వారా 502 సెల్ ఫోన్లను రికవరీ

పలు ప్రాంతాల్లో 213 సీసీ కెమెరాల ఏర్పాటు

మీడియా సమావేశంలో పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి

విశాఖ క్రైమ్, ప్రభాతవార్త





విశాఖ నగరంలో గత జూన్ నెలలో నమోదైన డెకాయిటీ ,దోపిడీ ,ఇళ్ల చోరీలు ,స్నాచింగ్స్ ,వాహనాల దొంగతనాలను ఛేదించడానికి ప్రత్యేక బృందాలను రంగంలోకి దించి నేరస్తులను జల్లెడేసి పట్టుకున్నట్టు పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి తెలిపారు.. శుక్రవారం పోలీస్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన వివరాలను వెల్లడించారు. నవంబర్ నెలలో నగరంలో మొత్తం 70 ఆస్తి నేరాలు నమోదైనట్టు సీపీ తెలిపారు. సాంకేతిక పద్ధతులను ఉపయోగించి కేసులను అన్ని కోణాల్లో దర్యాప్తు చేశామన్నారు. ఈ మేరకు 65 మంది నేరస్తులను అరెస్టు చేసి వారి నుండి రూ.కోటి లక్షా 97 వేలు విలువైన చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. రికవరీ చేసిన వాటిలో 355. రాముల బంగారం,2164 గ్రాముల వెండి,రూ.2,26,320 లక్షల నగదు,5 బైకులు,509సెల్ ఫోన్లు,2 లాప్ టాప్స్,77 ఆవులు,2 కెమెరాలు మొదలైనవి ఉన్నాయి. కాగా పోలీసులు ఛేదించిన 53కేసుల్లో 4 రోబరీ, 2 పగటిపూట ఇళ్ల చోరీ,8 రాత్రి ఇళ్ల చోరీలు, 2 స్నాచింగ్‌లు, 5 మోటార్ సైకిల్ దొంగతనాలు,25 ఇతర దొంగతనాలుగా తెలిపారు. ప్రత్యేక బృందాల కృషి కారణంగా నేరస్తులను అరెస్ట్ చేయగలిగామని చెప్పారు. అలాగే నగరంలో దొంగతనాల నివారణకు అనేక చర్యలను చేపడుతున్నట్టు చెప్పారు. నివారణ చర్యల్లో భాగంగా నవంబర్ నెలలో నగరంలో వివిధ ప్రదేశాలలో 213 సిసి కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు. అలాగే క్రైమ్ పోలీసులు 253 అవగాహన సమావేశాలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించామన్నారు. నేరాలు జరిగే ప్రాంతాల్లో రాత్రి సమయంలో నగరంలోని వివిధ ప్రాంతాల్లో క్రైమ్ బృందాలతో ప్రత్యేక పెట్రోలింగ్ నిర్వహించామని తెలిపారు. అలాగే .చాట్‌బాట్ / సీఈఆర్ ల ద్వారా దొంగిలించబడిన, కోల్పోయిన మొబైల్స్ ను రికవరీ చేసినట్టు చెప్పారు. ఈ నెలలో రూ.75 లక్షలు విలువజేసే 502సెల్ ఫోన్లను రికవరీ చేశామన్నారు. ఇప్పటి వరకు రికవరీ రూ.12.89 కోట్లు విలువజేసే 8539 మొబైల్ ఫోన్లను రికవరీ చేసినట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో క్రైమ్స్ డీసీపీ లతామాధురి ,ఎసిపి అన్నపు నరసింహమూర్తి పాల్గొన్నారు.



## ఎం.వి.పి క్రైమ్ లా అండ్ ఆర్డర్ పోలీసు స్టేషన్‌లను సందర్శించిన కమీషనర్ డా.శంఖబ్రత బాగ్చి

విశాఖ క్రైమ్, ప్రభాతవార్త



నగరంలో లా అండ్ ఆర్డర్ అదుపులో ఉంచుతూ నగరం మొత్తం ప్రశాంతముగా ఉండేలా నగరంలోని అన్ని పోలీస్ స్టేషన్ల నందు సిపి బాగ్చి రెండవ విడత ఇన్ స్పెక్షన్ చేపడుతున్నారు. రెండవ విడత ఇన్స్పెక్షన్ లో భాగముగా సిపి శుక్రవారం రాత్రి ఎం.వి.పి క్రైమ్, లా అండ్ ఆర్డర్ పోలీసు స్టేషన్ల నందు ఇన్ స్పెక్షన్ నిర్వహించారు.పోలీసు స్టేషన్ పరిసరాలను సందర్శించిన సీపీ అధికారులు, సిబ్బంది విధులను సమీక్షించి, సిబ్బంది కి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు, స్టేషన్ రికార్డులు అన్నీ సక్రమముగా ఉన్నదీ లేనిదీ పరిశీలించి, సంబంధిత అధికారులకు తగు ఆదేశాలను జారీ చేశారు.సదరు ఇన్స్పెక్షన్ నందు క్రైమ్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వంగవీటి రంగాకు గంటా నివాళి

వేపగుంట, డిసెంబర్ 26: ప్రభాతవార్త

వంగవీటి మోహన రంగా 37 వ వర్ధంతిని పురస్కరించుకుని జీవీఎంసీ 92 వ వార్డు పద్మనాభనగర్ లోని రంగా విగ్రహానికి భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు శుక్రవారం పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద, బడుగు వర్గాల అభ్యున్నతి కోసం రంగా ఎంతగానో కృషి చేశారని పేర్కొన్నారు. పేదలకు ఉచితంగా దుప్పట్లు పంపిణీ చేశారు.

## మామిడిలోవ వద్ద కారుతో గంజాయి పట్టివేత: నిందితులు పరార్

ఆనందపురం, డిసెంబర్ 26, ప్రభాతవార్త:



ఆనందపురం మండలంలోని మామిడిలోవ వద్ద పోలీసులు జరిపిన దాడిలో కారుతో గంజాయి పట్టు పడగా నిందితులు పరాయ్యారు. వివరాలిలా ఉన్నాయి. కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు మండలంలోని మామిడిలోవ వద్ద కారులో గంజాయి తరలిస్తున్నట్టు స్థానిక ఎస్ ఐ పి. శివకు సమాచారం అందింది. ఈ మేరకు ఎస్ ఐ శివ తన సిబ్బందితో కలిసి మామిడిలోవ ప్రాంతానికి వెళ్లి విచారణ జరిపారు. అక్కడ ఓ కారు నిలిపి ఉండడాన్ని గమనించారు. అందులో నుంచి గంజాయి వాసన రావడంతో కారు డిక్కీని తెరిచి తనిఖీ చేయగా, అందులో ఒక్కొక్కటి సుమారు 25 కేజీల చొప్పున 4 గోనె సంచులలో ప్యాక్ చేయబడిన మొత్తం 100 కిలోల గంజాయి ఉన్నట్లు కనుగొన్నారు. అనంతరం నింపుతులు కోసం గాలించగా వారి ఆచూకీ లభ్యం కాలేదు. ఈ మేరకు కారుతో పాటు గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. సిఐ సి.హెచ్. వాసునాయుడు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## జీవీఎంసీ టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్‌కు 15 వినతులు


- జీవీఎంసీ చీఫ్ సిటీ ప్లానర్ ఎ.ప్రభాకారరావు

విశాఖపట్నం, డిసెంబరు 26, ప్రభాతవార్త

మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమంలో 15 వినతులు వచ్చాయని జీవీఎంసీ చీఫ్ సిటీ ప్లానర్ ఎ.ప్రభాకారరావు తెలిపారు. శుక్రవారం ఆయన జీవీఎంసీ ప్రధాన కార్యాలయం తన ఛాంబర్ లో సిపి లు, డీసీపీలు, ఏసీపీ లతో కలిసి ప్రత్యేకంగా టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా చీఫ్ సిటీ ప్లానరు మాట్లాడుతూ జీవీఎంసీ లో ప్రతి సోమవారం నిర్వహిస్తున్న పీ జీ ఆర్ ఎస్ కార్యక్రమం లో జివిఎంసి పట్టణ ప్రణాళికా విభాగానికి సంబంధించి ప్రజల నుండి అధికంగా ఫిర్యాదులు నమోదవుతున్నందున, జివిఎంసి పట్టణ ప్రణాళికా విభాగానికి సంబంధించి ప్రజల నుండి ఫిర్యాదులు/ వినతులను స్వీకరించే2దుకు గానూ ప్రత్యేకంగా ప్రతి శుక్రవారం టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. శుక్రవారం టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమానికి సంబంధించి 15 వినతులు స్వీకరించడం జరిగినదని, అందులో ముఖ్యంగా మధురవాడ జోన్ కు 03, ఈస్ట్ జోన్ కు 02, సౌత్ జోన్ కు 01, నార్త్ జోన్ కు 04, వెస్ట్ జోన్ కు 01, గాజువాక జోన్ కు 04 వినతులు వచ్చాయని తెలిపారు. స్వీకరించిన వినతులను /ఫిర్యాదులను నిర్ణీత సమయంలో టౌన్ ప్లానింగు అధికారులు వెంటనే స్పందించి పరిష్కరించాలని ఆదేశించడమైనదన్నారు.పట్టణ ప్రణాళికా విభాగమునకు సంబంధించి ఫిర్యాదులు, అర్జీలు మొదలైనవి ప్రతి శుక్రవారం టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరం కార్యక్రమంలో ప్రజలు నమోదు చేసుకోవచ్చునని తెలిపారు.

## పిల్లలలో దేశభక్తి, ఆత్మవిశ్వాసం పెంపొందించడమే లక్ష్యంగా వీర్ బాల్ దివస్

విశాఖపట్నం, డిసెంబర్ 26, ప్రభాతవార్త:





భారత ప్రభుత్వ మహిళా, శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు నిర్వహించిన వీర్ బాల్ దివస్-2025 జాతీయ స్థాయి కార్యక్రమంలో జిల్లా అధికారులు, మహిళా సంఘాల ప్రతినిధులు భాగస్వామ్యమయ్యారు. వారంతా కార్యక్రమాన్ని విశాఖపట్నం కలెక్టరేట్‌లోని ఎన్ఐసీ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో ప్రత్యక్ష వెబ్ ప్రసారం ద్వారా శుక్రవారం వీక్షించారు.ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, కర్నూలు జిల్లాకు చెందిన బాలిక శివాని పారా అథ్లెటిక్స్ విభాగంలో విశేష ప్రతిభ కనబర్చి, భారత రాష్ట్రపతి చేతుల మీదుగా పతకం అందుకోవడం పట్ల అధికారులు హర్షం వ్యక్తం చేసి ఆమెను అభినందించారు. పిల్లలలో దేశభక్తి, ఆత్మవిశ్వాసం, సృజనాత్మకతను పెంపొందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహించినట్లు ఐసీడీఎస్ పీడీ తెలిపారు. ఆమె విజయం రాష్ట్రానికి గర్వకారణమని పేర్కొన్నారు.కార్యక్రమంలో స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె.వి. రామలక్ష్మి, విభిన్న ప్రతిభావంతుల శాఖ ఏడీ కె. కవిత తదితరులు పాల్గొన్నారు.



## మాజీ ఎంపీ అప్పలనాయుడు శత జయంతి ఉత్సవాలు

- గౌరీల పిక్నిక్ పోస్టర్ను ఆవిష్కరించిన బుద్ధ శివాజీ

విశాఖపట్నం, డిసెంబర్ 26, (ప్రభాతవార్త):



కేంద్ర గౌరీ (గవర) సేవా సంఘం, కేంద్ర సంఘం ఆధ్వర్యంలో మాజీ మంత్రి, మాజీ ఎంపీ దివంగత ఎస్ ఆర్ ఏ ఎస్ అప్పలనాయుడు శత జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని ఈ నెల 28వ తేదీన వనభోజనం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించనున్నామని కేంద్ర గౌరీ సేవా సంఘం అధ్యక్షులు బుద్ధ శివాజీ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఉదయం రైల్వే న్యూ కాలనీ సమీపంలోని గౌరీ సేవా సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ప్రతినిధులతో కలిసి కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బుద్ధ శివాజీ మాట్లాడుతూ సింహాచలం సొంతం రోడ్ లో గల కాలభైరవ ఆలయం వద్ద ఉన్న ప్రత్యూష గార్డెన్స్ జాతీయుల ఆత్మీయ కలయిక వనభోజన కార్యక్రమం జరగనున్నట్లు చెప్పారు. నేటి రాజకీయ నాయకులకు మార్గదర్శకులుగా నిలిచిన అప్పలనాయుడు కి నివాళులు అర్పిస్తూ కార్యక్రమాన్ని కొనసాగిస్తామన్నారు. 65 గౌరీ సేవా సంఘాల ప్రతినిధులతో పాటు గవరలందరూ పాల్గొనున్నారన్నారు. మహిళలు సాము గరిడీ, కోలాటం, భరతనాట్యం చేయనున్నారని, అదే విధంగా మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్నామని తెలిపారు. అప్పలనాయుడు స్మారకార్థం ఈ నెల 28న వనభోజనం కార్యక్రమం చేస్తున్నామన్నారు. ప్రధాన కార్యదర్శి ఆదారి లచ్చ అప్పారావు మాట్లాడుతూ 9 గంటలకు ప్రారంభమవుతుందని కార్యక్రమానికి గవర జాతీయ ప్రముఖులు, గ్రామ అధ్యక్ష కార్యదర్శులు, కమ్యూనిటీ సోదరులందరూ పాల్గొని వన భోజనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో శాశ్వత వారసత్వ ఉపాధ్యక్షులు మొల్లేటి వీర కుమారస్వామి, కోశాధికారి కొణతాల వరాహ కోటి శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు వేగి సత్యనారాయణ, బొడ్డేడ అప్పారావు, పెంటకోట సంజీవరావు నాయుడు, సహాయ కార్యదర్శులు సదరం పురుషోత్తమరావు, ఆడారి పారుపల్లి రవి, మళ్ళ రవికుమార్, లీగల్ అడ్వైజర్ రాపేటి ఉమా సావిత్రి, మహిళా విభాగం అధ్యక్షురాలు సూరిశెట్టి లక్ష్మి, ప్రధాన కార్యదర్శి బొడ్డేటి జగ్గయ్యమ్మ, కార్యనిర్వాహణ కార్యదర్శులు మల్ల రమణ, పోలమర శెట్టి గణేష్, భీమిశెట్టి తిరుపతిరావు, బొడ్డేటి దుర్గాప్రసాద్, పెంటకోట ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆనందపురం మార్కెట్ యార్డ్‌లో తుప్పలు తొలగింపు

ఆనందపురం, డిసెంబర్26, ప్రభాతవార్త:



ఆనందపురం మార్కెట్ యాడ్ లో పేరుకుపోయి ఉన్న తుప్పలు డొంకలను తొలగించారు. సుమారు 15 ఏళ్ళు క్రితం నిర్మించిన మార్కెట్ యార్డుని వినియోగంలోకి తేక పోవడంతో నిరుపయోగంగా పడివుంది. నిర్మాణాలు శిధిలావస్థకు చేరుకున్నాయి. వాటిని వినియోగంలోకి తేవాలని మార్కెట్ కమిట్టే పాలకవర్గం నిర్ణయించింది. ఈ మేరకు శుక్రవారం భీమిలి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కురిమిన రామస్వామినాయుడు యార్డుని సందర్శించారు. యంత్రాలతో తుప్పలు తొలగించి శుభ్రపరిచారు. ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు త్వరలో యార్డుని పరిశీలించనున్నారని చెర్మన్ రామస్వామినాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ సెక్రెటరీ లక్ష్మి చైతన్య, డైరెక్టర్ కుప్ప రామలక్ష్మి పాల్గొన్నారు.

## పేదల ఆశాజ్యోతి... అందరివాడు వంగవీటి రంగా

గాజువాక,డిసెంబర్ 26,ప్రభాతవార్త



పేద వర్గాలకు ఆశాజ్యోతిగా నిలిచిన మహోన్నత వ్యక్తి వంగవీటి మోహన్ రంగా అని పలువురు వక్తలు కొనియాడారు. పాత కర్నవానిపాలెం శ్రీకృష్ణ దేవరాయ కన్వెన్షన్ లో శుక్రవారం రంగా 37 వర్ధంతి కార్యక్రమాన్ని రాయల్ యూత్ ఫోర్స్ నిర్వహించింది. ఈ సందర్భంగా విశ్రాంత సైనికుడు రౌతు గోవింద్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో బీజేపీ ఏపీ మీడియా పేనలిస్టు కరణంరెడ్డి నరసింగరావు మాట్లాడుతూ వంగవీటి మోహన రంగ ఆశయ సాధనకు అంతా కృషి చేయాలని కోరారు.కాపు సామాజిక వర్గంలో ఉంటూ ఉన్నత చదువులు చదివేందుకు అవకాశం లేని వారికి అంతా అండగా నిలవాలని అటువంటి వారికి కెఎన్ఆర్ ఫౌండేషన్ సహకారాన్ని అందిస్తుంది అన్నారు.ఐఏఎస్,ఐపీఎస్ తదితర ఉన్నత చదువులు చదివి సామాజిక వర్గానికి మంచి పేరు తెచ్చి సమాజ అభివృద్ధికి బాట వేయాలని సూచించారు.రంగా లాంటి గొప్ప మనసున్న వ్యక్తిని స్మరించుకుంటూ ఆయన పేరిట సేవా కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రీకృష్ణదేవరాయ సంక్షేమ సేవా సంఘం అడ్హక్ కమిటీ చైర్మన్ గుడివాడ అమ్మన్న,కార్పొరేటర్ రాజాన రామారావు,గంధం వెంకటరావు,సిరసపల్లి నూకరాజు,నీరుకొండ రామచంద్రరావు,గుడివాడ అప్పల రామ్మూర్తి,కర్రి నాగేశ్వరరావు,ఇందల ఈశ్వరరావు,మురళీదేవి , గూటూరు శంకరరావు, సోమశేఖర్,కర్రి వెంకటరమణ,ఇందల ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.ఆనంతరం పలువురు నాయకులను సాలువాతో సన్మానించి జ్ఞాపికను అందజేసారు.

## కళ్ల సంరక్షణపై అవగాహన అవసరం: డా. రాజు

గాజువాక,డిసెంబర్ 26,ప్రభాతవార్త :





అన్ని ఇంద్రియాల్లో కళ్లే అత్యంత ముఖ్యమైనవని, వాటి సంరక్షణలో నిర్లక్ష్యం తగదని మెడికోవర్ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ ఎం.ఎస్.ఎల్. రాజు అన్నారు. జీవీఎంసీ 61వ వార్డులోని పల్లి వీధిలో సెయింట్ ఆన్స్ డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) యూనిట్-1 ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజు మాట్లాడుతూ కళ్లకు సంబంధించిన సమస్యలను ఆలస్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. ముందస్తు పరీక్షలతో అనేక సమస్యలను నివారించవచ్చని తెలిపారు. శిబిరంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న 61వ వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మజ్జి సోమేష్ మాట్లాడుతూ ప్రజారోగ్యంపై దృష్టి సారించిన జాతీయ సేవా పథక కార్యకర్తల సేవలు అభినందనీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు మహిళా అధ్యక్షురాలు సర్వసిద్ధి శ్రీలక్ష్మి, స్థానిక నాయకురాలు నిర్మల, డాక్టర్ భాగ్యరాజు, మెడికోవర్ హాస్పిటల్ మార్కెటింగ్ మేనేజర్ అభిరామ్, ఎన్ఎస్ఎస్ జిల్లా నోడల్ అధికారి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. శిబిరంలో సుమారు 100 మందికి ఉచిత కంటి పరీక్షలు నిర్వహించగా, 30 మందిని ఉచిత ఆపరేషన్లకు ఎంపిక చేశారు. జాతీయ సేవా పథకం సేవలను స్థానికులు ప్రశంసించారు.

## రహదారి ఉల్లంఘనలకు "సిసి కెమెరాల"తో అపరాద రుసుము

మాధవధార :డిసెంబర్ 26, ప్రభాతవార్త



విశాఖలోని పలు జంక్షన్‌లలో సీసీ కెమెరాలు అమర్చామని ఉపరవాణా కమిషనర్ ఆర్.సీ.హెచ్ శ్రీనివాస్ శుక్రవారం తెలిపారు. రహదారి ఉల్లంఘనలకు పాల్పడేవారిని,స్టాప్ లైన్ దాటే వారిని,సిగ్నల్ క్రాస్ చేసే వారిని ఈ కెమెరాల ద్వారా గుర్తించి రికార్డు చేయడం జరుగుతుందని,ఈ విధంగా నమోదు అయిన ఉల్లంఘనలను రవాణా శాఖ వెబ్‌సైట్‌కు లింక్ చేసి చలానాలు జారీ చేయనున్నట్లు ఉపరవాణా కమిషనర్ ఆర్.సీ.హెచ్ శ్రీనివాస్ తెలిపారు.కొందరు తమ వాహనాల ఆయా ప్రాంతాల్లో తిరగలేదని ఫిర్యాదు చేస్తున్నారని,ఈ కేసులు రవాణా శాఖ అధికారులు నేరుగా వేసినవి కాదని,ఉల్లంఘన ఎక్కడ జరిగిందో చలానాలో జంక్షన్,సమయం సహా పూర్తి వివరాలు ఉంటుందని ఉపరవాణా కమిషనర్ తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని కోరారు.

## శ్రామిక ఉత్సవ్ ఆటో ప్రచార ప్రారంభం

గాజువాక,డిసెంబర్ 26,ప్రభాతవార్త





సిఐటియు 18వ అఖిల భారత మహాసభల సందర్భంగా సిఐటియు మల్కాపురం జోన్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం శ్రీహరిపురం వాకింగ్ పార్కు వద్ద శ్రామిక ఉత్సవ్ ఆటో ప్రచారాన్ని ప్రారంభించారు. సిఐటియు మల్కాపురం జోన్ ప్రధాన కార్యదర్శి ఆర్. లక్ష్మణమూర్తి ప్రచారాన్ని ప్రారంభించారు. ఈనెల 27 నుంచి 2026 జనవరి 2 వరకు ఆంధ్ర విశ్వవిద్యాలయం కన్వెన్షన్ హాల్ వెనుక ఉన్న ఎగ్జిబిషన్ గ్రౌండ్లో ఏడు రోజుల పాటు శ్రామిక ఉత్సవ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉత్సవాల్లో సాంస్కృతిక కార్యక్రమాలు, సైన్స్ ఎగ్జిబిషన్, బుక్ ఎగ్జిబిషన్ తదితర కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

vsp - 11_vsp - 11.qxd 12/27/2025 12:45 AM Page 1






## 74 కేజీల గంజాయి పట్టివేత - లేడీడాన్‌తో సహా ఎనిమిదిమంది స్మగర్లు అరెస్టు

**నర్సీపట్నం,డిసెంబర్ 26,ప్రభాతవార్త**

అల్లూరి ఏజెన్సీ నుంచి నర్సీపట్నంను అడ్డాగా చేసుకొని ఇతర ప్రాంతానికి అక్రమంగా గంజాయిని తరలిస్తున్న ఎనిమిది మంది ముఠాను నర్సీపట్నం రూరల్ పోలీసులు అరెస్టు చేశారు. ఇందుకు సంబంధించి నర్సీపట్నం డీఎస్పీ శ్రీనివాసరావు అందించిన వివరాల మేరకు నర్సీపట్నం రూరల్ సీఐ దేవతమ్మ, నాతవరం ఎస్సై వై. తారకేశ్వరరావు నాతవరం మండలం శృంగవరం వద్ద వాహన తనిఖీల్లో ఈ ధారీ గంజాయి పట్టుబడిందన్నారు. పోలీసులకు పట్టుబడిన వీరంతా గంజాయి కేసుల్లో నిందితులేనని చెప్పారు. వీరిలో ఒక లేడీ డాన్ కూడా ఉందని, గాదే రేణుక అనే లేడీ డాన్ బెంగుళూరులో సాఫ్ట్ వేర్ ఉద్యోగి, ఈమెది విజయనగరం జిల్లా సంతకవిటి మండలం మోదుగులపేట గ్రామమన్నారు. సాలూరు రూరల్, పాయకరావుపేట, నర్సీపట్నం టౌన్, బెంగళూరులో కేసులు ఉన్నాయన్నారు.ఈమను లేడీ డాన్గా పోలీసులు పేర్కొన్నారు. అల్లూరి జిల్లా బలిమెల ప్రాంతం నుంచి తక్కువ ధరకు గంజాయిని కొనుగోలు చేసి వాటిని చిన్న చిన్న ప్యాకెట్లుగా నేసి ఒక కేజీ 25వేల రూపాయల చొప్పున తమిళనాడుకు సరఫరా చేస్తున్నారన్నారు. కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల్లో కూడా ఈమె నివాసం ఉంటుందన్నారు. గత ఏడాది కాలంగా నర్సీపట్నం షెల్టర్ జోన్గా వాడుకుంటూ శారదానగర్ లో ఒక ఇంట్లో అద్దెకు ఉంటుందని, ఈమె అరెస్టు ద్వారా గంజాయి గమ్యస్థానం వెల్లడైందని చెప్పారు. మరో నిందితుడు సూర్యకాళిదాసుపై కూడా పాత కేసులు ఉన్నాయన్నారు. తమిళనాడులోని తంజాపూరు జిల్లా పట్టుకట్టాయి గ్రామానికి చెందిన ఇతనిపై చెన్నై పోలీస్ స్టేషన్లో గంజాయి కేసు నమోదైందన్నారు.రావికమతం మండలం కొత్తకోట గ్రామానికి చెందిన అద్దూరి ప్రసాద్ పై కూడా నక్కపల్లి పోలీస్టేషన్లో రెండు కేసులు ఉన్నాయన్నారు. మదన్ కుమార్ విశాఖ టూ టౌన్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదైందన్నారు. ఒకదండం లలితకుమారి అల్లూరి జిల్లా లోతుగెడ్డ జంక్షన్ చేరపల్లి గ్రామం. యలమంచిలి పోలీస్ స్టేషన్లో పాత కేసు ఉంది. అల్లూరి జిల్లా పెదవలస గ్రామానికి చెందిన పి.మణికుమారి కూడా పాత నేరస్తురాలు. ముగ్గురు మహిళలతో సహా ఎనిమిది మంది గంజాయి స్మగర్లను పోలీసులు అరెస్టు చేశామన్నారు. వీరి నుంచి 18 లక్షల 50వేల విలువైన 74 కేజీల గంజాయి, ఒక కారు, ఒక ద్విచక్ర వాహనం, ఎనిమిది సెల్ ఫోన్లు స్వాదీనం చేసుకున్నారు.



## టిడిపి జిల్లా కార్యదర్శిగా వెంకటలక్ష్మీ నియామకం

**కసింకోట, డిసెంబర్ 26, ప్రభాతవార్త**



అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శిగా కసింకోట మండలం బయ్యవరం గ్రామానికి చెందిన సీరం వెంకట్ లక్ష్మి నియమితులయ్యారు. ఈ మేరకు తెలుగుదేశం ఆది స్థానం నుంచి జిల్లా కమిటీ విడుదల చేశారు.ఈ కమిటీలు వెంకటలక్ష్మికి స్థానం దక్కింది. ఈమె ప్రస్తుతం మండల తెలుగుదేశం పార్టీ మహిళ విభాగం అధ్యక్షురాలుగా పనిచేస్తున్నారు. అలాగే కసింకోట మాజీ ఎంపీపీ పెంటకోట సుబ్బలక్ష్మి జిల్లా కమిటీలో అధికార ప్రతినిధిగా నియమించారు. ఈమె భర్త రాము తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీలో క్రియాశీల రాజకీయాలలో ఉన్నారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పళ్ళ శ్రీనివాసరావు, జిల్లా పార్టీ అధ్యక్షుడు బత్తుల తాతయ్య బాబు, మాజీ ఎమ్మెల్యే, నియోజవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఎలా గోవింద సత్యనారాయణ లకు కృతజ్ఞతలు తెలిపారు. వీరికి పార్టీ కార్యకర్తలు నాయకులు అభినందనలు తెలిపారు.

## చోడవరంలో సిపిఐ వందేళ్ళ పండు

**చోడవరం, డిసెంబరు 26, ప్రభాతవార్త**



భారత కమ్యూనిస్టు పార్టీ 100 ఏళ్ల పండగను శుక్రవారం చోడవరంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద భారత కమ్యూనిస్టు పార్టీ అనకాపల్లి జిల్లా సహాయ కార్యదర్శి రెడ్డిపల్లి అప్పలరాజు ఆధ్వర్యంలో పార్టీ పతాకావిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో కమ్యూనిస్టు పార్టీ ఏర్పాటై నేటికీ వంద ఏళ్ళు పూర్తి చేసుకుని 101 ఏడాదిలో అడుగు పెట్టిందన్నారు.ఈ సందర్భంగా బడుగు బలహీన వర్గాలు కార్మికులు షెడ్యూల్ కులాలు షెడ్యూల్ ట్రైబల్ ఆదివాసులు మహిళలు పట్ల జరుగుతున్న దౌర్జన్యాన్ని ఎదుర్కొనే శక్తి ఒక సిపిఐ పార్టీకి మాత్రమే ఉన్నదన్నారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి సోమదల దేవి,కాకి దేవి, మోదకొండమ్మ, కామిరెడ్డి శేఖర్, పెదపాడు సూరిబాబు. కొట్టన సతీష్ ,కర్రి వీరమల్ల మధు, కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొరుప్రోలులో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు

**ఎస్.రాయవరం, ప్రభాతవార్త**



ప్రజా ఆరోగ్య పరిరక్షణలో భాగంగా కొరుప్రోలు గ్రామంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు ప్రముఖ వైద్యులు డాక్టర్ పి. అనిల్ వర్మ తెలిపారు. శుక్రవారం ఉదయం, కొరుప్రోలు శ్రీ నూకాంబిక అమ్మవారి ఆలయ ఆవరణలో, పెదగుమ్ము లూరు ప్రాంతానికి చెందిన శ్రీ వెంకటేశ్వర పోలిక్లినిక్ వారు వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో ప్రజలకు పోషకాహార లోపం, శీతాకాలంలో వచ్చే దగ్గు, జలుబు మరియు ఇతర సాధారణ రోగాలకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులు అందించబడతాయని డాక్టర్ అనిల్ వర్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కోరా రామారావు, గ్రామయువకులు పాల్గొన్నారు.

## ఇంటి పన్నుల వసూలు ప్రక్రియను పరిశీలించిన డిప్యూటీ ఎంపిడిఓ

**ఎస్.రాయవరం, ప్రభాతవార్త**



ఒడలంలోని దార్లపూడి, చిన్నగుమ్ములూరు, తిమ్మాపురం, గెడ్డపాలెం గ్రామ పంచాయతీల్లో జరుగుతున్న ఇంటి పన్నుల వసూలు ప్రక్రియను డిప్యూటీ ఎంపిడిఓ బంగారు సత్యనారాయణ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి గ్రామ పంచాయతీలో ఇంటి పన్నులు తప్పనిసరిగా ఆన్లైన్ విధానంలోనే వసూలు చేయాలని సూచించారు. ఈ నెల చివరి తేదీ నాటికి నిర్దేశించిన వసూలు లక్ష్యాలను పూర్తిచేయాలని, అందుకు అనుగుణంగా ప్రతి పంచాయతీ కార్యదర్శి ముందస్తు ప్రణాళిక రూపొందించుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వ ఆదేశాలను కచ్చితంగా అమలు చేస్తూ పన్నుల వసూలులో నిర్లక్ష్యం చూపకుండా బాధ్యతతో పనిచేయాలని ఆయన స్పష్టం చేశారు.

## సకురు క్యాలెండర్లను ఆవిష్కరించిన ఎమ్మెల్యే

**చోడవరం, డిసెంబర్ 26, ప్రభాతవార్త**



నూతన సంవత్సర పురస్కరించుకొని 2026 క్యాలెండర్లను చోడవరం శాసనసభ్యులు కె.ఎస్.ఎన్.ఎస్. రాజు చోడవరం తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పార్టీ యువ నాయకుడు సకురు కోటేశ్వరరావు ఆధ్వర్యంలో ముద్రించిన 5,500 నూతన సంవత్సర క్యాలెండర్ ప్రతులను ఎమ్మెల్యే విడుదల చేశారు. ఈ క్యాలెండర్లు చోడవరం గ్రామపంచాయతీ పరిధిలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలకు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీ కోసం అంకితభావంతో సేవలందిస్తున్న కార్యకర్తల కృషి అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి యువసేన సభ్యులు కోటేశ్వరరావు, పిఎసిఎస్ అధ్యక్షులు గూనూరు మూలినాయుడు, పసనారెడ్డి, దందుపాటి చిరంజీవి, కెంపర్తి శ్రీను, పోతల పాటి కోటేశ్వరరావు, మాజీ ఎంపీటీసీ కోటేశ్వరరావు మాస్టర్, తెలుపల్లి నాగేశ్వరరావు, బాలిక ఉన్నత పాఠశాల చైర్మన్ సత్య సత్తిబాబు, కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## సిపిఐ 101వ ఆవిర్భవదినోత్సవం

**గొలుగొండ డిసెంబర్ 26,ప్రభాతవార్త**



సిపిఐ పార్టీ 100 వసంతాలు పూర్తి చేసుకొని 101 వసంతం లోకి అడుగు పెట్టిన సందర్భంగా మండలం వ్యాప్తంగా అన్ని శాఖల్లో జెండా ఎగురవేసే కార్యక్రమం కొనసాగుతుంది. మండల కేంద్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 101వ సంవత్సరంలోకి అడుగులు వేస్తూ జెండా ఆవిష్కరణ చేశారు. పెత్తందారులకు వ్యతిరేకంగా అసువులు బాసిన కమ్యూనిస్టుల ప్రాణ త్యాగాలు నేలకొరిగిన పట్టువదలని ఎర్ర జెండా ఉత్తరప్రదేశ్ కాన్పూర్ లో1925 డిసెంబర్ 26వ తేదీన ఆవిర్భవించిన సందర్భంగా సిపిఐ సీనియర్ నాయకులు మేకా సత్యనారాయణ జెండా ఆవిష్కరించారు. సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు బాలేపల్లి వెంకటరమణ మాట్లాడుతూ నాడు స్వాతంత్య్ర సమరంలో నేడు లౌకిక ప్రజాస్వామ్య పరిరక్షణలో సమ సమాజ స్థాపన లక్ష్యంగా అలుపెరుగని పోరాటాలకు వందేళ్ళు అన్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జి.గురుబాబు, డి.సి.హెచ్ క్రాంతి,సిపిఐ మండల కార్యదర్శి జి.రాధాకృష్ణ, నల్లబెల్లి శ్రీరామమూర్తి, కార్యవర్గ సభ్యులు భాస్కరరావు, అప్పలనాయుడు, బాబులు,రాము, దొర,సత్తిబాబు పాల్గొన్నారు.

## తాతయ్య బాబును సత్కరించిన తెదేపా నాయకులు

**రాంబిల్లి డిసెంబర్ 26 ప్రభాతవార్త**



అనకాపల్లి లోక్ సభ నియోజకవర్గం తెదేపా అధ్యక్షుడు బత్తుల తాతయ్య బాబును శుక్రవారం రాంబిల్లి తెదేపా నాయకులు సత్కరించారు .అనకాపల్లి పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా ఆయన్ని కలిసి మండలంలో పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు, మండలాల వారిగా సమావేశాలు నిర్వహించి కార్యకర్తలు నాయకులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించేందుకు ఆయన హామీ ఇచ్చారని పిఎసిఎస్ అధ్యక్షుడు ఎరిపల్లి విల్లిబాబు, తెదేపా సీనియర్ నేత భూపతి రాజు రవిరాజు చెప్పారు, ఈ కార్యక్రమంలో తెదేపా మండల కమిటీ ప్రధాన కార్యదర్శి కొరెడ్ల ఈశ్వరరావు మాజీ సర్పంచ్ సేనాపతి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## ఎంఎస్‌ఎంఈ కేంద్రం విద్యార్థుల ఆందోళన

**రాంబిల్లి డిసెంబర్ 26 ప్రభాతవార్త**



నాన్‌సెజ్‌లో కేంద్ర ప్రభుత్వం నిర్వహణలో ఉన్న ఎంఎస్ ఎంఈ కేంద్రం విద్యార్థులు శుక్రవారం గేటు ముందు బైఠాయించి ఆందోళన చేపట్టారు, ప్రిన్సిపాల్‌తో పాటుగా మరికొందరు తమను వేధింపులకు గురిచేస్తున్నారని వాపోయారు, పలుమార్లు డిజిఎం ప్రసాద్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లిన ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు, తమను వేధింపులకు గురి చేస్తున్న వారిపై ప్రభుత్వం విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్‌చేశారు, క్రమశిక్షణతో మెలగాలని చెప్పినందుకు విద్యార్థులు ఆందోళనకు దిగారని ఎంఎస్ ఎంఈ ప్రతినిధులు చెప్పారు, ఏ విద్యార్థిని తాము ఇబ్బంది పెట్టలేదని అన్నారు.

## భగవద్గీత పోటీల్లో రాష్ట్రస్థాయి విజేతలకు ఘనసన్మానం

**ఎలమంచిలి, డిసెంబర్ 26, ప్రభాతవార్త**



పట్టణంలోని కొత్తపేట శ్రీసీతారామస్వామి ఆలయ ప్రాంగణంలో ఎస్ పెద వెంకట సోమయాజులు గత 17 సంవత్సరాలుగా నిర్విరామంగా భగవద్గీతను బోధిస్తూ ,వేమన,సుమతి పద్యాలు విద్యార్థులకు బోధిస్తున్నారు. ప్రతి ఆదివారం ఉదయం 10 గంటల నుండి 11:30 వరకు ప్రతి వారం క్రమం తప్పకుండా ఆలయ సమీపంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని శిష్టా వెంకట సోమయాజులు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఇటీవల విజయవాడలో జరిగిన 12వ అధ్యాయం రాష్ట్ర స్థాయి పోటీలో విభాగం జూనియర్స్ లో పెదిరెడ్ల హన్సిక,వయసు నాలుగు సంవత్సరాలు మొదటి స్థానాన్ని సంపాదించుకుంది. కళాశాల నాలుగో విభాగంలో పల్ల హేమ అక్షయ తృతీయ స్థానాన్ని సంపాదించుకుంది. పట్టణానికి మంచి పేరు తెచ్చినందుకు విశ్వహిందూ పరిషత్ ప్రఖండ అధ్యక్షులు కట్ట వెంకట సత్యనారాయణ కార్యదర్శి ఎం. రాము అభినందించారు. ఈ సందర్భంగా వీరికి ఘన సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ కండ అధ్యక్షులు పడాల శ్రీరాములు ,ప్రఖండ ఉపాధ్యక్షులు ఎం. కొండబాబు, పిల్లా త్రినాథ్, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## గంజాయి,డ్రగ్స్ వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన

**నర్సీపట్నం,డిసెంబర్ 26,ప్రభాతవార్త**



నర్సీపట్నం టౌన్ సీఐ షేక్ గఫూర్ ఆధ్వర్యంలో అవేర్నెస్ ఆన్ వీల్స్ వాహనం ద్వారా నర్సీపట్నం లోని భూషణ్ ప్రైవేటు ఐటీఐ, శ్రీమేధస్వి పాఠశాలలో శుక్రారం మత్తుపదార్థాల నియంత్రణ, నేర నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో అవగాహన వాహనం ద్వారా గంజాయి మరియు డ్రగ్ దుర్వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలు, యువత భవిష్యత్తుపై వాటి ప్రభావం, చట్టపరమైన చర్యలు తదితర అంశాలపై వీడియోలను ప్రదర్శించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. గంజాయి, మత్తుపదార్థాల నివారణ, మహిళలపై జరిగే నేరాలు, సైబర్ తి నేరాలు, చిన్నారుల భద్రతకు సంబంధించిన అంశాలపై అవగాహన కల్పించారు. పిల్లలకు సులభంగా అర్థమయ్యే విధంగా వీడియోలు, వివరణల ద్వారా జాగ్రత్తలు తెలియజేశారు. ప్రజలు, విద్యాసంస్థల యాజమాన్యాలు పోలీసు శాఖకు సహకరించి సమాజాన్ని మత్తుపదార్థాల రహితంగా నేరరహితంగా మార్చడంలో భాగస్వాములు కావాలని సీఐ కోరారు.

## ఘనంగా తిరువీధి సేవ

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మండలంలోని ఉపమాక గ్రామంలో గరుడాద్రి పర్వతముపై స్వయం వ్యక్తంగా వేం చేసి యున్న శ్రీ కల్కి వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా శుక్రవారం పదకొండవరోజు శుక్రవారం స్వామి వారి ఉత్సవమూర్తులను గజవాహనంపైన గోదాదేవి అమ్మవారిని పల్లకీలోనూ అధిష్టింపజేసి స్వామివారిమాడవీధులలో తిరువీధిసేవ నిర్వహించారు.

## "వీర్ బాల్ దివాస్"కార్యక్రమం

**రాంబిల్లి డిసెంబర్ 26 ప్రభాతవార్త**



రాంబిల్లి మండలంలో గల మండల తహసిల్దార్ వారి కార్యాలయం వద్ద"వీర్ బాల్ దివాస్" కార్యక్రమాన్ని నిర్వహించారు, జిల్లా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు మండల స్థాయిలో వీర్ బాల్ దివాస్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమంలో ముందుగా మండల రెవెన్యూ అధికారి శ్రీనివాసరావు మాట్లాడుతూ 1705 లో శ్రీ గురు గోవింద్ సింగ్ జీ గారి కుమారులు జోరవర్ సింగ్ (9) ఫతే సింగ్ (6)లు ధర్మాన్ని కాపాడేందుకు చేసిన అమరమైన త్యాగాన్ని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి వి. సూర్యనారాయణ మాట్లాడుతూ పిల్లలు విద్య క్రీడలు మొదలగు అన్ని రంగాల్లో ముందుకు వెళ్లేందుకు ప్రయత్నించాలన్నారు, ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ పద్మావతి, క్షేత్రస్థాయి సామాజిక జిల్లా బాలల సంరక్షణ విభాగం కే. ఎల్. వి రమ్య, అంగన్వాడి కార్యకర్తలు, బాలబాలికలు పాల్గొనడం జరిగింది.

## ఘనంగా వంగవీటికి నివాళులు.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**



దివంగత నేత వంగవీటి మోహన్ రంగ వర్ధంతి కార్యక్రమం సందర్భంగా మోహన్ రంగా చిత్రపటానికి రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి, మాజీ రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ, పాయకరావుపేట నియోజకవర్గం టిడిపి కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో రామకృష్ణ, వెంకటేశులు మాట్లాడుతూ భారత దేశంలో కాపు ఉద్యమ నేతగా ఎదిగిన వ్యక్తి దివంగత మోహన్ రంగా అని, అదే కాకుండా పేదల పక్షాన నిలిచిన వ్యక్తి మోహన్ రంగా అని, ఈనాడు విజయవాడలో ఆయన చేసిన సేవలు పేద బడుగు బలహీన వర్గాలు మరచిపోలేదని వారి గుండెల్లో గూడు కట్టుకున్నారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కాపు నాయకులు రెడ్డి వరహాలు, కర్రి వెంకట సత్యనారాయణ( కేవీ), టిడిపి పట్టణ శాఖ అధ్యక్షులు అద్దూరి లోవరాజు ,స్కూల్ చైర్మన్లు పెద్దిరెడ్డి రమేష్ ,శ్రీను, వార్డు సభ్యులు కొలనాటి నానాజీ, మండల నాయకులు ముద్దా త్రినాధరావు, దేవరపు వెంకట సత్తయ్య, తల్లా భార్గవ్, ముద్ద శ్రీనివాసరావు, అల్లాడ కొండబాబు, బీసీ నాయకులు గొర్ల గోవిందు, పిక్కి తాతయ్యలు తదితరులు ఉన్నారు.

## గ్రామాల్లో ప్రచార ర్యాలీ

**నక్కపల్లి, ప్రభాతవార్త**

మండల కేంద్రం నక్కపల్లి నుంచి ఉప్మాక వరకు జరిగే హిందూ సమ్మేళనం యొక్క శోభాయాత్ర, తిరుమల తిరుపతి దేవస్థానం దేవస్థానం శ్రీవారి కల్యాణ మండపం నందు జరుగు హిందూ సమ్మేళనకు ప్రసారం చేయడానికి వివిధ గ్రామాల నుంచి యువకులు ద్విచక్ర వాహనాలు పై మండలంలోని సారిపల్లిపాలెం, సిహెచ్ఎల్ పురం, జానకయ్య పేట ప్రాంతాల్లో ప్రచారం చేశారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే సుందరపు

**ఎలమంచిలి, డిసెంబర్ 26, ప్రభాతవార్త**



పట్టణంలోని పిఎసిఎస్ కొక్కిరాపల్లి సొసైటీ కేంద్రం వద్ద శుక్రవారం దాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ప్రారంభించారు. ధాన్యం కొనుగోలు ఉపయోగించే వాహనాన్ని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ మాట్లాడుతూ రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర అందించే ఉద్దేశంతో క్వింటా ఖరీదు 2368 రూపాయలు, 75 కేజీలు బ్యాగు 1777 రూపాయలు చొప్పున ప్రభుత్వం రైతుల వద్ద నుండి ధాన్యాన్ని కొనుగోలు చేస్తుందని రైతు వద్దనుండి కొనుగోలు చేస్తుందని అన్నారు. వ్యవసాయ శాఖ సిబ్బందిని రైతు సేవా కేంద్రాల ద్వారా షెడ్యూల్ ఇప్పించి వెంటనే పిఎసిఎస్ ద్వారా కొనుగోలు మొదలు పెట్టాలని తక్షణమే రైతు ఖాతాల్లో 24 నుంచి 48 గంటల వ్యవధిలో ఖాతాలో నగదు జమవుతాయని అన్నారు. రామారాయుడుపాలెం గ్రామం నుంచి గొర్ల బాబురావు యొక్క ధాన్యాన్ని జెండా ఊపి కొనుగోలు వాహనాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో వరహాలు, పిఎసిఎస్ చైర్మన్ మోటూరు గోపీనాథ్,ఎంపీపీ రాజాన శేషు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గొర్ల బాబురావు, జనసేన పట్టణ పార్టీ అధ్యక్షుడు బొద్దపు శ్రీనివాసరావు, తెలుగుదేశం పట్టణ పార్టీ అధ్యక్షుడు గొర్లి నానాజీ, మండల పార్టీ అధ్యక్షుడు ఇత్తంశెట్టి సన్యాసినాయుడు, మండల వ్యవసాయ అధికారి మోహనరావు, జనసేన నాయకులు ఊటకూటి రమేష్ నాయుడు, కొటారు శ్రీనివాసరావు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధిగా దాడి రమేష్

**ఎలమంచిలి,డిసెంబర్ 26, ప్రభాతవార్త**



తెలుగుదేశం పార్టీ అధినేత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, మంత్రి నారా లోకేష్ అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యవర్గాన్ని ప్రకటించారు. ఈ జిల్లా పార్లమెంటరీ తెలుగుదేశం పార్టీ కార్యవర్గంలో పట్టణానికి చెందిన దాడి రమేష్ తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధిగా నియమించారు. ఈ సందర్భంగా దాడి రమేష్ మాట్లాడుతూ పార్టీ అధినేత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, మంత్రి నారా లోకేష్, నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు, సీనియర్ తెలుగుదేశం నాయకులు మాజీ ఎంపీ పప్పల చలపతిరావుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. జిల్లాలో పార్టీ అభ్యున్నతికి మరింత కృషి చేస్తానని అన్నారు. దాడి రమేష్ పార్టీ అధికార ప్రతినిధిగా నియమితులైన సందర్భంగా పట్టణ తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రజాదర్బార్ కార్యక్రమంలో అర్జీలను స్వీకరించిన ధూళి

**ఎలమంచిలి, డిసెంబర్ 26, ప్రభాతవార్త**



పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజా దర్బార్ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ ధూళి రంగనాయకులు పాల్గొని అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ధూళి రంగనాయకులు మాట్లాడుతూ ప్రజా దర్బార్ కార్యక్రమంలో మండలంలోని మున్సిపాలిటీ పరిధిలోని ఉన్న ప్రజలు తమ సమస్యలను ఈ ప్రజా దర్బార్ అర్జీ పెట్టుకున్న ఎడల వాటిని పరిష్కరించే దిశగా చర్యలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గొర్లె శివన్నారాయణ మూర్తి, మండల పార్టీ అధ్యక్షులు ఇత్తంశెట్టి సన్యాసినాయుడు, లాలం భరత్, పెంటకోట విజయ్, రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ మామిడి శివ అప్పారావు, పిఏ సీఎస్ చైర్మన్ కొలుకులూరు విజయ రామరాజు, రాష్ట్ర అంగన్వాడిస్తే లో ఉపాధ్యక్షులు రాజాన నారాయణమ్మ, జిల్లా ఉపాధ్యక్షులు ఇత్తంశెట్టి రాజు, జిల్లా అధికార ప్రతినిధి దాడి రమేష్, క్లస్టర్ ఇంచార్జ్ కరణం రవికుమార్, కాండ్రేగుల శంకర్, వార్డు అధ్యక్షులు కొరెడ్ల మల్లికార్జునరావు, గుర్రాల రాము, గొర్ల బాబురావు, సేనాపతి తులసీరామ్, భీమని సత్యనారాయణ, దాడి చంద్ర శేఖర్ పాల్గొన్నారు.

## మాకవరపాలెంలో కీర్తన గోల్డ్ లోన్స్

**మాకవరపాలెం డిసెంబర్ 26 ప్రభాతవార్త**



అతి తక్కువ వడ్డీ తో అత్యధిక గ్రాము రేటు ఇవ్వడం కీర్తన గోల్డ్ లోన్స్ ప్రత్యేకతని రాజేష్ కుమార్ పట్నాయక్ (వైస్.ప్రెసిడెంట్, జోనల్ హెడ్)అన్నారు. ఈమేరకు మాకవరపాలెంలో మహిళా మార్ట్ మేడ పైన శుక్రవారం కీర్తన గోల్డ్ లోన్స్ బ్రాంచ్ ని ప్రారంభించారు. మాకవరపాలెం ఉపసర్పంచ్ లాలం రాము చేతుల మీదుగా ప్రారంభించారు. ఈసందర్భంగా ఉపసర్పంచ్ రాము మాట్లాడుతూ రైతులకు, చిన్న వ్యాపారస్తులకు అందుబాటులో గోల్డ్ రుణాలు అందజేయాలన్నారు. కార్యక్రమంలో జోనల్ హెడ్ పట్నాయక్ మాట్లాడుతూ అధిక గ్రాము రేటుతో తక్కువ వడ్డీకే సకాలంలో రుణాలు అందజేయడం జరుగుతుందన్నారు. కీర్తన గోల్డ్ లోన్స్ ఆరు రాష్ట్రాల్లో విస్తరించి అందరికీ అందుబాటులో బంగారంపై రుణాలు అందజేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో రీజనల్ మేనేజర్ సాయి ప్రసాద్, క్లస్టర్ మేనేజర్ ఎన్.శివ మాకవరపాలెం బ్రాంచ్ మేనేజర్ ఉదయ్ కిరణ్, వడ్డాది గురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులుగా "మురళి"

**కశింకోట, డిసెంబర్ 26, ప్రభాతవార్త**



అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడిగా కసింకోట మండలం తాళ్లపాలెం గ్రామానికి చెందిన కాయల మురళి ను పార్టీ అధిష్టానం నియమించి విధేయతకు పట్టం కట్టింది. ఈ మేరకు తెలుగుదేశం పార్టీ అధినాయకత్వం జిల్లా కమిటీ విడుదల చేసింది. ఈ కమిటీలో కాయల మురళికి స్థానం దక్కింది. కాయల మురళి పంచాయతీ వార్డు మెంబర్ స్థాయి నుండి రాజకీయ ప్రస్థానం మొదలైంది. తొలుత కాంగ్రెస్ పార్టీ లో మండల యువత అధ్యక్షుడు, జిల్లా కార్యదర్శిగా పదవి చేపట్టారు. 2009 సంవత్సరంలో మాజీమంత్రి గంట శ్రీనివాసరావు మీద అభిమానంతో ప్రజారాజ్యం పార్టీలో చేరారు. ప్రజారాజ్యం పార్టీ కాంగ్రెస్ పార్టీలో విలీనం అయిన తర్వాత మరలా కాంగ్రెస్ పార్టీలోకి చేరి మండల పార్టీ అధ్యక్షుడుగా బాధ్యతలు చేపట్టారు. పార్టీ ఆదేశాల మేరకు చింతపల్లి ఇన్చార్జిగా పార్టీ తరపున పనిచేశారు. తెలుగుదేశం పార్టీలో చేరిన మురళి క్రియాశీల రాజకీయాలలో ఉత్సాహంగా పనిచేసే అందరు మన్ననలు పొందారు. ఈ సందర్భంగా మురళి మాట్లాడుతూ పార్టీ తనపై నమ్మకంతో బాధ్యత అప్పగించిందని, పార్టీ అభివృద్ధికి ఎల్లవేళలా నిబద్ధతో పని చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్రం ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, జిల్లా ఇన్చార్జ్ మంత్రి కొల్లు రవీంద్ర,రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ, జిల్లా పార్టీ అధ్యక్షుడు బత్తుల తాతయ్యబాబు లకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యకర్తలు, పార్టీ నాయకులు, అభిమానులు, కాయల మురళిని పూలమాలలు వేసి అభినందనలు తెలిపారు.

## బాబా ఊరేగింపు కార్యక్రమంలో "వీసం"

**నక్కపల్లి, ప్రభాతవార్త**



కాకినాడ జిల్లా మరువాడలో సాయిబాబా స్థూపం స్థాపన కార్యక్రమంలో భాగంగా ఊరేగింపుగా మండలంలోని వేంపాడు చేరుకున్న షిర్డీ సాయిబాబా ఊరేగింపు కార్యక్రమంలో రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వీసం రామకృష్ణ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## తిరుప్పావై

### 12వ పాశురము



కన్నెత్తిళం కత్తెరుమై కన్ఱుక్కిరంగి,
నినైత్తు ములైవళియే నిన్ఱుపాల్
శోర
ననైత్తిల్లమ్ శేఱాక్కుమ్ నఱ్చెల్వన్
తంగాయ్!
పనిత్తలై వీళనిన్ వాశల్ కడైపత్తి
శినత్తినాల్ తెన్నిలంగై క్కోమానై చ్చెత్త
మనత్తుక్కినియానై ప్పాడవుమ్
నీవాయ్ తిఱవాయ్
ఇనిత్తానెళున్దిరాయ్ ఈదెన్న
పేరుఱక్కమ్
అనైత్తిల్లత్తారు మఱిన్దేలో
రెమ్బావాయ్

గేదెలు పాలు పితుకువారు లేకపోవుటచేత బేగ. దూడలను తలుచుకొని, దూడలు పాలుతాగుతున్నట్లు ఊహించుకొని, పొదుగులనుండి పాలు కార్చుటచేత, ఇల్లంతా బురద అయినది. అటువంటి గేలు సంపదయున్న ఓ గోపకుడిని చెల్లెలు ఈ రోజు గోపిక, "పైనుంచి మంచు కురుస్తున్నది. మీ ఇంటిద్వారము పట్టుకొని నిలబడి యున్నాము. దక్షణనున్న లంకాధిపతియైన రావణుని చంపిన మనోభిరాముడు శ్రీరాముని గానము చేయుచున్నాను. ఇకనైనవారు మాట్లాడవా? ఏమియు గాఢని? అనుచు వెలు పలి గోపికలు లోపల ఉన్న ఆ గోపికను మేల్కొలుపు తున్నారు.

ఫలం: "అష్టాక్షరి మంత్రం చదివిన ఫలితం లభిస్తుంది"

## ముదిపిస్తున్న 'రెట్రో' అందాలు

ఫ్యాషన్ ఫ్యాషన్











ేతరం నాయికలు ట్రెండ్ల వెనకాలే పరుగెత్తట్లేదు. ఒకప్పటి కట్టూ, బొట్టుకీ ఓటేస్తున్నారు. అలనాటి తారల చీరకట్టు, కొప్పులను రీక్రియేట్ చేస్తూ రెట్రో లుక్ ఫొటోలతో సోషల్ మీడియాలో సందడి చేస్తున్నారు. తాజాగా నటి కీర్తి సురేశ్ తన కొత్త సినిమా ప్రమోషన్‌లో భాగంగా 90లో నటిమణులు ధరించిన పోల్కా డాట్ హెడ్ స్కార్ఫ్‌ను ధరించింది. ఆ వింటేజ్ లుక్ ఫొటోలను ఇన్‌స్టాగ్రామ్లో పంచుకుంది. అవి అమ్మాయిలను తెగ ఆకట్టుకుంటున్నాయి. ఈమె కన్నా ముందే... దీపికా పదుకొన్ కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్లో రెట్రో లుక్‌తో తలకు హెడ్బ్యాండ్ ధరించి, రెడ్ కార్పెట్పై హుయలొలికించింది. ఇంకేం ఈ హెడ్ బ్యాండ్లు, స్కార్ఫ్ ల మీద అమ్మాయిలు మనసు పారేసుకుంటున్నారు. ఆత్మీయ సమ్మేళనాలు, వీడ్కోలు పార్టీలు, ఫ్యాషన్ వాక్ ల్లో వీటిని ధరించి రెట్రో లుక్‌లో మెరిసిపోతున్నారు.

## చీరెకట్టు ఓ కనికట్టు !



చీరల గురించి ఎంత **చెప్పుకున్నా తక్కువే అవుతుంది.** సాంప్రదాయ వస్త్ర ధారణలో చీరలకు నిండైన నిర్వచనం ఉంది. నిండుగా చీరకట్టుకుంటే ఎంతో గౌరవప్రదంగా ఉంటుందనే భావన అందరిలోనూ ఉంది. కాగా ఇప్పుడు ఆధునిక యుగంలోకి ప్రవేశించాము. అయినా చీరకున్న విలువ ఏ మాత్రం తగ్గలేదు. చీర కట్టు తెచ్చే అందం జగనేకృతంగా ఉంటుందని శోభాయమానంగా ఉంటుందని ప్రతి ఒక్కరు అనుకోబట్టే అంతర్జాతీయ చీరల దినోత్సవం జరుపుకోవడం కూడా కద్దు. చీర ధారణలో హుందాతనం కనిపిస్తుంది. గౌరవభావాన్ని పెంచుతుంది. పెద్ద పదవుల్లో ఉన్న స్త్రీలు సైతం చీరలు కట్టుకుంటే ఆ పదవికే నిండుదనం వస్తుంది. చీరలు, ఎన్నో రకాలలో, రంగుల్లో, డిజైన్లలో దొరుకుతాయి. అందుకేనేమో! మన జాతీయ ట్రేడిషనల్ వియర్ గా చీరకి ఘనమైన గుర్తింపు లభించింది. స్త్రీల అందాన్ని మరింత పెంచుతుంది ఈ వస్త్రధారణ. సాహిత్యంతోనూ చీరల అందాన్ని సాహిత్య వేదికగా ఎంతో మంది భావ కవులు అభివర్ణించిన పద్యాలు, పల్లె పదాలు, గేయాలు మనకు తెలిసినవే. పట్టుచీరలు సిల్క్ సారీస్ కాటన్ చీరలు నేత చీరలు ఫ్యాన్సీ చీరలు.. ఇలా ఎన్నో.. పండుగలు, వచ్చినప్పుడు ఆధ్యాత్మిక భావం ఉన్నప్పుడు కూడా చీరలో పట్టుచీరలు నిర్వహించడం తెలుగువారి సంప్రదాయం. చీరల ధారణతో 80 ప్రయోజనాలున్నాయని ఒక పరిశీలకుడు తన చీరల పరిశోధనలో తేల్చి చెప్పాడు అందులో కొన్ని ఇంటికి వచ్చిన బంధు ముత్తయిదువకు చీరపెట్టి పంపితే పుణ్యం. అదొక సాంప్రదాయం. పసి పిల్లలు చీరకొంగును నోట్లో పెట్టుకొని పడుకుంటారు. ఉయ్యాల, అడ్డుతెరలకు చీరలు బాగా ఉపయోగ పడతాయి. ఎప్పుడూ తల్లి చీర కొంగును పట్టుకుని ఆడుకునే పసివారిని కొంగుచాటు కృష్ణుడు అని కృష్ణునితో పోలుస్తారు.. చీరల షాపింగ్ మాల్స్ లలో చీరల షాపింగ్ మంచి టైం పాస్.. ధరలలో అతివల అందాన్ని ఇనుమడింప చేసే రెండువందల నుంచి 50 వేలు లక్ష రూపాయల వరకూ చీరలు లభిస్తాయి. ఫేమస్ బ్రాండ్ చీరలు అనేకం. ఇలా ఎంతైనా చెప్పొచ్చు చీరల గొప్పతనం గురించి. నేటి యువతరం నవతరపు ఆడపడచుల్లో చీర ప్రాముఖ్యత, ప్రాధాన్యత తెలిపేందుకు 2021 నుంచి ఏటా డిసెంబరు నెలలో చీరల దినోత్సవం జరుపుకుంటున్నాను. దీని ప్రేరణ ఎవరైనా మనింటి అమ్మాయిలకి కూడా చీరలోని గొప్పతనం వివరించి చెప్పడం మంచి సంప్రదాయం ▫



డాక్టర్ కె.ఉమాదేవి
తిరుపతి

## రంగవల్లి



- ఎ.మహాలక్ష్మి
బెంగళూరు



16 చుక్కలు
8వరుసలు ఇటు
అటు వదిలి 8 వరకు

## టమాటా కెచప్



కావాల్సి నవి : టమాటాలు-కిలో, చిన్నగా తరిగిన అల్లం వెల్లుల్లి, ఉల్లిపాయ-1, రెడ్ చిల్లీ పౌడర్, యాలకుల పొడి-చెంచా, మిరియాల పొడి-అరచెంచా, చక్కెర-2 చెంచాలు ఉప్పు-చెంచా, వెనిగర్-3 చెంచాలు.

తయారీ : టమాటాలు, అల్లం వెల్లుల్లి, ఉల్లిపాయ చిన్నగా తరిగి మిక్సీ పట్టుకోవాలి. ఆ మిశ్రమాన్ని కడాయిలోకి తీసుకుని పది నిమిషాలు సన్నని ఉడికిస్తూ చక్కెర, ఉప్పు, వెనిగర్, రెడ్‌చిల్లీ పౌడర్, యాలకుల పొడి, మిరియాల పొడి వేసి మరో పది నిమిషాలు ఉడకనివ్వాలి. కాసేపయ్యాక ఈ మిశ్రమాన్ని పడకడితే కెచప్ సిద్ధం.

## ముగ్గులకు ఆహ్వానం



మా చిరునామా ఎడిటర్, 'చెలి' వార్త, నం.396, లోయర్ ట్యాంక్‌బండ్, డిబిర్ మిల్స్ పక్కన, హైదరాబాద్-80Gmail: cheli@vaartha.com

కృత్రిమ మేధతో రూపొందించిన ముగ్గులు పంపవద్దు

ఆరోగ్య భాగ్యం

## బీర ఆకు ప్రయోజనం-2



దీన్ని ట్రెడిషనల్ మెడిసన్‌గా బీరాకుల్ని గాయాలు, వాపులు, పుండ్లపై వేసి కట్టుకట్టడం మంచి ఫలితముంటుంది. ఇది గ్యాస్ట్రయిటిస్, అల్సర్లు, పెద్ద పేగుల్లో వచ్చే వ్యాధులపై పనిచేయడం వల్ల దీన్ని పక్వాశయశోధిని అంటారు. లివర్, స్ప్లీన్ (ప్లీహం) వాపులు, వ్యాధులున్నప్పుడు, కామెర్లు, వచ్చినప్పుడు దీని కషాయం తాగితే త్వగా తగ్గుతుంది. ఇది కడుపుకి బలాన్ని కల్గించే జీర్ణకారి విరేచనకారి ఇది వేడి తగ్గించి చలువ చేస్తుంది. ఆరోగ్యానికి మంచిది. ఆహార పదార్థాల్లో ఉండే విషపదార్థాల్ని తగ్గిస్తుంది. ఇది కఫాన్ని, వేడినీ, వాతాన్ని హరించే గుణం ఈ ఆకులకి ఉంది,. శరీరానికి పట్టు వీరుని, రక్త దోషాల్ని, కడుపులో ఎసిడిటీని తగ్గిస్తుంది. బీరాకులతో పప్పుచేసుకుంటే కమ్మగా ఉంటుంది. బీర వల్ల ఎటువంటి వాసన, చేదు కాని ఉండదు. దీన్ని పులుసు, పచ్చడి, పెరుగుపచ్చడి, తాలింపు చేసుకోవచ్చు.


బీరకుల్ని మెత్తగా నూరి నీళ్ళలో వేసి బాగా మరిగించి వడకట్టుకుని తాగితే వేడి తగ్గించి, కడుపులో వచ్చే గడ్డల్ని కరిగించే గుణం దీనికుండి. బీరాకుల్లో శరీరంలో కొలెస్ట్రాల్‌ని తగ్గించే ఆంటి ఆక్సిడెంట్స్, మినరల్స్, విటమిన్స్ ఉండి రక్తపోటుని తగ్గించి కారినడయో వాస్కులాల్ వ్యాధులు రాకుండా కాపాడుతుంది. బీరాకుల్లోపి ఫైటోన్యూట్రియాట్స్ వల్ల డయాబెటీస్ తగ్గుతుంది. బీరాకుల రసంలో తేనె కలిపి త్రాగితే మలబద్ధకం, మొలలు దీనిలో అధిక సెల్యులోజ్ ప్రభావం వల్ల తగ్గుతుంది, ముదురు ఆకు పచ్చరంగులోని ఐరన్, బి6, మినరల్స్ వల్ల రక హీనతకు, కంటిచూపుకు (బీటాకెరోటిన్) మంచిది బీర ఆకుల్ని మెత్తగా నూరి రసం తీసి కళ్ళలో వేస్తే కంటిలో మంటలు, కండ్లకలక, తగ్గుతుంది. బీటాకెరోటిన్ వల్ల కంటిచూపు మెరుగవుతుంది. చల్లని వాతావరణంలో వర్షాకాలంలో ఎక్కువగా పండే బీరాకుల్ని పుదీనాలో కలిపి నీళ్ళలో వేసి మరిగించి ఆవిరి పడితే దగ్గు, జలుబు, లింఫ్‌గ్రంధుల వాపు తగ్గి, గొంతు మృదువుగా మారుతుంది. లేతబీరాకు, బీరపొట్టు జ్వరం పడి లేచిన వారికి హితవుగా ఉంటుంది. బీరాకుల్ని మజ్జిగలో, సుగంధద్రవ్యాలు కలిపి వంటలు చేసుకోవడం మంచిది. ▫

## 'నేను రెడీ' సాంగ్ షూట్ పూర్తి



'నువ్విలా, 'జీనియస్' 'రామ్ లీల', 'సెవెన్' వంటి చిత్రాలతో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న యంగ్ హీరో హవిష్, దర్శకుడు త్రినాధ రావు నక్కినతో జతకట్టారు. 'సినిమా చూపిస్తా మామ', 'నేను లోకల్', 'ధమాకా, 'మజాకా' వంటి విజయవంత మైన చిత్రాలను అందించిన త్రినాధ రావు నక్కిన 'నేను రెడీ' చిత్రాన్ని పూర్తిస్థాయి కమర్షియల్ ఎంటర్టైనర్ గా తెరకెక్కిస్తున్నారు. హర్నిక్స్ ఇండియా లిలిశ బ్యానర్‌పై నిఖిల కోనేరు ఈ చిత్రాన్ని నిర్మిస్తుండగా, కావ్య థాపర్ కథానాయిక గా నటిస్తోంది. చిత్ర బృందం క్రిస్మస్ సందర్భంగా ఒక కొత్త పోస్టర్‌ను విడుదల చేసింది. ఈ పోస్టర్‌లో హవిష్ చాలా హుందాగా, అదే సమయంలో ఇంటెన్స్ లుక్‌తో కనిపిస్తున్నారు. చక్కగా దువ్విన జుట్టు, ట్రిమ్ చేసిన గడ్డం, నల్లటి అద్దాల కళ్ళజోడు అతనికి ఒక సీరియస్ లుక్ ఇచ్చాయి. ముదురు రంగు ప్యాంటులో ఇన్ చేసిన చెక్ షర్ట్, ఐడీ కార్డు, భుజంపై వేలాడుతున్న బ్రౌన్ కలర్ ఆఫీస్ బ్యాగ్‌తో అతని లుక్ మిడిల్ క్లాస్ మ్యాన్ లా వుంది. అతని నిలబడిన తీరు యాక్షన్ కి సిద్ధంగా ఉన్నట్లు వుంది. నవ్వులు పూయించే వినోదాత్మక చిత్రాలను అందించడంలో పేరుగాంచిన దర్శకుడు త్రినాధ రావు నక్కిన, హవిష్‌ను మల్టీ లేయర్స్ వున్న హ్యుమర్ రోల్ లో చూపిస్తున్నారు. ఈ సినిమా చిత్రీకరణ శర వేగంగా జరుగుతోంది. హైదరాబాద్‌లో సుదీర్ఘ షెడ్యూల్ పూర్తి చేసుకున్న తర్వాత, చిత్ర బృందం నిన్న పాండిచ్చేరిలో హీరో హీరోయిన్ల పై చిత్రీకరించిన సాంగ్ షూట్ పూర్తి చేసింది, ఈ పాటకు విజయ్ పోలాకి మాస్టర్ కొరియోగ్రఫీ చేశారు. సాంగ్ అద్భుతంగా వచ్చింది. పోస్ట్ ప్రొడక్షన్ పనులు కూడా ఏకకాలంలో జరుగుతున్నాయి.

## 'భర్త మహాశయులకు విజ్ఞప్తి' స్పెషల్ పోస్టర్



మాస్ మహారాజా రవితేజ, కిషోర్ తిరుమల దర్శకత్వంలో, సుధాకర్ చెరుకూరి ఎస్ఎల్‌వి సినిమాస్ బ్యానర్‌పై నిర్మిస్తున్న ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'నువ్విలా', 'జీనియస్' 'రామ్ లీల', 'సెవెన్' వంటి చిత్రాలతో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న యంగ్ హీరో హవిష్, దర్శకుడు త్రినాధ రావు నక్కినతో జతకట్టారు. 'సినిమా చూపిస్తా మామ', 'నేను లోకల్', 'ధమాకా, 'మజాకా' వంటి విజయవంత మైన చిత్రాలను అందించిన త్రినాధ రావు నక్కిన 'నేను రెడీ' చిత్రాన్ని పూర్తిస్థాయి కమర్షియల్ ఎంటర్టైనర్ గా తెరకెక్కిస్తున్నారు. హర్నిక్స్ ఇండియా LLP బ్యానర్‌పై నిఖిల కోనేరు ఈ చిత్రాన్ని నిర్మిస్తుండగా, కావ్య థాపర్ కథానాయికగా నటిస్తోంది. చిత్ర బృందం క్రిస్మస్ సందర్భంగా ఒక కొత్త పోస్టర్‌ను విడుదల చేసింది. ఈ పోస్టర్‌లో హవిష్ చాలా హుందాగా, అదే సమయంలో ఇంటెన్స్ లుక్‌తో కనిపిస్తున్నారు. చక్కగా దువ్విన జుట్టు, ట్రిమ్ చేసిన గడ్డం, నల్లటి అద్దాల కళ్ళజోడు అతనికి ఒక సీరియస్ లుక్ ఇచ్చాయి. ముదురు రంగు ప్యాంటులో ఇన్ చేసిన చెక్ షర్ట్, ఐడీ కార్డు, భుజంపై వేలాడుతున్న బ్రౌన్ కలర్ ఆఫీస్ బ్యాగ్‌తో అతని లుక్ మిడిల్ క్లాస్ మ్యాన్ లా వుంది. అతని నిలబడిన తీరు యాక్షన్ కి సిద్ధంగా ఉన్నట్లు వుంది. నవ్వులు పూయించే వినోదాత్మక చిత్రాలను అందించడంలో పేరుగాంచిన దర్శకుడు త్రినాధ రావు నక్కిన, హవిష్‌ను మల్టీ లేయర్స్ వున్న హ్యుమర్ రోల్‌లో చూపిస్తున్నారు.

## తెర

## 'రాజా సాబ్' రాజే యువరాజే సాంగ్ రిలీజ్



రెబల్ స్టార్ ప్రభాస్, టాలెంటెడ్ డైరెక్టర్ మారుతి, ప్రెస్టీజియస్ ప్రొడక్షన్ హౌస్ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ కాంబినేషన్ లో రూపొందుతున్న క్రేజీ మూవీ "రాజా సాబ్" టీమ్ ప్రేక్షకులకు క్రిస్మస్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేసింది. క్రిస్మస్ పండుగ సందర్భంగా ఈ చిత్రం నుంచి ఖిరాజే యువరాజే..' పాట ప్రోమోను రిలీజ్ చేశారు. ఈ సాంగ్ ప్రోమోలో ప్రభాస్ క్రిస్మస్ పండుగ సెలబ్రేషన్స్ కోసం ఏర్పాట్లు చేయడం, చర్చికి వెళ్లి నిధి అగర్వాల్ తో ప్రేయర్ చేయించుకోవడం చూపించారు. ఈ సాంగ్ ప్రోమో ద్వారా క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ పండుగ విశెస్ చెప్పడం యాప్ట్ గా ఉంది. త్వరలోనే ఈ సాంగ్ ఫుల్ వెర్షన్ రిలీజ్ చేయబోతున్నారు. సంక్రాంతి సందడిని రెట్టింపు చేసేందుకు జనవరి 9న "రాజా సాబ్" సినిమా వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. హారర్ కామెడీ జానర్‌లో ఎవర్ గ్రీన్ మూవీగా నిలిచిపోయేలా "రాజా సాబ్"ను తెరకెక్కిస్తున్నారు దర్శకుడు మారుతి. ఈ సినిమాను భారీ ప్రొడక్షన్ వ్యాల్యూస్ తో అన్ కాంప్రమైజ్డ్ గా నిర్మిస్తున్నారు నిర్మాతలు టీజీ విశ్వప్రసాద్, కృతి ప్రసాద్. మాళవిక మోహనన్, నిధి అగర్వాల్, రిద్ధి కుమార్ ఈ చిత్రంలో హీరోయిన్స్ గా నటిస్తున్నారు. "రాజా సాబ్" రిలీజ్ కోసం రెబల్ ఫ్యాన్స్ తో పాటు వరల్డ్ వైడ్ ఆడియెన్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

## 'గత వైభవం' తెలుగులో రిలీజ్



గ్రాండ్ ఫాంటసీ విజువల్ వండర్ 'గత వైభవం' గత నెలలో కర్ణాటక వ్యాప్తంగా థియేటర్లలో విడుదలై భారీ బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది. ఎస్ఎస్ దుష్యంత్, ఆషిక రంగనాథ్ నటించిన ఈ చిత్రానికి సునీ దర్శకత్వం వహించడమే కాకుండా, దీపక్ తిమ్మప్పతో కలిసి ఈ ప్రాజెక్ట్‌కు సహ నిర్మాతగా కూడా వ్యవహరించారు. సర్వేగర సిల్వర్ స్క్రీన్స్‌తో కలిసి సునీ సినిమాస్ బ్యానర్‌పై నిర్మించిన ఈ చిత్రం ఇప్పుడు గ్రాండ్‌గా తెలుగులో విడుదల కావడానికి సిద్ధమవుతోంది. కె. నిరంజన్ రెడ్డి, చైతన్యరెడ్డి నేతృత్వంలోని ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్ ఈ చిత్రాన్ని జనవరి 1న తెలుగులో గ్రాండ్‌గా రిలీజ్ చేయనుంది. ఇది న్యూ ఇయర్ కి స్పెషల్ ఎట్రాక్షన్ గా నిలవనుంది. ఈ అనౌన్స్మెంట్ ని ఒక అద్భుతమైన పోస్టర్ ద్వారా రిలీజ్ చేశారు. ట్రైలర్‌లో చూపించినట్లుగా కథ నాలుగు విభిన్న కాలాలలో సాగుతుంది.

## 'జెట్లీ' వెన్నెల కిషోర్ ఫస్ట్ లుక్



టాలీవుడ్ ఫేవరేట్ ద్వయం సత్య, దర్శకుడు రితేష్ రానా ఖిజెట్లీఖితో అలరించబోతున్నారు. మేకర్స్ ముందుగా రిలీజ్ చేసిన పోస్టర్స్ కు అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. క్లాప్ ఎంటర్టైన్మెంట్ చిరంజీవి (చెర్రీ), హేమలత పెద్దమల్లు నిర్మిస్తున్న జెట్లీని మైత్రి మూవీ మేకర్స్ సమర్పిస్తున్నారు. మేకర్స్ క్రిస్మస్ విషెస్ అందిస్తూ ఈ సినిమా నుంచి వెన్నెల కిషోర్ ఫస్ట్ లుక్ రిలీజ్ చేశారు. విమానం విండో సీట్ దగ్గర వెన్నెల కిషోర్ కూర్చుని స్టైలిష్ హెయిర్‌స్టైల్‌తో కాన్ఫిడెంట్‌గా చూస్తున్న లుక్ ఆకట్టుకుంది. వెన్నెల కిషోర్ చేతిలో వున్న సినిమా సుదోకు బుక్ రితేష్ రానా మార్క్ ఫన్ తో అలరించింది. రితేష్ రానా అద్భుతమైన నేరేషన్, క్లాప్‌ఎంటర్‌టైన్‌మెంట్ విజన్, మైత్రీ మూవీ మేకర్స్ బ్యాకింగ్.. అన్నీ కలిసి˝జెట్లీ అద్భుతమైన ఎంటర్‌టైనర్ కానుంది. జెట్లీ తో మిస్ యూనివర్స్ ఇండియా రియా సింఘా హీరోయిన్‌గా టాలీవుడ్‌లోకి అడుగుపెడుతోంది. అజయ్ ఈ ప్రాజెక్ట్‌లో కీలక పాత్ర పోషిస్తున్నారు. రితేష్ రానా గత హిట్లకు పని చేసిన కోర్ టెక్నికల్ టీం ఈ సినిమాకి వర్క్ చేస్తుంది. సంగీతం కాల భైరవ, సినిమాటోగ్రఫీ సురేష్ సరంగం, ఎడిటింగ్ కార్తిక శ్రీనివాస్, ప్రొడక్షన్ డిజైన్ నార్ని శ్రీనివాస్.

## రికార్డులు క్రియేట్ చేసిన 'శంబాల'



ఆది సాయి కుమార్ కెరీర్‌లోనే ది బిగ్గెస్ట్ ఓపెనింగ్స్ సాధించిన చిత్రంగా˝శంబాల్థ నిలిచింది. పాజిటివ్ మౌత్ టాక్‌తో షోలు, స్క్రీన్‌లు పెరుగుతూనే ఉన్నాయి. ఈ క్రిస్మస్ సీజన్‌ను ˝శంబాల్థ అద్భుతంగా వాడుకుంటోంది. ప్రీమియర్ల నుంచి మొదలైన పాజిటివ్ టాక్ డే వన్‌కి రెండు తెలుగు రాష్ట్రాల్లోకి వ్యాపించింది. ప్రస్తుతం ఈ మూవీ బ్లాక్ బస్టర్ దిశగా దూసుకుపోతోంది. ఈ చిత్రం ఆరంభం, కలెక్షన్లలో వస్తున్న పెరుగుదల చూసి ట్రేడ్ వర్గాలు ఆశ్చర్యపోతోన్నాయి. లిమిటెడ్ స్క్రీన్లలో రిలీజ్ చేసిన ఈ చిత్రం ఇప్పుడు ఫుల్ డిమాండ్‌తో దూసుకుపోతోంది. యుగంధర్ ముని దర్శకత్వం వహించిన ఈ చిత్రం మంచి అంచనాలతోనే ఆడియెన్స్ ముందుకు వచ్చింది. కంటెంట్ మీదున్న నమ్మకంతో రిలీజ్‌కు రెండ్రోజుల ముందు నుంచీ ప్రీమియర్లు వేస్తూ వచ్చారు. అలా వేసిన ప్రీమియర్ల నుంచి పాజిటివ్ టాక్ రావడం, డే వన్‌కి అది మరింతగా పెరగడంతో అన్ని చోట్లా షోలు హౌస్ ఫుల్స్ అయ్యాయి. పైగా సినిమాకు డిమాండ్ పెరగడంతో అన్ని ఏరియాల్లోనూ షోలు, స్క్రీన్‌లను పెంచేశారు. నగరాల్లోని మల్టీప్లెక్స్‌లు మాత్రమే కాకుండా చిన్న చిన్న సెంటర్లలోని సింగిల్ స్క్రీన్లలో సైతం హౌస్ ఫుల్ బోర్డులు పడ్డాయి. మంచి ఆక్యుపెన్సీతో దూసుకుపోతోన్న ఈ మూవీ డే వన్ ప్రపంచవ్యాప్తంగా 3.5 కోట్ల గ్రాస్‌ను వసూలు చేసింది. ఇక రెండో రోజు నుంచి అన్ని చోట్లా స్క్రీన్లను పెంచేసిన సంగతి తెలిసిందే. ఇది కేవలం ఆరంభం మాత్రమే అని, రానున్న రోజుల్లో˝శంబాల్థ మరిన్ని రికార్డులు క్రియేట్ చేస్తుందని ట్రేడ్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. షైనింగ్ పిక్చర్స్ బ్యానర్ మీద ఈ మూవీని మహీధర్ రెడ్డి, రాజశేఖర్ అన్నభీమోజు సంయుక్తంగా నిర్మించారు. ఈ మూవీకి ప్రవీణ్ కె బంగారి విజువల్స్, శ్రీ చరణ్ పాకాల ఆర్ఆర్ ప్రధాన ఆకర్షణగా నిలిచాయి.

విజయనగరం పార్వతీపురం మన్యం వార్త 25 Glorious years

## టెన్త్‌లో శతశాతం ఉత్తీర్ణత సాధనకు కృషి చేయాలి



గరివిడి డిసెంబర్,26 ప్రభాతవార్త

పదవ తరగతి విద్యార్థులు శతశాతం ఉత్తీర్ణత సాధించే విధంగా ఉపాధ్యాయులు బోధన చేయాలని, విద్యార్థులు ఇష్టపడి చదివి ఉత్తీర్ణతే ధ్యేయంగా పాఠాలు అభ్యసన చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి యు.మాణిక్యంనాయుడు అన్నారు. గరివిడి ఉన్నత పాఠశాలను ఆయన ఆకస్మికంగా సందర్శించారు. విద్యార్థుల ప్రతిభను పరీక్షించారు. గణిత సూత్రాలు వల్లె వేయించారు. వంద రోజుల కార్యాచరణ ప్రణాళికను పగడ్బందీగా అమలు చేయాలని సూచించారు. విద్యార్థులు ఆబ్సెంట్ కాకుండా చూడాలని పేర్కొన్నారు. మధ్యాహ్న భోజనం మెనూ ఎలా ఉందని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. సైన్స్ ల్యాబ్ ఇతర పరిసరాలను ఆయన పరిశీలించారు. పది ఉత్తీర్ణత, తదితర అంశాలపై పలు డీఈ పలు సూచనలు చేశారు. పాఠశాలలో ఉపాధ్యాయులు పనితీరుపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాల ఇంచార్జి ప్రధానో పాధ్యాయులు ఏ.సత్యశ్రీనివాస్, ఉపాధ్యాయులు ఆర్.రాము నాయుడు, శశిభూషణ్, విజయలక్ష్మి, భారతి, స్వరూపరాణి, లక్ష్మీ పాల్గొన్నారు.

## బాల బాలికలకు వివాహం జరిపితే చట్టరీత్యా నేరం

కురుపాం, డిసెంబర్ 26,ప్రభాతవార్త



యువతి, యువకులకు వివాహ వయస్సు రాకుండా వివాహం జరిగితే చట్టరీత్యా నేరం అని లీగల్ సర్వీసెస్ కమిటీ సభ్యులు గొటారి వెంకట్రావు, అందవరపు కోటేశ్వరరావు అన్నారు. బుధవారం కురుప్పా మండలం పొడి పంచాయతీ లక్ష్మీపేట గ్రామంలో న్యాయ అవగాహన సదస్సు శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమంలో బాల వివాహాలు జరిపితే చట్టరీత్య నేరమని తెలియజేయడమైనది. యువతికి 18 సంవత్సరాల, యువకులకు 21 సంవత్సరాల దాటిన తరువాతనే వివాహాలు జరపాలని వివరించారు. అలాగే పలు విషయాలపై న్యాయ అవగాహన కల్పిం చడం జరిగింది. ఈ కార్యక్రమంలో లోక్ అదాలత్ సభ్యులు జి.వెంకటరావు, పారా లీగల్ వాలంటర్ అందవరపు కోటేశ్వరరావు, మండల లీగల్ సర్వీస్ ఉద్యగి పాలకోలు శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ సుందరరావు, గ్రామపెద్దలు, మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## స్వర్గీయ నల్లి సూరిబాబు చిరస్మరణీయులు..

### నగర పంచాయతీ వైస్ చైర్మన్ సముద్రపు రామారావు..జరజాపు పేటలో ఘనంగా సూరిబాబు వర్ధంతి



నెల్లిమర్ల, డిసెంబర్ 26, ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, జరజాపుపేట అభివృద్ధి ప్రదాత, కార్మిక సంక్షేమాభిలాషి స్వర్గీయ నల్లి అప్పల సూర్య నారాయణ (సూరిబాబు) చిరస్మరణీయులు అని నగర పంచాయతీ వైస్ చైర్మన్ సముద్రపు రామారావు అన్నారు. సూరిబాబు 7వ వర్ధంతి కార్యక్రమం జరజాపుపేటలో కుటుంబీకుల ఆధ్వర్యంలో శుక్రవారం జరిగింది. గ్రామ పెద్దలు, వివిధ రాజకీయ పక్షాల నాయకులు, కుటుంబీకులు గ్రామంలోని ఆటో స్టాండ్ కూడలిలో ఉన్న సూరిబాబు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఉపాధ్యాయుడు మద్దిల సన్యాసిరావు అధ్యక్షత జరిగిన కార్యక్రమానికి వైస్ చైర్మన్ రామా రావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మద్దిల సన్యాసిరావు, సముద్రపు రామారావులతోపాటు గ్రామ పెద్దలు అవనాపు సత్య నారాయణ, ఎం.ఎం.నాయుడు, నల్లి శ్రీను, తుమ్ము నారాయణమూర్తి, కాళ్ల సత్యవతి, నల్లి శేఖర్, కాళ్ల రాజశేఖర్, మద్దిల వాసు, తుమ్ము వెంకటరమణ, పెనుమత్స అప్పలరాజు, కిల్లంపల్లి రామారావు, పాండ్రంకి సత్యనారాయణ, సుంకర వాసుదేవరావు, సన్యాసిరావు, దుర్గారావు, ఎరుబోతు సన్యాసిరావు, అవ నాపు మురళీకృష్ణ, ఆరిపాక శ్రీనివాసరావు, మద్దిల ప్రసాదు, తాలాడ మహేష్, మాత రామకృష్ణ, పసు మర్తి శ్రీనివాసరావు, సూరిబాబు కుమార్తె సత్యవతి, కనకల లోకేష్ పాల్గొన్నారు.

## ఘనంగా గిరిజన సంప్రదాయ "కందికొత్తలు" పండు పాల్గొన్న ప్రభుత్వ విప్ జగదీశ్వరి

కురుపాం, డిసెంబర్26 ప్రభాతవార్త



కురుపాం నియోజకవర్గం, గుమ్మలక్ష్మీపురం మండలం తాడికొండ గ్రామంలో శుక్రవారం అంగరంగ వైభవంగా నిర్వహించిన గిరిజనుల సంప్రదాయ కందికొత్తల పండుగ వేడుకల్లో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కురుపాం తోయక జగదీశ్వరి పాల్గొన్నారు. ముందుగా ఇరిడి గ్రామ సమీపంలో వెలసిన శ్రీ శ్రీ శ్రీ కప్పరమ్మ తల్లిని కుటుంబ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం తాడికొండ గ్రామంలో జరుగుతున్న కందికొత్తలు పండుగ సంబరాల్లో పాల్గొన్నారు. ఈ పండుగకు తాడికొండతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి ప్రజలు తరలివచ్చి సంబరాల్లో పాల్గొన్నారు.పండుగ పూర్తయ్యే వరకు కొత్త పంటను ఆహారంగా తీసుకోరు. గిరిజన సాంప్రదాయాలు, సాంస్కృతి పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని ఎమ్మెల్యే అన్నారు. కందికొత్తలు సందర్భంగా ఎమ్మెల్యే మహిళలతో కలిసి సంప్రదాయ దింసా నృత్యం చేస్తూ సంబరాల్లో పాల్గొన్నారు. ఈ వేడుకల్లో ప్రజలంతా ఉల్లాసంగా, ఉత్సాహంగా పాల్గొని పండుగను విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అడ్డాకుల నరేష్, పోలూరు శ్రీనివాసరావు, బిడ్డిక కొండలరావు, స్థానిక ప్రజాప్రతినిధులు, గిరిజన నాయకులు, మహిళలు, గ్రామస్తులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జగన్ బొత్సలపై రాజ ద్రోహం కేసులు పెట్టాలి.. శాసనసభ్యులు కిమిడి కళా వెంకటరావు



చీపురుపల్లి, డిసెంబర్ 26, ప్రభాతవార్త


మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ పైన రాజ ద్రోహం కింద కేసులు నమోదు చేయాలని చీపురుపల్లి శాసనసభ్యులు కిమిడి కళా వెంకటరావు డిమాండ్ చేశారు. కోటి సంతకాల పేరుతో గవర్నర్‌ను కలిసిన తరువాత వారు చేసే ప్రసంగాలు ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా ఉన్నాయి అన్నారు. నమ్మిన సిద్ధాంతాల కోసం కొండల్లో కోనల్లో పుట్టల్లో పాముల్లో తిరుగుతున్న నక్సలైట్లు వైసీపీ నాయకుల కంటే మంచివారేనని వ్యాఖ్యానించారు. వైట్ కాలర్ తీవ్రవాదులుగా జనాల మధ్య ఉంటూ వైసీపీ నాయకులు ప్రజాస్వామ్యాన్ని భ్రష్టుపరుస్తూ అరాచక శక్తులను రెచ్చగొడుతున్నారని ఈ సందర్భంగా ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇటువంటి అరాచకవాదులు మళ్లీ అధికారంలోకి వస్తే రాష్ట్రం దేశం తీవ్ర నష్టం ఎదుర్కోవాల్సిన దుస్థితి నెలకొంటుందని ఆయన అన్నారు. అభివృద్ధికి ఆటంక పరుస్తూ అభివృద్ధికి సహకరిస్తున్న వారి పైన తాము అధికారంలోకి వస్తే కేసులు పెడతామంటూ బెదిరించడం ప్రజాస్వామ్య విరుద్ధమన్నారు. రొత్తు కామ నాయుడు, గవిడి నాగరాజు, దన్నాన రామచంద్రుడు, ముల్లు రమణ, తెలుగుదేశం పార్టీ నాయకులు, పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా ఆదివాసి రాజ్యాంగ హక్కుల పరిరక్షణ సమన్వయ కమిటీ రాష్ట్ర చైర్మన్‌గా కొలక లక్షణమూర్తి

కురుపాం, డిసెంబర్ 26, ప్రభాతవార్త

ఈనెల 16న అరుకు వ్యాలీలో ఆల్ ఇండియా ఆదివాసి రాజ్యాంగ హక్కుల పరిరక్షణ సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. గిరిజనులకు రాజ్యాంగ కల్పించే హక్కులు ప్రత్యేక చట్టాలు సదుపాయాలు రక్షించుకొనుటకు అవసరమైన వాటిని జాతీయ స్థాయిలో కమిటీని నియమించారు. దీనిలో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ చైర్మన్గా తనను నియమించినట్లు మాజీ ఎమ్మెల్యే కొలక లక్షణమూర్తి తెలిపారు. ఈ మేరకు పార్టీ జాతీయ కన్వీనర్ మాజీ ఎమ్మెల్యే కె.రాజారావు నియమక పత్రము అందజేసినట్లు కొలక తెలిపారు. ఆదివాసి అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఆయన తెలిపారు. తనను నియమించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యార్థులకు సెమినార్లే ముఖ్యం




భోగాపురం ( ప్రభాత వార్త)

విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడానికి ఇటువంటి సెమినార్లు తరచూ నిర్వహిస్తూ వారిని చైతన్య వంతం చేయడం జరుగుతుందని అవంతి ఇంజినీరింగ్ కళాశాల చైర్మన్ మరియు మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు.విజయనగరం జిల్లా భోగాపురం మండలం చెరుకుపల్లి గ్రామంలో ఉన్న అవంతి కళాశాలలో జ్ఞాన్2, 2025 నిర్వహించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల నైపుణ్యంతో పాటు ఉత్తమమైన స్కిల్స్ సంపాదించే విధంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఆ కళాశాలలో వివిధ కోర్సులు చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ప్రొఫెసర్ తో అవగాహన కల్పించారు.

## పలుదొంగతనాలతో సంబంధం వున్నా ఇద్దరు వ్యక్తుల అరెస్ట్..చోరీ సొత్తు స్వాధీనం సిఐ అప్పలనాయుడు



లక్కవరపు కోట డిసెంబర్ 26 (ప్రభాతవార్త)

మండలంలో 2023 అలాగే 2025లో జరిగిన పలు చోరీలతో సంబంధం వున్నా ఇద్దరు వ్యక్తుల్ని పట్టుకొని వారి నుంచి చోరీ సొత్తు (బంగారం వెండి )వస్తువులు స్వాధీనం చేసుకున్నాము అని ఎస్ కోట రూరల్ సిఐ ఎల్ అప్పలనాయుడు తెలిపారు శుక్రవారం ఆయన ఎల్ కోట పోలీస్ స్టేషన్ లో విలేకరుల ముందు ఇద్దరు నిందితుల్ని ప్రవేశ పెట్టారు. సిఐ మాట్లాడుతూ విశాఖపట్నం అరకు ప్రధాన రహదారి పై రంగరాయ పురం గ్రామ వద్ద శుక్రవారం వాహనాలు తనిఖీ నిర్వహిస్తుండగా ఆటో లో ప్రయాణిస్తున్న ఇద్దరు వ్యక్తుల ప్రవర్తన అనుమాన స్పదంగా అనిపించిందని అని వారిని గట్టిగా నిలదీయగా పారి పోయేందుకు ప్రయత్నం చేయగా వారిని పట్టుకొని విచారించగా వీరికి పలు దొంగతనాలతో సంబంధం ఉందని తెలిసింది అని ఎల్ కోట మండలంలో గోల్డ్ స్టార్ జంక్షన్ లో2023 జూలై నెలలో జరిగిన చోరీకి అలాగే శ్రీరామ్ పురం గ్రామంలో 2024 ఆగస్టు నెలలో జరిగిన చోరీకి సంబంధం ఉన్నట్లు నిందితులు ఒప్పుకున్నారని ఈ సందర్భంగా వారి నుంచి 12 తులాలు బంగారం స్వాధీనం చేసుకున్నామని ఆయన తెలిపారు నిందితుల్లో ఒకరు విశాఖపట్నం జిల్లా పెందుర్తి మండలం కోటాన వాని పాలెం కి చెందిన ఉప్పులూరి ఉదయ్ భాస్కర్ అలాగే.చిరత శివ కస్పూరి నగర్ 2 కైలాసపురం కాల్నీగా పురం విశాఖపట్నం కి చెందిన వారిగా గుర్తించామని వీరి పలు పోలీస్ స్టేషన్ లలో కేసులు వున్నాయి అని ఇప్పటికే పలు మార్లు జైలుకు వెళ్లి వచ్చారు అని సి ఐ తెలిపారు నిందితులు పై కేసు నమోదు చేసామని అని కోర్ట్ లో హాజరు పరుస్తాము అని తెలిపారు ఈ సమావేశం లో ఎస్ ఐ నవీన్ పడాల్ సిబ్బంది పాల్గొన్నారు నిందితుల్ని పట్టుకోవడం లో చొరవ చూపిన సిబ్బంది ని సి ఐ అభినందించారు

## ఇంటర్ పాలిటెక్నిక్ కళాశాలల రీజనల్ క్రీడల్లో అవంతీస్ విద్యార్థులకు పతకాలు పంట




గరివిడి డిసెంబర్,26 ప్రభాతవార్త

ఇంటర్ పాలిటెక్నిక్ కళాశాలల రీజనల్ ఆటల పోటీల్లో గరివిడి అవంతీస్ సెయింట్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాల పాలిటెక్నిక్ విద్యార్థులు పతకాలు పంట పండించారు. స్పోర్ట్స్ అండ్ గేమ్స్ రెండింటిలోను కళాశాల విద్యార్థులు జయకేతనం ఎగుర వేసి రీజనల్ స్థాయిలో కళాశాల ఖ్యాతి నిలిపారు. విజయనగరం మహారాజా పాలిటెక్నిక్ కళాశాల ఆధ్వర్యంలో రీజనల్ స్థాయి స్పోర్ట్స్ అండ్ గేమ్స్ 202526 పోటీలు విజయనగరం పాలిటెక్నిక్ కళాశాల క్రీడా మైదానంలో 22 నుండి 24 వరకు నిర్వహించారు. పోటీల్లో గరివిడి అవంతీస్ ఇంజనీరింగ్ కళాశాల పాలిటెక్నిక్ విద్యార్థిని ఎస్.నోలిని షాట్ ఫుట్‌లో ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకుంది. అలాగే లాంగ్ జంప్‌లో జె.పాల్ ప్రథమ స్థానం,800 మీటర్ల పరుగు పందెంలో బి.షణ్ముక్ ఖాన్ ప్రథమ స్థానం,ట్రిపుల్ జంప్, హై జంప్‌ల్లో జి.నరసింహ ద్వితీయ స్థానం, 100.4 రిలేలో జె.పాల్,షణ్ముక్, కె.జీవన్‌కుమార్, ఎన్.జశ్వంత్ కుమార్‌లు ద్వితీయ స్థానాన్ని సాధించారు. అలాగే షటిల్ డబుల్స్ బాలికల విభాగంలో యు.శిరీష, వి.శ్రీదేవిలకు ద్వితీయ స్థానం పొందారు. కబడ్డీలో బాలుర విభాగంలో పి.రాజు జట్టు తృతీయ స్థానం, రిలే 400.4 బాలుర విభాగంలో ఎస్.పృథ్వీ, టి.గణేష్, ఎం.జశ్వంత్, వి.అజయ్‌లు తృతీయ స్థానాన్ని పొందారు. వాలీబాల్‌లో బాలుర విభాగంలో జీవన్ జట్టుకి ద్వితీయ స్థానం లభించింది. కోకో బాలికల విభాగంలో బి.పావని జట్టు ద్వితీయ స్థానం సాధించింది. వంద మీటర్ల పరుగు పందెంలో జె.పాల్ తృతీయ స్థానం కైవసం చేసుకున్నారు. కాగా విజేతలకు కళాశాల ప్రిన్సిపాల్ డా.జె.బాలభాస్కరరావు,వైస్ ప్రిన్సిపాల్ బి.వెంకట రమణ, పరిపాలనాధికారి గరికపాటి అనీల్ కుమార్, వ్యాయామ అధ్యాపకులు శంకరరావు, హేమ, సోంబాబు విభాగాధిపతులు అభినందించారు. విద్యతో పాటు క్రీడల్లో విద్యార్థులు రాణించాలని వారు కాంక్షి ంచారు.

## ఆదిత్య పాఠశాలలో ఘనంగా వీర బాల్ దివస్ వేడుకలు

నెల్లిమర్ల, డిసెంబర్ 26, ప్రభాతవార్త



పట్టణంలోని శ్రీ ఆదిత్య పాఠశాలలో శుక్రవారం వీర బాల్ దివస్ కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమాన్ని నెల్లిమర్ల శ్రీ ఆదిత్య పబ్లిక్ స్కూల్ యాజమాన్యం, చిన్న మాంబ యువజన సంఘం సంయుక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు రాజేష్ వర్మ, మండల అధ్యక్షులు మైపాడు ప్రసాదు పాల్గొన్నారు. రాజేష్ వర్మ మాట్లాడుతూ సిక్కు మత గురువు గురు గోవింద్‌సింగ్ పెద్ద కుమారుడు, రెండవ కుమారుడు చమ్‌కౌర్ యుద్ధంలో అమరుల య్యారని, చిన్న కుమారులు ఇద్దరు ఇస్లాం మతం స్వీకరించడానికి నిరాకరించి, మొఘల్ గవర్నర్ చేత గోడలో సజీవ సమాధి చేయబడ్డారని వివరించారు. వారి త్యాగం, న్యాయం, ధర్మం కోసం నిలబడేం దుకు తరతరాలకు స్ఫూర్తినిస్తాయని తెలిపారు. వారి వీరమరణానికి గుర్తుగా, భారత ప్రభుత్వం డిసెంబర్ 26ను వీర్ బాల్ దివస్ (వీర్ బాల్ దివాస్)గా ప్రకటించిందని రాజేష్ వర్మ పేర్కొన్నారు. 2022 నుండి ఈ దినోత్సవాన్ని జరుపుకోవడం ప్రారంభమైందని తెలిపారు. ఈ వీరమరణం సిక్కు చరిత్రలో అత్యంత పవిత్రమైన విషాదకరమైన సంఘటనలలో ఒకటిగా పరిగణించబడుతుందన్నారు. తరతరాలుగా ధైర్యానికి, మతపరమైన గౌరవానికి చిహ్నంగా నిలిచిందని అన్నారు. బిజెపి మండల కమిటీ అధ్యక్షులు ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి భారతీయ సాంప్రదాయ సంస్కృతులను పాటించాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. పాఠశాల డైరెక్టర్ డా.వి.సూరిబాబు, ప్రిన్సిపాల్ అమృత, బిజెపి పార్టీ జిల్లా ఉపాధ్యక్షురాలు దోమ కామేశ్వరి,రాజాన రమణ వీరబాల దివాస్ ఎగ్జిబిషన్ ఇంచార్జ్ బూసరి గౌరీ శంకర్, సోషల్ మీడియా ఇన్చార్జ్ బొబ్బాది సాయి, సీనియర్ నాయకులు సురాలసూర్యనారాయణ, మోహన్ రావు. కృష్ణారావు. నారాయణమూర్తి. నాగార్జున. డి.శ్రీను, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యతోపాటు క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వాలి



బొండపల్లి, డిసెంబర్ 26,ప్రభాతవార్త

విద్యార్థులు విద్యతోపాటు క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వాలని స్థానిక ఎస్సై యు మహేష్ అన్నారు. మండలంలోని గొల్లుపాలెం గ్రామంలో శుక్రవారం జిల్లా స్థాయి క్రికెట్ పోటీలను ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఎస్సై మహేష్ మాట్లాడుతూ క్రీడలతో మానసిక ఉల్లాసం ఏర్పడుతుందన్నారు. గ్రామస్థాయిలో క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ప్రశాంత వాతావరణంలో పోటీలు జరిగేలా చూడాల్సిన బాధ్యత నిర్వాహకులపై ఉందన్నారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలకు చోటివ్వరాదన్నారు. క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో పోటీలలో పాల్గొనాలన్నారు. సర్పంచ్ రమణమ్మ, స్థానిక నాయకులు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## సంతలో మౌలిక సదుపాయాలు మెరుగుపరచాలి..



దత్తిరాజేరు, డిసెంబర్ 26, ప్రభాతవార్త

పశువులకు సంతలో మౌలిక సదుపాయాలు మెరుగుపరచాలని డిప్యూటీ ఎంపీడీవో మనోరమ అన్నారు శుక్రవారం పంచాయతీ కార్యదర్శి సమక్షంలోసంతలో వివిధ శాఖ అధికారులతో సర్పంచ్ అధ్యక్షతన సంత నిర్వాణకు అనుమతి కోసం కమిటీ సభ్యుల సమావేశం నిర్వహించారు మండల పంచాయతీ అధికారి మాట్లాడుతూ సంత పర్యవేక్షణ కమిటీ సభ్యులు మూడు నెలలకు ఒక్కసారి సమావేశాన్ని ఏర్పాటు చేయాలన్నారు ప్రతి శనివారం సంతలో జరుగు దృశ్యాలను వాట్సాప్ ద్వారా కమిటీ సభ్యులకు తెలియజేయాలన్నారు గత సమావేశంలో కమిటీ సభ్యులు సంతలో కావలసిన షెడ్లు రాంపులు నీటి కుండి సదుపాయాలను మెరుగుపరచాలన్నారు సంతకు వచ్చిన అమ్మిన పశువులు గొర్రెలు మేకలు రైతులు వివరములు రికార్డుల నమోదు చేయాలన్నారు పశువుల అక్రమ రవాణా జరక్కుండా చూడాలనిపోలీస్ శాఖ తెలియజేశారు 2025 26 ఆర్థిక సంవత్సరం మార్కెట్ రెన్యువల్ ఫీజు గ్రామపంచాయతీకి చెల్లించాలని కమిటీ సభ్యులు ఆదేశించడం జరిగింది ప్రతి శనివారం సంత జరిగేటప్పుడు రోడ్డుపై ట్రాఫిక్ నిబంధనలు గురు కాకుండా నో పార్కింగ్ బోర్డు ఏర్పాటు చేయాలని పోలీసులు ఆదేశించారు మార్చి 31తో సంత లైసెన్స్ అనుమతులు పూర్తయినందున కొత్త అనుమతుల కోసం కమిటీ సభ్యుల ఆమోదంతో లైసెన్స్ రెన్యువల్ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఉష ఆర్ఐ నారాయణరావు పశువైద్యాధికారి అవినాష్ ఏఎస్ఐ సంత నిర్వాహకులుతదితరులు పాల్గొన్నారు.

## బాడ్మింటన్ ఛాంపియన్ ప్రేమ్‌చంద్‌ను అభినందించిన ఎమ్మెల్సీ



శృంగవరపుకోట,డిసెంబర్26,ప్రభాతవార్త

బాడ్మింటన్ చాంపియన్ ప్రేమ్ చంద్‌ను ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు అభినందించారు. శుక్రవారం ఎస్.కోటలో పుణ్యగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంకు వచ్చిన ఆయనను ఎమ్మెల్సీ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పీడీ పి.శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రమదావశాత్తు కాలు జారి వృద్ధుడు మృతి..

కొత్తవలస,డిసెంబర్ 26, ప్రభాతవార్త



మండలంలోని కొత్తవలస జంక్షన్ల సుక్రువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో నిమ్మలపాలెం గ్రామానికి చెందిన సంపర్తి పెద్ద రాము (65) అనే వృద్ధుడు ప్రమాదవశాత్తు కాలుజారి మృత్తి చెందాడు. మృతుడు ఎస్.కోట వెల్లే బస్సు ఎక్కుతుండగా కాలు జారి బస్సు, వెనక చక్రం భాగంలో ప్రమాదవశాత్తు పడిపోవడం వలన రాము మృత్తి చెందేడు. మృతుడు భార్య అప్పలకొండ ఇచ్చిన ఫిర్యాదుపై సంఘటన స్థలానికి స్థానిక సిహెచ్ షణ్ముఖరావు, ప్రసాద్‌రావు వెళ్లి సంఘటన స్థలాన్ని పరిశీలించి, కేసు నమోదు పరిచి ప్రమాదం గల కారణాలను దర్యాప్తు చేస్తున్నారు.

## దీర్ఘకాలిక రోగుల ఆరోగ్యాన్ని పర్యవేక్షించాలి: ఎన్.సి.డి పిఓ డాక్టర్ జగన్ మోహన్



పార్వతీపురం,డిసెంబర్26, ప్రభాతవార్త

దీర్ఘకాలిక రోగుల ఆరోగ్యాన్ని ఎప్పటికపుడు పర్యవేక్షణ చేయాలని జిల్లా ఎన్.సి.డి ప్రోగ్రాం అధికారి డా.టి.జగన్ మోహనరావు అన్నారు. బూర్జ హెల్త్!!వెల్నెస్ కేంద్రాన్ని శుక్రవారం ఆకస్మికంగా సందర్శించారు. కేంద్రంలో ఆరోగ్య సేవలపై, ఒపి, హెల్త్ సర్వే రికార్డులు తనిఖీ చేశారు. ప్రతీ ఆరోగ్య సమస్యను స్పష్టంగా నమోదు చేయాలన్నారు. దీర్ఘకాలిక రోగుల చికిత్సా వివరాలు పరిశీలించారు. వైద్య పరీక్షలకు వచ్చిన వారితో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తుల ఆరోగ్యం ప్రతీ నెలా ఏ మేరకు మెరుగు పడుతుందో దృష్టి సారించాలన్నారు. ప్రస్తుతం కొనసాగుతున్న అసంక్రమిత వ్యాదుల సర్వే (విదిదీ4.వీ) జరుగుతున్న తీరు, ఆన్లైన్ నమోదు పరిశీలించారు. రక్తపోటు, మధుమేహం, క్యాన్సర్ మొదలగు దీర్ఘకాలిక రోగ లక్షణాలు గుర్తించి సకాలంలో వ్యాధి నిర్ధారణ, చికిత్సా అందేలా కార్యాచరణ చేయాలన్నారు. ముఖ్యంగా క్యాన్సర్ లక్షణాలు గుర్తించడంలో ప్రత్యేక దృష్టి సారించి, నిర్దేశిత లక్ష్యాలను అధిగమించాలని ఆదేశించారు. కేంద్రంలో మందుల లభ్యత పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ గాయిత్రి, ఆశ కార్యకర్త తదితరులు ఉన్నారు.

## నీలపు అప్పల రామిరెడ్డికి నూతన బాధ్యత

భోగాపురం (ప్రభాత వార్త )



విజయనగరం జిల్లా పార్లమెంట్ అధికార ప్రతినిధిగా నీలాపు అప్పల రామిరెడ్డిను నియమించినందుకు ఏపీ మార్కెఫెడ్ చైర్మన్ !! నెల్లిమర్ల టీడీపీ ఇంచార్జి కర్రోతు బంగారాజుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తనను ప్రోత్సహించి మార్గనిర్దేశం చేసిన భోగాపురం మండల, నాలుగు మండలాల టీడీపీ నాయకులు, కార్యకర్తలకు కూడా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ప్రజాదర్బార్ లో శుక్రవారం నాడు కర్రోతు బంగారాజు మరియు టీడీపీ నాయకులు , కార్యకర్తలు ఘనంగా సన్మానం చేస్తారని.ఈ సందర్భంగా నీలపు అప్పల రామిరెడ్డి మాట్లాడుతూ ప్రజాసేవే పరమావధి, పార్టీని మరింత ముందుకు తీసుకెళ్లేలా నా బాధ్యతను నిబద్ధతతో నిర్వహిస్తానని తెలిపారు.

## కూటమి హయాంలో నియోజకవర్గం అభివృద్ధి. మండల టిడిపి అధ్యక్షులు గూడేపు యుగంధర్



పాచిపెంట, డిసెంబర్ 26, ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వం వచ్చిన 18 నెలల్లో సాలూరు నియోజక వర్గంలో అభివృద్ధి పరుగులు తీస్తోందని పాచిపెంట మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు గూడేపు యుగంధర్ స్పష్టం చేశారు. శుక్రవారం మండల కేంద్రమైన పాచిపెంట గ్రామం దేశం పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ స్త్రీ శిశు సంక్షేమ శాఖ, గిరిజన శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి బాధ్యతలు చేపట్టిన నుంచి సాలూరు నియోజకవర్గంలో గల పాచిపెంట సాలూరు మెంటాడ మండలాలు అభివృద్ధిలో పరుగులు తీస్తున్నాయ న్నారు. ముఖ్యంగా పాచిపెంట మండలం అన్ని రంగాలలో శరవేగంగా అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. ఇటీవల మంత్రి సంధ్యారాణి కృషితో సరాయివలస ఆశ్రమ పాఠశాలలో డార్మెటరీ నిర్మాణం నిమిత్తం నాలుగు కోట్ల రూపాయలు ప్రభుత్వం మంజూరు చేసిందని ఆయన వెల్లడించారు. అలాగే గిరిజన ప్రాంతాల అభివృద్ధి నిమిత్తం డోలీలు మోత లేకుండా పూడి నుంచి పనుకువలస గిరిజన గ్రామానికి రహదారి నిర్మాణం కోసం మూడు కోట్ల రూపాయలతో నిర్మాణం జరుగుతుందని అలాగే పాంచాలి నుండి కూనం బందవలస గిరిజన గ్రామానికి మూడున్నర కోట్ల రూపాయలతో నాబార్డ్ నిధులు మంజూరైనట్టు ఆయన తెలిపారు. పల్లె పుష్కరిణి ద్వారా పాంచాలి శివాలయం అభివృద్ధి నిమిత్తం 40 లక్షలు రూపాయలు మంత్రి మంజూరు చేసినట్లు తెలిపారు. అలాగే పనుకు వలస, అడ్డు రోడ్డు నుంచి విశ్వనాథపురం మీదుగా గడి వలస వరకు 3.5 కోట్ల రూపాయలు రహదారి నిర్మాణం కోసం నిధులు మంజూరు చేసినట్లు, ఆ పనులు సంక్రాంతి పండగ తర్వాత ప్రారంభిస్తారని ఆయన తెలిపారు. పద్మాపురం జంక్షన్ నుంచి కొంతాము గిరిజన గ్రామం వరకు రహదారి అభివృద్ధి నిమిత్తం 3.5 కోట్ల రూపాయలు మంజూరైనట్లు తెలిపారు. పెద్దగెడ్డ కుడి కాలువ సమీపంలో పైపులైను ద్వారా మంచినీటి సౌకర్యం నిమిత్తం ప్రత్యేక పథకం నిర్మాణం కోసం 65 కోట్ల రూపాయలు ప్రభుత్వం మంజూరు చేసిందని పనులు ప్రారంభిస్తారని పై పనులు మంజూరు పట్ల మంత్రి కృషి ప్రశంసనీయమని ఆయన కొనియాడారు. సాలూరు మార్కెట్ కమిటీ చైర్మన్ ముఖీ సూర్యనారాయణ మాట్లాడుతూ సాలూరు నియోజకవర్గం అభివృద్ధి పథంలో నడుస్తుందని మంత్రి సంధ్యారాణి అభివృద్ధికి నడుము కట్టారని 200 కోట్ల రూపాయలతో రహదారులు నిర్మాణం చేపట్టారని, రైతు సేవ కేంద్రాలు నిర్మాణం చేపట్టారని పలు రకాల ప్రహరీ నిర్మాణాలు జరిగాయని ఏడాదిన్నర కాలం పాటు సాలూరు నియోజకవర్గం అభివృద్ధి పరుగులు తీస్తోందని పేర్కొన్నారు. అభివృద్ధికి కేరాఫ్ మంత్రి అని కొనియాడారు. తెలుగుదేశం పార్టీఅధ్యక్షులు విషయంలో కొంత మంది రకరకాలుగా అనుమానాలు వ్యక్తం చేస్తున్నారని,, ఎవరేమి అనుకున్నా అధిష్టానం నిర్ణయమే శిరోధార్యమని.. తుది నిర్ణయమని పాచి పెంట మండల పార్టీ అధ్యక్షులు గూడెపు యుగంధరే అని స్పష్టం చేశారు.మరొక ముఖ్య విషయం ఏమిటంటే రానున్న స్థానిక ఎన్నికలలో ప్రజలంతా మన వైపే ఉన్నారని మనం బలపరిచిన అభ్యర్థులు అత్యధిక మెజార్టీతో గెలుపొందుతారని స్పష్టం చేశారు. పార్టీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు కృషి చేయాలని కోరారు. పార్టీ ఉపాధ్యక్షులు కొత్తల పోలినాయుడు, ప్రధాన కార్యదర్శి మతల బలరాం, యూత్ అధ్యక్షులు చల్ల కనకరావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పూసర్ల నర్సింగరావు, పిఎసిఎస్ అధ్యక్షులు మజ్జారావు, ఎస్సీ సెల్ అధ్యక్షులు కొండంగి చిరంజీవి, ఎం.పీటీసి ఉమా, జనసేన పార్టీ ప్రతినిధి కార్యకర్తలు, హాజరయ్యారు.

## యు.టి.ఎఫ్ నెల్లిమర్ల మండల కార్యవర్గ ఏకగ్రీవ ఎన్నిక



నెల్లిమర్ల, డిసెంబర్ 26, ప్రభాతవార్త

యుటిఎఫ్ నెల్లిమర్ల మండల కమిటీ అధ్యక్షుడిగా మద్దిల సత్యనారాయణ ఎన్నికయ్యారు. జిల్లా కార్యదర్శి పతివాడ త్రినాధ్ ఆధ్వర్యంలో నెల్లిమర్లలో శుక్రవారం నిర్వహించిన యుటిఎఫ్ నెల్లిమర్ల మండల కార్యవర్గ ఎన్నికలకు జిల్లా అధ్యక్షులు కె.శ్రీనివాసరావు ఎన్నికల అధికారిగా వ్యవహరించి మండల కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా గాడు పరమేశ్వరరావు, అధ్యక్షులుగా మద్దిల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శిగా జి.పి నాయుడు(మధు),సహాధ్యక్షులుగా ఎస్. రాజేంద్ర ప్రసాద్, ఆర్.చంద్రకళ కోశాధికారిగా సుంకరి చలపతిరావు ఎన్నికైనట్లు వారు తెలిపారు.ఆడిట్ కమిటీ కన్వీనర్‌గా బి.రామారావు, సిపి యస్ కన్వీనర్‌గా కె.సత్తిబాబు ఎన్నికయ్యారు.ఎన్నికైన నూతన కమిటీని జిల్లా అధ్యక్షులు కె.శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శులు పతివాడ త్రినాధ్, పొట్నూరు వాసుదేవరావు అభినందించారు.

## జిల్లా కలెక్టర్ కి వైద్య ఆరోగ్యశాఖ అభినందన.. ఇది అందరి విజయమన్న కలెక్టర్

పార్వతీపురం, డిసెంబర్ 26, ప్రభాతవార్త



పాఠశాలల్లో ముస్తాబు కార్యక్రమం ప్రారంభించి, జిల్లాకు ఎంతో గుర్తింపు తీసుకువచ్చిన జిల్లా కలెక్టర్ డా.ఎన్.ప్రభాకరరెడ్డిని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.ఎస్.భాస్కరరావు తన వైద్య బృందంతో శుక్రవారం కలెక్టరేట్‌లో పూలమాల, దుశ్శాలువలతో ఘనంగా సత్కరించారు. డిఎంహెచ్ఓ మాట్లాడుతూ ముస్తాబు కార్యక్రమం ఆరోగ్యం రీత్యా ఎంతగానో దోహదపడుతున్నదనీ, అనారోగ్య సమస్యలు తగ్గుముఖం పడుతున్నాయని అదే విధంగా కలెక్టర్ ప్రవేశపెట్టిన మా ఊరికి మలేరియా వచ్చింది ఖీ కార్యక్రమంతో జిల్లాలో మలేరియా కేసులు చాలా వరకు తగ్గాయని ప్రజల్లో అవగాహన పెరిగిందని అన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ ఈ విజయం అందరి కృషి ఫలితం అని, ఇదే స్ఫూర్తితో సమష్టిగా పని చేస్తూ వ్యాదుల నియంత్రణపై దృష్టి సారించి, మెరుగైన వైద్య సేవలు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ కె.వి.ఎస్ పద్మావతి, ప్రోగ్రాం అధికారులు టి. జగన్ మోహనరావు, పి.ఎల్. రఘుకుమార్, ఎమ్. వినోద్ కుమార్, సూర్య కౌశిక్, ఏపి ఎన్జీఓ జిల్లా అధ్యక్షుడు జివిఆర్ఎస్ కిషోర్, నేత్ర వైద్య అధికారి నగేష్ రెడ్డి, డెమో గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనులకు రగ్గులు పంపిణీ..



శృంగవరపుకోట,డిసెంబర్26,ప్రభాతవార్త

మండలంలోని మూల బొడ్డవరలో కీర్తి శేషులు ఆల్తి సన్నిబాబు జ్ఞాపకార్థం వంద మంది గిరిజనలకు శుక్రవారం రగ్గులు పంపిణీ చేశారు. గ్రామ పెద్దలు దేవాపురపు సన్యాసి దేముడు, ఆల్తి బాబురావు,దేవాపురపు నాగేష్,శంకర్,పి.అప్పారావు, వైసీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఎమ్మెల్యే

బొబ్బిలి డిసెంబర్ 26 ప్రభాతవార్త



బొబ్బిలి పట్టణ పరిధిలో నేడు ఎమ్మెల్యే ఆర్ వి ఎస్ కే రంగారావు ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించారు. శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రజా సమస్యలు సత్వరమే పరిష్కరించే విధంగా ప్రతి అధికారి పనిచేయాలని మున్సిపల్ వివిధ శాఖ అధికారులకు తనదైన శైలిలో ఆదేశించారు. వివిధ శాఖ అధికారుల ద్వారా ఇటీవల వచ్చిన విన్నపాలను తెలుసుకొని వాటి పరిష్కారానికి మీరు ఏం చర్య తీసుకున్నారని వారిని అడిగి తెలుసుకున్నారు అనంతరం బేబీ నాయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కె ప్రభుత్వ ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమం అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి పెద్దలు ఇచ్చిన అర్జీలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆదేశించారు విద్యుత్ శాఖ నుంచి ఎక్కువ అర్జీలు రాగా ఒకటి రెండు వారాలు గడువులో ఈరోజు గ్రీవెన్స్కి వచ్చిన 87 అర్జీలను పరిష్కారం చేయాలని విద్యుత్ శాఖను ఆదేశించారు జిల్లా రాష్ట్ర స్థాయిలో ఉన్న అర్జీలకు కొంత సమయం పడుతుందని అన్నారు. రెవెన్యూ ఆరోగ్య ఐసిడిఎస్ పోలీస్ శాఖ ఇరిగేషన్ శాఖ గృహ నిర్మాణ శాఖ తదితరులు పాల్గొన్నారు. మున్సిపల్ కమిషనర్ విజయలక్ష్మి చైర్మన్ ఆర్ శరత్‌బాబు శాఖ అధికారులు పాల్గొన్నారు

## పీకోనవలసలో పారిశుధ్యంపై నిరక్ష్యం వహించిన సచివాలయం సిబ్బందికి నోటీసులు..డు.మా.పిడి



పాచిపెంట,డిసెంబర్ 26 ప్రభాతవార్త

పారిశుధ్యంపై ప్రజలకు అవగాహన కల్పించడంలో సచివాలయం సిబ్బంది నిరక్ష మ్హిల్లాంచినందుకు పికోనవలస సచివాలయం సిబ్బందికు చర్యలు తీసుకోవాలని డుమా పిడి రామచంద్రరావు ఎంపీడీవో బివిజె పాత్రోకి ఆదేశాలు జారీ చేశారు. ఆ మేరకు ఎంపీడీవో సచివాలయం సిబ్బందికు సోకు నోటీసు అందజేశారు. క్లీన్ అండ్ గ్రీన్ వాట్సప్ గవర్ణన్స్‌లో భాగంగా శుక్రవారం మండలంలో పీకోనవలస గ్రామాన్ని డుమాపిడి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాలను సిబ్బంది బేఖాతారం చేశారని సిబ్బందిపై ఆవేదన వ్యక్తం చేశారు.

## అంగన్‌వాడీల సాధికారతకు ప్రభుత్వం కట్టుబడి ఉంది : ఎమ్మెల్యే లోకం నాగ మాధవి

భోగాపురం( ప్రభాతవార్త )

అంగన్‌వాడీ కార్యకర్తల సేవలు అభినందనీయమని, వారిని సాంకేతికంగా బలోపేతం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని నెల్లిమర్ల శాసనసభ్యురాలు శ్రీమతి లోకం నాగ మాధవి పేర్కొన్నారు. శుక్రవారం భోగాపురం మండలంలోని ఐసీడీఎస్ (۱దిదీళీ) కార్యాలయంలో నిర్వహించిన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అందులో భాగంగా భోగాపురం అంగన్వాడీ కార్యాలయంలో పని చేస్తున్న టీచర్లకు 5బి స్మార్ట్ ఫోన్ల పంపిణీ చేశారు.అంతేకాకుండా మినీ అంగన్‌వాడీలుగా ఉండి మెయిన్ అంగన్‌వాడీలుగా పదోన్నతి పొందిన కార్యకర్తలకు ఎమ్మెల్యే గారు నియామక ఉత్తర్వులను అందజేసి అభినందనలు తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ చిన్న పిల్లల ఆరోగ్యం, గర్భిణీ స్త్రీల పోషణ విషయంలో అంగన్‌వాడీల పాత్ర కీలకమని కొనియాడారు. ఐసీడీఎస్ అధికారులు, ఎన్డీయే కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

## మున్సిపాలిటీలో పందులు విచ్చలవిడిగా సంచరిస్తే చర్యలు తప్పవు: కమిషనర్ రామచంద్రరావు



రాజాం, డిసెంబర్ 26, ప్రభాతవార్త

రాజాం మున్సిపాలిటీ పరిధిలో ఉన్న పలు వీధుల్లో విచ్చలవిడిగా స్వైర విహారం చేస్తున్న పందులు అనే శీర్షికను వార్త దినపత్రికలో ప్రచురించగా వెంటనే మున్సిపల్ కమిషనర్ రామచంద్ర రావు స్పందించి పందులు యజమానులను పిలిచి సమావేశం ఏర్పాటు చేశారు. పందుల యజమానులతో కమిషనర్ మాట్లాడుతూ మున్సిపాలిటీలో ఇప్పటినుంచి ఒక ఒక్క వీధిలో నైనా పందులు సంచ రిస్తే ఉపేక్షించే పరిస్థితి లేదని తెలిపారు.అలా లేనియెడల మళ్లీ అవి సంచరిస్తూ పట్టుబడితే వాటిని పట్టుకొని దూర ప్రదేశాలలో విడిచిపెట్టడం జరుగుతుందని తెలిపారు. అలాగే యజమానులు ముఖ్యంగా తమ పందులను ప్రత్యేక ప్రదేశాలలో మాత్రమే పెట్టుకొని, పెంచుకోవాలని సూచించారు.ఈ సమావేశంలో కమిషనర్‌తో పాటు, శానిటేషన్ ఇన్స్పెక్టర్, సూపర్వైజర్లు మిగతా సిబ్బంది పాల్గొన్నారు.

## మత్స్యకారుడు కర్రి విశ్వనాధం కుటుంబానికి రూ.50 వేల ఆర్థిక సాయం

కవిటి, (ప్రభాతవార్త)



్ర మండలం కొత్తపాలెం గ్రామానికి చెందిన మత్స్యకారుడు కర్రి విశ్వనాధం (34) ఇటీవల చేపలవేటకు వెళ్లి వల వేస్తున్న సమయంలో కాలుజారి సముద్రంలో పడి మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ విషాద ఘటనతో కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయింది. ఈ నేపథ్యంలో మానవత్వంతో స్పందించిన పాండవ తారకేశ్వరరావు, బైపిల్లి మోహన్ రావు, ముత్తి కాశీరావు, ఉప్పాడ తులసయ్యలు తమ వంతు సాయంగా నలుగురు కలిసి రూ.50,000/ నగదు ఆర్థిక సాయాన్ని మృతుడి కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అనుకోని ప్రమాదంలో కుటుంబ పెద్దను కోల్పోయిన విశ్వనాధం కుటుంబానికి ఇది చిన్న సహాయమే అయినప్పటికీ, ధైర్యంగా ముందుకు సాగాలని ఆకాంక్షి ంచారు. అలాగే ఇటువంటి కష్టకాలంలో

## అందరూ ముందుకు వచ్చి బాధిత కుటుంబానికి తోడ్పాటు అందించాలని వారు పిలుపునిచ్చారు..

### విద్యార్థినిపై దాడి చేయడం అమానుషం ప్రెస్ మీట్ నిర్వహించిన వాబయోగి మెలియాపుట్టి

బందపల్లి, (ప్రభాతవార్త)

గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న పదవ తరగతి విద్యార్థినిపై అక్కడ పనిచేస్తున్న ఫిజికల్ డైరెక్టర్ కళ్యాణి భర్త రామచంద్రరావు దాడికి తగబడినట్లు ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. అయితే ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ఆ వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర సంక్షేమ పరిషత్తు అధ్యక్షుడు వాబయోగి అన్నారు. విద్యార్థి కుటుంబానికి న్యాయం జరగాలని దిశగా గిరిజన సంఘాలతో పోరాటం చేస్తామని అన్నారు. శుక్రవారం మెలియాపుట్టి తాసిల్దార్ కార్యాలయం ఆవరణలో ప్రెస్ మీట్ నిర్వహించారు. దీని ద్వారా అధికారులకు, పాలకులకు తక్షణమే ఈ చర్య పై దృష్టి సారించి కారకుడిని అరెస్టు చేయకపోతే సహించేది లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తూ.. గిరిజన విద్యార్థి పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తూ దొంగతనం అంటగట్టి, వ్యవస్థను చేసి అవమానించి దాడి చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ఆయనతోపాటు మండల ఆదివాసీ సంఘం అధ్యక్షుడు గణేష్, తదితరులు పాల్గొన్నారు

## ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తప్పవు

### వ్యవసాయ శాఖ జిల్లా అధికారి త్రినాధరావు



రణస్థలం, డిసెంబర్ 26 ప్రభాతవార్త

ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని వ్యవసాయ శాఖ జిల్లా అధికారి కె త్రినాధరావు హెచ్చరించారు. మండలంలో కమ్మసిగడాం ఎరువుల దుకాణాన్ని ఆయన శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎరువులు దుకాణం ముందు ఎరువులు నిల్వ, వాటి ధరలు సూచక పట్టికను ప్రతీరోజు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. అనంతరం ఆయన బిల్ బుక్, స్టాక్ వివరముల రిజిస్టర్ ను తనిఖీ చేశారు. ఎరువులు ధరలు నియంత్రణలో లేకపోతె చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ రబీ సీజన్లో మండలానికి 1100టన్నులు యూరియాను ఇప్పటికే ఇవ్వడం జరిగిందని, మరో విడత పంపిణీకి స్టాక్ తొందర్లో వస్తుందని అందువలన రైతులు యూరియా కొరత ఏర్పడిందన్న అపోహకు గురికావద్దని ఆయన సూచించారు వేల్పూరాయి రైస్ మిల్ తనిఖీ...మండలంలో ని వేల్పురాయి రైస్ మిల్లు వ్యవసాయ శాఖ జిల్లా అధికారి కె త్రినాధరావు తనిఖీ చేశారు. ధాన్యం కొనుగోలు విధానంపై ఆరా తీశారు. మిల్లర్లు రైతులకు ఎటువంటి ఇబ్బంది కలుగకుండా కొనుగోలు సక్రమంగా జరిగేలా చూడాలని ఆదేశించారు. అనంతరం ఆయన వేల్పూరాయి రైతు సేవా కేంద్రం నందు ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి, ధాన్యం కొనుగోలులో తేమ శాతాన్ని సరిగా చూసుకొని, రైతులు ఎటువంటి ఇబ్బంది కలగకుండా, కొనుగోలు కేంద్రాన్ని నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. ..ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి డి విజయ భాస్కర్, విఏఏ ప్రశాంత్ పాల్గొన్నారు. .

## ఘనంగా వీర్ బాల్ దివస్ వేడుకలు

రణస్థలం , డిసెంబర్ 26 ప్రభాతవార్త



మండల కేంద్రం గరికిపాలెం అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం వీర్ బాల్ దివస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో రణస్థలం ఐసీడీఎస్ పీఓ రూపలత మాట్లాడుతూ బాబా జోరావర్ సింగ్ జీ, బాబా ఫతే సింగ్ జీ అసాధారణ ధైర్య సాహసాలను సాహసోపేతమైన పోరాట వీరులని వారి త్యాగాలు చిరస్మరణీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్లు టీ మంగమ్మ, శరణ్య, అంగన్వాడీ కార్యకర్త రూపసుధ, సిబ్బంది హేమలత పాల్గొన్నారు,

## ఆసుపత్రిలో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శ్రీకారం


ఇచ్ఛాపురం, డిసెంబరు 26,ప్రభాత వార్త



ఇచ్ఛాపురం ప్రభుత్వ సామాజిక ఆసుపత్రిలో పలు అభివృద్ధి పనులకు ప్రభుత్వ విప్ మరియు ఎమ్మెల్యే బెందాలం అశోక్ శ్రీకారం చుట్టారు. మున్సిపాలిటీలో నూతనంగా స్థాపిస్తున్న, టైం అండ్ టార్గెట్ వెల్డింగ్ ఇన్స్టిట్యూట్‌ను ప్రారంభించారు. మరియు సామజిక ఆసుపత్రిలో పోస్టుమార్టం భవనానికి శంకుస్థాపన చేశారు. రూ 12.50 లక్షలతో నూతన జనరేటర్ మరియు రూ18 లక్షలతో అల్ట్రా సౌండ్ పరికరాన్ని ప్రారంభోత్సవ చేశారు.కార్యక్రమం లో రాష్ట్ర రెడ్డిక కార్పొరేషన్ ఛైర్మన్ కొండ శంకర్ రెడ్డి, ఆసుపత్రి సూపరెండేంట్ పతిర్ల దేవేందర్ రెడ్డి,జనసేన నాయకులు దాసరి రాజు అధ్యక్షుడు పత్రి తవి టయ్య, కోటి ఆసి లీలా రాణి,జానీ, పద్మనాభం, డిల్లీ రావు లుపాల్గొన్నారు మరియు ఈ కార్యక్రమం లో కూటమి నాయకులు కార్యకర్తలు, కౌన్సెలర్ లు, ఇంచార్జి కౌన్సిలర్ లు ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## సీతంపేటలో కిడ్నీ కేర్ కేంద్రం సిద్ధం

సీతంపేట డిసెంబర్26 ప్రభాతవార్త




మ్తండల కేంద్రమైన సీతంపేట ఏరియా ఆసుపత్రిలో కిడ్నీ రోగులకు మెరుగైన డయాల్సిస్ చేయాలనే ఉద్దేశంతో కేర్ సెంటర్ ను ఏర్పాటు చేశారు. కిడ్నీ రోగులకు దూర భారం తగ్గి స్థానికంగానే డయాలసిస్ చేసుకునే అవకాశం ఉండనున్నది. ఇప్పటికే దీనికి సంబంధించి యంత్రాలు తీసుకురాగా వీటిని ఏర్పాటు చేసే టెక్నీషియన్ వచ్చి యంత్రాలు బిగించవలసిన ఉంది. డయాలసిస్ సెంటర్ రూములు కూడా సిద్ధం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత స్థానిక ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ ఆసుపత్రి పనులు సరి వేగంగా జరగడానికి నిధులు కొరత లేకుండా పనులు జరిగే విధంగా దృష్టి సారించారు. ఏరియా ఆసుపత్రి సమీపంలోనే సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణ పనులు కూడా సరి వేగంగా చేపడుతున్నారు. 2026 సంవత్సరంలో పూర్తిస్థాయిలో పనులు పూర్తి చేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేస్తున్నారు. ఫిబ్రవరి నెల మొదటి వారంలో ఆసుపత్రి పూర్తిస్థాయి రోగులకు అందుబాటులోకి రానున్నది. ఈ విషయం ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ శ్రీనివాసరావు వద్ద ప్రస్తావించగా నిర్మాణ పనులు సరి వేగంగా చేపట్టడం జరుగుతుందని డయాలసిస్ కేంద్రం. అందుబాటులోకి రానున్నట్లు ఆయన తెలిపారు

## ఎగ్జిబిషన్కు తీసుకువెళ్లిన పిండి మిల్లు తిరిగి ఇప్పించండి

సీతంపేట డిసెంబర్26 ప్రభాతవార్త

ఎగ్జిబిషన్ పేరుతో సిసి. సిఎఫ్ తీసుకువెళ్లిన విడివికే కు చెందిన పిండి మిల్లు తిరిగి ఇప్పించాలని హిరమండలం మండలం కలట గ్రామానికి చెందిన దశంపురం జయ శుక్రవారం ఐటిడిఏ లో నిర్వహించే ప్రజా గ్రీవెన్స్ లో పిఓ పవర్ స్వప్నల్ కు వినత పత్రం అందజేశారు. సీతంపేట మండలం కోతం గ్రామానికి చెందిన సవర రాజేష్ టాక్టర్ లోను ఇప్పించాలని. జలుముగూడకు చెందిన సిమ్మయ్య గొర్రెలలోను ఇప్పించాలని కోరారు. ఈ ప్రజా గ్రీవెన్స్ లో ఏడు వినతులు వచ్చినట్లు పిఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన అధికారులు హాజరయ్యారు

## సంక్షోభంలో సాగు టీడీపీ నిరక్ష్యానికి ఇది నిలువుటద్దం

### మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి




పాతపట్నం, డిసెంబర్26 ప్రభాతవార్త

రాష్ట్రంలో టీడీపీ కూటమి ప్రభుత్వ పాలనలో వ్యవసాయ రంగం తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయిందని, ఇచ్చిన హామీలను అమలు చేయకుండా సిఎం చంద్రబాబు నాయుడు డైవర్షన్ పొలిటిక్స్‌తో కాలక్షేపం చేస్తున్నారని పాతపట్నం మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. కూటమి ప్రభుత్వ వైఫల్యాలపై ఆవేదన వ్యక్తం చేస్తూ శుక్రవారం ప్రకటన విడుదల చేశారు. ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన ఏ ఒక్క హామీని కూటమి ప్రభుత్వం అమలు చేయడం లేదని, రైతుల సమస్యలను పరిష్కరించడం చేతగాక, ప్రజల దృష్టిని మళ్లించేందుకు చంద్రబాబు ఎప్పుడూ కుట్రలు, డైవర్షన్ రాజకీయాలే చేస్తున్నారని మండిపడ్డారు. వ్యవసాయం దండగ అన్న తన పాత నైజాన్ని చంద్రబాబు మరోసారి రుజువు చేసుకుంటున్నారని, ఆయన హయాంలో రైతులు ఎప్పుడూ ఇబ్బందుల పాలవుతూనే ఉన్నారని విమర్శించారు.పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర రాక, ప్రభుత్వ సహాయం అందక రాష్ట్రంలో రైతు ఆత్మహత్యల పరంపర కొనసాగుతుండటం అత్యంత దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. 62 శాతం మంది ఆధారపడిన వ్యవసాయ రంగాన్ని ప్రభుత్వం గాలికొదిలేసిందన్నారు.ఇటీవల సంభవించిన భారీ వర్షాలు, తుఫాన్ల వల్ల నష్టపోయిన రైతులకు నేటికీ నష్టపరిహారం అందలేదని గుర్తు చేశారు. ఒకపక్క ప్రకృతి వైపరీత్యాలు, మరోపక్క ప్రభుత్వ నిరక్ష ్యంతో రైతులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నా ప్రభుత్వం నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తోందన్నారు. కూటమి ప్రభుత్వ అసమర్థ పాలనపై ప్రజల్లో తీవ్ర ఆగ్రహం వెల్లువెత్తుతోందని పేర్కొన్నారు.

## పాత్రికేయుల సంక్షేమానికి కృషి... ఎమ్మెల్యే కూన

ఆమదాలవలస, డిసెంబర్ 26,(ప్రభాతవార్త)



పాత్రికేయుల సంక్షేమానికి కృషి చేస్తామని ఎమ్మెల్యే, పియుసి కమిటీ చైర్మన్ కూన రవి కుమార్ అన్నారు. ఎమ్మెల్యే రవికుమార్‌ను స్థానిక ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్ తరపున శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పాత్రికేయల సంక్షేమానికి తన వంతు సహకారం అందిస్తానని చెప్పారు. పాత్రికేయులకు ప్రభుత్వం ప్నరగా అండగా ఉంటుందన్నారు. పాత్రికేయులు వృత్తి సమాజంలో ప్రధాన పాత్ర వహిస్తుందని చెప్పారు. నియోజకవర్గంలో అభివృద్ధి జరుగుతుందని అభివృద్ధిని ప్రజలకు చేరే విధంగా వార్తలు వ్రాయాలని సూచించారు. నియోజవర్గంలో జర్నలిస్టులకు ఇండ్ల స్థలములు ఇవ్వడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. ఆముదలవలసలో ప్రెస్ క్లబ్ నిర్మాణానికి కృషి చేయాలని ఎమ్మెల్యే రవికుమార్ కు విలేకరులు కోరారు. పట్టణంలో స్థలం చూసి నిధులు మంజూరు చేస్తానని విలేకరులకు ఎమ్మెల్యే రవికుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా అధ్యక్షుడు మొదలవలస రమేష్, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తమ్మినేని గీత, కళింగ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్, పిఎసిఎస్ అధ్యక్షురాలు శిమ్మ మాధవి, మాజీ ఎమ్మెల్సీ పీరుకట్ల విశ్వ ప్రసాద్, మార్క్ ఫెడ్ రాష్ట్ర డైరెక్టర్ ఆనెపు రామకృష్ణ,కూన ఆంజనేయులు, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు జి.రమణారావు ఉపాధ్యక్షుడు తాండ్ర అప్పలనాయుడు, కార్యదర్శి ఎ.మోహనరావు, కోశాధికారి వాసుదేవరావు గౌరవ అధ్యక్షుడు జి. ప్రసాదరావు, పాత్రికేయులు కె.వి రమణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాదర్బార్‌తో సమస్యలు పరిష్కారం

### అర్హత ఉన్న ప్రతి సమస్యను పరిష్కరిస్తా : ఎమ్మెల్యే, పియుసి ఛైర్మన్ కూన

ఆమదాలవలస, డిసెంబర్, 26,(ప్రభాతవార్త)



ప్రజా దర్బార్‌తో ప్రజా సమస్యలను పరిష్కరించుకోవచ్చునని, సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాలు మేరకు ప్రతి వారం ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే, పియుసి ఛైర్మన్ కూన రవికుమార్ అన్నారు. టిడిపి కార్యాలయంలో శుక్రవారం ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించి, ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ప్రజలు అందజేసిన దరఖాస్తులను పరిశీలించి వెంటనే అధికారులకు పరిష్కరించాలని ఆదేశించారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని భరోసా ఇచ్చారు. ప్రజా సమస్యలు తీర్చేందుకు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటానని, ఏ సమస్య వచ్చినా నేరుగా వచ్చి తమ సమస్యలను విన్నవించుకోవచ్చునని అన్నారు. ప్రజా పాలన దిశగా కూటమి ప్రభుత్వం నిరంతరం పని చేస్తుందని ఎమ్మెల్యే రవికుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ శివాల సూర్యనారాయణ, జిల్లా టిడిపి పార్టీ అధ్యక్షుడు మొదలవలస రమేష్, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తమ్మినేని గీత, కళింగ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్, పిఎసిఎస్ అధ్యక్షులు సీమ్మ మాధవి, మాజీ ఎమ్మెల్సీ పీరు కట్ల విశ్వ ప్రసాద్,టిడిపి నాయకులు,కూన ఆంజనేయులు, పి వి కె రాజు, తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు వరం సీఎం సహాయ నిధి : కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు

శ్రీకాకుళం, డిసెంబర్, 26,(ప్రభాతవార్త)



ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం.. నిరుపేదలకు వరంలా మారిందని.. దరఖాస్తు చెయ్యడమే ఆలస్యం భరోసా లభిస్తోందని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు. శుక్రవారం నాడు శ్రీకాకుళం నగరంలోని తన క్యాంప్ కార్యాలయంలో సీఎం సహాయనిధి చెక్కులను బాధితులకు అందించారు. హిరమండలం మండలం గులుమూరు గ్రామానికి చెందిన సిగడాన ఆనందరావు తీవ్ర అనారోగ్యం పాలై కొద్ది రోజుల క్రితం మృతి చెందారు. ఆ శోకానికి తోడు ఆసుపత్రి ఖర్చులు ఆర్థిక ఇబ్బందులు తెచ్చి పెట్టాయి. ఈ సందర్భంలో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడును ఆనందరావు భార్య సంప్రదించారు. పరిస్థితులు వివరించడంతో సీఎం సహాయానిధికి కేంద్ర మంత్రి కార్యాలయం నుండి సిఫార్సు అందించారు. దీంతో ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం మంజూరు అయిన 2,26,028/ రూపాయల చెక్కును బాధితురాలు అనసూయకు కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు అందించారు. ధైర్యంగా ఉండాలని, ప్రభుత్వం పూర్తి తోడ్పాటు అందిస్తుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

ఇచ్ఛాపురం,డిసెంబరు 26 ప్రభాత వార్త

మున్సిపాలిటీ 15వ వార్డు దానంపేట కి చెందిన గంత ప్రసాద్ వారం రోజుల క్రితం తోటి టైలర్ మిత్రులు తో కలిసి తీర్థ యాత్రలు కు వెళ్లారు.శ్రీ శైలం సమీపంలో గుండెపోటుతో మృతి చెందాడు.ప్రసాద్ ఆకస్మిక మరణం చెందటం వలన ఆ కుటుంబానికి ఉత్కళాంధ్ర ఇనిస్టిట్యూట్ తరుపున 23,000 రూపాయలు కౌన్సిలర్ ప్రతినిధి పిలక విజయ భాస్కర్ రెడ్డి చేతుల మీదుగా మృతుని తల్లి గంత.రాజు కు అందించారు. ఈకార్య క్రమంలో ఉత్కళాంధ్ర సభ్యులుజి కృష్ణ, యూ. కాళీ,అర్ పుణ్య వాసు,రఘు,శ్రీను,బుడ్డు తదితరులుపాల్గొన్నారు.


## స్థానిక కేజీబీవీ పాఠశాలలో విద్యార్థినీలుకు చట్టాలపై అవగాహన కార్యక్రమం



శ్రీకాకుళం, డిసెంబర్, 26,(ప్రభాతవార్త)

స్థానిక కేజీబీవీ పాఠశాలలో విద్యార్థినీలుకు చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు కేజీబీవీ ప్రిన్సిపాల్ ఏ యశోద శుక్రవారం తెలిపారు. ఈ కార్యక్రమమునకు ముఖ్యఅతిథిగా నరసన్నపేట టిడిపి నియోజకవర్గ సమన్వయకర్త బగ్గు అర్చన విచ్చేశారు. ఆమె మాట్లాడుతూ పిల్లలకు వారి యొక్క విధులురైట్ టు ఎడ్యుకేషన్, చైల్డ్ లేబర్, చట్టరీత్యా బాల్యవివాహాలు నేరము, పిల్లలకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ మొదలగు చట్టాల గురించి అవగాహన కల్పించారు. ఎంపీడీవో బి చిన్నమ్మడు, మండల విద్యాశాఖ అధికారి బి మాధవరావు మాట్లాడుతూ చట్టరీత్యా బాల్యవివాహాల నేరము ఆడవారికి 18, మగవారికి 21 సంవత్సరములు పూర్తికాకుండా వివాహము జరిగినట్లయితే 2 సంవత్సరాలు జైలు శిక్ష, జరిమాన ఉన్నాయని తెలిపారు. వన్ స్టాప్ సెంటర్ కార్యక్రమంలో భాగంగా ఆడపిల్లలను చదివిద్దాం ఆడపిల్లలను రక్షి ద్దాం అనే విషయంపై పలు బగ్గు అర్చన విద్యార్థినీలుకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో ఉమామహేశ్వరరావు, ఎక్స్ సర్పంచ్ మునికోటి దామోదరరావు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీకాకుళం వార్త



## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే మామిడి గోవిందరావు



పాతపట్నం, డిసెంబర్26 ప్రభాతవార్త

స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే మామిడి గోవిందరావు పంపిణీ చేశారు. నియోజకవర్గంలోని కొత్తూరు మండలం బలద గ్రామానికి చెందిన అమలాపురం చలపతిరావు, కడుము గ్రామానికి చెందిన బూరాడ స్వాతి అనారోగ్యంతో బాధపడుతూ స్థానిక నాయకుల ద్వారా ఎమ్మెల్యే మామిడి గోవిందరావు దృష్టికి తీసుకురాగా వారి ఇరు కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి కొరకు సిఫారసు చేయించి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి అమలాపురం చలపతిరావు కుటుంబానికి 43,727 రూపాయల చెక్ ను, బూరాడ స్వాతి కుటుంబానికి 62,038 రూపాయల చెక్ ను ఆర్థిక సహాయంగా ఎమ్మెల్యే అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వైద్య పరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వివిధ రకాల వ్యాధులకు వైద్యం చేయించుకునే ఆర్థికస్థోమత లేక ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఉదారంగా ఆర్థిక సాయం అందించి అండగా కూటమి ప్రభుత్వం నిలుస్తుందని తెలియజేశారు.

## రేపు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఆమదాలవలస, డిసెంబర్ 26, (ప్రభాతవార్త)

ఆమదాలవలస మండలం తొగరాం సబ్ స్టేషన్ లో ఆర్డిఎస్ఎస్ పనుల్లో భాగంగా నూతన ఫీడర్ల అనుసంధానం ఏర్పాటు వలన ఆదివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఎలక్ట్రికల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పైడి యోగేశ్వరరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పనుల్లో భాగంగా ఆదివారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు తొగరాం, దూసి పేట, కొర్లకోట, కొత్తవలస, జీకే వలస, నిమ్మతొర్లాడ, పాతూరు, కొర్నప, హనుమంతుపురం, చీమలవలస, పీర్ సాహెబ్ పేట, కలివరం, తమ్మయ్యపేట తదితర గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని చెప్పారు. ఈ అంతరాయానికి విద్యుత్ వినియోగదారులు సహకరించాలని సూచించారు.

## ఉచిత గర్భకోశ వ్యాధి చికిత్సా శిబిరం

కోటబొమ్మాళి, డిసెంబర్ 26, (ప్రభాతవార్త)



పశుగణాభివృద్ధి సంఘం, రిలయెన్స్ ఫౌండేషన్ సౌజన్యముతో తిలారు పశు వైద్యాధికారి అధ్యక్షతన డా.మెండ ప్రజ్ఞ 2చెతన్య ఆధ్వర్యంలో మండలం , అక్కయ్యవలస గ్రామంలో ఉచిత పశు వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. నిమ్మాడ పశు వైద్యాధికారి డా.కిరణ్ కుమార్ లఖినేని, పశుగణాభివృద్ధి సంఘం పశు వైద్యాధికారి డా.పేడాడ పద్మావతి ఆద్వర్యలంలో 24 దూడలకు నట్టల నివారణ మందులు, 43 పశువులలో గర్భకోశవ్యాధులకు చికిత్సను అందించడం జరిగినది. 600 గొర్రెలు, మేకలకు గొర్రెలకు నట్టల మందులు, లివర్ టానిక్ మందులు, చిన్న పిల్లలకు దగ్గులకు, పారుడుకు మందులు ఇవ్వడం జరిగినది, అలాగే 124 పశువులకు గొంతువాపు వ్యాధి నివారణ టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో మండల పశువైద్య సిబ్బంది, ప్రజాప్రతినిధుల ఇట్రాజుల అసిరితాత, కర్రెన్న, సోములు, భాస్కరరావు, సింహాలు, గంగులు, సూర్యనారాయణ, ఆనంద్, గడ్డెన్న మరియు పాడి రైతులు మొదలగు హాజరయ్యారు. రిలయన్స్ ఫౌండేషన్ నుంచి ప్రతినిధులు జి. తిరుమలరావు, బి. లక్ష్మణరావులు పాల్గొన్నారు.

## చుక్కశ్రీనును పరామర్శించిన ఎమ్మెల్యే జయకృప


వీరఘట్టం డిసెంబరు 26 ప్రభాతవార్త



వీరఘట్టం మండల మోటార్ అసోసియేషన్ అధ్యక్షులు, కూటమి నాయకులు చుక్కా శ్రీనివాసరావు ను శుక్రవారం శాసన సభ్యులు నిమ్మక జయకృష్ణ పరామర్శించారు. శ్రీనివాసరావు అనారోగ్య సమస్యలతో విశాఖపట్నంలోని అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే జయకృష్ణ విశాఖపట్నంలోని అపోలో హాస్పిటల్ కి వెళ్లి పరామర్శించి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు, ఈ సందర్భంగా నేనున్నానంటూ వారి కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు. ఎమ్మెల్యే స్వయంగా విశాఖపట్నం వెళ్లి పరామర్శించినందుకుగాను శ్రీను కుటుంబ సభ్యులతో పాటు టిడిపి పట్టణ శాఖ అధ్యక్షులు జామి లక్షి ్మ నారాయణ కూటమి నాయకులు, జంపు శేఖర్ ఎమ్మెల్యే జయకృష్ణకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

## టెక్కలి నియోజకవర్గం టిడిపి ప్రధాన కార్యదర్శిగా ధర్మార్జునారెడ్డి

సంతబొమ్మాళి, డిసెంబర్ 26,ప్రభాత వార్త



శ్రీకాకుళం పార్లమెంటరీ పార్టీ తెలుగుదేశం పార్లమెంటరీ పార్టీ కి సంబంధించి టెక్కలి నియోజకవర్గం ప్రధాన కార్యదర్శిగా సంతబొమ్మాళి మండలం మాజీ ఎంపీపీ చిదపాన ధర్మార్జున రెడ్డి నియామకమయ్యారు. ఈయన సతీమణి చిదపాన భారతి ఎంపీపీగా పదవి బాధ్యతలు ఒకసారి చేపట్టుగా, రెండవసారి ధర్మం అర్జున్ రెడ్డి చేపట్టారు.తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి ధర్మార్జున రెడ్డి క్రియశీలక రాజకీయాలలో చురుకుగా పనిచేసారు. తనను ప్రధాన కార్యదర్శిగా నియంకానికి కృషి చేసిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చం నాయుడు, కేంద్ర పౌర విమానాయన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. బాధ్యతగా పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని ఆయన అన్నారు. ఈయన నియామకం పట్ల మండలంలో గల పరువులు టిడిపి నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

## ఐతం కళాశాలకు "శిరో" గుర్తింపు కొనసాగింపు!



టెక్కలి, డిసెంబర్ 26,ప్రభాత వార్త

టెక్కలి సమీపంలోని ఆదిత్య ఐతం కళాశాలకు ఉన్న శాస్త్రీయ మరియు పారిశ్రామిక పరిశోధనా సంస్థ (సైంటిఫిక్ !! ఇండస్ట్రియల్ రీసెర్చ్ ఆర్గనైష్షన్ - (శిరో) గుర్తింపును భారత ప్రభుత్వానికి చెందిన శాస్త్రీయ మరియు పారిశ్రామిక పరిశోధన విభాగం 30 మార్చి 2028 వరకు పొడిగించినట్లు కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ వి వి నాగేశ్వరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ఈ గుర్తింపు కొనసాగింపుతో ఐతం కళాశాలలో జరుగుతున్న శాస్త్రీయ పరిశోధనలు, పరిశ్రమలతో అనుసంధానమైన పరిశోధనా కార్యక్రమాలు, నూతన ఆవిష్కరణలకు మరింత ప్రోత్సాహం లభించనుందని తెలిపారు. అధ్యాపకులు, పరిశోధకులు మరియు విద్యార్థులు చేస్తున్న నాణ్యమైన పరిశోధనా కృషికి ఇది గుర్తింపుగా నిలుస్తుందన్నారు.ఈ గుర్తింపు కొనసాగడం వలన జాతీయ స్థాయిలో పరిశోధన ప్రాజెక్టులు, పరిశ్రమల సహకారం, ఆవిష్కరణల అభివృద్ధి మరియు పరిశోధన నిధుల సాధనలో ఐతం కళాశాల మరింత ముందుకు సాగుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో డైరెక్టర్ తోపాటు ప్రిన్సిపాల్ డా ఎ ఎస్ శ్రీనివాసరావు, డీన్ ఆర్ అండ్ డి డా డి శ్రీరాములు, డీన్ ఐ క్యు డా సి హెచ్. రమేష్, తదితరులు హర్షం వ్యక్తం చేశారు.


**ఆమదాలవలస పురపాలక సంఘం**

ఆర్.ఓ.సి.నెం.966/2025/ఎ2 తే 27-12-2025 ది

**బహిరంగ వేలం ప్రకటన**

ఆమదాలవలస పురపాలక సంఘమునకు చెందిన కూరగాయల మార్కెట్లో గల షాపులు గుత్తకు ఇచ్చుటకు **తే.03-01-2026ది అనగా శనివారం ఉదయం 11.00 గంటలకు పురపాలక సంఘ కార్యాలయ ఆవరణలో కమీషనరు వారిచే గాని లేదా వారి అనుమతి పొందిన వారిచే గాని బహిరంగ వేలం వేయబడును.** కావున ఆసక్తి కలిగిన వారు సదరు వేలం పాల్గొనవలెను. మిగిలిన వివరములకు కార్యాలయ పని వేళలలో సంబంధిత అధికారులకు సంప్రదించవలెను.

సం/- కమీషనరు
ఆమదాలవలస పురపాలక సంఘం

27-12Pg8exHMNWJQE.qxd:27-12Pg8exHMNWJQE.qxd 1/1/02 9:10 AM Page 1



# దేశ భవిష్యత్తు కమ్యూనిస్టులే

● మోడీ విధానాలతో రూపాయి భారీ పతనం ● పేదరికాన్ని నిర్మూలించడంలో కేంద్రం విఫలం ● మతం ముసుగులో రాజకీయ క్రీడ ● వికసిత భారత్ పెద్ద మోసం ● సిపిఐ నేతలు రామకృష్ణ, ఈశ్వరయ్య ● విజయవాడలో ముగిసిన సిపిఐ శతాబ్ది వేడుకలు



విజయవాడ, డిసెంబరు 26 ప్రభాతవార్త ప్రతినిధి: దేశంలో ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజల పక్షాన పోరాడేందుకు కమ్యూనిస్టులు ఏకం కావల్సిన అవసరం ఉందని సిపిఐ జాతీయ కార్యదర్శి కె.రామకృష్ణ పిలుపునిచ్చారు. దేశంలో ఆరాచకం రాజ్యమేలుతోందని, రాజ్యంగాన్ని, లౌకికవాదాన్ని కాపాడుకోవాల్సిన అవసరత ప్రతి పౌరుడుపై ఉందన్నారు. దేశంలో 100 సంవత్సరాల చరిత్ర గల పార్టీలు కాంగ్రెస్, భారత కమ్యూనిస్టు పార్టీ మాత్రమేనని చెప్పారు. బ్రిటీషు సామ్రాజ్యవాదుల నియంతృత్వ పాలనలో పార్టీపై అనేక కుట్రలు జరిగాయని, అయినా వెనకడుగు వేయకుండా పోరాడి నిలిచిందని పేర్కొన్నారు. ఎంతోమంది నాయకులు, కార్యకర్తలు ప్రజా పోరాటంలో పెద్దఎత్తున అమరులయ్యారని చెప్పారు. ప్రజా పోరాటాలతో ఆవిర్భవించిన భారత కమ్యూనిస్టు పార్టీ శతాబ్ది ముగింపు వేడుకలు శుక్రవారం విజయవాడలో రంగరంగ వైభవంగా జరిగాయి, ఎర్రజెండా రెపరెపలు నగర వీధుల్లో వికసించి ప్రజల్లో పోరాట స్ఫూర్తిని నింపాయి. వేడుకల సందర్భంగా పార్టీ విజయవాడ నగర సమితి అధ్వర్యంలో నగరంలోని జింఖాన గ్రౌండ్ నుండి 150 అడుగులు ఎర్రజెండా చేతపట్టుకుని కొమ్ము డ్యాన్స్, తీన్మార్, డప్పు వాయిద్యాలు, థింసా, కోలాట కార్యక్రమాలతో భారీ ప్రదర్శన లెనిన్ సెంటర్ వరకు సాగింది. అనంతరం లెవిన్ విగ్రహం ప్రాంగణం వద్ద పార్టీ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన భారీ బహిరంగకు ముఖ్యఅతిధులుగా పార్టీ జాతీయ కార్యదర్శి కె.రామకృష్ణ, రాష్ట్ర కార్యదర్శి జి.ఈశ్వరయ్య, రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్, మాజీ ఎమ్మెల్సీ బల్లి విల్సన్, జాతీయ కార్యవర్గ సభ్యులు అక్కినేని వనజ తదితరులు పాల్గొన్నారు. వందేళ్ల చరిత్రలో అధికారం ఉన్నా లేకున్నా పేదవాడి పక్షన ఎర్రజెండా నిలిందన్నారు. బ్రిటీష్ సామ్రాజ్యవాదులకు వ్యతిరేకంగా ఆర్ఎస్ఎస్ ఎప్పుడు పోరాడిందో ప్రజలకు తెలియజేయాలని డిమాండ్ చేశారు. స్వాతంత్ర్య పోరాటంలో ఎంతోమంది సుహాసీయులు పోరాడి ఆశువులు బాశారని, తమ పార్టీని బిజెపి అవమానకరంగా మాట్లాడుతోందని మండిపడ్డారు. దేశంలో నెలకొన్న సమస్యలను పక్కన పెట్టి దేశ ఆర్థిక వ్యవస్థ పతానికి మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ కారణమని పదేపదే ప్రచారం చేయడం సరికాదని, దేశ ప్రగతికి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన ఘనత నెహ్రూకు దక్కుతుందన్నారు. 12 సంవత్సరాల మోడీ పాలనలో చేసేందిమీ లేదని, కేవలం మతం ముసుగులో రాజకీయ పబ్బం గడుపుతున్నారని ఆరోపించారు. గతంలో రూ.60 లక్షల కోట్లు ఉన్న అప్పు... ఇప్పుడు రూ.200 లక్షల కోట్లుకు చేరిందని విమర్శించారు. దేశ సంపదను అమ్మే పనిలో మోడీ పాలన ఉందన్నారు. పేదరికం నియంత్రణలో మోడీ పూర్తిగా విఫలమయ్యారని ఆరోపించారు. ఓవైపు క్రిస్మస్ వేడుకల్లో మోడీ పాల్గొనగా... మరోవైపు క్రైస్తవులపై దాడులు పథకం ప్రకారం జరుగుతున్నాయని మండిపడ్డారు. రాష్ట్రంలో ప్రతిరోజు చంద్రబాబు, జగన్ మధ్య వార్ నడుస్తోందని ఢిల్లీలో మాత్రం ఇద్దరు మోడీ పంచన చేరుతున్నారని ఆరోపించారు. రాష్ట్ర ప్రయోజనాలు వారికి పట్టవని, కేవలం వారి ప్రయోజనాలే ముఖ్యమని తెలిపారు. జనవరి 18వ తేదీన ఖమ్మంలో జరిగే పార్టీ శత వసంతాల ముగింపు వేడుకలకు పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య మాట్లాడుతూ రౌడీలు, గుండాలకు ఎదురొడ్డి పోరాడి ప్రాణాలు అర్పించిన ఏకైక పార్టీ కమ్యూనిస్టు పార్టీ అని, విజయవాడ నగర రూపురేఖలు మార్చిన ఘనత పార్టీకే దక్కుతుందన్నారు. జై ఆంధ్ర ఉద్యమం విజయవాడ కేంద్రంగా సాగిందని గుర్తు చేశారు. భవిష్యత్తు ఆలోచనలకు నాటి కమ్యూస్టులే శ్రీకారం చుట్టారని తెలిపారు. లెనిన్ స్ఫూర్తితో కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించిందని, కమ్యూనిస్టు సిద్ధాంతం అజేయమని, దానిని అణిచివేయడం ఎవరితరం కాదని స్పష్టం చేశారు. సామాజిక, ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక అంశాలకు అనుగుణంగా పనిచేస్తున్న ఏకైక పార్టీ కమ్యూనిస్టు పార్టీ అన్నారు. దోపిడీదారుల చేతుల్లో రాజ్యాధికారం ఉందని, స్వార్థ ప్రయోజనాలు కోసం దళితులు, గిరిజనులను చంపేసి సంపదను దోచుకునే పనిలో మోదీ ప్రభుత్వం ఉందని ఆరోపించారు. ఎర్రజెండా నూతన శక్తిని కూడగట్టుకుని ప్రజా వ్యతిరేక పాలన చేస్తున్న పాలకులపై పోరాడటానికి సిద్ధమవుతున్నామని స్పష్టం చేశారు. మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి తూట్లు పొడుస్తూ 50 రోజుల పనిని 120 రోజులు కల్పిస్తున్నామని పేదవాడిని నమ్మించి పథకం పేరుమార్చడం అత్యంత దుర్మార్గమని మండిపడ్డారు. గతంలో రూపాయి విలువ పతనమవుతోందని గగ్గోలు పెట్టిన మోడీ... ఇప్పుడు మరింత అధోపాళానికి చేరిందని విమర్శించారు. వికసిత భారత్ పేరుతో పెద్ద మోసం జరుగుతోందని, దేశంలో కమ్యూనిస్టుల బలాన్ని తగ్గించేందుకు కార్పొరేట్ కుట్ర జరుగుతోందని, బీజేపీఆర్ఎస్ఎస్‌ఎక్కు వ్యతిరేకంగా ప్రజా పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ దేశం బాగుపడాలంటే ఎర్రజెండా దెపరెపలాడన్నారు.

పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు అక్కినేని వనజ మాట్లాడుతూ దేశంలో ఆర్థిక అనమానతలు పెరిగిపోతున్నాయని, పేదవాడు పేదవాడిగానే మిగిలిపోతున్న పరిస్థితి ఉందన్నారు. ఒక్క శాతం ఉన్న బదాబాబులు వద్ద 40 శాతం సంపద ఉందని, దీంతో దేశం మరింత పేదరికంలో నెట్టివేయబడుతున్నదన్నారు. మతం మాయలో ప్రజలను మధ్య పెట్టి రాజ్యాధికారాన్ని కాపాడుకునే కుట్ర జరుగుతోందన్నారు. మతం, రాజ్యం, కార్పొరేట్ శక్తులు ఏకమైతే దేశ భవిష్యత్తుకు విఘాతం కలుగుతోందని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అన్నారని గుర్తుచేశారు. ఈ సభలో పార్టీ నగర సహాయ కార్యదర్శి లండా దుర్గారావు, సిపిఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్, ఎఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు రావులపల్లి రవీంద్రనాథ్. ప్రధాన కార్యదర్శి వెంకటసుబ్బయ్య, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నాసర్ జీ, వలరాజు, ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్య మండలి రాష్ట్ర అధ్యక్షుడు చంద్రనాయక్, డీహెచ్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కరవది సుబ్బారావు, పార్టీ విజయవాడ నగర సహాయ కార్యదర్శులు నక్కా వీరభద్రరావు తదితరులతో పాటు నగర కార్యదర్శి వర్గ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు వేలాదిగా పాల్గొన్నారు..




# టి20 సిరీస్ భారత్‌దే

● 8 పరుగుల తేడాతో శ్రీలంకపై విజయం ● 3-0తో సిరీస్ కైవసం చేసుకున్న వుమన్ జట్టు

తిరువనంతపురం, డిసెంబరు 26: వరల్డ్ ఛాంపియన్ భారత జట్టు స్వదేశంలో తొలి టి20 సిరీస్ పట్టేసింది. ఓపెనర్ షఫాలీ వర్మ79 నాటౌట్‌గా విధ్వంసక అర్ధ శతకంతో చెలరేగింది. మూడో టీ20లోనూ భారీ విజయంతో సిరీస్ పట్టేసింది. ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో ఆతిథ్య జట్టుకు కనీస పోటీ ఇవ్వలేకపోతున్న లంక త్రివేండ్రంలోనూ ఓటమి చవిచూసింది. రేణుకా సింగ్ 4-21 తో నిప్పులు చెరగగా స్వల్ప ఛేదనలో షఫాలీ ఉప్పెనలా విరుచుకుపడింది. 13.2 ఓవర్లలోనే విక్టరీ కొట్టిన భారత్ మరో రెండు మ్యాచ్‌లుండగానే సిరీస్ ఒడిసి పట్టింది. ఇంకా 40 పరుగులు మిగిలి ఉండగానే ఎనిమిది వికెట్ల తేడాతో విక్టరీ నమోదుచేసింది. ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్‌గా రేణుకాసింగ్ నిలిచింది. స్వదేశంలో ఇటీవలే వన్డే ప్రపంచకప్‌తో చరిత్ర సృష్టించిన హర్మన్‌ప్రీత్ బృందం పొట్టి సిరీస్‌ను కైవసం చేసుకుంది. త్రివేండ్రంలో శుక్రవారం శ్రీలంకను 112కే కట్టడి చేసిన టీమిండియా స్వల్ప లక్ష్యాన్ని ఉఫ్ అని ఊదేసింది. ఓపెనర్ షఫాలీ వర్మ 79 నాటౌట్‌గానిలిచి సుడిగాలిలా చెలరేగి బౌండరీల మోతతో లక్ష్యాన్ని మంచులా కరిగించింది. స్మృతి మంధాన(1), జెమీమా రోడ్రిగ్స్(9)లు విఫలమైనా దూకుడు మంత్రంతో ఆడిన లేడీ సెహ్వాగ్ 24 బంతుల్లోనే సెంచరీ కొట్టింది. హాఫ్ సెంచరీ తర్వాత కూడా అదే దూకుడు చూపింది. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్(21 నాటౌట్)తో కలిసి జట్టుకు భారీ విజయాన్ని అందించింది. ఈ గెలుపుతో టీ20ల్లో అత్యధిక విజయాలతో ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ మేగ్ లానింగ్ పేరిట ఉన్న రికార్డును హర్మన్‌ప్రీత్ బ్రేక్ చేసింది. 77 విజయాలతో లానింగ్‌ను ఇండియన్ స్కిప్పర్ వెనక్కి నెట్టేసింది. వరుసగా రెండు మ్యాచుల్లో ఓడిన శ్రీలంక చావోరేవో పోరులోనూ చిన్న స్కోర్‌కే పరిమితమైంది.

టాస్ ఓడిన ఆ జట్టు ఇన్నింగ్స్‌ను దూకుడుగానే ఆరంభించింది. ఓపెనర్ హాసిని పెరేరా 25 చేసింది. బౌండరీలతో చెలేరగడంతో స్కోర్ దాటింది. దీప్తి శర్మ3-18 ఓవర్లో చమరి ఆటపట్టు(3)ను ఔట్ చేసి దీప్తి శర్మ తొలి బ్రేకిచ్చింది. ఆ తర్వాత ఆరో ఓవర్లో రేణుకా సింగ్(4-21) పెరారీతో పాటు డేంజరస్ హర్షిత సమరవిక్రమ(2)లను వెనక్కి పంపింది. 32కే లంక మూడు బిగ్ వికెట్లు కోల్పోయి ఒత్తిడిలోకి వెళ్లింది. దులానీ మెరుపులతో కీలక బ్యాటర్లు ఔట్ కావడంతో కష్టాల్లో పడిన లంకను ఇమేశా దులానీ (27) ఆదుకుంది. ఆమెతో కలిసి భాగస్వామ్యంతో జట్టును ఆదుకోవాలనుకున్న నీలాక్షి డిసిల్వా(4)ని రేణుక ఎల్బీగా పెవిలియన్ చేర్చింది. క్రాంతి గౌడ్, దీప్తి ఓవర్లో ఫ్రంట్‌పుట్ 'లో స్వీప్ షాట్లతో విరుచుకుపడిన దులానీ కవిశ దిల్హరి(20)తో కలిసి స్కోర్ బోర్డును ఉరికించింది. 26 బంతుల్లో 40 రన్స్ పిండుకున్న ఈ ద్వయ్యా దీప్తి విడదీసింది. సిక్సర్‌కు యత్నించిన దిల్హరి బౌండరీ వద్ద అమన్‌జోత్ చేతికి చిక్కడంతో 85 వద్ద ఐదో వికెట్ పడింది. కాసేపటికే దులానీని రేణుక వెనక్కి పంపగా లంక స్కోర్ నెమ్మదించింది. ఆఖర్లో కుశాని నుత్యంగన (19 నాటౌట్) మెరుపులతో ఆటపట్టు బృందం నిర్ణీత ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 112 రన్స్ మాత్రమే చేయగలిగింది.

# సింగిడి కలెక్టివ్ బ్రాండ్‌ను ఆవిష్కరించిన మాజీమంత్రి కెటిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 26:** తెలంగాణ చేనేత వైభవాన్ని ప్రపంచానికి చాటిచెప్పే దిశగా, పర్యావరణ హితమైన వస్త్రధారణను ప్రోత్సహిస్తూ రూపొందించిన 'సింగిడి కలెక్టివ్ నూతన ఫ్యాషన్ బ్రాండ్‌ను బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ శుక్రవారం ఆవిష్కరించారు. తెలంగాణ నేల స్వభావానికి అద్దం పట్టేలా, పూర్తిగా ప్రకృతి సిద్ధమైన రంగులతో, మన సంప్రదాయ చేనేత నైపుణ్యంతో ఈ బ్రాండ్ రూపుదిద్దుకోవడం విశేషం అని కెటిఆర్ పేర్కొన్నారు. తెలంగాణ గడ్డ ఎప్పుడూ కొత్తదనానికి వేదికగా నిలుస్తుందని, ఇక్కత్ నుండి గొల్లభామ చీరల వరకు మన నేతన్నల నైపుణ్యం అద్భుతం అని వ్యాఖ్యానించారు. ఈ వారసత్వాన్ని నేటి యువత అభిరుచులకు తగ్గట్టుగా మార్చుతూ, పర్యావరణానికి హాని లేని రీతిలో సింగిడి కలెక్టివ్ ముందడుగు వేయడం హర్షణీయం అని పేర్కొన్నారు. వ్యాపారమే కాకుండా, మన నేతన్నలకు అండగా నిలుస్తూ, సామాజిక బాధ్యతతో యువత ఇటువంటి స్టార్టప్‌లను స్థాపించడం గర్వకారణం అని కొనియాడారు.




# విద్యార్థులు దేశాన్ని భవిష్యత్తులో శక్తివంతంగా ముందుకు నడిపించాలి

## ఎన్టీఆర్ ట్రస్టు మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి

విజయవాడ, డిసెంబరు 26 ప్రభాతవార్త ప్రతినిధి: విద్యార్థులు సమాజాన్ని, దేశాన్ని లీడ్ చేసేలా ఉండాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి, ఎన్టీఆర్ ట్రస్టు మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి వ్యాఖ్యానించారు. స్కూల్ చదువు పూర్తి చేసుకుని బయటకు వచ్చే సమయంలో జీవితంలో ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఇవాళ(శుక్రవారం) నిమ్మకూరులోని గురుకుల పాఠశాలలో విద్యార్థులతో భువనేశ్వరి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు కీలక సూచనలు చేశారు. ముందుగా గురుకుల పాఠశాల ప్రాంగణంలో.... రూ.3.50కోట్ల పూర్వ విద్యార్థుల విరాళాలతో నిర్మించిన హాస్టల్ భవనాన్ని ప్రారంభించారు. విద్యార్థులతో తన బాల్య స్మృతులను పంచుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడారు భువనేశ్వరి. విద్యార్థులు ఆంగ్లంలో ప్రతిభ కనబర్చేలా అధ్యాపకులు చూడాలని సూచించారు. తానూ నిమ్మకూరు రావడం స్వీట్ మెమరీ అని.. ఇది మా తాత లక్ష్మయ్య ఊరని చెప్పుకొచ్చారు. చిన్నప్పుడు సెలవులు వస్తే అమ్మ, తమను నిమ్మకూరు పంపించేదని అన్నారు. వేసవి సెలవులకు ఇక్కడికే వచ్చే వాళ్లమని, ఇక్కడ తన సోదరితో కాలక్షేపం చేశానని నారా భువనేశ్వరి గుర్తుచేసుకున్నారు. ఇక్కడ తన సోదరి శారద ఉండేదని.. ఆర్టీసీ బస్‌లో



పామర్రు సినిమా వెళ్ళేవాళ్ళమంటూ ఆనాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. కాలం మారుతుందని.. ఇప్పుడు ఫోన్, కార్లు కావాలని కోరుకుంటున్నారని అన్నారు. బాలికలు వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. ఈ రోజు మీరు చేసే పనే రేపటి జీవితానికి దారి చూపుతుందని వెల్లడించారు. పెద్ద పెద్ద నాయకులు చాలా కష్టపడి చదువుకున్నారని.. అన్ని ఉండి చదువుకునే వారిని కాకుండా పేదరికంలో ఉండి చదువుకునే వారిని స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. నాన్న ఇంటింటికీ తిరిగి పాలు అమ్మి కష్టపడి పైకి వచ్చారని.. తాము ఈ స్థాయిలో ఉన్నాము అంటే తమ తల్లిదండ్రుల కష్టమని గర్వంగా చెప్పుకున్నారు. సీఎం చంద్రబాబు కూడా చాలా కష్టపడి చదువుకున్నారని తెలిపారు. చంద్రబాబుపై నమ్మకంతో ఉమ్మడి రాష్ట్రంలో, విభజన తర్వాత సీఎంగా ఎన్నుకున్నారన్నారు. ఇంటింటికి రూ.15 వేలు ఇస్తామన్నారని.. 54 లక్షల మంది తల్లులకు తల్లికి వందనం ఇస్తున్నారని.. ఇందుకోసం రూ.10 వేల కోట్లు ఖర్చు అవుతుందని తెలిపారు. ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా ఎంత సేవ చేయాలో అంత చేస్తున్నామన్నారు. తమను నమ్మి ఎంతోమంది దాతలు ముందుకు వస్తున్నారని అన్నారు. ఈరోజు ఇక్కడికి రావడం అదృష్టంగా భావిస్తున్నట్లు ఆనందం వ్యక్తం చేశారు. స్కూల్స్‌లో ఉన్న సమస్యలను సీఎం, కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం అయ్యేలా చూస్తానని భువనేశ్వరి పేర్కొన్నారు.

# ఆదేశాలు అమలుచేయని ఐఏఎస్‌లకు హైకోర్టు నోటీసులు

**హైదరాబాద్, డిసెంబరు 26, ప్రభాతవార్త:** తాము ఇచ్చిన ఆదేశాలను అమలు చేయని ఇరువురు ఐఏఎస్‌లను హైకోర్టు తప్పుపట్టింది. ఎందుకు నిర్లక్ష్యం వహించారనేది తమ ముందు హాజరై వివరణ ఇవ్వాలని ధర్మాసనం నోటీసులు జారీ చేసింది. జనవరి 9వ తేదీ ఉదయం 10.30 గంటలకు తమ ముందు ధర్మాసనం ముందు హాజరై వివరాలను వెల్లడించాలని ఐఏఎస్ అధికారులు ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, పంచాయితీరాజ్ ముఖ్య కార్యదర్శి శ్రీధర్ తోపాటు, మరో ఇద్దరు అధికారులకు స్పష్టం చేసింది. అయితే ఇదే సమయంలో కోర్టుకు హాజరు కాకుండా మినహాయింపు పొందేందుకు ఎటువంటి కారణాలు చెప్పవద్దని పేర్కొంది. సివిల్ పనులకు సంబంధించి తమకు చెల్లించాల్సిన బకాయిలు ఇవ్వడం లేదంటూ కంపెనీ హైకోర్టులో పిటీషన్ వేసింది. దానిపై విచారణ చేసిన ధర్మాసనం పిటీషనర్‌కు చెల్లించాల్సిన 1,16,51,734 రూపాయలను ఆరు వారాల్లో విడుదల చేయాలని గత ఏప్రిల్ నెలలో తీర్పునిచ్చింది. మూడు నెలలు అయినా ఈ తీర్పును అమలు చేయకపోవడంతో పిటీషనర్ కోర్టు ధిక్కరణ పిటీషన్ దాఖలు చేశారు. దీనిపై జస్టిస్ వేణుగోపాల్ ధర్మాసనం విచారణ చేపట్టి, పెండింగ్ బకాయిలను చెల్లించాలన్న తమ ఆదేశాలను ఎందుకు అమలు చేయలేదో వివరణ ఇవ్వాలని పేర్కొంటూ జనవరి 9వ తేదీకి వాయిదా వేసింది.




# పిఎఫ్ విత్‌డ్రా ఇకపై ఎంతో ఈజీ!

**న్యూఢిల్లీ, డిసెంబరు 26:** ఇపిఎఫ్ఒ ఖాతాదారులకు కేంద్ర ప్రభుత్వం ఊరటనిచ్చింది. పిఎఫ్ 3.0 పేరుతో కొత్తనిబంధనలు అమలుకు తెస్తోంది. ఉద్యోగుల భవిష్యనిధి వ్యవస్థను మరింత డిజిటల్‌గా సులభతరంచేయడమే లక్ష్యం అని కేంద్రం ప్రకటించింది. పిఎఫ్ ఉపసంహరణ ప్రక్రియ మరింత త్వరగా పూర్తయ్యే అవకాశం ఉంది. ఆన్‌లైన్ సేవలు మరింత మెరుగవడంతో ట్రాన్స్‌ఫర్‌లు, క్లెయిమ్‌లు, బ్యాలెన్స్ వివరాలు తక్షణమే తెలుసుకునే విధంగా వ్యవస్థను అప్‌గ్రేడ్‌చేస్తున్నారు. దీనితో పిఎఫ్ ఖాతాదారులకు మరింత సౌలభ్యం, స్పష్టత లభించనున్నదని ఆర్తిక నిపుణులు అభిప్రాయపడుతున్నారు. పిఎఫ్ ఖాతాలోని సొమ్మును సులభవంగా విత్‌డ్రాచేసుకునేలా చేస్తోంది. పిఎఫ్‌సొమ్ము ఎటిఎం కార్డులు, యుపిఐద్వారా కూడా తీసుకునే వెసులుబాటు తెస్తోంది. ఈ కొత్త విధానం వచ్చే సంవత్సరం ఏప్రిల్ ఒకటోతేదీనుంచి అమలులోకి రానున్నదని సమాచారం. ఉద్యోగి మానేసిన తర్వాత ఒక నెలపూర్తయితేనే పిఎఫ్ బ్యాలెన్స్‌లో 75శాతం సొమ్ము విత్‌డ్రాచేసుకునే వీలుండేది. మిగిలిన 25శాతం మొత్తాన్ని తీసుకోవాలంటే రెండునెలలవరకూ వేచి ఉండాల్సివచ్చేది. అయితే తాజా మార్పులతోఉ ద్యోగం మానేసిన వెంటనే పిఎఫ్ బ్యాలెన్స్‌లోని 75శాతం మొత్తం తీసుకునే వెసులుబాటు కల్పించనున్నారు. మిగిన మొత్తం 12నెలల తర్వాత పూర్తిగా విత్‌డ్రాచేసుకునే అవకాశం ఉంది. అలాగే గతంలో విద్య, వివాహం, ఇతర అవసరాలకు పిఎఫ్ సొమ్ము తీసుకోవాలంటే ఆధారపత్రాలు సమర్పించాల్సివచ్చేది. ఇపుడు ఎలాంటి డాక్యుమెంట్లు అవసరంలేకుండా విత్‌డ్రాచేసే సౌకర్యం కల్పిస్తున్నట్లుప్రభుత్వం ప్రకటించింది.

# దేశవ్యాప్తంగా పెరిగిన చలితీవ్రత

## పొగమంచు కారణంగా పెరిగిన రోడ్డు ప్రమాదాలు

**హైదరాబాద్, డిసెంబరు 26, ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా ఈ ఏడాది చలి తీవ్రత ఎక్కువగా వుండడం తెలిసిందే. ఈ యేడాది చలి తీవ్రత ఎక్కువ గా వుంటుందని అక్టోబర్ నెలలోనే వాతావరణ శాస్త్రవేత్తలు చెప్పడం తెలిసిందే. ఇది నిజమవుతూ డిసెంబర్ నెలలో దేశంలోని అన్ని ప్రాంతాలు చలి గుప్పిట్లో చిక్కుకు న్నాయి. చలి కారణంగా అనేకచోట్ల ఉష్ణోగ్రతలు ఐదు అంతకు తక్కువగా పడిపోయాయంటే పరిస్థితి తీవ్రతను అర్థం చేసుకోవచ్చు. చలి తీవ్రతవల్ల తెల్లవారుజామున అనేకచోట్ల పొగమంచు కమ్ముకోవడంతో రోడ్డు ప్రమాదాలు సంభవిస్తున్నాయి. తెలంగాణ, మహారాష్ట్ర, ఎపి, కర్ణాటక, తమిళనాడులో వారం రోజులుగా పదికి పైగా సంభవించిన రోడ్డు ప్రమాదాలలో 30 మందికి పైగా ప్రయాణీకులు మరణించారు. ఈ ప్రమాదాలన్నీ తెల్లవారుజామునే జరగడం గమనార్హం. పొగమంచు వల్ల రోడ్లపై ఎదురుగా వస్తున్న వాహనాలు సరిగ్గా కనిపించక పోవడంతో పాటు మలుపుల వద్ద పరిస్థితులు మరింత ఇబ్బందికరంగా మారడం వల్ల ప్రమాదాలు సంభవిస్తున్నాయి. నాలుగు రోజుల క్రితం సంగారెడ్డి జిల్లాలో ఒక టూరిస్టు బస్సు తెల్లవారు జామున పొగమంచు కారణంగా మలుపు వద్ద అదుపుతప్పి గుంతలో జారింది. అదృష్టవశాత్తూ ఈ ప్రమాదంలో ప్రయాణీ కులు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. మహారాష్ట్రలో జరిగిన మరో రోడ్డు ప్రమాదంలో నలుగురు తెలంగాణ వారు మరణించారు. కర్నాటకలో జ రిగిన ఇంకో రోడ్డు ప్రమాదంలో నలుగురు చనిపోయారు. ఎపిలోని నంద్యాలలో జరిగిన ఇంకో రోడ్డు ప్రమాదంలో తెలంగాణకు చెందిన నలుగురు మరణించారు. కర్నాటక, తమిళనాడు సరిహద్దులో జాతీయ రహదారిపై ట్రావెల్స్ బస్సు లారీని ఢీకొన్న ఘటనలో ఎనిమిది మంది సజీవ దహన ం అయ్యారు. ఇదే ఘటనలో మరో పది మంది గాయపడ్డారు. రాష్ట్రంలోని మంచిర్యాలలో జరిగిన మరో రోడ్డు ప్రమాదంలో నలుగురు చనిపోయా రు. ఈ తరహా ప్రమాదాలు ఉత్తరాది రాష్ట్రాలలోనూ అనేకం జరిగాయి, చలికాలంలో పొగమంచు కారణంగా తెల్లవారుజామున ప్రమాదాలు జరగడ ం సహజమే అయినా ఈ ఏడాది ఇటువంటి ఘటనలు ఎక్కువగా జరగడం గమనార్హం. ఇలాంటి ఘటనలకు పొగమంచు ఒక కారణం కాగా డ్రైవ ర్ల అప్రమత్తత లేకపోవడం, పరిమితికి మించి వేగంగా వెళ్లడం వంటి కారణాలు కూడా వున్నాయని రవాణరంగ నిపుణులు చెబుతున్నారు. చలి కాలంలో వాహనాల డ్రైవింగ్ విషయంలో మరింత అప్రమత్తంగా వుండాలని రవాణ రంగ నిపుణులు చెబుతున్నారు. తెల్లవారుజామున పొగమంచు వుండడం రహదారులపై ఎదురుగా వచ్చే వాహనాలు స్పష్టంగా కనిపించవని, వేసవికాలంతో పోలిస్తే ఈ సమస్య ఎక్కువగా వుంటుందని వారంటు న్నారు. దీంతో పాటు మలుపుల వద్ద ఏమీ కనిపించని పరిస్థితి వుంటుందని వారంటున్నారు. దీనివల్ల వాహనాలు అదుపుతప్పి ప్రమాదాలకు లోన వుతాయని రవాణ రంగ నిపుణులు చెబుతున్నారు. చలికాలంలో వాహనాలు కచ్చితంగా పరిమిత వేగంతోనే వెళ్లాలని, డ్రైవర్లు ప్రతి గంట లేదా రెండు గంటలకు ఒకసారి వాహనాలను ఆపి ముఖం కడుక్కోవాలని, వీలైతే టీ తాగి కొంత విశ్రాంతి తీసుకోవాలని వారు చెబుతున్నారు. ఇదే సమ యంలో వాహనాల కండీషన్‌ను నిరంతరం చూడాలని వారంటున్నారు. ప్రయాణీకులతో వెళ్లే బస్సుల డ్రైవర్లు మరింత అప్రమత్తంగా వుండాలని వారు కోరుతున్నారు.




# యూరియా రవాణా సబ్సిడీకి బ్రేక్

## పిఎసిఎస్, ఆగ్రోస్, డిసిఎమ్మెస్‌లకు చార్జీలు

**హైదరాబాద్, డిసెంబరు 26, ప్రభాతవార్త:** యూరియా ఉచిత రవాణా సబ్సిడీని రద్దు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన చేస్తున్నట్లు తెలిసింది. దీంతో ఇకపై ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలు (పిఎసిఎస్), ఆగ్రోస్ రైతు సేవా కేంద్రాలు, జిల్లా మార్కెటింగ్ సొసైటీలకు (డీసీఎంఎస్) ఇప్పటి వరకూ యూరియా ఉచిత రవాణా (ఎఫ్‌వోఎల్) చేయడాన్ని రద్దు చేయనున్నట్లు సమాచారం. రాష్ట్రంలో 908 ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలు, 900 ఆగ్రోస్ రైతు సేవా కేంద్రాలు, 10 జిల్లా మార్కెటింగ్ సొసైటీలు ఉన్నాయి. వీటి ద్వారా ప్రభుత్వం రైతులకు యూరియా పంపిణీ చేస్తున్నది. దీంతో అవి రైతులకు కేంద్రం నిర్ణయించిన కనీస మద్దతు ధరలకు యూరియాను విక్రయిస్తున్నాయి. అయితే ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం మేరకు ఈ రవాణా సబ్సిడీని ఎత్తివేస్తే వాటికి సంబంధించి ఆయా సంస్థలు చార్జీలు చెల్లించాల్సి ఉంటుంది. ఫలితంగా రవాణా చార్జీల భారాన్ని సంబంధిత సంస్థలు రైతుల నుండి వసూలు చేయాల్సి ఉంటుంది. దీనికి సంబంధించి ఇప్పటికే సంప్రదింపులు జరిగాయి. దీంతో ఉచిత రవాణాను రద్దు చేస్తూ త్వరలో ఉత్తర్వులు విడుదల చేసే వీలున్నట్లు సమాచారం.

# ఓపెన్ స్కూల్ టెన్త్ పరీక్ష ఫీజు గడువు జనవరి 5

**హైదరాబాద్, డిసెంబరు 26, ప్రభాతవార్త:** తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ (టాస్) అధ్వర్యంలో నిర్వహించే టెన్త్, ఇంటర్ వార్షిక పరీక్షల ఫీజు చెల్లింపు గడువును పెంచారు. వచ్చే యేడాది మార్చి, ఏప్రిల్‌లో జరగనున్న పరీక్షలకు సంబంధించిన ఫీజును జనవరి 5 వరకు చెల్లించడానికి అవకాశం కల్పించినట్టు టాస్ డైరక్టర్ పివి శ్రీహరి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రూ. 25 అపరాధ రుసుంతో జనవరి 6 నుంచి 12 వరకు, రూ. 50 అపరాధ రుసుంతో జనవరి 13 నుంచి 16 వరకు అవకాశం కల్పించారు. ఇక తత్కాల్‌కి జనవరి 17 నుంచి 19 వరకు అవకాశం కల్పించినట్టు ప్రకటనలో పేర్కొన్నారు. మార్చిన పరీక్ష ఫీజు షెడ్యూల్ విద్యార్థులు ఉపయోగించుకోవాలని టాస్ డైరెక్టర్ సూచించారు. టిజి ఆన్‌లైన్, మీ-సేవాల్లో ఆన్‌లైన్‌లో ఫీజును చెల్లించవచ్చని పేర్కొన్నారు.




# వినతుల పరిష్కారం వేగవంతం చేయాలి

- సమస్యల పరిష్కారానికి అధికారుల చొరవ చూపించండి
- పిజిఆర్ఎస్‌కు 86 అర్జీలు
: జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్

**పాడేరు, డిసెంబర్ 26, ప్రభాతవార్త**

సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థలో శుక్రవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థకు 86 వినతులు వచ్చాయి. జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్, ఐటిడిఏ పిఓ తిరుమణి శ్రీపూజ, డిఆర్ఓ అంబేద్కర్, పాడేరు ఇంచార్జ్ ఆర్ డివో ఎమ్ వివిఎస్ లోకేశ్వరరావు సంయుక్తంగా వివిధ మండలాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి వినతులు స్వీకరించారు. అర్జీదారుల నుండి స్వీకరించిన ఫిర్యాదులను సంబంధిత శాఖ అధికారులకు అందించి త్వరితగతన పరిష్కరించాలని ఆదేశించారు. అర్జిదారులు మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలి, అర్జీలు నేటికీ పరిష్కారం కాకపోయినా, ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చన్నారు. అర్జీదారులు వారి అర్జీలు నమోదు చేసుకోవడానికి మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్ వెబ్సైట్ ను సంప్రదించవచ్చున్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. అనంతగిరి మండలం పెదకోట పంచాయతీ వేల మామిడి గ్రామస్థులు



సీదారి శంకర రావు వార్డ్ మెంబర్, సీదారి కృషి, పాడి అప్పన్న, సీదారి సిద్దు, సుబ్బు పెదకోట పంచాయతీ వేల మామిడి గ్రామానికి 45 కిలోమీటర్లు దూరంలో ఉన్నందున ఇబ్బందులు పడాల్సి వస్తున్నందని వేల మామిడి గ్రామాన్ని పంచాయతీ గా మార్చాలనీ అర్జీ సమర్పించారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు, పలువురు తాహశీల్దార్లు తదితరులు ఉన్నారు.

## పోలవరం నిర్వాసితుల పిడిఎఫ్ జాబితాల విడుదల

**కూనవరం, డిసెంబర్ 26, ప్రభాతవార్త**



కూనవరం మండలంలోని 9 గ్రామాలలోని పోలవరం నిర్వాసితుల ఆర్అండ్ఆర్ ప్యాకేజీకు సంబంధించిన అర్హత పొందిన పిడిఎఫ్ జాబితాలను స్థానిక తహసిల్దార్ ధర్మేంద్ర శుక్రవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పిడిఎఫ్ జాబితాలో పేర్లు లేని వారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ఇది ఫైనల్ లిస్ట్ కాదని అన్నారు. దీని తర్వాత మరొక సప్లి మెంటరీ లిస్ట్ ఉంటుందని అన్నారు. ఆ తర్వాత అర్హత పొందిన నిర్వాసితులందరికీ ఇంకొక లిస్ట్ కూడా ఉంటుందని అన్నారు. ఈ విషయంలో ఎటువంటి అపోహలకు తావు లేదని అన్నారు. ఎటువంటి వదంతులను నమ్మవద్దని తెలిపారు. పిడిఎఫ్ జాబితాలో పేర్లు రానివారు తమ కార్యాలయంలో గాని, సంబంధిత వీఆర్వోలకు గాని దరఖాస్తు చేసుకోవచ్చునని అన్నారు. విడుదల చేసిన పిడిఎఫ్ జాబితాలో ప్రజలు అందుబాటులో ఉండేందుకు ఆయా గ్రామ పంచాయతీ కార్యాలయాల నందు, స్థానిక తహసిల్దార్ కార్యాలయం, మండల పరిషత్ కార్యాలయం నందు ఉంచడం జరిగిందని అన్నారు. 9 గ్రామాలలోని అర్హత పొందిన పిడిఎఫ్ వివరాలు ఈ విధంగా ఉన్నాయి. కూనవరం 885, టేకులబోరు 764, పెదార్కూర్ 381, టేకుబాక 164, శబరి కొత్తగూడెం 318, పంద్రాజుపల్లి 253, కొండ్రాజుపేట 173, వాల్ పర్ట్ పేట 53, కూడలిపాడు 154, మంది నిర్వాసిత కుటుంబాలు. ఈ విలేకరుల సమావేశంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, జల్లి సత్యనారాయణ, వెల్లమ్మ, వీఆర్వో వెంకన్న, అన్ని గ్రామాల కార్యదర్శులు పాల్గొన్నారు.

## రింతాడలో నకిలీ కుల ధ్రువపత్రాలు రద్దు

**గూడెం కొత్త వీధి,డిసెంబర్ 26 (ప్రభాతవార్త):**



గూడెం కొత్తవీధి మండలం రింతాడ గ్రామానికి తోలుబొమ్మలాట వృత్తితో వలస వచ్చి స్థిర నివాసం ఏర్పరుచుకున్న జాల్ర, చెదల ఇంటిపేర్లతో ఎస్టీ నూకదొర ఉపతెగగా చలామణి అవుతున్న రెండు కుటుంబాలు నకిలీ షెడ్యూల్ తెగ కుల ధ్రువపత్రాలు పొందినట్లు ఫిర్యాదులు రావడంతో అధికారులు విచారణ చేపట్టారు. ఈ మేరకు అక్టోబర్ 18న రింతాడ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ బొబ్బిలి లక్ష్మీ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. గ్రామసభ నిర్ణయం మేరకు కులనిర్ధారణకు 30 రోజుల గడువు ఇచ్చినా సంబంధిత కుటుంబాలు ఎలాంటి ధ్రువపత్రాలు సమర్పించలేదని అధికారులు తెలిపారు. దీంతో ఆర్ సి.నెం.329/2025/ఎస్/ఎ, తేది 24122025 ప్రకారం అల్లూరి సీతారామ రాజు జిల్లా కలెక్టర్ ద్వారా డి.ఎల్.ఎస్.సి కమిటీకి కుల ధ్రువపత్రాల రద్దు ప్రతిపాదనలు పంపి నట్లు వెల్లడించారు.ఇకపై నకిలీ ఎస్టీ కుల ధ్రువపత్రాలు పొందిన వారి సంతతికి కొత్తగా ఎస్టీ (నూకదొర) కుల ధ్రువపత్రాలు జారీ చేయబోమని తహసీల్దార్ హెచ్. అన్నాజీరావు ఎండార్స్ మెంట్ జారీ చేశారు. ఈ ఎండార్స్ మెంట్‌ను గ్రామ రెవెన్యూ అధికారి కృష్ణారావు ద్వారా ఉప సర్పంచ్ సోమేశ్ కుమార్‌కు అందజేశారు.

## రంపచోడవరంలో 27వ తేదీన జాబ్ మేళా ఏవీ. కుమార్

**అడ్డతీగల, డిసెంబర్ 26, ప్రభాతవార్త**



రంపచోడవరం వై.టి.సి. నందు 27 తేదీ శనివారం నిర్వహించే జాబ్ మేళాను నిరుద్యోగ యువతీ, యువకులు వినియోగించుకోవాలని అడ్డతీగల ఎంపిడిఒ తెలియజేస్తున్నారు 5 తరగతి నుండి బి. టెక్ వరకు విద్యార్హతలు ఉన్నవారు అన్ని పత్రాలతో మేళాకు హాజరై ఉపాధి అవకాశాలను పొందాలని అన్నారు, రాజమండ్రి, కాకినాడ, శ్రీ సిటీ, చెన్నై, బెంగళూరు, హైదరాబాద్, విశాఖపట్నంలో ఉపాధి కల్పన ఉంటుందని ఎంపిడిఓ ఏవి కుమార్ అన్నారు.

## సత్వర సమస్యల పరిష్కారానికే ప్రజావేదిక: దొన్నుదొర

**డుంబ్రిగుడ, డిసెంబర్ 26, ప్రభాతవార్త**



గిరిజన సమస్యల సత్వర పరిష్కార వేదికగా ప్రజావేదిక నిలుస్తోందని, ఆర్టీసీ రీజియన్ చైర్మన్ సి వేరి దొన్నుదొర చెప్పారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో శుక్రవారం ప్రజావేదికను నిర్వహించారు. మండల స్థాయిలో నిర్వహించిన ప్రజావేదికకు విశేష స్పందన లభించింది. ముఖ్యంగా గిరిజన గ్రామాల్లో డ్రైనేజీ, వీధిరోడ్లు, తాగునీరు, శాశ్వత రహదారుల కల్పనపై వినతులు వచ్చాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో గిరిజన ప్రాంతం అభివృద్ధికి ఆమడ దూరంలో నిలవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికార పగ్గాలు చేపట్టిన అనంతరం గిరిజన గ్రామాల్లో అభివృద్ధే ధ్యేయంగా కృషి చేస్తోందన్నారు. తెదేపా మండల అధ్యక్షుడు ఆనంద్, ఎంపీటీసీ సభ్యులు గీత, రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి డైరెక్టర్ సుబ్బారావు, నేతలు భాస్కరరావు, సుబ్బారావు రవి, సింహాద్రి భీమరాజు తదితరులు పాల్గొన్నారు.

## అరకు పార్లమెంటు అధ్యక్షులు మోజోతి తేజోవతికి ఘనస్వాగతం

**అరకు రూరల్, డిసెంబర్ 26, ప్రభాతవార్త**



అరకులోయకు తెలుగుదేశం పార్టీ అరకు పార్లమెంట్ అధ్యక్షురాలు హోదాలో మొదటిసారి విచ్చేసిన మోజోతి తేజోవతి కి ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్, తెలుగుదేశం పార్టీ అరకు నియోజకవర్గ ఇన్చార్జ్ సియ్యారి దొన్నుదొర నేతృత్వంలో ఘన స్వాగతం లభించింది. అరకు పార్లమెంట్ అధ్యక్షురాలుగా నూతనంగా నియామకమైన మోజోతి తేజోవతి శుక్రవారం అరకు లోయకు ప్రథమంగా విచ్చేశారు. చైర్మన్ దొన్ను దొర నేతృత్వంలో టిడిపి అరకులోయ నియోజకవర్గానికి చెందిన నాయకులు, కార్యకర్తలు ఆమెకు సాదర స్వాగతం పలికారు. పూల బోకేలు అందించి స్వాగతం చెబుతూ పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా అరకు పార్లమెంట్ అధ్యక్షురాలు తేజోవతి మాట్లాడుతూ అధ్యక్షురాలుగా తనను నియమించడం ఎంతో ఆనందంగా ఉందని, అధిష్టానం తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పనిచేస్తానన్నారు. టిడిపి బలోపేతానికి, విజయానికి నిరంతరం కృషి చేస్తానన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వానికి ప్రజలు జేజేలు పలుకుతున్నారని, జరగబోయే అన్ని ఎన్నికలలో గెలిచేది కూటమి ప్రభుత్వమేనని ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ బోరోతో లక్ష్మీ, సర్పంచ్ పెట్టెలి దాసుబాబు, టిడిపి మండల అధ్యక్షులు లోకోయి మహాదేవ్, టిడిపి పార్లమెంటు పాడ్ర అధ్యక్షులు వెంకట్, బాలు దొర, బూర్గ లక్ష్మీ, ఉప సర్పంచ్ విజయనిర్మల, కిలో శ్యామ్, మోహన్ దాస్, వంద పాడి, గంగ, జగదీశ్వర్, మరియు తరు మండలాల టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 104 మొబైల్ మెడికల్ యూనిట్లో ఖాళీల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానం

**అరకు రూరల్, డిసెంబర్ 26, ప్రభాతవార్త**

104 మొబైల్ మెడికల్ యూనిట్లు ఎం.ఎం. యు. ఎస్ లో ఖాళీల భర్తీ కి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు 104 అల్లూరి సీతారామరాజు జిల్లా మేనేజర్ పి. నరేష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు జిల్లా వ్యాప్తంగా ఉన్న డ్రైవర్, డి ఈ ఓ ఖాళీల భర్తీకి నోటిఫికేషన్ విడుదలైందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 104 మొబైల్ మెడికల్ యూనిట్లు ఎం. ఎం. యు. ఎస్ లో ఖాళీగా ఉన్న డ్రైవర్,డేటా ఎంట్రీ ఆపరేటర్ డి ఈ వో పోస్టుల భర్తీ కోసం అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. డ్రైవర్ పోస్టు కోసం 10 వ తరగతి అర్హత ఉండి చెల్లుబాటు అయ్యే హెవీ డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా ఉండాలి. నెల సరి వేతనం రూ.16 వేల రూపాయలు డేటా ఎంట్రీ ఆపరేటర్ డి ఈ వో విద్య అర్హత ఏదైనా డిగ్రీ కంప్యూటర్ పరిజ్ఞానం ఉండాలి, టైపింగ్ వేగం కనీసం 25 డబ్ల్యూ పిఎం వుండాలి నెలసరి వేతనం రూ.15 వేల రూపాయలు. అనుభవం ఉన్న అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వబడుతుందన్నారు. సర్టిఫికెట్ వెరిఫికేషన్ ఇంటర్వ్యూ డ్రైవర్ పోస్టుకు డ్రైవింగ్ టెస్ట్ ద్వారా ఎంపిక విధానం ఉంటుందన్నారు. ఆసక్తి కలిగి అర్హులైన అభ్యర్థులు ఈనెల 27,28 తేదీల్లో విజయవాడ మార్కెట్ యార్డ్ గొల్లపూడికి ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు హాజరు కావాలన్నారు. పూర్తి వివరాల కోసం 7587016988 నంబరుకు సంప్రదించాలన్నారు. అర్హులైన అభ్యర్థులు అవసరమైన అన్ని మూల సర్టిఫికెట్లు, జిరాక్స్ ప్రతులతో సూచించిన తేదీల్లో సంబంధిత వేదికలకు హాజరుకావాలని కోరారు. ప్రజలకు సేవ చేయడానికి ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని 104 జిల్లా మేనేజర్ పొట్నూరు నరేష్ కోరారు.

## డోర్ డెలివరీ బాబు, డమ్మీ లక్ష్మీలు మీ నాటకాలు చాలించండి అభివృద్ధిని అడ్డుకోకండి: చిన్నారెడ్డి

**చింతూరు, డిసెంబర్ 26, ప్రభాతవార్త**



చింతూరు టీడీపీ కార్యాలయం శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అరకు పార్లమెంట్ ఎస్టీ సెల్ అధ్యక్షుడు ఇల్లా చిన్నరెడ్డి మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని అడ్డుకోవాలని చూస్తున్నారని, మాజీ ఎమ్మెల్యే ధనలక్ష్మీ, ఎమ్మెల్సీ అనంతబాబులు లేనిపోని అవకులు చవాకులు మాట్లాడుతున్నారని ఎమ్మెల్యే శిరీష భర్త మఠం భాస్కర్‌పై తమ హయాంలో ఉద్యోగస్తుల దగ్గర వసూలు చేసిన దాన్ని, మీ హయాంలో జరిగిన అవినీతి మరకలను లేనిపోని ఆరోపణ చేస్తూ నిజం చేయాలని చూస్తున్నారని ఈ విధంగా ఆరోపణలు చేస్తే డోర్ డెలివరీ బాబుకి డమ్మి లక్ష్మీలకు ప్రజలు తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు. నియోజక వర్గం అభివృద్దే లక్ష్యంగా ముందుకు సాగుతున్న ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవిపై అసత్య ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదని టీడీపీ నాయకులు హెచ్చరించారు. శుక్రవారం చింతూరు మండలంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. మాజీ ఎమ్మెల్యే ధనలక్షి, మాజీ ఎమ్మెల్సీ అనంత బాబు ఎమ్మెల్యేపై చేసిన ఆరోపణలను టీడీపీ నాయకులు తీవ్రంగా ఖండిచారు. ఎమ్మెల్యే గురించి మాట్లాడే హక్కు వారికి లేదన్నారు. ఎమ్మెల్యేపై తప్పుడు ప్రచారం చేపడితే ఇకపై సహించెందలేదని హెచ్చరించారు. 2014 నుంచి 2024 ఎమ్మెల్యేలను డమ్మీ లు చేసి నియోజవర్గని పరిపాలించి బ్రస్టు పట్టించింది నువ్వు కాదా, గిరిజన ఎమ్మెల్యేని పట్టుకొని ఇష్టం వచ్చినట్టు ఆరోపణ చేయడం నీకు తగునా అని నీల దిశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండ లక్లాస్టర్ ఇంచార్జ్ ఓబిల్లనేని నర్సింహారావు, పొదిలా రామారావు, యూనిట్ ఇంచార్జిలు శీలం తమయ్య, కుంజా బాలకృష సీనియర్ నాయకులు అకోజు నూకచారి, వాస శ్రీరాంరెడ్డి, కట్ట శంకర్, సయ్యద్ ఆసిఫ్ తదితరులు పాల్గున్నారు.

## మన మిత్ర యాప్ వల్ల ఉపయోగాలను తెలుపండి

**రాజవొమ్మంగి, డిసెంబరు 26, ప్రభాతవార్త**



మనమిత్ర యాప్ ద్వారా ఇంటివద్ద నుండే 36 ప్రభుత్వ శాఖలు ద్వారా 700 రకాల ప్రభుత్వ సేవలను పొందటంపై ఇంటింటా ప్రజలకు అవగాహనను కల్పించాలని ఏ.యం.సి మార్కెట్ కమిటీ ఛైర్మన్ లోతా లక్ష్మణరావు సచివాలయ సిబ్బందికి సూచించారు. ఆధాయం, కులధ్రువపత్రం, విద్య సమస్యలపై 955 2300009ను సంప్రదించాలన్నారు. మనమిత్ర యాప్‌లో సమస్యలను తెలియజేయడం వల్ల సమయం వృధా కాదని ఎంపిడిఓ ఎల్. యాదగిరేశ్వరరావు శరభవరం గ్రామప్రజలకు వివరించారు. కార్యక్రమంలో ఏ.యం.సి మార్కెట్ కమిటీ ఛైర్మన్ లోతా లక్ష్మణరావు, ఎంపిడిఓ లోకుల యాదగిరేశ్వరరావు, పంచాయతీ సర్పంచ్ లోతా రాజ్యలక్ష్మీ, పంచాయతీ కార్యదర్శి శివ, గ్రామస్తులు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## 6,305 మందికి పింఛను సొమ్ములు జమ

**రాజవొమ్మంగి, డిసెంబరు 26, ప్రభాతవార్త**



రాజవొమ్మంగి మండలంలో 6,305 మంది పింఛను లబ్ధిదారులకు డిసెంబరు నెల సొమ్ములు రూ. 2 కోట్ల 60 లక్షల 855 లు విడుదల అయ్యాయని ఎంపిడిఓ లోకుల యాదగిరేశ్వరరావు తెలిపారు. పింఛను సొమ్ములు పంపిణీ తెలియజేస్తామని లబ్ధిదారులు అందుబాటులో ఉండి పొందాలన్నారు.

## అరకు పార్లమెంట్ టీడీపీ అధికార ప్రతినిధిగా కొర్రు రామమూర్తి

**కొయ్యూరు డిసెంబర్ 26 ప్రభాతవార్త**



అరకు పార్లమెంటు అధికార ప్రతినిధిగా తనని నియమించడం పట్ల టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, ఐటీశాఖ మంత్రి నారా లోకేష్ కు టిడిపి నేత కొర్రు రామమూర్తి ధన్యవాదాలు తెలిపారు. పార్టీలో కష్టపడి పని చేసినందుకు తగిన గుర్తింపు లభిస్తుందని అందుకు తానే ఉదాహరణ అని టిడిపిపార్టీని బలోపేతం చేసే దిశగా పనిచేస్తానని రామమూర్తి అన్నారు. నియోజవర్గ నాయకులకు, మండల టిడిపి నేతలకు కృతజ్ఞతలు తెలిపారు.

## హిందూ ధర్మ ఆధ్యాత్మిక కార్యక్రమం విజయవంతం చేద్దాం

**గూడెం కొత్తవీధి,డిసెంబర్ 26, ప్రభాతవార్త**



హిందూ ధర్మ ఆధ్యాత్మిక కార్యక్రమంలో భాగంగా గూడెం కొత్త వీధి మండలంలోని రింతాడ గ్రామంలో తేదీ 28 ఆదివారం అంగరంగ వైభోగంగా జరగబోయే హిందూ సమ్మేళనం కార్యక్రమం జయప్రదం చేయాలని ప్రజలకు హిందూ ధర్మకర్తలు పిలుపునిచ్చారు. దేశానికి ఆత్మప్రాణం,హిందూధర్మం,హిందూసంస్కృతి, హిందూ సమాజం, కావున హిందూ సమాజాన్ని చైతన్యవంతం చేసే సమైక్యపరిచేందుకే మన దేశాన్ని విశ్వ గురువుగా నిర్మాణం చేయాలని లక్ష్యంతో రాష్ట్రీయ స్వయంసేవ సంఘం(ఆర్.ఎస్.ఎస్) 1925లో ప్రారంభించబడిందన్నారు. ఆర్.ఎస్.ఎస్ ఈ 100 సంవత్సరాల ప్రయాణంలో మన విజయగాధలను గుర్తు చేసుకుంటూ జీ.కే వీధి మండలం రింతాడ గ్రామంలో శ్రీ పంచ పాండవుల దేవాలయ ప్రాంగణం నందు సమ్మేళనం కార్యక్రమం నిర్వహించేందుకు గోడపత్రిక విడుదల చేశారు. గిరిజన హిందూ సంస్కృతిక కార్యక్రమాలు కోలాటం, భజనం, దింస కార్యక్రమాలతో పండుగల జరిగే కార్యక్రమానికి హిందూ బంధువులందరూ కుటుంబ సమేతంగా పాల్గొనాలన్నారు. ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని అందరూ పాల్గొని జయప్రదం చేయాలని ధర్మకర్తలు పిలుపునిచ్చారు.

## దొడ్డవరం చర్చిలో క్రిస్మస్ వేడుకలు

**కొయ్యూరు డిసెంబర్ 26 ప్రభాతవార్త**



శుక్రవారం మండలంలోని మర్రివాడ పంచాయతీ దొడ్డవరం గ్రామములో పాస్టర్ సతీష్ నేతృత్వంలో స్థానిక చర్చిలో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో దైవజనులు పెద్ద ఎత్తుగా పాల్గొని ఏసుక్రీస్తు వాక్యాన్ని ఆలకించడమే కాకుండా, క్రిస్మస్ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రేమ విందును స్వీకరించారు.

## మండలంలో ఘనంగా వీర బాల దివస్

**డుంబ్రిగూడ: డిసెంబర్: 26, ప్రభాతవార్త**



మండలంలో శుక్రవారం వీరబాల దివస్ కార్యక్రమాన్ని ఘనంగా పురస్కరించుకుని ప్రభుత్వం ఆదేశాల మేరకు, డుంబ్రిగూడ మండల ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో మండలంలో గల అన్ని అంగన్వాడి కార్యాలయంలో వీర బాల దివస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిన్నారులచే వివిధ రకాల వేషధారణలతో కార్యక్రమాలను నిర్వహించారు.

## సైక్లింగ్‌లో మరింత మెరుగ్గా రాణించాలి

- గిరిజన విద్యార్థికి మోంటెన్ ట్రైల్ బైక్ అందజేత - జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్

**పాడేరు,డిసెంబర్ 26 ప్రభాతవార్త**



సైక్లింగ్ లో మరింత మెరుగ్గా రాణించాలని, జిల్లాలో సైక్లింగ్ పర్యాటకాన్ని ప్రోత్సహించుటకు కొత్త సైక్లింగ్ ట్రాక్ లను కనిపెట్టాలని జిల్లా సైక్లింగ్ బ్రాండ్ అంబాసిడర్ పెట్టెలి విజయ్ కు జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్ సూచించారు. ఈ ఏడాది అరకు చలి ఉత్సవంలో భాగంగా నిర్వహించిన 36 కిలోమీటర్ల సైక్లింగ్ రేసులో రెండవ స్థానంలో నిలిచినందుకుగాను, సైక్లింగ్ లో మరింతగా ముందుకు వెళ్ళుటకు ప్రోత్సహించడానికి మోంటెన్ ట్రయల్ బైక్ ను బాహుకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్ పాడేరు ఐటిడిఏ పిఓ తిరుమణి శ్రీ పూజ, ఇంచార్జ్ జిల్లా రెవెన్యూ అధికారి అంబేద్కర్, పాడేరు ఇంచార్జ్ ఆర్డీవో ఎంవీఎస్ లోకేశ్వరరావు, విజయ్ తండ్రి లైబన్, బాబాయ్ ప్రసాదరావు, పర్వతారోహకుడు తేజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సిపిఐ పార్టీ ఆవిర్భావ దినోత్సవం

**పాడేరు,డిసెంబర్26, ప్రభాతవార్త**



భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆవిర్భావ దినోత్సవం పార్టీ కార్యాలయం సిపిఐ మండల కార్యదర్శి చంటిబాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిపిఐ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పొట్టిక సత్యనారాయణ మాట్లాడుతూ మన దేశ స్వాతంత్రం కోసం సాగిన మహాసంగ్రామ కాలంలో భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) 1925, డిసెంబర్ 26న కాన్పూర్లో ఆవిర్భవించింది. రష్యాలో జయప్రదమైన 1917 నాటి అక్టోబర్ సోషలిస్టు మహా విప్లవ ప్రభావంతో భారతదేశ వ్యాపితంగా నాటి అభ్యుదయ ఆలోచనా పరులు కమ్యూనిస్టు ఉద్యమంలో భాగస్వాములయ్యారు. పార్టీ ఆవిర్భవించిన కొద్ది రోజులకే నాటి బ్రిటీష్ వలస పాలకులు కమ్యూనిస్టు పార్టీని నిషేదించారు. దేశ వ్యాపితంగా గుర్తింపుపొందిన ప్రముఖకమ్యూనిస్టు నాయకులనెందరినో అరెస్టు చేశారు. బ్రిటీష్ ప్రభుత్వాన్ని కూల్చివేయడానికి కుట్ర పన్నారనే పేరుతో దేశద్రోహ కుట్ర పేరుతో కుట్ర కేసులు బనాయించారు. ఫలితంగా పసిబిడ్డగా ఉండగానే కమ్యూనిస్టు పార్టీని రూపు మాపాలని తలచిన బ్రిటీష్ పాలకుల కుట్రలు బెడిసికొట్టడమే కాక దేశంలో కమ్యూనిస్టు భావాలు మరింత విస్తృతమయ్యాయనీ సత్యనారాయణ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా సమితి సభ్యులు సింహాచలం, కూడ రాధాకృష్ణ, అమర్, రాజబాబు, లక్ష్మణ్, కృష్ణ, రాజశేఖర్, విమల పాల్గొన్నారు.

## విద్యార్థులు సైబర్ క్రైమ్, డ్రగ్స్‌పట్ల అప్రమత్తంగా ఉండండి

**కొయ్యూరు, డిసెంబర్ 26 ప్రభాతవార్త**




విద్యార్థులు సైబర్ క్రైమ్, గంజాయి, డ్రగ్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని పాడేరు సైబర్ సెల్ సోషల్ మీడియా ఇన్స్పెక్టర్ కె.వి రమణ, కొయ్యూరు సీఐ శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాల, కాకరపాడు కాలేజీలలో సైబర్ క్రైమ్ మీద అవేర్నెస్ కార్యక్రమం నిర్వహించారు. మహిళల పట్ల జరుగుతున్న అఘాయిత్యాలు, ప్రతిఘటించవలసిన విషయాలు డ్రగ్స్ వాడకం వల్ల జరిగే నష్టాలను విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు తమ తమ గ్రామాలలో సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించాలని, గంజాయి మత్తు పదార్థాలు గ్రామాలలో ఎవరైనా సేవించిన తరలిస్తున్న తమకు తెలపాలని పోలీసులు కోరారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మంప ఎస్సైగా సీదరి శ్రీనివాస్ బాధ్యతలు స్వీకరణ

**కొయ్యూరు డిసెంబర్ 26 ప్రభాతవార్త**



మంప ఎస్సైగా సీదరి శ్రీనివాస్ శుక్రవారం పదవి బాధ్యతలు చేపట్టారు. కొయ్యూరు సిఐ శ్రీనివాసరావు నుండి పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూశాంతి భద్రత కోసం తన వంతు కృషి చేస్తానన్నారు.

## క్రీడాకారులు మరింత మెరుగ్గా రాణించి పతకాలు సాధించాలి

- జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్

**పాడేరు,డిసెంబర్26, ప్రభాతవార్త**



హైదరాబాద్‌లో ఈ నెలలో జరిగిన 32వ ఎన్టిపిసి సీనియర్ ఇండియన్ రౌండ్ మెన్ అండ్ వుమెన్ జాతీయ స్థాయి విలువిద్య పోటీలలో పాల్గొని టీమ్ విభాగంలో బంగారు పతకాలు సాధించిన గిరిజన విలువైన విలువిద్య క్రీడాకారులు సొలగం సాంబ శివ,మొదమాంబ హైస్కూల్‌లో 10వ తరగతి చదువుతున్న సిహెచ్. మోహిత్ సాయి, సోడే దేశయ్య, ను జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్ అభినందించారు. ఈ న 31వ తారీకు నుండి ఛత్తీస్గఢ్ రాష్ట్రలోనీ రాయ్పూర్‌లో జరుగుతున్న 45వ ఎన్టిపిసి జూనియర్ ఇండియన్ రౌండ్ బాయ్స్ అండ్ గర్ల్స్ విభాగంలో సిహెచ్.మోహిత్ సాయి, సోడే దేశయ్య మరింత మెరుగ్గా రాణించి పథకాలు సాధించాలన్నారు. పోటీలలో పాల్గొనడానికి ఆర్థికంగా సహాయం చేసిన జిల్లా కలెక్టర్ ఏ.ఎస్ దినేష్ కుమార్ వారికి విలువిద్య క్రీడాకారులందరూ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్ పాడేరు ఐటిడిఏ పీవో తిరుమణి శ్రీ పూజ, జిల్లా ఇంచార్జ్ రెవెన్యూ అధికారి అంబేద్కర్, పాడేరు ఇంచార్జ్ ఆర్డీవో ఎంవీఎస్ లోకేశ్వరరావు ప్రిన్సిపల్ చిట్టిబాబు, జిల్లా క్రీడాభివృద్ధి అధికారి జగన్మోహన్, కోచ్ అడపా సుధాకర్ నాయుడు పాల్గొన్నారు.

## అమ్మవారి భక్తులకు అన్న ప్రసాదం ఏర్పాటు

పాడేరు, డిసెంబర్ 26, ప్రభాతవార్త

పాడేరు శ్రీ శ్రీ శ్రీ మో ద కొండమ్మ అమ్మవారిని దర్శించుకోవడానికి భక్తులు శుక్రవారం అధిక సంఖ్యలో వచ్చారు.అమ్మవారి దర్శనానికి వచ్చిన భక్తులకు ఆలయ కమిటీ చైర్మన్,పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వరరాజు ఆదేశాలు మేరకు ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కిల్లు కోటిబాబు నాయుడు ఆధ్వర్యంలో అమ్మవారి భక్తులకు అన్నప్రసాదం ఏర్పాటు చేయగా భక్తులు ప్రసాదాన్ని స్వీకరించారు.ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ ఛైర్పర్సన్ వంజంగి కాంతమ్మ,ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కిల్లు కోటి బాబు నాయుడు ఆలయ కమిటీ సభ్యులు సల్లా రామకృష్ణ ,కిల్లు చంద్రమోహన్ కుమార్,కొణతాల సతీష్, బోనంంగి వెంకటరమణ గూడెపు సూర్య ప్రకాష్ ఏ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## అంధుల ప్రపంచకప్ విజేత క్రికెటర్ పాంగి కరుణ కుమారి ఘనస్వాగతం

**పాడేరు,డిసెంబర్26, ప్రభాతవార్త**





అంధుల టీ20 ప్రపంచ క్రికెట్ పోటీల్లో కేప్ సాధించి విజేతగా నిలిచి పాడేరు మండలం వంటల మామిడి గ్రామానికి చెందిన అంధుల క్రికెటర్ పాంగి కరుణ కుమారి విజయోత్సవ ర్యాలీ వంటల మామిడి ఎంపీటీసీ పాలిక లక్కు,వంటల మామిడి సర్పంచ్ పాంగి రాంబాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. అంధుల క్రికెటర్ కరుణ కుమారి విజయోత్సవ ర్యాలీ వంటల మామిడి నుంచి ప్రారంభం కాగా మినుములూరు, మొదాపల్లి, కందమస్మిడి, నక్కలపుట్టు మీదుగా పాడేరు మెయిన్ రోడ్డు మీదుగా అమ్మవారు ఆలయం వరకూ విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు.క్రికెటర్ కరుణ కుమారికి అడుగడుగునా గిరిజనులు పూలదండలు వేస్తూ పూల జల్లుతూ హారతులు పడుతూ ఘన స్వాగతం పలికారు. అలాగే క్రికెటర్ కరుణకు పాడేరు పట్టణంలో వివిధ పాఠశాలల విద్యార్థులు జాతీయ జెండా చేతపట్టి క్రికెటర్ కరుణకు ఘన స్వాగతం పలికారు. పాడేరు ఎంపీడీఓ కార్యాలయం నుంచి మెయిన్ రోడ్డు మీదుగా అంబేద్కర్ జంక్షన్,సినిమా హాలు సెంటర్ మీదుగా తలస్తుడింగి వరకు వెళ్ళి అక్కడ నుంచి ఈ విజయోత్సవ ర్యాలీ అమ్మవారి ఆలయం వరకు నిర్వహించి క్రికెటర్ కరుణ అమ్మవారిని దర్శించుకోగా ఆమె పేరిట ఆలయ ప్రధాన అర్చకులు సుబ్రమణ్యం శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలను అందజేసి ఆశీర్వదించారు. అక్కడ నుంచి అమ్మవారి ఓపెన్ ఆడిటోరియంలో అంధుల ప్రపంచకప్ విజేత పాంగి కరుణకుమారికి పలువురు పూలదండలు వేసి శాలువాలు కప్పి జ్ఞాపికలను అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ విజయోత్సవ ర్యాలీలో మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి, రాష్ట్ర జిసిసి డైరెక్టర్ బొర్రా నాగరాజు, మాజీ ఏంపీపి బొర్రా విజయరాణి, పీఏసిఎస్ ఛైర్మన్ డప్పాడి వెంకట రమణ, లగిసపల్లి సర్పంచ్ లకే పార్వతమ్మ, మార్కెట్ కమిటీ ఛైర్మన్ కిలోఊర్మిళ, డైరెక్టర్లు సుబ్బలక్ష్మి, వెంకట కుమారి,జ్ఞానేశ్వరి, చిట్టిబాబు, నాగమణి, కొండలరావు, బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి పోలుపర్తి గోవిందరావు అధిక సంఖ్యలో క్రీడాకారులు, గిరిజనులు పాల్గొని క్రికెటర్ కరుణకు ఘన స్వాగతం పలికారు.